ప ద్మ పు రా ణ ము

ఉత్తర ఖండము - ద్వితీయసంపుటము

కృతికర్త :

మడికి సింగన

పరిష్కర్త :

ఆచార్య బి. రామరాజు

ప్రచురణ :

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

1993

PADMAPURANAMU–Volume II

by

Madiki Singana

PLACED ON THE SHELF
Date.

Edited by:

Professor B. Rama Raju

T. T. D Religious Publications Series No. 441

Q22 : 221
35 N93.2

Cover Design:
Sri P. Narayana Giri Dattu
Artist, Editor's Office
T. T. Devasthanams, Tirupati.

Copies: 1000

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
Acc. No 36195
Date........
TIRUPATI.

Published by
Sri D. V. L. N. Murthy, I. A. S.
Executive Officer,
T. T. Devasthanams, Tirupati.

Printed at:
T. T. Devasthanams Press,
*Tirupati-*517 507.

ముందుమాట

అష్టాదశ మహాపురాణాలలో రెండవది పద్మపురాణం. మహా పురాణాలే కాకుండా పద్దెనిమిది ఉపపురాణాలు ఉన్నాయి. వేదసారాన్ని ప్రజల కందించడంకోసం వేదవ్యాసమహర్షి ఈ పురాణ వాఙ్మయమంతా సృష్టించాడని పెద్దల అభిప్రాయం.

పురాణాలు భారతీయ సంస్కృతికి ఆలవాలాలు. దాన వ్రత భక్తి యోగ వేదాంత వైద్య సంగీత నాట్య భూగోళ ఖగోళ వాస్తు గణిత మంత్ర తంత్ర వ్యాకరణ ఛందోఽలంకార రాజనీతి ప్రముఖములైన అనేకానేక విషయాలూ, నిత్య నైమిత్తిక విధులూ, స్నాన జప తప తీర్థ క్షేత్ర మహిమలూ పురాణాలలో పొందుపరచబడ్డాయి; విజ్ఞాన సర్వస్వాలుగా దీపిస్తున్నాయి.

వేదాలలో, స్మృతులలో లేని విషయాలెన్నో వీటిలో గోచరిస్తాయి. శ్రీ మహావిష్ణువును శ్లాఘించే ముక్తి ప్రదాలైన సాత్త్విక పురాణాలలో పద్మ పురాణం గణన కెక్కింది. ఇందులో ఆది, భూమి, బ్రహ్మ, పాతాళ, సృష్టి, ఉత్తర ఖండాలని ఆరు విభాగాలు. పద్మ కల్ప వృత్తాంతం తెల్పడం వల్ల పద్మపురాణం, చైత్రాది ద్వాదశ మాసాల ప్రభావం, 26 ఏకాదశుల మహిమ, పితృభక్తి, విష్ణుభక్తి మాహాత్మ్యం, భగవద్గీతల గొప్పతనం, రామనామ వైభవం ఇక్కడ కీర్తించ బడింది. నారాయణ పారమ్యం ప్రతిపాదించ బడింది. తీర్థవ్రత ప్రభావం కొనియాడబడింది.

పురాణపఠన శ్రవణాల వల్లనే పండితులు పామరులు మన ప్రాచీన విజ్ఞానాన్ని, సంప్రదాయాన్ని ఆకళింతకు తెచ్చుకోగలరు. అసలు తెలుగు సాహిత్యం పురాణేతిహాసాల అనువాదంతోనే ఆరంభమైంది. కవిత్రయం వారు భారతాన్ని, పోతనగారు భాగవతాన్ని ఆంధ్రీకరించారు. తిక్కన

శిష్యుడైన మారనకవి మార్కండేయ పురాణాన్ని రచించాడు. శ్రీనాథ కవి సార్వభౌముడు స్కాంద పురాణాంతర్గత భీమఖండ కాశీఖండాల్ని అనువదించాడు. పురాణాల్లోని ఇతివృత్తం ఆధారంగా ఎందరో కవులు ఎన్నెన్నో ప్రబంధాలు వ్రాశారు.

ప్రశస్తమైన పద్మపురాణోత్తర ఖండంలో చివరి 64 అధ్యాయాలు మాత్రమే గ్రహించి మడికి సింగన 11 ఆశ్వాసాల కావ్యంగా దీనిని తెనిగించాడు. ఇతడు శ్రీనాథుడికి సమకాలికుడు. సింగన పద్మపురాణమే కాకుండా ద్విపదలో భాగవత దశమస్కంధం, వాసిష్ఠ రామాయణం, సకల నీతిసమ్మతం కూడ రచించాడు.

బ్రౌను పండితుడి దృష్టి నాకర్షించిన సింగన పద్మపురాణం ఎపుడో 1885 లో అచ్చయింది. ఈ గ్రంథాన్ని నిర్దుష్టంగా పరిష్కరించి పునర్ముద్రణకై తిరుమల తిరుపతి దేవస్థానముల కిచ్చిన ఆచార్య బి. రామరాజు గారికి మా ధన్యవాదాలు.

11 ఆశ్వాసాలకు విస్తరించిన పద్మ పురాణోత్తర ఖండంలో ఏడవ ఆశ్వాసం నుంచి కడపటి ఏకాదశాశ్వాసం వరకు రెండవ సంపుటంగా ఈ పుస్తకం ప్రచురితమవుతున్నది. విష్ణు పారమ్యబోధకమైన ఈ సంపుటం పాఠకుల ఆదరాభిమానాలు పొందగలదని ఆశిస్తున్నాము.

తిరుపతి,
అక్టోబరు 25, 1993

డి. వి. ఎల్. ఎన్. మూర్తి,
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

విషయసూచిక

పుట సంఖ్య

పద్మపురాణము

ఉత్తరఖండము - సప్తమాశ్వాసము

ద్వితీయ సంపుటము

కం. శ్రీ కేశవ సచివానుజ!
లోకస్తుత సౌమ్యచరిత! లోకాలోక
వ్యాకీర్ణ కీర్తిపూర! ద
యాకర నయనారవింద! యబ్బయకంఠా! 1

వ. పరమయోగవిద్యా గరిష్ఠుండగు వసిష్ఠుండు దిలీపున కిట్లనియె. 2

ఆ. అఖిల లోకరక్షణార్థమై [1] పెంపొంది
హరి వరాహరూపమైన విధము
చిత్తగించి వినుము చెప్పెద నీకని
శివుఁడు గిరిజతోడఁ జెప్పఁ దొడఁగె. 3

వరాహావతార కథ :

కం. శ్రీ వైకుంఠపురంబున
[2] దేవాధిప నుతుఁడు వాసుదేవుఁడు సతత
శ్రీవనితా సుఖకలిత సు
హావిభవముతోడ [3] నుండు ననవరతంబున్. 4

కం. తద్ద్వారపాలు రఖిల జ
గద్వినుతులు పుణ్యతములు గరుడధ్వజ పా
ద ద్వయ సేవకాత్ములు
సద్వర్తనపరులు నిత్యసౌమ్య చరిత్రుల్. 5

---

1. పెనుపొంది (మ)
2. దేవాధిపుడైన (మ-తి-హై)
3. నేలు (మ-తి)

వ. జయ విజయ నామంబులం బరగి విష్ణునకుం బరమాప్తులై ద్వారం
బున ననవరతంబును గొల్చియుండ నొక్కనాఁడు బ్రహ్మపుత్రు
లును బరమ యోగీశ్వరులును విష్ణుభక్తిపరాయణులు నగు సనక
సనందనాది మునిముఖ్యులు విష్ణుదర్శనలాలసులై చనుదెంచు నవ్వై
కుంఠపురంబునం గమలాలయాసమేతుండై విష్ణుండు విశ్రమించు
టం జేసి యమ్మునుల నవసరంబు గాదని వారించిన వార లతి
రోషాయత్తచిత్తులై వారి నిద్దఱం గలి చూచి యిట్లనిరి. 6

చ. శ్రీ విభుఁ జూచు వేడ్కనిటఁ జెచ్చెరవచ్చిన మమ్ము నిమ్ములం
బోవఁగ నీక యడ్డపడి హుందని క్రోధిన పాపు లిద్దఱున్
భూవలయంబునం దనుజపుంగవులై జనియింపుఁడంచు గుః
ఖావహమైన[4] శాపము రయంబున నిచ్చిరి నొచ్చి యమ్మునుల్. 7

వ. ఇట్లతిదారుణంబైన మహాశాపం బిచ్చిన వారలు వడవడ వడంకుచు
బాష్పజల పూరిత నేత్రులై చనుదెంచి ముకుందునకు సాష్టాంగ
దండ ప్రణామంబు లాచరించి లేచి నిలిచి కృతాంజలులై గద్గద
కంఠులగుచు మునుల శాప ప్రకారంబు చెప్పిన నద్దేవుండు కరు
ణించి వారల కిట్లనియె. 8

చ. అప్రతిమాన తేజులు గుణాఢ్యులు నిత్యులు పుణ్యమూర్తులా
విప్రులు సర్వదిక్కులఁ బవిత్రులు వారల నడ్డపెట్టి మీ
రప్రియ మాచరించితి రహంకరణంబున వారిమాటకున్
విప్రతిపత్తి పుట్టదది చేయఁగ నొప్పినఁ దప్పు సేర్చునే. 9

వ. అట్లు గావున మీరు భూలోకంబున జనియించి యేడు జన్మంబుల
మద్భక్తులై యుండెడె మూఁడు జన్మంబుల విరోధులై యుండెడె నన్నుఁ
గూడంగలవా రనిన విని వాసుదేవునకు జయ విజయు లిట్లనిరి. 10

4. శాపమనంబును నిచ్చిరి (ము)

ఆ. దేవ! నిన్నుఁ బాసి [5] దిన మొక్కటియు నుండ
నోర్వ మేదుభవము లుండఁ గలమె?
యట్లు గాన నీకు ననమాన సొంపరించి
యైన [6] వేగఁ గూడు టభిమతంబు. 11

వ. అని యమ్మహావీరు లవనిస్థలంబునకుఁ జనుదెంచి కశ్యప ప్రజాపతి వీర్యంబున దితియందు హిరణ్యకశిపు హిరణ్యాక్షు లనం జనించి తపోబలంబున నధిక సమర్థులయి సకలలోకంబుల నాక్రమించిరి. అం దసుజన్మంశగు హిరణ్యాక్షుండు. 12

చ. అమితశరీరుఁ డున్నత భుజార్గళుఁ [7] డుగ్రరణాంగణ క్రియా
శమనుఁడు వైరికానన కృశానుఁ డపక్రపరాక్రమాఢ్యుఁడై
యమరుల నెల్ల నోర్చి యమబాధిప సమ్మని కోటికెల్ల దు
ర్దముఁ డయి బాధపెట్టి బెడిదంబుగ నంతటఁ బోక యుద్ధతిన్. 13

ఉ. దిక్కులనెల్ల నిండి తన తేజము దుస్సహమై వెలుంగఁగా
దిక్కరితుండతుల్య సముదీర్ఘ సహస్రభుజంబు లొప్పఁగా
మక్కున నక్కజంబగుచు సుగ్రిషుమేషు వెలుంగ ధాత్రి మా
ఱొక్కఁడు లేక ముజ్జగము లొక్కట మ్రింగఁ దలంచి క్రూరుఁడై.

ఉ. తామరసాసనాదులు ముదంబటి నివ్వెఱఁగంది చూడ నీ
భూమియు నంబురాశులును భూరుహసమూహముఁ గాననంబులున్
హిమనగంబు [8] దీవులును నిన్నియు నొక్కటఁ గంప మొందఁగా
దా మెయి లావున న్పొరిగి దానవవీరుఁ డఖండితోద్ధతిన్. 15

వ. అట్లు ఘోరాకారుండై వసుధాచక్రంబు నాక్రమించి శిరంబున
దాల్చుకొని మాయాబలంబున రసాతలంబునకు డిగ్గంబడి యడంగి
యుండె నంత. 16

5. దిన మొక్క దెసనుండ (ము)
6. నిన్ను (ము)
7. డాహవ శాత్రవాళికిన్ (మ)
8. దిక్కులును (మ)

ఆ. సకల దేవమునులు సంత ప్తచిత్తులై
భయము నొంది కమలభవునిఁ గూడి
[9] దైత్యదమనుఁడైన తామరసేక్షణుఁ
గానఁ జనిరి భక్తి గౌరవమున. 17

వ. ఇట్లు సర్వలోకశరణ్యుం డగు నారాయణు పొలికిం బోయి భక్తి రసాపూరితులై యనేక ప్రకారంబుల సంస్తుతించినయెడ. 18

శా. నీరద నీలకాయమును నీరజపత్రనిభాయతాక్షులున్
శ్రీరమణీయ వక్షమును జెన్నగు కౌస్తుభరత్నకాంతులున్
హారకిరీట కుండల సమంచిత దీప్తులు శంఖచక్ర వి-
స్ఫార విరాజహస్తములు [10] భాసురమై హరిదోఁచె ముందటన్. 19

వ. ఇట్లు ప్రత్యక్షంబైన వాసుదేవునకు నందఱుం దండ ప్రణామంబు లాచరించి హిరణ్యాక్షుండు చేయు నుపద్రవంబు చెప్పిన [11] నోడకుండని వారల నను గ్రహించి తత్క్షణంబ. 20

క. నేలయు నింగియు దిక్కులు
గాలియు నంబుధులు శేష కమఠంబులుఁ బా
తాళముఁ దనరూపం బగు
కోలంబై నిలిచె నమ్ముకుందుఁడు గణఁకన్.

సీ. బొరిఁ గాలుద్రవ్వుచో గొరిజల తాఁకున
నురగఫణామణు లొరసి రాలఁ
దటిమి క్రోడాడుచో దంష్ట్రాగ్రనిలంబున
దివ్యవిమానము లెగరలిపోఁ
గెరలి దిగ్గనఁ బడి బొరలి యుంకించుచోఁ
గంపించి జలధులు రొంపిగొఁగ
దట్టించి ఘుర్ఘురధ్వనిసేయు నప్పుడు
బ్రహ్మాండభాండంబు పాదుగదల

---

9. దైత్యమర్దనుండు (ము), దైవవరుని ఘనుని (హై)
10. నద్భుతమై (ము-యతిభంగము)
11. న ద్దేవుం డోడకుం డని (ము)

తే. ముట్టెతాఁకున దిక్కు లట్టిట్టుపడఁగ
నజభవాదుల చూడ్కి కక్కజముగాఁగ
భూతసంఘములకు [12] భీతి పొడమఁ జేర్చి
నిలిచె నత్తఱి జగములు నిలుపఁగోరి. 22

వ. ఇవ్విధంబున నఖిలలోక దనుజభీకరంబగు సూకరం బమరగణ
దుర్నిరీక్ష్యుండగు హిరణ్యాక్షుం గదిసి. 23

శా. హుంకారంబునఁ బద్మజాండ మవియన్ ప్రోద్దండ [13] పోత్రంబుగా
ఘుంకారస్ఫుట ఘుర్ఘురధ్వనులతోఁ గేడించి యా దంష్ట్రి ఱ
ట్లుంకంబై వెసఁ గ్రాల డగ్గఱి హిరణ్యాక్షు న్మహావీరు ని
శ్శంక న్వ్రయ్యఁగనెత్తి చంపె వడి నిచ్ఛాకోల మత్యుగ్రతన్. 24

వ. ఇవ్విధంబున ననిమిషద్వేషిం బరిమార్చి రసాతలంబునం బడిన
వసుంధర నొక్క దంష్ట్రాగ్రంబున నెత్తి శైల సాగర ద్వీపవిలసి
తంబుగఁ దొంటి యట్ల కులకుధరకూర్మ కుంభికుంభంబులపై సమ
తలంబుగా నుద్ధరించి నిలిచిన వరాహమూర్తిం గనుంగొని [14] దేవ
మునిగణంబు లద్భుతభయహర్షంబులు మనంబులం బెనంగొన
నిటలతట ఘటితాంజలులై యిట్లనిరి. 25

సీ. యజ్ఞవరాహ ! వియచ్చరసేవిత !
వేదవేదాంగాత్మ ! విశ్వరూప !
శతహస్త ! సర్గరక్షణకృతికారణ !
కమలలోచన ! యజ్ఞకర్మఫలద !
సత్యతపోజన స్వర్మహర్భువాది లో
కేశ్వర ! [15] శ్రీరమణీశ ! భూమి
నీలా మనోనాథ ! నిఖిల జగత్స్తుత్య !
చిదచిదాకార ! విశిష్టచరిత !

---

12. నతిభీతి పొడమ (తి-హై)
13. పోత్రంబుతో (తి-హై)
14. దేవగణంబు (ము)
15. శ్రీధరణీశరమ్య (మ-హై), హం ధరణీశరమ్య (తి)

తే. సకల ధరణీధరోద్వహ ! సమద దనుజ
హరణకారణ ఘోరదంష్ట్రోగ్ర ! కృష్ణ !
మమ్ము రక్షింపు మే ప్రొద్దు నిమ్ముగాఁగ
దేవ ! తుభ్యం నమో దేవదేవ ! వరద ! 26

వ. ఇట్లు బహుప్రకారంబుల స్తుతించి గంధపుష్పాది విధులం బూజించిన నద్దేవతాగణంబుల దృష్టంబు లోనంగి గంధర్వాప్సరోగణ గీయమానంబగు హరి లీలావరాహం బంతర్ధానంబు నొందెనని చెప్పి మఱియును. 27

క. రేపకడ లేచి యే నరుఁ
డీ పుణ్యస్తవము దగఁ బఠించు నతనికిన్
బాపములు దొలఁగు శుభములు
ప్రాపించును మఱి వసుంధరాలాభ మగున్. 28

ఆ. చెన్నుమీఱ నీకుఁ జెప్పితి నంతయు
హరివరాహరూపమైన విధము
నారసింహుచరిత [16] బోరన వినిపింతు
వినుము చిత్తగించి వనజనయన ! 29

నృసింహావతార కథ.

వ. అని యానతిచ్చి శివుండు మఱియు నిట్లనియె. 30

క. అ మ్మురమర్దనుచేఁ దన
తమ్ముఁడు వొలియుటయు దుఃఖతాపము మదిలోఁ
గ్రమ్మఁగ హిరణ్యకశిపుఁడు
సమ్మదము దొలంగి దనుజసంఘము [17] వొగడన్. 31

16. మఱి వసుంధరాపద లణఁగున్ (ము)
తుదిని మోక్ష బహులాభంబుల్ (మ)
17. మూరయు నెఱిగింతు (మ-తి-హై)

వ. ఉత్తరాభిముఖుండై పెనుఁ గానన శైల నదీనదంబు లుత్తరించి
చని చని పురోభాగంబున. 32

ఉ. ప్రావృతదైత్యపుంగవుఁ డనంబలాఢ్యుఁడు గాంచె స్వర్ణదీ
కూలముఁ బుణ్యసిద్ధ ముని గుహ్యక కిన్నర దివ్యసుందరీ
జాలముఁ గల్పభూరుహ విశాలము నిర్ఝరసౌమ్యగాన వా
చాలము నారదాది మునిసన్నుతశీలము హేమశైలమున్. 33

వ. కని యమ్మహామహీధరకందరంబున సుందరంబగు మందిరంబు
గావించుకొని యేకాగ్రచిత్తుండై యందు. 34

సీ. నలుదిక్కులను నగ్ని వెలుఁగొంద రవిఁ జూచు
చుండి వేసవినెల లుగ్రవృత్తిఁ
బొరి వాన సమయంబు గురియంగ నురుశిలా
తలమున నొక కొన్ని నెలలు నడిపి
రేలంబగళ్లను బ్రాలేయదినములఁ
గోరి పుక్కిటిబంటి నీట నిల్చి
కందమూలంబులఁ గాయల గసుగుల
నాఁకటి నారటి నణఁగఁ జేసి

తే. సంతతంబును నిష్ఠ పెంపతిశయిల్ల
సన్నియమము మీఱి సురగిరాహారనియతిఁ
బరఁగి పంచాక్షరీ జపపరతఁ దగిలి
తగిలి యే ప్రొద్దు నను గూర్చి తపము చేసె. 35

క. ఇది రేయిది పగలిది సుఖ
మిది దుఃఖంబని తలంప నెఱుఁగక మదిలోఁ
బదిలముగ నన్ను నిలుపుకొని
పదివేలబ్దములు తపము పాయక చేసెన్. 36

వ. ఇట్లతిదారుణంబైన తపంబున ప్రతికాలపూజావిశేషంబుల నన్ను
నారాధింప నతని తపంబునకు మెచ్చి వరంబు వేఁడు మిచ్చెద
ననినం బరమహర్షపులకితాంగుండై కేలు మొగిచి ఫాలంబునం
గదియించి [illegible]ండు నా కిట్లనియె. 37

తరల. దివిజ ఖేచర యక్ష రాక్షస గిహ్యసిద్ధ మనుష్య దా
నవ పతంగ పిశాచ వారణ నాగ కిన్నర ధారుణీ
ధర మృగావలిచేత నెన్ని విధంబుల న్మృతిలేక నే
నవిరళంబగు సౌఖ్య మొందెడు నట్లుగా దయుసేయు వే. 38

వ. మఱియు నే యాయుధంబుచేఁ జావులేకుండ నడిగిన నాతని క
వ్వరం బిచ్చిన నతండును మత్ప్రసాదంబున ననూన బలపరా
క్రమ సంపన్నుండై. 39

చ. అనిమిషనాథునిం గెలిచి యగ్నిఁ బొనుంపడఁ జేసి కాలు న
య్యని మొనఁ ద్రోచి రాక్షసు భయంపడఁ జేసి పయోధినాథు జీ
వన మిగిరించి గంధవహు వంచి ధనేంద్రునియిల్లు ముట్టికో
ల్గొని శివుఁ బట్టి మూలనొరఁ గొట్టి మహోగ్ర భుజాగరిష్ఠుఁడై. 40

వ. మఱియును యక్ష కిన్నర గంధర్వ సిద్ధ విద్యాధర పన్నగ దేవ
దైత్య దానవ గణంబులఁ బలాయితంబులఁ గావించి సకలలోకం
బులు నాక్రమించి యంతంబోక క్రతుకర్మంబులకు విఘ్నంబులు
గావించి తపంబులు చెఱిచి హవ్యకవ్యంబులు తన వశంబు చేసి
కొని యప్రతిహత ప్రతాపంబు దిక్కులం బిక్కటిల్లం ద్రిభువనం
బులు నేలుచుండె నట్టియెడ. 41

క. ఉత్తానపాదు కూఁతురు
మత్తద్విపగమన గీత మధురవచన స
త్యుత్తమగుణఁ గల్యాణి శు
భోత్తరగతిఁ బెండ్లియయ్యె నురువిభవమునన్. 42

క. ఆ మ్మగువఁ గూడి యమువమ
సమ్మదమున నోలలాడి సంతతలీలన్
నెమ్మనమునఁ జిగురొత్తఁగ
నిమ్ములఁ గ్రీడించుచుండె నింపు దలిర్పన్. 43

వ. అంతఁ గొన్ని దినంబులకు న మ్మహాదేవికి నెల మసలిన. 44

ఆ. కౌను బలిసెఁ జన్నుఁగవ [18] దొరమై తోఁచె
మోము వెలుఁగఁబాఱె [19] నొమ్మి లొదవెఁ
గదుపు వళులు విరిసె నడలు భారంబయ్యెఁ
గర్భచిహ్నతతి గానఁబడియె. 45

వ. ఇట్లు నవరత కల్యాణియగు కల్యాణీదేవికి గర్భంబైన నమ్మగువయును నసంతరితంబు భగవద్ధ్యానపరాయణం బగు నంతరంగంబున సమ్మదంబులెల్ల విదియా నతిగౌరవంబునం [20] బొదలుచుండె నంత [21] సీమంతసుహోత్సవంబు లాచరించి నవమాసంబులు నిండ నట పదియవ మాసంబునందు. 46

క. ఆ సుదతీమణి గాంచెను
భాస్కరతేజస్కు విష్ణు [22] భక్తినిరతు [23] స
త్యాసక్తచిత్తు నిగమా
భ్యాసి మహాధర్మనిరతుఁ బ్రహ్లాదాఖ్యున్. 47

చ. అతఁ డుదయించి భక్తిమహిమాతిశయంబున విష్ణునందు సంతతమును జిత్తము న్నిలిపి తన్మయుడై తగు బాల్యకృత్యమున్ మతికి [24] రుచింప నెప్పుడును భాగవతస్తుతియుం దదాశ్రయ వ్రతమును విష్ణుదాసుల [25] భవస్థితియుం దలపోయు నెప్పుడున్.

వ. ఇవ్విధంబున బ్రవర్ధమానం బగుచుండం గొండొకకాలంబునం జౌలోపనయనంబు లాచరించిన నతండు గురుగేహంబుననుండి సకల వేదశాస్త్రంబుల నధిగమించి యొక్కనాఁడు నిజగురువుతో

17. గెలువన్ (తి-హై) 18. తోర మరుదెంచె (మ-తి-హై)
19. నాభి మొదవె (తి)
20. బొరలుచుండె (తి)
21. సీమంతపుంసవన (తి-హై)
22. భక్తిరతుని ,,
23. సత్యాసక్త (ము)
24. రుచింప కెప్పుడును (తి-హై)
25. ధ్రువస్థితి ,,

జనకుని సన్నిధికిం జని సాష్టాంగ దండప్రణామంబు లాచరించిన నఖండను ఘన తనయుం జూచి సంతుష్టాంతరంగుండై కౌఁగిలించుకొని మూర్ధాఘ్రాణంబు చేసి నిజాంకతలంబునం గూర్చుండ నియమించి తన్ముఖంబునఁ జూడ్కి నిలిపి యుల్లన నగుచు నిట్లనియె. 49

క. మీ గురువుల మందిరమున
నే పని నిన్నాళ్లు నిలిచి తేమి చదివితో
వేగమె యెఱిఁగింపుము నీ
వాగమృతము నాకుఁ గ్రోలఁ బలయుఁ గుమారా! 50

క. అనిన విని సుతుఁడు తండ్రిం
గనుఁగొని వినయంబు దోఁపఁగా నిట్లనియె
న్వినుమేఁ జదివిన యర్థం
బనుపమ మోక్షప్రదంబు సత్యస్ఫుటమున్. 51

ఆ. సర్వవేదమయుఁడు సర్వోపనిషదర్థ
వేద్యుఁ డాఢ్యుఁ డజరుఁ డవ్యయాత్ముఁ
డట్టి దేవుపదము లాత్మలోపల నిల్పి
విన్నవింతు నీకు వినుము దెలియ. 52

చ. అని హరిసంస్తవంబు ప్రియమారఁ బఠించినఁ బుత్త్రుఁ జూచి య
య్యనిమిషవైరి తద్గురువు నాగ్రహదృష్టిని జూచి రోసి యి
ట్లనుఁ గడుఁ గష్టమానస! మదాత్మజు బుద్ధివిహీనుఁ జేసి యీ
వినఁ గొఱగాని వాక్యములు వేమఱుఁ జెప్పఁగ నీకుఁ బాడియే. 53

ఆ. పిన్నవాని యొద్ద నిన్నుఁ బెట్టితి మంచు
నమ్మియున్నచోట నిమ్ము చెఱిచి
దుష్టచరిత! జన్మకష్టాత్మ! నా శత్రు
సంస్తవంబు గఱపఁ జనునె నీకు! 54

క. ఎక్కడి విష్ణుం డే చదు
వెక్కడి సంస్తవము నన్ను నెఱుఁగవె [26] కాలుల్
దక్కవు విప్రాధమ ! యని
గ్రక్కున న గ్గురువుఁ గినిసి కడుఁ గ్రోధమునన్. 55

వ. తన యొద్దనున్న నిశాచరవీరులం గముంగొని యు విప్రాధమున్ ఖండింపుఁ డన నప్పుడు ఘోరాకారులగు రాక్షసకింకరు లతిరయమ్మున న గ్గురువుం బట్టి యతినిష్ఠురంబులగు జముపపగ్గంబులం బంధించిన సంప్రవేదనాదినుండగు గురువుం గముంగొని విప్రప్రియుండగు ప్రహ్లాదుండు తండ్రి కిట్లనియె. 56

ఆ. తండ్రి ! వీరు గురుల గండింప సర్వులే
యింతబాధ పెట్టనేల వీర
లిట్టి చదువు నాకు నెఱిఁగింపర మ్ముపా
పురుషుఁ డుండ నొరుఁడు గురుఁడు గలఁడె ? 57

క. శ్రోతయుఁ దల్లియుఁ దండ్రియు
దాతయు భర్తయును గురుఁడు దైవముఁ దానై
యాతతముగ రక్షించుచు
నాతురతయు నడఁప [28] నాటు హరిగఁ జెపుదుఁస. 58

ఆ. నాక కాదు పర్వలోకంబులకు నెల్లఁ
గర్త హరియె గాక కలరె యొరులు
కాన గురులనేల కాఱింప వారల
నరసి కరుణ [29] విడువవయ్య తండ్రి ! 59

26. నాకున్ (మ)
27. మీకు (హై)
28. మనకు (తి-హై)
29. బ్రోవుమయ్య (హై)

క. ఇవ్విధమునఁ బలికిన విని
యవ్విప్రుని విడిచి దైత్యుఁ డప్పుడు గినుకన్
నెవ్వగలు మానసంబున
నివ్వటిలం దనయుఁ జూచి నెక్కొనఁ బలికెన్. 60

ఉ. పాఱులు గ్రొవ్వి యిట్లు అచు పాపపుమాటల కుబ్బి నీవు నీ
కాఱులె ప్రేలెదోరి! కడుఁ గష్టుఁడ విష్ణుఁ డనంగ నెవ్వఁ డే
యీఱములందు నుండు నతఁ డెట్టిఁడు నీ కొఱగాని వాక్యము
లీచ్చఱక శంభుఁ గొల్వుము నశంపక నా కెడగాక పుత్త్రకా! 61

వ. ఈ మూఁడు లోకంబులకుం గర్తయు భర్తయు నేనయై యుండ
నన్ను విచారింపక మద్విరోధిని నా యెదుర సంస్తుతించు టనుచి
తంబు గాన భస్మత్రిపుండ్రధారణంబు చేసి చంద్రశేఖరు భజిం
పుము. అది నీకు సర్వైశ్వర్య ఫలప్రదంబగు ననిన న మ్మాటలు
విని సభాసదులైన విద్వాంసులు ప్రహ్లాదున కి ట్లనిరి. 62

ఆ. తండ్రిమాట వినక దైవంబు విష్ణుఁ డం
చేల [30] తొడరి తివు బేలతనము
సకల లోకములకు శంభుండు కర్తగా
కన్యదైవ మెందు నరయఁ గలదె? 63

క. మీ తండ్రియు శివు వరమున
భూతలసామ్రాజ్య విభవభోగము గనియెన్
అతని కుత్తర మిచ్చుట
పాతకమగు విష్ణు విడిచి భవుఁ [31] గొల్వఁ దగున్. 64

వ. అనిన న్విని గర్వపైష్టవుం డగు ప్రహ్లాదుం డిట్లనియె. 65

---

30. నుడివితివు (హై), పలికితివు (తి)
31. గొల్వవనా (ము)

ఆ. విష్ణుమాయచేత విశ్వంబు మోహాంధ
కార మొందుఁ గానఁ గాన రిచట
మదము పేర్మిఁ గొంద రెదిరిని దమ్మును
నెఱుఁగ కాడు టెదుర నిచ్చకములు. 66

క. శ్రుతివాక్యంబులు దెలిసియు
మతిచాపల్యమున నిట్టి మాటలు తత్త్వ
స్థితిఁ దప్పనాడ నగునే
సతతము హరి నెఱిఁగి [32] యెఱిఁగి ద్విజులారా ! 67

వ. మఱియు న స్మహాత్ముని యాజ్ఞ బ్రహ్మరుద్రాది దివిజేంద్రాదు
లయ్యైవిధంబుల వర్తింపుదు రతని తేజంబులు పూని కాదే చంద్రా
ర్కానల యమ మృత్యువులు తమ తమ ప్రభావంబుల సంచరించు
చుందు ర పృరమేశ్వరుండు గ్రహతారకాంబర దిగ్భూ దేవతలలో
నెవ్వండునుం గాక నిర్లేపరూపంబున వెలుంగు పరమాత్మ యని
యుపనిషదర్థంబులు చెప్పుచుండ నెఱింగియు రాగ ద్వేష లోభం
బులఁ దెలియక యి ట్లాడుట కర్తవ్యం బగునే యని వెండియు
ని ట్లనియె. 68

సీ. లక్ష్మీశ్వరుని సర్వలక్షణు దేవదే
వుని విష్ణుఁ బురుషోత్తముని ననంతు
నిందీవరశ్యాము నిందిరాకౌస్తుభ
శ్రీవత్స నవతులసీ విరాజి
వక్షుఁ బీతాంబరు వరరత్న భూషణా
లంకృతు నుత్ఫుల్ల పంకజాక్షు
నిత్యయౌవనమూర్తి నిత్యసుఖప్రదు
యోగిహృద్గేహాత్ము నాగశయను

తే. నంబుజోదరుఁ దగఁ బూజనంబు చేసి
యవ్యయంబగు మోక్షంబు నందనొల్ల
రకట పాషండుఁ డాముసు హరునిఁ గొల్వ
మనుచు నను మీరు బోధింప నగునె చెపుడ. 69

32. మిరు (హై)

క. ఆ విష్ణుని నర్చించిన
యా వనరుహభవ భవామరాదులు విభవ
శ్రీవిలసితులై యుండుట
[33] ని విశ్వము హరియొకొఁడ యితరము గలదే! 70

ఆ. ఒనర విష్ణునామ మొకమాటు దలఁచిన
యంతలోన నరుని యఘము లుడిగి
బ్రహ్మరుద్రులకును బ్రాపింపఁ గూడని
మోక్షపదము నొందు నక్షయముగ. 71

సీ. కడఁగి యెవ్వని సతి కడగంటి చూపుల
యర్థంబు సోఁకిన యంతమాత్ర
బ్రహ్మ రుద్రామర పంకజప్రియు శశి
[34] సురరాజ యమ దైత్య వరుణ ధనదు
లత్యంత పదలబ్ధి నగుదు రే దేవుని
[35] నామంబుఁ దలఁచినంతన మనుష్యు
లెట్టి దుర్గుణులైన నెట్టనఁ బాపంబు
లణఁగించి పొందుదు రమృతపదము

తే. నట్టి విష్ణుని లక్ష్మీశు నంబుజాక్షు
ననుదినంబును నర్చించు నతని కరుణ
నబ్జభవ రుద్రులకునైన నలవిగాని
పదమువడ సౌఖ్యమును బొంది బ్రతుకువాఁడ. 72

క. అని పలుకు తనయు మాటలు
విని దైత్యుఁడు [36] క్రోధవేగ వివశాత్ముఁడై
ఘనవలంబువోలె మండుచుఁ
దన డగ్గఱియున్న ఘోరదైత్యుల కనియెన్. 73

---

33. భావింపుచు నేల జడునిభంగియు పలుకన్ (హై)
34. సురరాజ వరుణ యీశాన ధనదు (ము-యతిభంగము)
36. మోహ (ము)

ఉ. ఈకడుచోట లేఁ డిపుడిందుఁ జూడఁగ నాడు సన్నిధిం
బాపపులాడె నా వగతుఁ బాయక సంస్తుతి సేయుఁ బొచ్చె దా
నేపునఁ గొల్చుచున్న హరి యిచ్చట సిద్ధమువచ్చి కావ నీ
యూ పనిసూత పుత్త్రకములాడక విని వధింపుఁ డుగ్రులన్. 74

క. అనవుడు ఘోరాకృతు లగు
దనుజులు నిశితాస్త్ర శస్త్రధారణభుజులై
విని ప్రహ్లాదుని సుట్టుము
బని గుఱికట్టుటయును నతఁ డచంచలమతియై. 75

తే. కడఁగి విష్ణుని హృదయంతరమున నమ్మ
సల్పి యష్టాక్షరస్ఫుట నియతిఁ జెంది
చటుల శస్త్రాస్త్రసంఘంబు సరకు గొనక
కొండపాడవునఁ గదలకయుండె నతఁడు. 76

క. తోఁపుర బాలాదుల నతి
భీమంబుగఁ బొడువ నతఁ డభేద్యాంగుఁడై
యోమియు మిసిమింతుఁడుగా
బామోదంబుఁ బొందియుండె హరిసంస్మరణన్. 77

తే. దనుజవీరుల శస్త్రాస్త్రతతులు దైత్య
తనయు మైఁ దాఁకి కల్హారదళము లట్ల
తునుకలై ధాత్రిమీఁదటఁ దొరఁగె విష్ణు
భక్తు లగువారి కెందు నాపదలు గలవె! 78

వ. ఇట్లు మహాత్ము శరీరంబు సోఁకిన శస్త్రాస్త్రంబులు వికీర్ణంబు
లగుటయు దానవవీరులు విస్మయాకులితమనస్కులై హిరణ్య
కశిపు సన్నిధి కరిగి యుత్తాలం గెఱింగించిన నతండు కోపోద్దీపిత
మానసుండై తనయుం గనుంగొని వాసుకి ప్రభృతి [87] మహా
భుజంగంబుల రప్పించి యిట్లనియె. 79

ఉ. మహోగ్ర భుజంగముల (ను)

తే. పుత్త్రరూపున బొంకింపఁ బుట్టినట్టి
పాపకర్ముఁడు వీఁడు నాపగతుఁ డయ్యెఁ
జటులతరమైన మీ విషజ్వాల లొలుకఁ
గఱచి యీ దుష్టుఁ జంపుఁడు కసిమసంగి. 80

చ. అనుడు మహావిషాహులు భయంకరమూర్తులు దాల్చి దైత్య రా
ట్తనయుని యంగము ల్గఱవఁ దా మదిఁ గొంకక వైనతేయ వా
హను మదిలోన నిల్పుడును నాతని దేహమునోఁకి దంతముల్
దునిసి విషంబు లొల్కుచును ద్రుళ్లుచు ధారుణిఁ ద్రెళ్లె నయ్యహుల్.

తే. వైనతేయు సహస్రంబు వచ్చి యపుడు
గదిసి దుష్టోరగంబులఁ గసిమసంగి
ద్రేయ రుధిరంబు గ్రక్కుచు విహ్వలించు
నహులఁ గనుఁగొని వెఱఁగంది యసురవిభుఁడు. 82

వ. అతికోపాయత్తచిత్తుండై దిగ్గజంబుల రావించి యద్దురాత్ముని
నిప్పుడ వధియింపుండని నిర్దేశించిన. 83

చ. అగ్గలమైన రోషమున నద్రిసమానములై చెలంగు న
ద్దిగ్గజము ల్వడిం బొదివి దిగ్గనఁ గొమ్ములఁ గ్రుమ్మి కాలు మై
మ్రగ్గఁగఁ ద్రొక్క నాతఁడును మాధవు సంస్మరణంబ యూఁతఁగా
బెగ్గిలకుండె దంతములు భిన్నములై యవి యుక్కు దక్కఁగన్.

ఆ. కరులు[38] బెదరి పాఱఁ గనుఁగొని దైత్యేంద్రుఁ
డాగ్రహమున సుతుని నుగ్రదృష్టిఁ
జూచి వీని నిపుడు సురిఁగి పోవఁగ నీక
యుగ్గివైచి చంపుఁ డనుచుఁ బంచె. 85

వ. ఏమచటయు భీషణాకారు లగు యాతుధానులత్యంత రోషా
వేశంబునం బ్రహ్లాదునిఁ బట్టుకొని పోవుచు నిట్లనిరి. 86

38. తెరలిపాఱి (ము-తి-హై)

ఆ. తండ్రి గురువు రాజు దైవంబు నీకును
[39] దనుజ విభుఁడ యతని పనిచినట్లు
చేసి [40] బ్రతుకవచ్చుఁ జెడనేల యిహపర
సిద్ధి నీకుఁ గలుగుఁ జిన్నిపడుగ! 87

క. ఎక్కడి [41] వెడ బుద్ధులు నీ
వెక్కడ హరియెక్క డితఁ డిప్పుడు చంపన్
దిక్కెవ్వరు నినుఁ గావఁగ
నక్కట [42] మాబుద్ధి నెగడ పన్నకుమారా! 88

క. అని యీగతి బోధింపఁగ
విని పలుకక యున్న వాడు వీసతి బ్రహ్లా
దునిఁ గట్టి వహ్ని [43] లోనడు
కొన వైచిరి నిఫలంబుగ గుడువు మటంచున్. 89

తే. అట్లు వైచినఁ బ్రహ్లాదుఁ డాత్మయందు
నబ్ధిశయనుని నిల్పి యేకాగ్రబుద్ధి
నిలిచియుండఁగఁ దామరకొలను భంగిఁ
జల్లనై యుండె నమ్మహాజ్వలన మపుడు. 90

వ. ఇట్లు మహానలంబునం దన తనయుండు మృతుండు గామికి నత్యంత రోషాద్భుతంబులు మనంబునం బెనంగొన హిరణ్యకశిపుండు సూపకారులం బిలిచి యున్నంబుతో మహావిషంబు వెట్టించిన నమ్మహాత్ముండు న య్యన్నంబు విష్ణునకు సమర్పణంబు చేసి తత్ప్రసాదంబు భుజించుటం జేసి యది యమృతాన్నంబై జీర్ణించె నంత మఱియు ననేక ప్రకారంబులం గొడుకుం బరిమార్పం దలంచి

39. నతడు నేమి చెప్పె నట్ల నీవు (హై)
40. బ్రతుకవయ్య (తి-హై)
41. చెడు (మ-తి)
42. విని (మ)
43. లోపల, గొనివైచిరి (హై)

సముద్రంబున పై పించియు మీఁదఁ బర్వతంబులు ద్రోపించియు నాభిచారంబులు వేల్పించియు శతయోజనోత్సేధంబగు సౌధం బెక్కించి క్రిందఁబడఁ ద్రోపించియు నిదియాదిగాఁ గలుగు ననేక ప్రకారంబులగు మరణోపాయంబు లాచరించిన నతండు విష్ణుపద ధ్యాన పరాయణుం డగుటఁజేసి తండ్రిచేయు క్రూరకర్మంబులు తనయందు నీచునకుం జేసిన యుపకారంబులుంబోలె విఫలంబు లగుటయు దైత్యేంద్రుండు విస్మయ భయభ్రాంత చేతస్కుండై యొక్కనాడు పేరోలగంబున నుండి కొడుకు రావించి యతనిం గనుంగొని సానునయంబును సగౌరవంబునుంగా నిట్లనియె. 91

సీ. శంభు నారాధించి సకల జీవులచేతఁ
నని౽ జావులేకుండ నట్టివరము
పడసి దేవతలకు భయముగా వర్తించి
ముల్లోకములు నేను మొనసి యేలి
యవనిపై నాకంటె నధికులు సములును
లేకుండ విక్రమలీల నెఱపి
క్రతు కర్మముల కెల్ల కర్తయు భోక్తయు
నితఁడు నా[44] నెప్పుడు నుతికి నెక్క

తే. యప్రతీపప్రతాప సౌఖ్యముల నెగడి
పగతుఁ డెవ్వఁడు లేకుండఁ బరఁగునట్టి
నాకుఁ బుత్రుండవై పుట్టి[45] నన్ను విడిచి
యిట్టిదైన్యోక్తులాడంగ నేల నీకు? 92

మ. [46]ధర నీకొల్చుచు నుండు విష్ణుఁడనఁగాఁ డానెట్టివాఁ డాతఁడా పరతత్త్వంబు చరిత్ర మెట్టిది బలప్రఖ్యాతి యేపాటి యె య్యెవ్వరితో నెప్పుడుఁ గూడియుండు నతనిన్ వర్ణించె దేక్రొద్దు నా సరిగా నిప్పుడు నాకుఁ జూపవలయున్ సమ్యగ్విధిన్ బుత్త్రికా! 93

44. నెల్లెడ (తి-హై)
45. నయము (హై)
46. ధరనే యేలుచునుండ (హై)

క. ఆ విష్ణుఁడు నను బొడగని
పోవక పాదమూలనే భువనము లెఱుఁగం
దేవుఁడని కొల్చు వాఁడను
ని వాడిన మాటలెల్ల నిజము కుమారా! 94

వ. అనిన విని బ్రహ్మాండుడు దరహసితవదనుం డగుచుఁ దండ్రి కిట్లనియె. 95

సీ. హరిమహత్త్వము చూడ వది పంచాశ్యనగరో
[47] చరపుం ధాతకు మునివరులకైన
నారాయణుండు సనాతనుం డవ్యయుఁ
డ్రపుఁ డంచితాత్ముఁడు పరమధాముఁ
డన నొప్పు సర్వాత్ముఁ డందు నుండుటఁ జేసి
వాసుదేవాఖ్యుఁడై వఱలుచుండు
సర్వంబు దానయై సమనఁ బోషించుట
విష్ణుం డనంగ గా వెలయుచుండు

తే. సకల జగముల జంగమస్థావరాత్మ
లందు దాను న నవి తనయందునుండు
హరికి నన్యంబు ధర నొక్కఁ డరయఁ గలదె?
యమ్మహాత్ముఁడ లెదచిత్తు లరసి చూడ. 96

తే. అంబుజాక్షుఁడు కనకపీతాంబరుండు
శార్ఙ్గ కౌమోదకీ శంఖ చక్రహస్తుఁ
డరయఁగఁ ద్రిపాద్విభూతి నుం దవతరించి
పాదవై భవలీలమైఁ బరఁగుచుండు. 97

క. చెలఁగి తనుఁ గొలుచువారల
తలఁపులఁ బొడచూపు భక్తి తాత్పర్యముతోఁ
దలఁపని వారల ఎలఁపులఁ
గలిగియుఁ బొడచూపఁ డెపుడుఁ గమలాక్షుఁ డిలన్. 98

---

47. చర మద్భుతము ము నివరులకైన (మ-తి-హై)

తే. ఎఱుక నీయంత యెవ్వరు నెఱుఁగ రీవ
యెఱుఁగు దచ్యుతుమాయ ని న్నెఱుఁగ నీదు
కన్నతండ్రివి గాన నక్కటిక వొదమి
చేటుకోర్వక చెప్పెదఁ దేటపడఁగ. 99

క. [48] నీ కీ రాజ్యం బొసఁగిన
యా కరకంఠుండు విష్ణు నలికపుఁ జెమటం
దూఁకొని పుట్టిన శిశువని
నీ కీ యెఱుకేల గలుగనేరదు తండ్రీ! 100

తే. అవని యుదకంబు వహ్ని వాయువు నభంబు
చంద్రసూర్యులు తారలు జలధు లద్రు
లగ్నియును విష్ణురూపంబు లగుటఁ జేసి
యమ్మహాత్ముఁడు విశ్వంబునందుఁ గలఁడు. 101

చ. అనవుడు వ్రేటువడ్డ భుజగాధిపు కైవడిఁ బొంగి మ్రోఁగుచున్
ఘనతర విస్ఫులింగములఁ గ్రాలెడి కన్నుల దంతఘట్టన
ధ్వనియును నట్టహాసము[49] నడల్చెను దిక్కులు వ్రయ్యఁ జేయఁగాఁ
బెనఁగొను కిన్క వాలు జళిపించుచు దైత్యుఁ డుదగ్రమూర్తియై.

తే. తనయు దెసఁజూడ నప్పు డాస్థాన మెల్లఁ
గలఁగె నంభోనిధు ల్పొంగి కలఁగఁ బడియె
నుడుగణంబులు నలుదెసం బడఁగఁ దొణఁగె
నినుఁడు గతిదప్పె నగ్నులు హీనుఁగు పడియె. 103

వ. అప్పు డఖిల జగత్ప్రళయకాలాకారుండై హిరణ్యకశిపుండు ప్రహ్లా
దున కిట్లనియె. 104

48. ఈ రాజ్యము నీ కొసగిన మారుని, శత్రుండు పుట్టె మాధవు
చెమటన్, నేరుపు తెలియవు మూఢుఁడ, వీరాకారమును
ముడుగు వెట్టితివి జనకా (హై)

49. బెనఁగొని కింకవాలు (ము)

ఉ. ఓరి! దురాత్మ! దైవమని యొక్కరు నాకడఁ బ్రస్తుతించుచున్
[50] నోరికి వచ్చినట్లు అతు నొవ్వక యిందుఁ జూపుమంచుఁ దా
జేరువనున్న కంబ మఱచేత మహాధ్వని మ్రుట్ట వ్రేయుచున్
గ్రూరకృపాణ మెత్తి కొడుకుం దెగవ్రేయఁగఁ జూచు నయ్యెడన్.

చ. పిడుగులు పెక్కు పైఁ [51] దొరఁగెఁ బెంపఱి మేరువు వ్రయ్యలయ్యె నా
బెడిదపు మ్రోఁతఁ గర్ణములు బీఁటలు వాఱఁగ [52] మంట లుట్టఁగా
మడిసిన యట్లు ముజ్జగము మ్రాన్పడి మూర్ఛమునింగె నుగ్రతం
గడఁగి పెరిల్లనం బగిలె గంబము మృత్యువిజృంభణంబునన్. 106

తే. సకలజగములు నొక్కట సమసె ననుచు
దివిజగణములు భీతిల్లి దెసల కొదుగఁ
గంబ మటు నూఱువ్రక్కలు గాఁగఁ జేసి
ఘన భయంకరరూపంబు గానఁబడియె. 107

క. ఉడుగణము డుల్ల నలుగడఁ
బిడుగులు పడ ధరణి వణఁక భేదిలి దిక్కుల్
పడలువడ నార్చుచు న్వడిఁ
బొడమె నృసింహుండు దనుజపుంగవు మ్రోలన్. 108

వ. అయ్యవసరంబున నసురపతి దృఢశరస్తంభసంభూత సంరంభ విజృంభణవిహార ప్రళయకాలాగ్ని శతకోటి మార్తాండమండల సదృశ తేజోవిరాజిత మహత్త్వంబున సరభసారుణ జ్వలనజ్వాలా కరాళ క్రూరదంష్ట్రాతాడన కటకటాయమానధ్వాన సమధికాట్టహాస భాసమాన విపుల వదనగహ్వరంబును, నుగ్రారి విగ్రహగ్రహ వ్యగ్ర మహారోషోన్మేషాగ్ని విస్ఫులింగ సంఘాతోద్దీప్త పటునట ద్భ్రుకుటికుటిలరూక్షేక్షణంబులును, గమలభవసంవర్ధి వికటసటాపట

---

50. నోరికి వచ్చెన ట్లఱచె దొవ్వక (ము)
51. బడినఁ బెంపఱి దిక్కులు (హై)
52. మంట లుల్కగా (హై), మంటలొల్కగా (

CENTRAL LIBRARY TIRUPATI.

లంబును, నుగ్రాదివిగ్రహోగ్ర శంఖ గదా శార్ఙ్గ ఖడ్గ చక్ర క్రకచ శూల పట్టిస పరశు కుంత కుఠార కుద్దాల మండలాగ్ర భిండివాల ప్రాస పరిఘ పరశు తోమర ముసల ముద్గర హల కులిశ దండ పాశాంకుశ శక్తి క్షురికాది నానావిధాయుధ విలసిత మేరుమహీ ధరోపమాన కేయూర కటకాంచిత సహస్ర భుజాదండమండలం బును, కౌస్తుభప్రభాపటల దేదీప్యమాన లక్ష్మీకుచ కుంకుమాలం కృతవిశాలవక్షస్థ్సలంబును, నిఖిల బ్రహ్మాండభాండ పరిపూరితకుక్షి స్థలంబును, మేరుమందరాకార హిరణ్యకశిపు పర్యంకాయమాన విపులోరుయుగళంబును, వివిధమణినూపురారావసమేత పారిజాత పల్లవానుకారి పాదారవింద యుగళంబును, పంచాననవదనసమ్మి శ్రితవిశ్రుత మానవశరీరంబును, దివ్యమాల్యాంబరాభరణభూషి తంబును, దనుజసంహారకారణ దారుణమూర్తి యగు నరసింహ రూపంబు గనుంగొని కన్నులు గవుర దైత్యవిభుండు నిశ్చేష్టి తుండై యుండె. ప్రహ్లాదుండు జయ జయ శబ్దంబులు చెలంగ సాష్టాంగ దండప్రణామంబు లాచరించి యమ్మహాత్ముని దివ్య గాత్రంబున సర్వలోక సముద్ర శైల ద్వీపంబులును కేశాగ్రంబుల బ్రహ్మాండంబులును నేత్రంబుల సోమ సూర్యాగ్నులును శ్రోత్రం బుల నశ్వినులును [53] వృక్కంబను బదిదిక్కులును లలాటంబున బ్రహ్మరుద్రాదులును నాసికయందనిలాకాశంబులును వదనంబున నింద్రాదులును లపనంబున సరస్వతియును దంష్ట్రంబున సింహ శార్దూల [54] శరభ మహోరగంబులును గళంబున హిమాచలం బును గండంబులం గులపర్వతంబులును బాహుదండంబుల దేవ తిర్యఙ్మనుష్యులును నాభికుహరంబున నంతరిక్షంబును బాదం బుల మేదినియును రోమంబుల నోషధులును నఖంబుల మహీ రుహంబులును నిశ్శ్వాసంబున వేదవేదాంగంబులును వసు రుద్రా దిత్య విశ్వదేవ మరు దప్సరోగణంబులు సర్వాంగంబులును గలిగి శ్రీవత్స కౌస్తుభ వనమాలాలంకృతోరస్కుండును దివ్యాయు

---

53. చెక్కుల దిక్కులును (హై)
54. శరభాది మృగంబులును (మ)

హస్తుండును సర్వభూతసమేతుండును సర్వోపనిషదర్థ స్వరూపుం
డును నగు న ద్దేవుం గనుంగొని హర్షాశ్రుజలసిక్త శరీరుండునై
పునఃపునః ప్రణామంబు లాచరించుచుండె నంత. 109

ఉ. అప్పుడు రాక్షసుండు హృదయంబున ధైర్యము నిల్పి కన్నులన్
నిప్పులు రాలఁగా నిశిత నిష్ఠురఖడ్గము పూన్చి యవ్విభుం
దప్పక చూచునంత బలుదానవు లొండొరుఁ దెల్పి యాజికిన్
జెప్పగఁ బట్టుగాఁగఁ గలుషించి [55]సముద్యత శస్త్రపాణులై. 110

తే. కదిసి నరసింహుమీఁద నుగ్రముగ నస్త్ర
శస్త్రములు వైచి య ద్దేవు [56]సటలఁ బొడము
పటు మహానలశిఖలచే భస్మమైరి
కసవుఁ బ్రోవులు శిఖిచేతఁ గాలినట్లు. 111

తే. సరభసమునఁ బ్రహ్లాదుని
పరివారము దక్క దనుజపతి సేనల నొ
క్కరుఁడైనఁ జిక్కకుండఁగ
[57]నరసింహు సటాగ్ని యేర్చె నక్తంచరులన్. 112

క. అంతయుఁ గనుఁగొని దైత్యుం
డంతకు పైఁగవియు నరుని యాకృతిఁ దన దు
ర్దాంత కృపాణము గొని యా
వంతయు నరవాయి గొనక హరిపైఁ గవిసెన్. 113

వ. ఇట్లధిక సాహసుండై గవిసిన హిరణ్యకశిపు నధికక్రూర దారుణ
దహన విస్ఫులింగరూక్షేక్షణంబుల నిరీక్షించి నారసింహుండు. 114

క. కరమును ఖడ్గంబును నొక
కరమున వెస నొడిసి తివిచి కడువడిఁ ద్రోచెన్
సురవైరి నధికవాయువు
దొరసి మహాతరువుఁ గూలఁ ద్రోచిన భంగిన్. 115

---

55. సముద్భట (ము) 56. చటులరోష (ము)
57. నరసింహా శరాగ్ని (ము)

వ. ఇట్లధిక బలపరాక్రమంబు దగు నతనిం బడవైచి. 116

క. పులి పట్టిన వృషభము గతి
మెలగంగ మిడుకంగ వెఱచి మిటమిటఁ జూడన్
బలుదైత్యుఁ దిగిచి యూరు
స్థలమున నిడి మోము చూచి తగ నిట్లనియెన్. 117

తే. చనదు దితిసుత విష్ణుదూషణము సేయు
ననఘు సద్భక్తు బఱచిన యట్టి [58] ఫలము
గుడువఁ దఱియయ్యె నీ విప్డు గుడువు మనుచుఁ
దెనఁగఁ బడనీక చేత నాసనము వ్రేసె. 118

మహాస్రగ్ధర.
స్ఫురదుద్యన్మూర్తి యొప్పన్బొరి నిటలదృగుద్భూత పైశ్వానరార్చుల్
ధరయెల్లం బ్రేల్చ దంష్ట్రోత్కరము లవర నక్తంచరాధీశు వక్షం
బురులీల న్వజ్ర తీవ్రాయుధ నఖములచే నుద్ధతిన్వ్రచ్చి రక్తం
బరుదారం జల్లుఁ జూచు న్నహహ యనుచు బిట్టార్చుఁ బేర్చున్విదల్చున్.

క. నరసింహుం డీ విధమున
[59] సరభసగతిఁ గేళి సలుప జవమతి పుణ్యో
త్తరమూర్తి దనుజపతి యా
హరి ముఖమునఁ జూడ్కి నిలిపి యసువులు విడిచెన్. 120

మ. దనుజాధీశ్వరు గిటఁజంపి పడి సంఘర్షోచిత త్గాత్రముస్
ఘనరౌద్రంబున నూఱు వ్రయ్యలుగ వీఁకన్ జీఱి యాంత్రాళిన్
వనమాలాకృతిగా ధరించి మదదుర్వారోద్ధతిన్ బేర్చి తా
ననివార్యంబుగ నాడుచుండె నరసింహాధీశుఁ డత్యుగ్రతన్. 121

వ. ఆ తెఱంగున నత్యంత తేజోద్దామ దుర్నిరీక్ష్యుండగు నరసింహ
మూర్తిం గనుంగొని దివిజగణంబులు భయాక్రాంత చిత్తులై

58. విధము (ము)
59. సరభస రణకేళి జూవ (హై); సరభస రణకేళి సలువ (తి)

మనంబుల భీతిగొనక నిమ్మహారౌద్రం బెట్లుంగి నుపసంహరింతు
మని యూహించి మనంబుల హిరణ్యవర్ణయు సర్వోపద్రవ నాశ
నియు విష్ణునిత్యానపాయినియు సకలలోకమాతయు నగు నమ్మహా
లక్ష్మిం దలంచి నమస్కరించి పూజాజపధ్యాన విశేషంబుల నారా
ధించిన నద్దేవతా సమూహంబుల ముందట. 122

క. నాలుగు [60] భుజములు గలిగి వి
శాలాక్షులు సుమదుకూల చందనమణి భూ
షాలియుఁ దొలుపొందఁగఁ గమ
లాలయఁ బ్రత్యక్షమయ్యె నధికవిభూతిన్. 123

వ. ఇట్లు ప్రత్యక్షంబైన యమ్మహాలక్ష్మికి నెలదలు నమస్కరించి
కృతాంజలులై యిట్లనిరి. 124

తే. తల్లి కల్యాణి త్రిభువనాధారమూర్తి
యెల్లజగముల కభయంబు లిచ్చి తొవు
మఖిల దుస్సహుఁడై పేర్చు నాదిపురుషు
సౌమ్యుఁ గావించి జగముల జాలియుడుపు. 125

క. అని వేడుకొన్న లక్ష్మియు
మనతేజస్విని నృసింహుఁ గమిఁగొని వినయా
వనత యయి యల్ల డగ్గఱి
వినుతింపఁగ దొణఁగె వేదవేద్యు నకుంఠున్. 126

మత్తకోకిల. దేవదేవ పురాణ పూరుష దివ్యదృష్టి ప్రసన్నతన్
దేవసంఘముఁ జూడుమా వుడు దేవి సల్లనఁ జూమచున్
సావధానతఁ గోపమున్ రిపుచండగాత్రము డించి యిం
పావహిల్లఁగ లక్ష్మినుంచె నిజాంక పీఠముపైఁ దగన్. 127

---

60. భుజములఁ బొలిచి వి, శాలాక్షి దుకూలమాల్య (హై)
భుజములప్రేత విశాలాక్షులు ప్రసద్గుమాల (పు.)

వ. ఆ యవ్వసరంబున సకల బృందారకులును మహామునులును
నానావిధ స్తోత్రంబులు జయనినాదంబులు నింగిముట్ట సాష్టాంగ
దండప్రణామంబు లాచరించిన నమ్మహాత్ముండు కరుణాసుధార్ద్ర
దృష్టిం గటాక్షించిన నందఱుఁ బరమానందభరిత హృదయులై
కరకమలంబులు మొగిచి యన్నరకేసరి కిట్లనిరి. 128

మ. తగ నీ తేజము మూఁడులోకముల దీప్తంబై జగత్పూర్ణమై
యొగి నింతంతనరాక పాదములు బాహుల్ పెక్కులై సర్వ లో
కగరిష్ఠంబగు నీమహత్త్వ మిటు చక్కం జూడరాకున్న ది
ట్లగు రూపం బుపసంహరించి కడుసౌమ్యాత్ముండవై యుండవే.

వ. అని యభ్యర్థించిన బృందారకులం గృతార్థులం జేసి యా మ్మహా
తేజం బుపసంహరించి. 130

సీ. శరదిందు సంకాశ సౌమ్యవిగ్రహమును
భాసురామృత శుభ్ర కేసరములు
వ్యాకోచ నవపుండరీక నేత్రంబులుఁ
జండాంశు సన్నిభ కుండలములుఁ
గల్పశాఖాయూఢ ఘనబాహు[61] శాఖలు
నురుజపాసంకాశ[62] కరతలంబులు
కటక కేయూరాది ఘన భూషణంబులుఁ
గౌస్తుభాయుక్త వక్షస్స్థలంబు

తే. శంఖవరదాభయాది హస్తములుఁ గ్రాలఁ
జెలఁగి వామాంకమునను శ్రీలలన వెలుఁగ
మహిత సౌభాగ్య సౌందర్యమహిమఁ దనరి
దేవతల మ్రోల నరసింహదేవుఁ డొప్పె. 131

వ. ఇట్లతి సౌమ్యస్వరూప భాసురమూర్తి యగు నరసింహరూపంబు
గనుంగొని దేవముని సంఘంబులు పరమానంద సింధుతరంగిత
చేతస్కులై రత్న కుంభ సుధాజలంబుల న ద్దేవు నభిషిక్తుం జేసి

61. యుగళంబు (మ)
82. ఉరయుగములు (తి)

63 దివ్యాంబరాభరణ గంధధూప దీపాద్యుపచారంబుల నమస్కృతి
పూర్వకంబుగాఁ బూజించిన ప్రసన్నుండయి యమ్మహాత్ముండు
వారల కభీష్టంబు లొసంగి దేవతా 64 సమూహంబు లోపల నున్న
భక్తవత్సలుండు. 132

తే. మహిమ విలసిల్లు నసుర సామ్రాజ్యమునకుఁ
గరుణఁ బ్రహ్లాదుఁ బట్టంబు 65 గట్టఁ బంచె
నవ్యయుం బగు భక్తియు నచలసుఖముఁ
దలఁపుగతి నిచ్చి యాతని ధన్యుఁ జేసి. 133

వ. అట్టియెడ. 134

ఆ. పుష్పవృష్టి గురిసె భోరున దివిఁగం
దుములు మ్రోసె సకలసురలు నుతులు సేయ
సకల దేవతలును జయపెట్టి రంతర్హి
తాత్ముఁ డయ్యె నప్పు డవ్విభుండు. 135

క. అమరగణంబులు మునులును
దమ తమ సదనముల కరిగి తగఁ దొల్లిటియ
ట్లమిత 66 మహావిభాగంబులు
సమధిక గంధర్వగాన సౌఖ్యోన్నతులన్. 136

వ. అఖిలజనంబు లంత మహాతుష్టులై సుఖంబు లనుభవించుచుండిరి. హిరణ్య
కశిపు పురంబున సకలలోకంబు లుల్లసిల్లె. జనార్దను ప్రసాదం
బునం బరమ వైష్ణవపరాయణుండు ననవరత ధర్మశీలుండు నగు
ప్రహ్లాదుండు దక్షిణ మహామహీరాజ్యంబు ననుభవించుచు నశ్వమే
ధాది మహాధ్వరంబులు సకల దానంబులు నాచరించి నరసింహ

---

63 దివ్యమాల్యాంబరా (ము-తి)
64. సమూహంబులు గొల్వనున్న (మ-తి)
65. గట్టిమెచ్చి (గం)
66. విభాగంబులతో (ము)

పదార్చననిరతుండై [67] పెద్దగాలంబునకుం బరమ యోగి గమ్యం
బును సనాతనంబునగు విష్ణుపదంబుఁ బొందెననిచెప్పిమఱియును.

క. ఘనపుణ్యుండగు ప్రహ్లా
దుని చరితము పరమభక్తితో ననిశంబున్
వినువారు దురితసంఘం
బునఁ [68] బొందక హరిపదంబుఁ బొందుదు రెపుడున్. 138

వ. అని నరసింహు మాహాత్మ్యం బానతిచ్చి మహాదేవుండు పర్వత
రాజనందనం గనుంగొని యింక వామనావతారంబు చెప్పెద నాక
ర్ణింపు మని యి ట్లనియె. 139

శ్రీవామనావతార కథ :

క. గిరినందన! విను చెప్పెదఁ
బరమేశ్వర దాసుఁడైన ప్రహ్లాదునకున్
వరపుత్త్రుఁడగు విరోచనుఁ
డురుతర సామ్రాజ్యవిభవ మొందుచునుండెన్. 140

ఆ. అతని సుతుఁడు బలి మహాగ్నికల్పుఁడు శుచి
సత్యసంధుఁ డధిక [69] సత్త్వధనుఁడు
విష్ణుభక్తుఁ డఖిలవిదుఁడు సర్వేంద్రియ
జిత్తు దానరతుఁడు శిష్టసుతుఁడు. 141

చ. అతఁడు సమస్తదైత్య దివిజావలి నింద్రపురస్సరంబుగా
నతులితనీతి విక్రమసమగ్రత పెంపున నోర్చి విష్టప
త్రితయము నాక్రమించి యధికస్థిరమై తన శాసనంబ య
ప్రతిహతమై వెలుంగ ననపాయ సుఖస్థితి నేలె నొక్కఁడున్. 142

వ. తత్కాలంబునందు. 143

67. పెద్దకాలంబు రాజ్యంబు చేసి (హై)
68. బొరయక (హై)
69. శౌర్య (,,)

సీ. కృషి సేయకయు భూమిఁ గెరలి సస్యంబులు
    నిండి యెల్లప్పుడుఁ బండుచుండు
ఫల పుష్పభరితమై పాదపంబులు గ్రాలు
    మొదవులు కడుఁజేఁపి పిదుకుచుండుఁ
దమతమ ధర్మముల్ తప్పక హరిపదా
    ర్చనల వర్తించుచు సర్వజనులు
భయము రోగంబును బగయును వగయు లే
    కత్యంత శుభలీల ననుభవింప

ఆ. నింద్రుఁ దొట్టి దివిజులెల్లను గింకరు
లై చరింప విభవ మతిశయిల్ల
నిఖిల దిక్ప్రవర్తి నిత్యప్రతాపుఁడై
యు బ్బలీంద్రుఁ [70] డేలు నతిముదమున. 144

వ. ఇ ట్లత్యంత బలపరాక్రమ సంపన్నుండు నపార చతురంగ బల
సమేతుండును నై త్రైలోక్యైశ్వర్యంబు దానె యనుభవించు
చున్నంత. 145

ఆ. [71] భ్రష్టమైన దేవరాజ్యంబుఁ గనుఁగొని
యదరి యింద్రజననుఁడైన యట్టి
కశ్యపాఖ్యుఁ డాత్మకాంతాసమేతుఁడై
[72] యధికతర తపస్సమాధిఁ దగిలి. 146

క. సతతోపవాస నియమ
వ్రతపూజావిధుల భక్తవత్సలు విష్ణున్
ప్రతిదివసము నర్చించుచు
శతదశవర్షములు నిష్ఠ [74]సలుపుచు నుండెన్. 147

---

70. డేలె (హై), డుండె (మ-తి)
71. దేవరాజ్యంబు గనుఁగొని దృఢముగాను (హై)
72. యధికతరసమాధి నలరి యపుడు (తి)
73. సలుపగ నంతన్ (మ-తి-హై)

ఉ. ఆ మునిపుంగవు ప్రాంజలికి నర్మిలి మెచ్చి మురారి పుండరీ
కాయతలోచనుం డలరు నుదాత్త ముఖాంబుజుఁ డంబుఁ బీతకౌ
శేయుఁడు గౌస్తుభాంక తులసీయుత వక్షము ఖడ్గ చక్ర [74] శం
ఖాంచిత బాహులం గలిగి యుండఁగ [75] నాయకుఁడై ముదంబునన్.

వ. లక్ష్మీసమేతుండై ప్రత్యక్షంబైన యన్నీలవర్ణుం గనుంగొని హర్ష
నిర్భరమానసుండై కశ్యపుం డదితిసమేతుండై పునఃపునః ప్రణా
మంబు లాచరించి కేలుదమ్ములు ఫాలంబునం గదియించి యి
ట్లని స్తుతియించె. 149

సీ. దేవ! యనంత! నమస్తే నిత్యలక్ష్మీశ!
సర్వజ్ఞ! సర్వేశ! సర్వసులభ!
సర్వాత్మ! శివ! సృష్టిసంహారకారణ!
హరి! కృష్ణ! యాదిమధ్యాంతరహిత!
విశ్వ! విశ్వేశ్వర! వేదవేదాంతగ!
సర్వజగన్మిత్ర! [76] సౌమ్యరూప!
ఘనసూక్ష్మవిగ్రహ! కల్యాణగుణపూర్ణ!
యోగిహృద్గేహార్క! యోగిరూప!

తే. నిత్యయౌవన! హరి! కృష్ణ! నీలవర్ణ!
భూమినీళామనోనాథ! పుండరీక
నయన! చతురాత్మ! నిగమవాఙ్మయ చిదాత్మ!
వ్యూహనాకార! ఘనచతుర్వ్యూహ చరిత! 150

తే. పంచకాలికపూజనా పంచరాత్ర!
పంచసంస్కార నిఖిల ప్రపంచరూప!
పంచతత్త్వార్థ మునిమనః పంకజాత
చంచరీక! ఘనపాంచజన్యహస్త! 151

74. శంఖ చక్రాయుధ (తి-హై)
75. నాయకుడై (,,)
76. గాత్ర (తి), మూర్తి (ను)

తే. భక్తవత్సల! బంధనిర్ముక్త చరిత!
వరద! పరమాత్మ! గోవింద! వాసుదేవ!
దేవ! మునివంద్యపాదాబ్జ! దేవదేవ!
నీకు మ్రొక్కెద! రక్షించు నీరజాక్ష! 152

క. అని బహువిధములఁ దమఁ గీ
ర్తన సేయఁగ సంతసించి తాపసనాథుం
డమకంప బెదఁయు న మ్మునిఁ
గని గంభీరోక్తు లలియఁగా నిట్లనియెన్. 153

క. మునివర్య! నీదు తపమున
కనురాగముఁ [78]బొందెఁ జిత్త మధిక శుభంబుల్
తనర నిదె నీకు వరములు
మన మలరఁగ నిత్తు ననిన మగువయుఁ దానున్. 154

వ. మఱియును సమస్కరించి కశ్యపుం డిట్లనియె. 155

మ. బలిదైత్యుం డఖిలంబు బాహుబలదర్పంబార నిర్జించి ని
శ్చల సామ్రాజ్యవిభూతి నొందెడు మహోత్సాహంబు సైరింప లే
కలఁతం బొందె సురేంద్రు రాజ్య మది నీ వాలించి సద్భక్త వ
త్సలతం బుత్త్రుఁడవై జనింపుము మహాత్మా! నీవు మద్భార్యకున్.

క. ఇంద్రున కనుజుం డనఁగ ను
పేంద్రాఖ్య వహించి [79]దివిజు లెల్లను నిను మె
చ్చం ద్రిజగంబులు గాంచి బ
లీంద్రుని [80]నిర్జించి మాయ లెసకం బెసఁగన్. 157

క. శక్రుని సామ్రాజ్యమును న
వక్రముగా నిలిపి భక్తవత్సలమతి నీ
విక్రమము నెఱపి యీ వర
మక్రూరత నొసఁగు నాకు నంబురుహాక్షా! 158

77. కలిత (తి-హై) 78. బొంది చిత్త (ము)
79. దితిజు (ము) 80. నిర్జింపు (తి-హై)

క. అని వేఁడుడు సటు చేసెద
ననుచు జనార్దనుఁడు నపుడ యంతర్ధానం
బునఁ బొందెఁ గొంతకాలము
చనుచుండఁగ నదితి గర్భసంభవంబునకున్. 159

క. శ్రీయువతీశ్వరుఁ డగు నా
రాయణుఁ డరుదెంచి సుస్థిరత వసియింపన్
వేయేఁడులు జరగుటయుఁ దను
నాయెడ బలి విష్ణుసత్రమను నధ్వరమున్. 160

వ. ఉపక్రమించి సకల నిర్జరులు సుం డని కనుచరులై వర్తింప నఖిల
మునిజన సమ్మతంబుగా సత్యధర్మపరాయణుం డగు నబ్బలీం
ద్రుండు ...రసా వైదికవిధానంబునం గ్రతుదీక్షితుండై యున్న
యవసరంబున. 161

తే. సహిత మేఖల దండ కమండలువులుఁ
బుండరీకాయతాక్షులుఁ బొలుపు మిగుల
నదితిగర్భంబునం దున్న యాదిపురుషుఁ
డర్థి వామనరూపమై యవతరించె. 162

వ. అప్పుడు. 163

క. మునిగణములు నింద్రాదులు
మనమున హర్షించి సవ్యమధురోక్తులఁ ద
న్వినుతింపఁగ వారలఁ గని
వనజోదరుఁ డొగిఁ బ్రసన్నవదనుం డగుచున్. 164

వ. కనుఁగొని యిట్లనియె. 165

క. ఎయ్యది మీకు నభీష్టం
బెయ్యది కృత్యంబు నాకు నెఱిఁగింపుఁడు మీ
రియ్యెడ[81] నిర్దైన నపుడు
న న్సన్నుతోక్తములు పలికి రచ్యుతుతోడన్. 166

81. నేటికి (తి-హై)

తే. బలి మహాధ్వర [82] కృత్య ముపక్రమించి
దీక్ష గైకొన్నవాఁడు నీ వి క్షణంబ
యతని కడకేగి భూదాన మడిగి [83] నెమ్మి
నాతరాజ్యంబు మా కిమ్ము లోకవంద్య! 167

వ. అని యభ్యర్థించిన నట్ల సేయుదు నని యమ్ముకుందుం డా
క్షణంబ. 168

సీ. కుడిమూఁపుపైఁ జిన్ని గొడుగు చెన్నొంద దా
పలఁ గమండలు దండములు వెలుంగ
నునుఁ గప్పుగల మృగాజినముతోఁ గనుపట్టి
నినుపారు మేలి జన్నిదము [84] గ్రాలఁ
గర మొప్పఁ దెల్ల దామరలతోఁ బురుడించు
కలికి కన్నులకాంతి గడలుకొనఁగ
నవకంపు గోఁచియు [85] నాలిముంజియుఁ గానఁ
బడ [86] జాఱుకొనఁ పచ్చపటము మెఱయ

తే. వ్రేలు సిర దూల దర్భపవిత్ర మొప్పఁ
బట్టె వర్ధనపూను వేల్మి బొట్టుఁ దనర
నల్ల నల్లన బలియున్న యాగశాలఁ
జేరఁ జనుదెంచెఁ గపటపుఁ జిన్ని వడుగు. 169

క. కెలఁకులు చూచుచుఁ బ్రజఁ గని
యులికిన గతిఁ దొట్రుపడుచు నొక్కొక యెడలన్
నిలుచుచు వెడవెడఁ గునియుచు
బిలిబిలి మంత్రంబు చెప్ప సెలవులు గదలన్. 170

82. మిప్ప డుపక్రమించి (హై)
83. నాక, లోకరాజ్యంబు (తి-హై)
84. వ్రేల (హై)
85. నార (తి-హై)
86. జాదుకొను పచ్చతడుపు (మ-తి-హై)

వ. ఇట్లు సుపర్వ మనఃపర్వంబుగ సర్వేశ్వరుం డ బ్బలీంద్రుండున్న
యాస్థానమండపంబు దఱియం జనుదెంచి. 171

క. [87] చూపఱు తనుఁ గని సవ్వఁగఁ
జూపఱమున నిక్కినిక్కి చదువుచుఁ జేతుల్
చాపుచు దీవించుచుఁ బొడ
[88] చూపె బలీంద్రునకు దైత్యసూదనుఁ డెలమిన్. 172

వ. ఇ వ్విధంబున నిల్చిన యా వ్వటుకుమారుం గనుంగొని ప్రహ్లాద
పౌత్త్రుం డాహ్లాదరసభరిత హృదయుండై ప్రత్యుత్థానంబు చేసి
యెదురువచ్చి నమస్కరించి తోడితెచ్చి యున్నతాసనం బిడి
యర్ఘ్యపాద్యాది విధులం బూజించి పులకితశరీరుండును గద్గద
కంఠుండు నగుచు నా బ్రహ్మచారి కి ట్లనియె. 173

ఉ. ఏ దెసనుండి వచ్చితి మహీసురసత్తమ! నీ పదద్వయం
బాదటఁ గొల్వఁ గాంచితిఁ గృతార్థుఁడ నైతి ధరిత్రి నెల్లెడ
న్వేదమయుండ వై న నిను విష్ణుసమానునిఁగాఁ దలంతు నీ
కేది యభీష్టమైనఁ [89] దగ నిచ్చెదఁ గొంకక [90] వేఁడు నావుడున్.

క. ఆ వటుముఖ్యుం డిట్లను
భూవల్లభ! [91] యుగ్నికుండమున కిమ్మగు చో
టీ వసుమతి నా యడుగున
వావిరి మూఁ డడుగు లడుగ వచ్చితి నీవే. 175

---

87. భూపతి గనుఁగొని (ము)
88. చూపి (ము)
89. సది యిచ్చెద (ము)
90. చెప్పు (హై)
91. యజ్ఞ (హై—తి)

తే. విను ! మకించనుండై యున్న విప్రునకును
ధరణి యింగుష్ఠమాత్రము దానమిచ్చు
నట్టి పుణ్యుండు భూపాలుండై జనించు
నఖిల దేవతలును దృప్తు లగుదు రందు. 176

క. క్షితి దానమిచ్చు నతఁడును
నతి [92] వేడ్క బరిగ్రహించు నతఁడును దురిత
చ్యుతులై శతవత్సరములు
శతముఖు లోకమునఁ గ్రీడ సలుపుదు రెలమిన్. 177

వ. అట్లు గావున నే దానంబులును భూదానంబునకు సదృశంబులు గా నేరవు. [93] నేఁడు వసుంధరా దానంబిచ్చి యుభయ లోకంబులం గీర్తి సుకృతంబులు వడయు మని పల్కి వామనుండు మఱియు ని ట్లనియె. 178

క. ఇది యేమి వేఁడె నితఁడని
మది వగవక దారవోయు మమజేశ్వర ! పెం
పొదవఁగఁ గోరిన యర్థం
బిది యిచ్చుట ము జ్జగంబు లిచ్చుట మాకున్. 179

వ. అని పలుకుటయును హర్షనిర్భర చేతస్కుండై వైరోచనుండు.

ఆ. పుట్టి నేర్చుకొనెనొ ? పుట్టక నేర్చెనో ?
చిట్టిబుద్ధు లిట్టి పొట్టివడుగు
పొట్టనున్న వెల్ల [94] భూమెలు నని నవ్వి
ధరణి ధారవోయఁ దలఁచు నపుడు. 181

92. కాంక్ష (తి-హై)
93. నాకు ఈ (,,)
94. భూములు (,,)

వ. అతని పురోహితుండు కపటాఢ్యుఁడు శుక్రుఁడు లేచివచ్చి త
త్పతి కెడఁబొచ్చి యిట్లనియె బ్రాహ్మణమాత్రునిఁగాఁ దలంచె; ద
చ్యుతుఁ డితఁ; డెందు [95]నీఁగు మహోన్నతి మాన్పఁగ దేవతార్థమై
యతిశయలీలమై నదితియం దుదయంబయి వంచనస్థితిన్. 182

క. మూఁ డడుగులంత మేదిని
[96]వేఁడుచు ని న్నోటు పఱచి వేగమ యితఁ డీ
మూఁడు జగంబులు [97]కొలఁగొను
వాఁడై యిట వచ్చినాఁడు వాసవు కొఱకున్. 183

ఆ. అట్లు గాన నీతఁ డడిగిన ద్రవ్యంబు
లెవ్వియైన వేడ్క నిత్తుగాని
ధరణి యడిగెనేని దారవోయుట నీకు
బుద్ధిగాదు దలఁప సిద్ధచరిత! 184

చ. అనవుడు దైత్యనాయకుఁడు న గ్గురు గన్గొని నవ్వి యిట్లనున్
వినుఁడు మహాధ్వరం బిపుడు విష్ణునిఁ గూర్చి యొనర్చుచున్న చో
బనిపడి యవ్విభుఁడె నను బ్రార్థన చేసిన యేని నాదు జీ
వనము పవిత్రమయ్యె భగవత్పరతంత్రుఁడ నైతి నెల్లెడన్. 185

తే. వాసుదేవుండె యీతఁడై వచ్చెనేని
నింతకంటెను బురుషార్థ మెద్ది నాకు
నెలమి త్రిజగంబు లెనియు నిత్తు నిపుడు
తొడరి యుద్ధంబు చెప్పక తొలఁగుఁ డీరు. 186

క. అని పలికి కపటవటువుం
గనుఁగొని విచ్చేయుఁ డనుచుఁ గడు దాత్పర్యం
బునఁ బాదప్రక్షాళన
మొనరించి సుహార్చలిచ్చి యుల్లము లోనన్. 187

---

95. నీవటు మహత్త్వము (ము-యతిభంగము)
96. వేఁడెను నిను నేఁడు మఱచి వేవేగమ యీ (ము)
97. గొదగొను (ము), గొనదగు (మ), వలగొను (తి)

తే. ఈవు దశకొత్త విష్ణుస్వరూప మనుచు
ధరఁ బదత్రయ మతనికి ధారవోసి
తనర దక్షిణ యొక కొంత కనక మిచ్చి
ముకుళితాంజలియై మ్రొక్కి మ్రోల నిల్చె. 188

వ. మహాత్మా! యల్పకార్యంబునకై యతిప్రయాసంబునం జనుదెంచితి; నన్నుఁ గృతార్థుం జేయఁ జిత్తంబుగలదేని నింక నొక్కటి [98] వేఁడుమనిన నుపేంద్రుండు బలీంద్రున కిట్లనియె. 189

తే. అనఘ మానస! నీచేతఁ గొనిన దాన
[99] మది పవిత్రంబు గావున నల్ప మనకు;
మిదియె నీ రాజ్యమంతయు నీఁగు నాకు
ననుచు వటువేష ముడిగి యత్యద్భుతముగ. 190

ఉ. దిక్కులు నంబురాసులును దేవగణంబులుఁ జంద్రసూర్యులున్
జుక్కలు నాకసంబును వసుంధరయుం [100] దనలోన నిండఁగా
నిక్కి సమస్తలోకములు నిండి సరోరుహ గర్భభాండము
న్వ్రక్కటిలంగ మైఁబెనిచెఁ బెంపెసలారఁ ద్రివిక్రముం డొగిన్. 191

వ. ఇట్లు పెరిగి పంచ శతకోటి విస్తీర్ణంబగు వసుమతీతలం బంతయు నొక్కపదంబున నాక్రమించె నప్పుడుర్వి పట్టుచాలక తత్పదంబు శతయోజనాయుతంబు మిగిలియుండె [101] న విశ్వరూపు తేజో

---

98. వేఁడుమని కరంబులు మోడ్చిన (హై)

99. మతి (తి—హై)

100. త్రిజగంబు నిండగా (మ)

101. నీ విశ్వరూప తేజోమహత్త్వంబు నిశ్శంకం జూడనేరక (ము)

మహత్త్వంబు చక్కం జూడనేరక బ్రహ్మరుద్రాది సురముని సంఘంబు నిమీలితాక్షంబై యుండె న య్యవసరంబున న ద్దేవుండు బలికి దివ్యదృష్టి యొసంగుటయు న వ్విరాడ్రూపంబు గనుంగొని యతండు సమ్మదాశ్రుకలిత కపోలుండై సాష్టాంగదండప్రణామంబు లాచరించి కృతాంజలియై గద్గద గంభీరవాక్యంబుల నిట్లనియె.

క. సతత దయాకర ! నిన్నుఁ గని
కృతకృత్యుఁడ నైతిఁ గృష్ణ ! కేశవ ! లోక
త్రితయము నారాజ్యము న
మ్మతమునఁ గొదయిడక కొలిచి మన్నింపు ననున్. 193

వ. అనవుడు. 194

మ. హరి యోగా కనిపేర్చి బ్రహ్మపద పర్యంతంబుగాఁ బాద పం
కరుహం బల్లన సాఁపుచో దివిజు లాకంపింపఁ జక్రాబ్జ సుం
దరమై పెంపగు తత్పదంబుఁ గని చిత్తప్రీతి నానంద ని
ర్భరుఁడై ధాత కమండ లూదకమునన్ బ్రక్షాళనం బొప్పగన్.

వ. అత్యంత భక్తిం జేయుచుండఁ దత్క్షణంబ. 196

క. ఆ తోయం బక్షయమై
పూతం బగు హరిమహత్త్వమునఁ బూజ్యంబై
ఖ్యాతిగ దిక్కులు [102] నిండి మ
హాతతి నీ [103] రూప మొప్ప నమరాద్రిపయిన్. 197

వ. అతినిబిడంబుగాఁ దొరఁగి య ప్పావనోదకంబు స్సీతయు నలక నందయుఁ జక్షుర్భద్రయు [104] శోభావతియు నను నామంబులు గలిగి నాల్గు ముఖంబులం బావనాపగలై ప్రవహించె నందు. 198

102. నిండె (తి-హై)
103. రూపుదాల్చి యమరాద్రి (తి-హై)
104. శోణవతియు (తి-హై)

తే. రవ్యుత్తరమగు సురగిరి యామ్యభూమి
అందుఁ బ్రసరించెఁ బెనుపొంది నలకనంద
మూఁడు నదులయి యేతెంచె మూఁడులోక
ములను గడమవి పావనములుగఁ జేయ. 199

వ. అవి యెయ్యవి యనిన నూర్ధ్వలోకంబున మందాకినియుఁ బాతాళలోకంబున భోగవతియును మర్త్యంబున గంగయు నసం ప్రవహించె; నందు విష్ణుపదప్రభవయగు గంగం బావనార్థంబుగా ననేక దివ్యవర్ష సహస్రంబులు మ చ్ఛిరంబునం దాల్చి శివస్వరూపుండ నైతిఁ; దజ్జలస్పర్శంబున నెట్టి జనంబులుం బుణ్యలోకంబులు గాంచుటకు సంశయింప వలవదని శంభుండు గిరిజ కెఱింగించి మఱియు నిట్లనియె. 200

ఆ. గంగ గంగ యనుచుఁ గడుభక్తి శతయోజ
నముల నుండియైన నడుఁటు ప్రీతిఁ
దలఁచె నేని దురితతతిఁ బాసి హరిలోక
సౌఖ్య మొందు నతఁడు శాశ్వతముగ. 201

సీ. అట్టి మహాగంగ నఖిల హితార్థమై
యవని భగీరథుండను నృపాలుఁ
డును గౌతముండను మునియును జముదెంచి
యతినిష్ఠతోఁ దప మాచరించి
నను వేఁడుకొని గంగఁ గొనిపోయి రుర్వికి
[105] గౌతమాన్విత యయ్యెఁ బూతయైన
[106] యమ్మహానదియును నతిపుణ్యమూర్తియై
తనరియు గౌతమి యనఁగఁ బరఁగె

105. గౌతమానీతయై పూతయైన (,,)
106. భస్మరాసులమీఁద విస్మయంబుగ బారి పావనంబుగఁ జేయఁ బరగినట్టి (తి-హై)

తే. [107] మఱి భగీరథుచేతఁ దేఁబడిన గంగ
యలర భాగీరథీ ఖ్యాతయయ్యె ధాత్రి
ము విదయిట్టిది గంగా సముద్భవంబు
వింటి గద దీని నాచేత వివిధగతుల. 202

వ. ఇట్టి గంగాచరిత్రంబు ప్రసంగవశంబున నెఱింగించితి నీ పుణ్య కథ వినిన పుణ్యులకు సకల దురిత హరణంబును విష్ణులోక ప్రాప్తియు నగునని చెప్పి మఱియు నిట్లనియె. నట్లు రెండవ పాదంబున నూర్ధ్వ లోకంబు నాక్రమించి నారాయణుండు విరోచన తనయుని కిట్లనియె. 203

తే. అసురవల్లభ ! యిపుడు మూఁ డడుగు లిచ్చి:
తందు రెండయ్యె; [108] నిపు డొక్క యడుగు కొఱంత;
దీని కిపుడేమి [109] [illegible]నియెదు పూని యనుడు
నతఁడు ప్రణమిల్లి హరి కిట్టు లనియె నగుచు. 204

క. [110] అడుగొకటి కొఱంత యని నీ
వడుగంగా నేల క్రింది కడుగిడి యిపు డ
య్యడుగుల నెల్లను నగ నీ
యడుగునఁ గొలిపించికొను దయాకర ! కృష్ణా ! 205

వ. అనిన విని లక్ష్మీశ్వరుండు దైత్యేశ్వరుం గరుణార్ద్రచిత్తుండై నిరీక్షించి యిట్లనియె. 206

---

107. యు మ్మహానది గౌతమి యనగఁ బరగె, మఱి భగీరథుచేత తేఁబడిన గంగ, యట్ల భాగీరథి ఖ్యాతియయ్యె ధాత్రి, సువిద యిట్టిది గంగా సముద్భవంబు (తి-హై)

108. నింక నొక్కడుగు (ము)

109. చేసెదు (ము)

110. క॥ అడుగొకటి కొఱంతయని యిప్డు, డడుగంగా నేల తలను నడుగిడు మిపు డీ, పుడమెల్ల నెఱుగనను నీ, యడుగులు గొలిపించుకొను దయాకర కృష్ణ(హై)

శా. నీతాత్పర్య వివేక శీలములు సద్గీష్పంగ నిద్ధాత్రిఁ బ్ర
ఖ్యాతంబయ్యె మదీయ భక్తుఁడవు నీవాపల్ల కల్పోన్నతి
న్నాపాతాళంబున సద్దైత్యవరులం బాలింపు నా పంపున
ప్రీతిన్ సంపదరాజ్య సంపదలచేఁ జెంపొందు వైరోచనా ! 207

వ. అని యు బ్బలీంద్రుని రసాతలంబున కథిష్ఠితుం జేసి దివిజరాజ్యం బింద్రున కిచ్చి కశ్యపునకుఁ బ్రియంబొనరించి బ్రహ్మాది దేవ మునిగణంబులు దన్ను సంస్తుతింపఁ ద్రివిక్రముం డంతర్ధానంబు నొందె నంత. 208

క. సుర దిక్పాల కిరీట
స్ఫురదురు మణి ఘృణి పరీత శోభిత పదపం
కరుహుఁ డయి దివిజరాజ్యం
బరుదుగఁ బాలించుచుండె హరి హరి కరుణన్. 209

వ. అని యిట్లు వామనావతారచరిత్రంబు గిరిజ కెఱింగించి గిరీశుండు.

క. [111] ధర వామనావతారము
కరచార్థిఁ బఠింప వినినఁ గల్యాణంబుల్
దొరకొను దురితము లణఁగును
బరువడి భూదానఫలముఁ బ్రాపించు నరున్. 211

వ. అని చెప్పి గిరీంద్రనందనం గనుంగొని యింక సకల ధర్మాస్పదం బగు పరశురామచరిత్రంబు చెప్పెద వినుమని రుద్రుం డిట్లనియె.

శ్రీ పరశురామావతార కథ :

సీ. సర్వధర్మజ్ఞుండు జమదగ్ని యను ముని
భృగువంశమునఁ సర్వనిగమవిదుఁడు
పొలుచు గంగానది పులినతలంబున
వసుధాధిపతిఁ గూర్చి యధికనిష్ఠఁ

111. హరి (ము-తి)

దప మాచరింపఁగ నపరిమితంబై న
   [112] కాలంబు చనునంగఁ గౌశికుండు
నతని శీలంబున కాత్మలోపల మెచ్చి
   పొడచూపి వరమిత్తు నడుగు మనిన

తే. న మ్మహాముని యిట్లను నమరనాథ!
మెచ్చి తగురీతి వరము నా కిచ్చెదేనిఁ
గోరి నర్థంబు జనులకు గురియుచున్న
సురభి నా కిమ్ము నీవగు కరుణ మెఱయ. 213

క. అని యడిగిన మునిపతి క
య్యనిమిషపతి సురభి నిచ్చి యంతర్ధానం
బును బొందెఁ దత్ప్రసాదం
బున ననవరతమును నిష్టభోగాధికుఁడై. 214

తే. అవని రెండవ యింద్రుఁడై యతిశయిల్లి
యంత రేణుకుఁ డనువాని యగ్రపుత్త్రి
రేణుకాకన్యఁ బెండ్లియై ప్రీతిశోధ
సతతమును నిష్టలీలలు సలుపుచుండె. 215

వ. ఇట్లు సురభి దనకు వలయు పదార్థంబులు గురియుచుండ రేణుకా
సహితుండై సంతసంబున నుండి సంతానంబు వడయం దలంచి.

తే. పుత్త్రకామేష్టి కావించి గోత్రపై రి
నధిక సంతుష్టుఁ జేయుడు నతఁడు మెచ్చి
వరమునీశ్వర! యిచ్చెద వరము వేఁడు
మనిన జమదగ్ని మునియె న య్యమరపతికి. 217

చ. వరఁగఁగ నీ ప్రసాదమునఁ బ్రస్తుతికెక్క ననేక వస్తువుల్
బొరిఁబొరిఁ గల్గియుండినను బుత్త్రుఁడు గల్గమిఁ జేసి చిత్తమున్
మెఱమెఱ మానదెన్నఁడు నమేయ గుణోత్తముఁడైన పుత్త్రునిన్
వరముగ నిమ్ము నాకు బుధవత్సల మానస! పాకశాసనా! 218

112. కాలం బగుడునంత (ము)

వ. అనిన విని పురేంద్రుం డట్లేని సధిక బలపరాక్రమ సంపన్నుం డును గల్యాణగుణయుక్తుండును నగు తనయుండు నారాయణు నంశంబున నీకు నుద్భవిల్లునని చెప్పి దేవపతి యంతర్హితుం డయ్యె; నంత గతిపయదినంబులకు దత్ప్రసాదంబున రేణుకయు నెల మసలి దినదినంబునకుం బ్రవృద్ధంబగు గర్భచిహ్నంబులం జూడ నొప్పె; నంతఁ బదియగు మాసంబున నొక్క పుణ్య దివసంబున. 219

క. ఆ పొలఁతి గాంచెఁ బుత్త్రుని
శ్రీపతిసన్నిభుని దివిజసేవ్యునిఁ బుణ్య
వ్యాపారుని భస్మీకృత
భూపాలేంధనుని దివ్యబోధమనస్కున్. 220

తే. ఇట్లు కాంచుట యును క్షేమ మెసక మెసఁగ
భృగుఁడు చనుదెంచి పౌత్త్రుని పెంపు చూచి
జాతకర్మాది [113] విధులు సంప్రీతిఁ జేసి
రాముఁ డనియెడి నామంబు ప్రేమ నిడియె 221

వ. ఇవ్విధంబున నక్కుమారుండు జననీజనక లాలనంబునం బ్రతి దిన ప్రవర్ధమానుండై క్రమంబునం జౌలోపనయనాది కర్మసంస్కృతుండై యఖిల వేదశాస్త్రంబు లధిగమించి తపోవనంబు నకుం జని సాలగ్రామ పర్వతంబునందు. 222

మ. అతిపుణ్యోత్తరమైన యా క్షేత్రమునను నం దారూఢనిష్ఠాత్ముఁడై
సతతప్రీతి మహామునుల్ గొలువఁగా సమ్యగ్విధిం ధార్మిక
వ్రతముల్ సల్పుచునున్న కశ్యపుని దివ్యజ్ఞాన సంపన్ను ను
న్నతపుణ్యుం గని మ్రొక్కి భార్గవుఁడు సానందాత్ముఁడై భక్తితోన్.

113. విధులను బ్రీతిచేసి (ము)

తే. అర్థవిధులను బూజించి యనుదినంబు
గొల్చియుండంగ న మ్మునికుంజరుండు
నతనిఁ గరుణించి వైష్ణవమైన మంత్ర
మిచ్చె సమ్యగ్విధానంబు లచ్చుపడఁగ. 224

వ. ఇట్లు షడక్షరమంత్రం బుపదేశించుటయుఁ బరమానందంబునం
బొంది జామదగ్న్యుండు. 225

క. తన్మంత్రంబున విష్ణు జ
గన్మాన్యునిఁ బూజసేసి కౌతూహలియై
సన్మానితవిధి నిచ్చలుఁ
దన్మయుఁడై తపముసేసెఁ దామరసాక్షీ! 226

వ. ఇట్లత్యంత నిష్ఠాపరుండును శుభాచారుండును జితేంద్రియుండు
నై భార్గవరాముం డనేకవర్షసహస్రంబు లచ్యుతసమారాధనంబు
సేయుచుండె నంత నిక్కడ. 227

ఆ. సురభి యడిగినట్లు కురియంగ ననుకూల
భార్య దనకు నచలభక్తి సలుప
దాన యజ్ఞ ధర్మతత్పరుండై జమ
దగ్ని యుండె నసురతటిని కొంత. 228

సీ. అంతట నొకనాఁడు హైహయవంశాధ్యుఁ
డర్జునుఁ డను వసుధాధినాథుఁ
డఖిల భూభుజులఁ బరాక్రమంబునఁ దానె
నిర్జించి విజయంబు నింగిముట్టఁ
జతురంగ బలము లసంఖ్యముల్ దనుఁ గొల్వ
సకల రాజులఁ దన శాసనమున
నియమించి [114] చని చని నిజపురి కేగుచుఁ
దనరు వియున్నదీతటమునందు

114. తనివితో (హై), యంతట (తి)

తే. సేన విడిపించి కతిపయ సేనతోడ
మహిత జమదగ్ని ముని యాశ్రమంబుఁ జూచు
వేడ్కఁ జనుదేర న మ్మునివిభున కర్థి
నెదురు చనుదెంచి సంతోష మెసక మెసఁగ. 229

వ. తోడ్కొని వచ్చి యర్ఘ్యాసనం బిడి యర్ఘ్యపాద్యాది విధులం బూజించి యింద్రప్రసాదంబునం గలిగిన సురభి దఱంచుటయుఁ దత్క్షణంబ. 230

తే. [115] భక్ష్య భోజ్యాన్నపానాదు లక్షయముగఁ
గురియుడును వారి కతిభక్తిఁ గుడువఁబెట్టి
గంధమాల్యాక్షతలు వెట్టి కప్పురంపుఁ
దమ్ములమ్ములు నిప్పించె నిమ్ముగాఁగ. 231

వ. మఱియు ననేక మణి[116] కనకాభరణంబులు వివిధ విచిత్ర[117]తరంబులు నయ్యై ప్రకారంబులఁ గట్టనిచ్చినం బుచ్చుకొని య క్కపిల ధేనువు చాతుర్యంబునకు నచ్చెరు వొంది హైహయుం [118] డిట్లని వితర్కించె. 232

తే. అకట! యీ మొద వితని కెట్లబ్బె నొక్కొ?
యిన్ని వస్తువులును దానె యీనె నిదియు;
ధేను విట్టిది [119] యిలమీఁద లేని నృపతి
కెంత రాజ్యము గలిగియు నేమి ఫలము? 233

---

115. భక్ష్య భోజ్య లేహ్య పానీయ చోష్యముల్, గురియ వారి కెల్లఁ గుడువఁ బెట్టి, గంధ మక్షత లిడి మంచి కప్పురంబు, దమ్ములమ్ములు నిప్పించె నిమ్ముగాఁగ (హై)
116. కలితాభరణంబులు (మ-తి-హై)
117. విచిత్రాంబరంబులు (తి-హై)
118. డిట్లనియె (ము)
119. నేల లేదేని నృపతి (మ-హై), లేకుండె నేని నృపతి (తి)

వ. అని విచారించి జమదగ్నికి నమస్కరించి కృతాంజలియై యర్జ
గుం డిట్లనియె. 234

ఉ. భూనుతచరిత! దయాన్విత
మానస! నిను వేఁడుకొనెద మన్ననతో ని
ద్ధేనువు నా కిమ్మిపు డే
దేనియు నను వేఁడు నీకు నిచ్చెద ననుచున్. 235

క. అనిమిషధన మీ ధేనువు
అనఘా! యీ నెట్లు వచ్చు ననుటయు రా జి
ట్లను నూరకడుగ దీనికిఁ
గొను మిచ్చెద నీకు లక్షగోవుల నెలమిన్. 236

([120] వ. అనిన విని జమదగ్ని యిట్లనియె.)

క. దేవ బ్రాహ్మణ ధనములు
భూవల్లభుఁ డాసపడునె! పుణ్యుఁడ! నీ కీ
గో వేల యెన్ని చెప్పిన
నీ వెఱుకను వెడలు మనిన నెంతయు నలుకన్. 237

క. మేలి సువస్తువు ధరణీ
పాలుర యదిగాక పేదవారల సొమ్మే
[122] యీలీ ననినం బోదని
వాలాయము చేసి మొదవు వడిఁ బట్టించెన్. 238

వ. ఇట్లు బలాత్కారంబున [123] జనంబు లరికట్టి పట్టుటయుం గట్టువడి
సురభి జమదగ్నిదెసం జూచుటయు నమ్మహాముని బాష్పాకులిత
లోచనుండై యూరకుండె; నంత నదియును నత్యంత రోషావేశం
బుతో లేచి వెస నఱవడించి. 239

---

120. ఈ వచనము ముద్రితప్రతిలో లేదు. ఇదిలేమి యన్వయము
కుదురదు. ఈ వాక్యము (తి-హై) ప్రతులలో గలదు.

121. మేలి సువస్తు ధరణీ (ము)

122. ఈలేనన నేఁ బోనని (ము) 123. బలంబు (తి-హై)

క. వల్లీరులు ద్రెంచుకొని బల
మెల్లను బెల్లగిలఁ జొచ్చి యెంతయు నలుకన్
[124] గెల్లువడి సురభి హుంకృతి
మల్లడిగొనఁ బ్రజల మారి మసఁగఁ దొడంగెన్. 240

వ. ఇట్లు కసిమసంగి. 241

ఉ. కొందఱఁ గొమ్ములం గుదులు గ్రుచ్చియుఁ గొందఱఁ జావఁద్రొక్కియున్
గొండఱఁ బాదతాడనలఁ గూలఁగఁ ద్రోచియు హుంకృతి ధ్వనిన్
గొందఱ మూర్ఛపుచ్చియును గొందఱ సుందగఁ న బ్బలంబులన్
జిందఱ వందఱల్ గొలిపి చెండె వియచ్చరధేను వందఱన్. 242

వ. ఇట్లు హైహయబలంబుల నిరవశేషంబుగా వధియించి సురభి యంతర్ధానంబు నొందుటయు నిష్కారణంబుగా మడిసిన తన బలంబులం గనుంగొని కోపోద్దీపిత [125] లోచనుండయి భూపాలుం డ త్తాపసముఖ్యుం గదిసి. 243

క. బడుగడసేనల గ్రిమింగితి
కుడువుమి యీ ఫల మటంచుఁ గ్రోధముతోడన్
[126] బిడికిటఁ బొడుచుడు ముని ధరఁ
బడి తటతట దన్ను కొనుచుఁ బ్రాణము విడిచెన్. 244

ఆ. ఇట్లు పడిన విప్రు నీక్షించి పాపాత్ముఁ
డయిన హైహయుండు [127] నదటు దక్కి
భయము గదిరి యాత్మబలహీనుఁడై చిన్న
వోయి యొక్కరుండుఁ బురికి నరిగె. 245

124. క్రేళ్ళురికి (తి-హై)
125. మానసుండయి (ము-హై)
1?6. బడబడ (ము)
1?7. నదరు (హై)

వ. తత్కాలంబున రాముండు దొంటియట్ల తన యాశ్రమంబున నియతాత్ముండై త్రికాలంబును విష్ణు నారాధించుచుండ నద్దేవుండును.

సీ. అతనికిఁ బ్రత్యక్షమై సల్పి యిట్లను
సదయాత్మ! నీ తపశ్చరణమునకు
మెచ్చితి వరము నీ కిచ్చెద వేఁడు ని
వత్యంతపుణ్యుఁడ వవనిలోన
మఱఁప నిలింపార్థమై మదంశంబున
జనియించి యటుగాన సకల నృపులఁ
బొలియించి నిఃక్షత్రముగఁ జేసి వార్ధి ప
ర్యంత ధాత్రియు నీవ యనుభవించి

తే. యంత్యమున నన్నుఁ గూడెద వను వరంబు
నిచ్చి వైష్ణవ మనుపేర నెసక మెసఁగు
చాపమును గ్రూర దివ్యాస్త్రశస్త్రములను
సునిశితంబగు నప్పరశువును నొసఁగె. 247

వ. ఇట్లు జామదగ్న్యునకు ననేకవరంబు లొసంగి విష్ణుండు నిజేచ్ఛం జనియె నంత నబ్భార్గవుండు లబ్ధవరుండై జనకాశ్రమంబునకుం జనుదెంచి గతప్రాణుండయి పడియున్న తండ్రిం గనుంగొని యచ్చటి శిష్యగణంబుచేతఁ దద్వృత్తాంతం బంతయు విని [128] బాష్పాకులితలోచనుండై యిట్లనియె. 248

క. లోకములఁ [129] జావు లెందును
లేకున్నవె విధికిఁ గరుణ లే దక్కట! సు
శ్లోకుండుఁ దాపసుఁడును నగు
నీ కీ దుర్మరణ మబ్బెనే నా తండ్రీ! 249

---

128. క్రోధఘూర్ణిత మానసుండయి (మ-ల)
129. పోవు లెందును (మ)

వ. అని యతిక్రోధంబున మఱియును. 250

తే. అనపరాధుని విప్రు దయాత్ము నాదు
జనకుఁ జంపిన పాపాత్ము సమరభూమిఁ
జంపి నిఃక్షత్రముగఁ జేయఁ జాలనేని
నేను బుత్త్రుఁడ నగుటెల్ల నేమి ఫలము? 251

వ. అని ప్రతిజ్ఞ చేసికొని యత్యంత దుఃఖాక్రాంతయగు తల్లి నూరార్చి యా ప్రొద్దె కదలి సకలభూపాల పరివృతంబగు హైహయ నగరంబున కరిగి త ద్ద్వారంబున నత్యంతరోషభీషణుండై వహ్నియుం బోలి మండుచున్న య య్యేకవీరుం గనుంగొని త త్పురజనంబులు భయంబు గదిరి పఱతెంచి యర్జునున కిట్లనిరి.

ఉ. భూసురవంశవర్యుఁడు తపోవిభవాఢ్యుఁడు దివ్యబాణ బా
ణాసనహస్తుఁ డుద్ధత హుతాశనకల్పుఁడు వైరివీర సం
త్రాసకరుండు తీవ్రపసముదగ్ర కఠోరకుఠారపాణి యు
ల్లాసముతో మహోగ్రరణ లంపటుఁడై చనుదెంచెఁ జెచ్చెరన్. 253

క. మన నగరద్వారంబున
ననఘా! యొకఁడున్నవాఁ డహర్పతితేజుం
డని చెప్పిన నమ్మాటలు
విని యర్జునుఁ డధికరోష వివశాత్ముఁడై. 254

వ. జమదగ్నిసుతుఁడగు రాముండు గాఁబోలు నని నిశ్చయించి తన పరిసరవర్తులం గనుంగొని యిట్లనియె. 255

క. చని మీరాతని నిట దో
కొనిరం డటు గాక కొంతఁ గునియుచుఁ బోట్లా
టని యుమ్ముఁ గోల లేసిన
ననుకంప దొఱంగి చంపుఁడని పమచుటయున్. 256

వ. అట్ల కాక యని యనేక భటసహస్రంబు లతి పరుష శస్త్రాస్త్రపాణులై చనుదెంచి తత్పురాంగణంబున నయుతాల

రుద్రుండునుం బోలెనున్న యయ్యేకవీరుం గనుంగొని యంతంత నడంగుచు డాయంజని యి ట్లనిరి. 257

ఆ. ఎచటనుండి వచ్చి తెయ్యది నీ నామ ?
మిందు రాక కేది హేతు ? వనుడు
న బ్బలాళిఁ జూచి యతిరోషమూ ర్తియై
భీమరవము దోఁప రాముఁ డనియె. 258

క. జమదగ్ని సుతుఁడ రాముఁడ
నమిత బలాధికుఁడ నిపుడు హైహయ కులమున్
సమయింప వచ్చినాఁడను
సమరములో ననిన వారు సాహసవృత్తిన్. 259

వ. అమ్మహావీరుం దలపడి శరపరంపర గురియుటయు దరహసిత వదనుం డగుచు న మ్మేటిబిలుకాఁడు వైష్ణవంబగు చాపం బెక్కు వెట్టి గుణధ్వని చేసిన. 260

తే. జడధు లుబ్బొంగె దిక్కులు [130] పడలు పడియె;
నిమని తురగంబు లిట్టట్టు నీడ్వఁ దొడఁగె;
నింగిఘూర్ణిల్లెఁ; [131] బద్మజు నిలయము మడరె
న మ్మహాధ్వని భయదమై యడరుటయును. 261

వ. అంత నబ్బలంబు లన్నియును మూర్ఛిల్లి యొండొరులం దెలుపు కొని భీమంబుగా రాముం బొదివి కుంత తోమర ముద్గర ముసల శక్తి భిండివాల బాణాదిసాధనంబు లంతంత దొలంగించి యతనిం గప్ప నప్పుడు శుష్కవలాశదాహకుం డగు హుతవహుండునుం బోలె న య్యస్త్రశస్త్రంబులు నీఱుగావించి దివ్యాస్త్రంబులు ప్రయోగించి య బ్బలంబుల నిరవశేషంబు [132] చేసె నంత. 262

---

130. జడను పడియె (హై), పడలు పడియె (తి)
131. పద్మాప్త (హై)
132. గా చేసె న య్యవసరంబున (మ-తి-హై)

35 N 93.2

క. రాముని సంగ్రామము విని
భూమీశ్వరుఁ డధికరోషమున వివిధ బల
స్తోమముతో వెలువడియెను
సామజము మృగేంద్రు మీఁదఁ జనుదెంచు గతిన్. 263

సీ. చటుల తురంగ హేషారవంబులు గరి
బృంహితధ్వనులును బృథుల పటహ
భేరీరవంబులు భీమ బలాటోప
సింహనాదంబులుఁ జెలఁగ సకల
దిక్కులు ధాత్రియుఁ బిక్కటిల్లఁగఁ జేయ
బహురత్న కేతన ప్రభలు [133] వెలుఁగ
మహిత భూషణరశ్మి మలయు నాయుధముల
మెఱయు క్రొమ్మంటలు మింటనంటఁ

ఆ. గనక రథముమీఁదఁ దన వేయికరములు
[134] విదిత హేతిరుచుల వెలుఁగ నొప్పెఁ
[135] జరమ శిఖరి శిఖర సంరూఢుఁ డగు సహ
స్రాంశుఁ [136] డనఁగ నప్పు డర్జునుండు. 264

వ. ఇట్లత్యంత భీషణంబుగాఁ బురంబు వెల్వడి ప్రళయకాలాగ్ని ప్రభాభాసమానుండగు రాముం గనుంగొని యరవాయి గొనక యు బ్బలంబు లురవడించి. 265

క. వెడవెడ నార్చుచు వైచుచుఁ
బొడుచుచు వెస రాముదాఁకి బొంలిసిరి సుభటుల్
మిడుత [137] వరిచిచ్చువాతం
బడి వడి బొడియైన యట్లు పంకజనయనా! 266

---

133. నిగుడ (మ-తి-హై)
134. వితత హేతి రుచుల, వీతిహోత్రు రుచుల (తి)
135. ఉదయశిఖరి(మ), 136. భఁగి బొలిచె [illegible]నుండు(మ)
137. వడిచిచ్చు (హై), తలి చిచ్చు (తి)

36195
TIRUPATI.

వ. అప్పు డ మ్మహావీరుండు[138] దివ్యాస్త్రంబు ప్రయోగించిన న మ్మ
హాస్త్రం బనేక రూపంబులు దాల్చి బలంబులం బొలియించిన. 267

క. కీ లెడపిన జంత్రము లన
వ్రాలెం దురగములు గలన వాసవుచేతన్
గూలిన పర్వతముల గతి
రోలుచుఁ గరు లొఱఁగె నెత్తురులు వడి దొఱఁగన్. 268

వ. ఇట్లు సైన్యంబు నెల్ల సమయించి తన్నుం గదియవచ్చు రాముం
గనుంగొని దరహసితవదనుం డగుచు హైహయుం డిట్లనియె. 269

చ. శిశువవు తండ్రి చావు[139] గని చెచ్చెర వచ్చితి బ్రాహ్మణుండ నీ
వశమె?[140]రణంబు వీరమదవారణ కేసరిఁ గార్తవీర్యుఁ గ
ర్కశ రణకేళి నోర్వ నినుఁ గాచితి నావుడుఁ జూచి మండి కా
లశమను రేఖ దోఁపఁ జటుల స్ఫురితాధరుఁడై మహోద్ధతిన్. 270

వ. అ మ్మహావీరుతో పరశురాముం[141] డిట్లనియె. 271

మ. వినురా యర్జున! నాఁడు మద్గురువు మర్వింగూల్చి యేతెంచినా
కనుగంటం బొడచూపి తింకఁ దొలఁగంగా రాదు నీ మస్తకం
బునఁ బిండంబిడి తర్పణావలి యు సృక్పూరంబునం జల్పి మ
జ్జనకుం దృప్తునిఁ జేసి నీ కులము నిఃక్షత్రంబు గావించెదన్. 272

చ. అని పదితూపు లేయుటయు నర్జునుఁడుం దన వామబాహులన్
ధనువులు పెక్కుదాల్చి మఱి దక్షిణ బాహుల నమ్ములేర్చి తాఁ
గనలు జనింపఁ బంచశత కాండము లేసిన వాని నన్నిటిన్
దునిమి నరేంద్రు కేతనముఁ ద్రుంచె నొకమ్మున రాముఁడుద్ధతిన్.

---

138. ఘోరాకారుండై దివ్యాస్త్రంబు (తి-హై)
139. విని (మ)
140. విరోధి (మ-తి)
141. నిట్లనియె (ము)

క. తునుముటయు నవ్వుఁ గినుకయుఁ
గనుఁగొనలఁ దలిర్ప రాముఁ [142] గనుఁగొని యమ్ముల్
సొనుపుటయు నాజ్యధారల
[143] ననలం బొగిఁ బ్రజ్వరిల్లు నాకృతిదోఁపన్. 274

వ. కోపోద్దీపిత మానసుండై జామదగ్న్యుండు. 275

శా. ఏ నూఱమ్ము లుదగ్రతం దొడిగి నేర్పొప్పార భూపాలు విం
డ్లేనూఱుం దునుమాడ భార్గవునిఁ దా నీక్షించి కన్గ్రేవఁ గెం
పూనం బెన్గడు వైవ బల్విడుగునా నుగ్రాకృతి న్వచ్చుచో
దానిం జూర్ణము చేసె రాముఁడు భుజాదర్పం బనల్పంబుగన్. 276

వ. ఇట్లు దన సాధనంబు విఫలం బగుటయు నతండు శక్తి ప్రయో
గించిన నది ముత్తునియలుగా నేసి యప్పుడు రేణుకా తనయుండు.

క. శరములు నాల్గిట వాజుల
ధరణికి బలిచేసి సూతు తల నొక్కటఁ జె
చ్చెర నఱకి బాణ శతమున
నరదము పొడిచేసి యార్చి యవ్విభు నేసెన్. 278

వ. ఇట్లనేక బాణంబులం గిలించిన నతండు శక్తిహీనుండును వికల
మనస్కుండును విరథుండునునై ధరణికి లంఘించి బాహు
సహస్రంబున ననేకాయుధంబులు మెఱయ నప్పరశురాముపై
నురవడించిన. 279

లయగ్రాహి.

పిఱుసనక యతఁ డదరి మెఱుఁగుగమి దశదిశల
మెఱసి గిఱికొన పరశు వుఱకగొని కోపం
బుఱక నృపవరునిపయి నుఱికి కసిమసఁగి పెనుఁ
జెఱకు కుఱుదునుకలుగ నఱకుగతిఁ జేతుల్

---

142. గని మఱి నమ్ముల్ (ము-తి-హై)

143. ననలంబు ప్రవృద్ధమైన యాకృతి (ము-తి-హై)

నలఁక నవి ధర దొఱఁగి గుళుకులుగ మణిరుచులు
దొఱఁగి గిఱికొన దివిజు లఱిమి వినుతింపన్
నెఱి వెడలు రుధిరములు వఱదలుగ రిపుని తల
దఱిగి యొఱఁగఁగఁ దివిచి చఱచి వెస నార్చెన్. ౨౮౦

వ. ఇట్లఖిల రాజన్య దుర్జయుండగు నర్జునుం బరిమార్చిన నతని పాటు గనుంగొని కనుకనిం బఱచు సేనలం బోనీక నిరవశేషంబుగాఁ జంపి యరాజకంబగు తన్నగరంబుఁ బ్రవేశించి హైహయుల నాబాలవృద్ధంబుగా వధియించి తద్బంధుజనంబులను సమయించి యంతటం దనివిగొనక కాలాంతకుండునుం బోలె నంతఃపురంబున కరిగి యరికట్టుటయుఁ దమ్ముంగని కేసరిం గన్న గజయూథంబునుం బోలెఁ బఱచుచున్న [144] రాజ్ఞీలోకంబు నెల్ల నాక్రమించి భార్గవుం డత్యుగ్ర చండమూర్తియై ప్రళయకాల రుద్రుండునుం బోలె క్షత్రియ రాజనగరంబుల కరిగి ౨౮౧

ఆ. తనకు వెఱచి పాఱు ధరణీశ్వరుల నెల్లఁ
దంష్ట్రిచాపు దఱఁచి దయ దొఱంగి
పీఁచమణఁప దొఱఁగెఁ జెంపేదఁ బొమ్మల
[145] వెదకి చంపు విహగవిభుని మాడ్కి. ౨౮౨

వ. ఇట్లధిక కఠోరకుఠారధార నఖిలరాజ వంశంబుల నిరువదియొక్క మాఱు నిఃక్షత్రంబు గావించి జననీ ప్రార్థనంజేసి [146] తద్వంశంబగు నిక్ష్వాకువంశంబు రక్షించి తక్కటి రాజ్యంబు లన్నియుఁ దాన చేకొని యనుభవించుచు నుపశమిత క్రోధుండై యశ్వమేధ మహాధ్వరంబు చేసి సమస్త సముద్ర ముద్రితంబగు వసుంధరా వలయం బంతయు బ్రాహ్మణుల కిచ్చి పరమశాంతుండై విష్ణు మూర్తి యగు నప్పరశురాముండు నరనారాయణ స్థానంబునకుం జని నియతాత్ముండై తపంబు సేయుచుండెనని చెప్పి శంకరుండు.

---

144. రాజలోకంబు (తి-హై)
145. చంపు విహగవిభుని జాడదోప (హై)
146. సద్వంశంబగు (ము)

క. జమదగ్ని రాముచరితము
ప్రమదంబున వినిన పరమ పావనులకు ను
త్తమ లోక సౌఖ్య మొందును
సముధికమగు శత్రుజయము సమకొను నెపుడున్. 284

వ. అని చెప్పి షడ్గుణ యుక్తంబులును సకల మునిజన సేవ్యంబులు నపవర్గ ప్రదంబులు నగు రామకృష్ణాద్యవతారంబులు నా యెఱింగినంత యెఱింగించెద నత్యంత తాత్పర్యంబున వినుమని శివుండు శీతగిరినందనకుం జెప్పె ననుటయు నవ్వ్యాఖ్యావతారంబులు సవిస్తరంబుగా విన వేడుకయ్యెడి నానతిమ్మని యడుగుటయును. 285

తోదక వృత్తము.
శారద నీరద చంద్ర మృగేంద్ర
క్షీరాసుధాకర శేషవిశేష
స్ఫార[147] యశోన్నత సత్యకలాపా!
గౌరమునందన! రందచమూపా! 286

క. పరమై రి గండ బిరుదా
భరణా! దిక్ప్రవాళ బంధురకీర్తి
స్ఫురణా! పరహితకరణా!
ధరణీసుర వినుత! నిత్యధర్మాచరణా! 287

మాలినీ. విపులనయవిశాలా! విప్రరక్తైకశీలా!
నృపవర నయదక్షా! నిత్యలక్ష్మీ కటాక్షా!
వ్యపగతకలిదోషా! వైరిగర్వాబ్ధిశోషా!
కపటరహితచర్యా! కందనామాత్యవర్యా! 288

147. యశోధన (హై)
148. ఇరువత్తుగండ బిరుదా (ము-తి-హై)

గద్య. ఇది శ్రీ నృసింహ వరప్రసాద లబ్ధ కవితావిలాస భారద్వాజ గోత్ర పవిత్రాయ్యలామాత్యపుత్ర సరసగుణధుర్య సింగనార్యప్రణీతం బైన పద్మపురాణోత్తర ఖండంబునందు సనకాదుల శాపంబున జయ విజయులు భూతలంబున జన్మించుటయును వరాహావతార కథనంబును హిరణ్యాక్షు వధయును హిరణ్యకశిపు తపోమహత్త్వంబును విశాపుత్ర సంవాదంబును నరసింహావతారంబును హిరణ్యకశిపు హరణంబును వామనావతారంబును పరశురామావతార చరిత్రంబు నన్నది సప్తమాశ్వాసము. 289

-)|(-

పద్మపురాణము

ఉత్తరఖండము - అష్టమాశ్వాసము

క. శ్రీవల్లభ చరణద్వయ
సేవామృత పూరితాత్మ! చిరకవితా వి
ద్యావిభవ! [1] దీనజన ర
క్షా వితరణ! నిత్యసత్య! కందామాత్యా! 1

వ. పరమ యోగవిద్యా గరిష్ఠుండగు వసిష్ఠుండు దిలీపున కిట్లనియె.

ఆ. అట్లు పరశురాము నవతార కథనంబు
విని గిరీంద్రతనయ విభునిఁ జూచి
వదనకమల మలర వాలారుఁ జూపుల
నెలమి నవ్వు నివ్వటిల్లఁగఁ బలికె. 3

శ్రీరామావతార కథనము :

చ. హర! పరమేశ! భార్గవమహత్త్వము [2] నేఁ దగవింటి మంటి నా
ధరణిధరుండు దా [3] దశరథ క్షితిపాలునియందుఁ బుత్త్రుఁడై
పరఁగి యుదగ్రు రావణుని భగ్నము చేసిన యవ్విధంబు వి
స్తరముగ నానతిమ్ము మది సంతసము న్విన వేడు కయ్యెడిన్. 4

వ. అని యడిగినఁ ద్ర్యంబకుం డంబిక కిట్లనియె. 5

---

1. దీనహితరక్షా (ము)
2. సర్వము (హై), నేర్పడ (ము)
3. దశరథావనిపాలుని (ము)

దశరథుని పూర్వజన్మ వృత్తాంతము :

సీ. రమణీయ నైమిశారణ్య స్థలంబునఁ
దనుపారు గోమతీ తటము[4] నందు
ఘనుఁడు స్వాయంభువ మనువు నిశ్చలమతి
ననుపూర్వుఁ డుత్తమ మునిచరిత్రుఁ
డతిశక్తితో రమాపతిఁ గూర్చి వేయేండ్లు
తపము సేయఁగ మెచ్చి దైత్యవైరి
ప్రత్యక్షమై మహాభాగ నీ కిచ్చెద
వేఁడుము వరమన్న వినతుఁ డగుచు

తే. హర్ష నిర్భరలీల నిట్లనియె మనువు
దేవ! లక్ష్మీశ! వరమిచ్చెదేని నీవ
పుత్త్రరూపంబు[5] భజియించి పొసఁగ మూఁడు
జన్మముల దాఁక నాయందు జనన మొందు. 6

వ. అట్లని కృతకృత్యుండ నగుదు ననిన నమ్మహాత్మునకు నారా
యణుం డిట్లనియె. 7

క. ఇది లెస్స వరము వేఁడితి
మది నాకును వేడ్క గలదు మహి రక్షింపన్
త్రిదశులఁ బ్రోవఁగ నీకే
సుదయించెదఁ గోరినట్టు లుత్తమచరితా! 8

ఆ. ప్రాభవంబు మెఱయ నీ భార్యయును నీవు
నవనియందుఁ బుట్టినపుడు నీకుఁ
బుత్త్రభావ మొలయఁ బుట్టెద నని విష్ణుఁ
డాక్షణం బదృశ్యుఁ డయ్యె నగజ! 9

వ. ఇవ్విధంబున వరము వడసి స్వాయంభువమను విక్ష్వాకు వంశం
బున దశరథుండై జన్మించె నతని భార్య సుశీల యను వరవర్ణిని
కౌసల్యయయి పుట్టె రెండవ జన్మంబున న ద్దంపతులు వసుదేవుం

4. పొంత (మ-తి)

డును దేవకియునై యుదయించిరి పదంపడి దివ్యశత సహస్ర వర్షంబులకు శంబల గ్రామంబున హరిప్రియుండను విప్రుండై యతండును దేవప్రభ యను నామంబునం దద్భార్యయు జన్మింపం గలవార లవ్విష్ణుండును బ్రథమజన్మంబున దశరథునకు రామచంద్రుండై పుట్టి రెండవ జన్మంబున వసుదేవునకుం గృష్ణుండై యుద్భవించె భావిజన్మంబున హరిప్రియునకుం గల్కి రూపంబు దాల్చి వర్తింపం గలవాఁ దమ్మమవు ముక్తుండగు నిట్లు సకల జగద్రక్షణంబును ధర్మసంస్థాపనంబును గావింప నప్పరమేశ్వరుండు జన్మంబు లవధరించు నందు. 10

తే. శ్రవణమాత్రన కల్మషసమితిఁ బాసి
పాపగతులకు మోక్షమీ నోపునట్టి
ప్రథమజన్మంబు రామభూపాలు చరిత
మర్థిఁ జెప్పెద వినుము నీ కంబుజాక్షి! 11

క. హరిచేత మున్ను వొలిసిన
హిరణ్యకశిపు హిరణ్యనేత్రు లిరువురు నక్తం
చరులును జన్మించిరి భీ
కరులై దశవదన కుంభకర్ణు లనంగన్. 12

వ. అత్తెఱంగు వివరించెద నాకర్ణింపుము. 13

దశవదన కుంభకర్ణుల జన్మప్రకారము:

సీ. ధర్మచిత్తుఁడు పులస్త్యబ్రహ్మ తనయుండు
విశ్రవసుం డను వేదవిదుఁడు
కలఁ దట్టి విప్రుని గొంత సుమాలినా
ధంశి నొప్పారెడు దైత్యవిభుని
కన్య విశాలాక్షి కైకసి యను నింతి
యత్యంతకామార్తయై ముదమున
వచ్చి సంధ్యావేళ వరియించి యా మ్మునిని
నప్పుడు గర్భ మింపమరఁ దాల్చి

తే. పుత్త్రిఁ గ్రూరాత్ముఁ ద్రిభువనశత్రుఁ బంక్తి
కంఠుఁ గని వెండియును గుంభకర్ణుఁ డనఁగ
నొక్క వికటాంగుఁ గాంచి య య్యువిద మఱియు
శూర్పణఖ యను సుతఁ గాంచె దర్ప మెసఁగ. 14

క. భీషణమూర్తులఁ గాంచిన
దోషము చెడఁ బుణ్యవేళ దూఁకొన మఱి యా
దోషాచరి వెసఁ గనియె వి
భీషణు హరిభక్తుఁ బాపభీతమనస్కున్. 15

వ. అంత. 16

సీ. కోరి దశగ్రీవ కుంభకర్ణులు దృఢ
వ్రతశీలురై హిమవన్నగమున
కరిగి నిచ్చలు నన్ను నర్చించి నిష్ఠతో
నతిఘోరమగు తప మాచరింపఁ
బదివేల వర్షాల తుది నేను పొడచూపి
యడుగుడు వరమన్న నసురవరులు
యక్ష రాక్షస గుహ్యకామరావళిచేత
ననిఁ జావు లేకుండ నఖిలలోక

తే. మునుల నిర్జింపనోపు నమోఘశక్తి
యును వరంబుగ వేఁడిన నొసఁగ వారి
కోరి నర్థంబు లిచ్చితి వారు కడఁగి
తపము పెంపునఁ [6] జేసి యుద్ధతబలమున. 17

వ. సకల లోకంబుల నాక్రమించి యఖర్వ గర్వ దుస్సహులై వర్తిం
చుచు నంత నిలువక. 18

సీ. అనిమిషాధిపు నోర్చి యనలు తేజము మాన్చి
ధర్ముని నిర్జించి దైత్యు గిట్టి
వనధి నాయకుని జీవన మెల్ల నిగిరించి
కెరలి వాయువుఁ దోలి కిన్నరేంద్రు

5. ధరియించి (హై) 6. జేసిన దర్పమెసగ (మ)

వరవిమానము గొని పురము చూఱలు వుచ్చి
యీశునూళ్ళకుఁ జోపి యీసుమిగిలి
గరుడ కిన్నర యక్ష గంధర్వ పురములు
ముట్టికోల్గొని చెఱపట్టి తెచ్చి

ఆ. కనలి యడవి మున్న మునుల జడల్పట్టి
యీడ్చి మోది మిగుల నేపురేఁగి
క్రతువు లణఁచి లోకకంటకుం డితఁడు నా
దర్పమునఁ జరించె దశముఖుండు. 19

వ. ఇట్లు మూఁడులోకంబులు గలంచి యాఁడు నతని పరాక్రమంబునకు సైరింపం జాలక భయభ్రాంతులై దేవమునిగణంబు లంబుజాసను కడకుం జని యివ్విధం బెఱింగించి యతనిం బురస్కరించుకొని విష్ణుని పాలికిం జని రావణ కుంభకర్ణులచేత లోకంబులకైన యుపప్లవం బెఱింగించి శరణంబు వేఁడుటయు న జ్జగన్నాథుం డ య్యసురవరులు నాచేతఁ బడసిన వరప్రభావంబు దలంచి కొంతసేపు చింతించి బ్రహ్మాదుల కిట్లనియె. 20

ఆ. మృడుని చేత వరము 7 వడసిన యా దైత్య
వరుల నొరుల కోర్వ వశముగాదు
గాన దశరథునకు సూనుఁడనై సబాం
ధవముగాఁగ నోర్తు దశముఖునిని. 21

క. మును నందీశ్వర శాపం
బును గల దటుగాన దివిజపుంగవు లెల్ల
న్వనచర మూర్తులు 8 దాల్చి మ
దనుచరులై యసురవరుల నడపుఁడు పెలుచన్. 22

7. వడసినారు దైత్య (హై-తి)
8. దాల్చిద, దనుచరులై (ము), గైకొని, యమచరులై (మ)

వ. అని యుపదేశించి యి ద్దేవుం డంతర్ధానంబు నొందిన అమర గంధర్వ గణంబులును సుగ్రీవప్రముఖవలీముఖులై జన్మించిరంతకు ముందట.

సీ. ధరణి రామునిచేత దానంబు గొన్నట్టి
ధారుణీసురులు న ద్ధాత్రి యేలు
వలను దా రెఱుంగక వైవస్వతుం డను
మనుపుత్రుఁ డిక్ష్వాకుఁ డను నృపాల
వరుని కీ నాతండు వసుమతిఁ బాలించె
నతని కవ్వల సజుం డవని యేలెఁ
ద త్తనూభవుఁడగు దశరథుం డిల యేలి
సకలరాజులఁ దన శాసనమున

తే. నిలిపి సత్కీర్తి లక్ష్మలు నింగిముట్ట
నతఁడు కోసల భూపాలు నాత్మజాత
నంబుజాననఁ గౌసల్య యను మృగాక్షి
వైభవోన్నతితోడ వివాహ మయ్యె. 24

వ. మఱియు మగధరాజనందన సుమిత్రయుం గేకయరాజ నందన యగు కైకయుం దనకు ధర్మపత్నులుగా వరించె న ట్లమ్మువ్వురు సుందరుల యందుఁ గందర్పసుఖం బనుభవించుచు నిత్య లక్ష్మీ నివాసంబగు నయోధ్యానగరంబు దనకు నిజస్థానంబుగాఁ బురందరు విభవంబున నఖిల సామ్రాజ్యసుఖంబులు పెక్కేం డ్లనుభవించుచుండి సంతానంబు లేని వంతం జింతాక్రాంతుండై యొక్క నాఁడు నిజపురోహితుండగు వసిష్ఠమునీంద్రుని యనుమతంబున.

యజ్ఞకుండంబున యజ్ఞపురుషుండు దశరథునకు ప్రత్యక్షంబై పాయసం బిడుట :

క. హరిఁ బరమాత్మునిఁ గమలా
ధరు నిచ్చలు పూజచేసి దశరథుఁ డతి సు
స్థిరమతి వైష్ణవమను న
ధ్వర మొనరంగ నొనరించెఁ ద త్కుండమునన్. 26

ఉ. అంబుజలోచనుండు ధవళాంశుఁడు [9] నుద్ధతశంఖ చక్రహ
స్తాంబురుహుండుఁ దప్తకనకాంబరధారుఁడుఁ గౌస్తుభప్రభా
చుంబిత చారువక్షుఁ డతిసుందరగాత్రుఁడు లక్ష్మి వామభా
గంబునఁ దన్నుఁ జేరి వెలుఁగన్ హరి దోఁచెఁ బ్రసన్నవక్త్రుఁడై.

వ. ఇట్లయ్యనలంబు వలన నుద్భవించిన యజ్ఞపురుషుం గనుంగొని భార్యాసహితుండై దండప్రణామంబు లాచరించి హర్షపులకిత శరీరుండై దశరథుం డిట్లనియె. 28

తే. భక్తవత్సల యజ్ఞాంగ పరమపురుష
నాకుఁ బుత్త్రుండవై పుట్టి లోక మెఱుఁగ
[20] వఱలు మద్వంశ మెల్లఁ బావనము సేయు
మనిన నద్దేవుఁ [22] డప్పు డిట్లనియె నగుచు. 29

క. లోకంబులు రక్షింపను
బ్రాకటధర్మములు నిలుప భక్తులఁ బ్రోవం
జేకొని దనుజులఁ [12] దునుమను
నీ కుద్భవమంది కీర్తి నిలిపెద ననఘా ! 30

ఆ. అనుచు నమ్ముకుందుఁ డంబుజాలయచేతి
పసిఁడిపాత్ర [23] తోడి పాయసంబు
దశరథేశ్వరునకు దయయును బ్రేమంబు
నెసక మెసఁగ నిచ్చి యిట్టు లనియె. 31

వ. ఇప్పాయసాన్నంబు నీ భార్యల కిమ్ము; దీని నుపయోగించిరేని మదంశంబున బుత్త్రు లుద్భవింతురని చెప్పి జనార్దనుం డంతర్ధానంబు నొందె; నవ్విభుండును సంతుష్టాంతరంగుండై యు

---

9. సుస్థిర (హై)
10. ఘనత (హై)
11. డతని కిట్లనియె (తి-మ)
12. నడఁపను, నణపను (మ-తి)
13. లోని (తి-హై)

చ్చరువు రెండు భాగంబులు చేసి కౌసల్యకుం గైకకుం బంచి యిచ్చిన నాలోన నా సుమిత్ర పుత్త్రార్థినియై చనుదెంచి వేఁడినం గనుంగొని యు వ్వధూమణు లిరువురు తమ తమ భాగంబులం గొండొక కొండొక పంచి య మ్ముద్దియ కిచ్చి రట్లు మువ్వురు న ద్దివ్యపాయసాన్నంబు భుజియించుటను దత్ప్రభావంబున నెల మసలుటయును. 32

చ. వెలవెలఁ బాఱె మోము గడువేఁకటి జాడ్యము దోఁచెఁ జన్ను ము
క్కులు నలుపయ్యెఁ బల్లవుల కోరిక లగ్గలమయ్యె నోఁకిలిం
తలు బలుపయ్యెఁ జిట్టుములు దట్టవళుల్ విరియంగఁ బాఱె మే
యులుఁపు జనించెఁ గోసలనృపార్థివ నందనకుం గ్రమంబునన్ 33

క. తక్కిన యిరువురు కాంతలు
నక్కజముగ గర్భచిహ్నాంగలతికలన్
నెక్కొనఁగఁ జూడ నొప్పిరి
మక్కువ దశరథుఁడు మిగుల మన్ననసేయన్. 34

వ. ఇట్లత్యంత సురక్షితలై వర్తించుచుండి రంత. 35

కౌసల్యయందు భగవంతుండు శ్రీరామ నామంబున జననమగుట :

క. ఆ మానినులకు గర్భ
శ్రీమహిమలు వృద్ధిఁ బొందఁ జిత్తం బలరన్
సీమంత పుంసవనములు
[14]ప్రేమంబునఁ జేసె విభుఁడు పెంపు దలిర్పన్. 36

వ. అంత నవమాసంబులుఁ బరిపూర్ణంబు లగుటయు. 37

---

14. నేమముతో జేసె ముగురు నెలతల కంతన్ (తి)

తే. [15] శుభతరంబైన మధుమాస శుద్ధనవమి
నదితినక్షత్రమున సను సౌమ్యగ్రహములు
విశదగతిఁ బొంద మధ్యాహ్నవేళయందు
సఖిలజములకు నానంద మతిశయిల్ల. 38

శా. నీలశ్యామల కోమలాంగుని సమున్నిద్రాబ్జపత్రాక్షు ను
ద్వాలైశ్వర్యసమేతు దీర్ఘభుజు నుద్యత్పీతకౌశేయునిం
బాలార్క ప్రతిమానతేజుని మహాభాగున్ సహస్రాంశు వం
శాలంకారునిఁ బుత్త్రునిం గనియె నుద్యత్ప్రీతిఁ గౌసల్య తాన్. 39

క. ఆ పురుషోత్తముఁ డితఁడో
యీ పాపం డతఁడొ యనఁగ నిటు లుదయించెన్
దీపంబు వలనఁ బుట్టిన
దీపముగతిఁ దేజమెల్ల దిక్కుల నిండన్. 40

వ. ఇవ్విధంబున సకలయోగిజన హృద్గేహుండును సర్వోపనిషద్వాక్య
స్వరూపుండును సర్వభూతశరణ్యుండు నగు నక్కుమారు నుద
యావసరంబున. 41

ఆ. చెలఁగె దేవదుందుభులు పుష్పవర్షంబు
గురిసెఁ గమలజాదిసురులు మునులు
నాకమున నుండి యందంద కీర్తించి
రెలమి సమ్మదాశ్రు లినుమడింప. 42

ఆ. అర్కుఁ డధికదీప్తి నలరె నగ్నులు దక్షి
ణార్చులయ్యె దిక్కు లధిక [16] కాంతిఁ
గదిరె దివిజ యక్ష గంధర్వ [17] నృత్యగా
[18] నంబు లెసఁగె నప్పు డంబరమున. 43

15. శుభముహూర్తంబునను చైత్ర శుద్ధ నవమి, ఘన పునర్వసు
నక్షత్రమున వెలంగి, విశదగతి జూడ (తి)

16. శాంతి (మ-తి) 17. దివ్య (హై)

18. నంబులు వినె (ము), నంబు లులిసె (తి)

వ. ఆ య్యవసరంబున దశరథేశ్వరుండు వసిష్ఠాది పురోహితానుమతంబునఁ గుమారునకు జాతకర్మాది కృత్యంబు లాచరించె న వ్వసిష్ఠుండు సర్వలక్షణసంపన్నుండగు న బ్బాలకుం జూచి లక్ష్మీరమణ యోగ్యం బగుటం జేసి శ్రీరామనామం బిడియెఁ ద న్నామంబు విష్ణుసహస్రనామతుల్యం బగునని యట్లు నామకరణంబు చేసి మఱియును. 44

ఆ. ఆ కుమారుఁ జేరి యతిభక్తిఁ బ్రణమిల్లి
మొగి సహస్రనామములను మంగ
ళార్థముగఁ బఠించి యర్పించి సంకీర్త
నంబు చేసె గౌరవంబు మెఱయ. 45

వ. అంత దశరథుండును బుత్రోత్సవంబు చేయించి విప్రముఖ్యులకు శతసహస్రాగ్రహారంబులును లక్షగోవులును నసంఖ్యంబగు సువర్ణంబును ననేక మణిభూషణాంబరాది వస్తువులు నొసంగె నంతఁ గౌసల్యయు శంఖ చక్ర ధ్వజ జలచర జలజాత కులిశ పాశాంకుశ చిహ్నిత కరచరణతలుండును బ్రఫుల్ల పుండరీక దళాయతాక్షుండును శ్రీవత్స కౌస్తుభ వనమాలాలంకృతోరస్కుండును నగు న క్కుమారుం గనుంగొని యప్పు డతని శరీరంబున దేవ దైత్య దానవసంఘంబును వక్త్రంబునఁ జతుర్దశ భువనంబులును నిశ్వాసంబుల వేదవేదాంగంబులును జఘనంబులఁ గులశైల సాగర నదీ సమూహంబులును నాభిస్థలంబున బ్రహ్మ రుద్రాదులును గర్ణంబుల దిక్కులును నేత్రంబుల సోమ సూర్యాగ్నులును బ్రాణంబున వాయువును గానంబడుటయు హర్షనిర్భరమానసయై దండప్రణామంబు లాచరించి కృతాంజలియై యిట్లనియె. 46

ఆ. ధన్యనైతి నిన్నుఁ దనయుఁగాఁ బడసితి
దేవ! యిట్టి [19] దివ్యదేహ ముడిగి
బాలభావ మొంది [20] పద్మాక్ష! నామీఁద
నెఱిఁ బ్రసన్నదృష్టి నిలుపవయ్య! 47

19. నీదు దివ్యరూప, ముడిగి బాలభావమొంది నా మీఁదను (హై)
20. లీలతో నామీద, నాగ బ్రసన్నదృష్టి గనుపవయ్య (మ)

క. అనవుడు మాయా మానుష
తను వొందె ముటుందుఁ డంతఁ దరుణియు హర్షం
బునఁ దత్సుతు నక్కున నిడు
కొని యల్లన నిమిరి చన్నుఁ గుడిపె ముదమునన్. 48

ఆ. అపుడు తల్లి తొడలయందుండి కాలు చే
దన్నియాడు నేడ్చుఁ జన్నుగుడుచు
నవ్వు ముద్దు సూపు ని వ్విధంబున రాముఁ
డోలి బాలలీలఁ గేలి సలిపె. 49

కైకేయీ సుమిత్రలయందు భరత లక్ష్మణ శత్రుఘ్నుల జననము :

వ. అ య్యవసరంబున. 50

సీ. కైకేయి భరతునిఁ గాంచె విష్ణుని పాంచ
జన్యాంశమున మహాసౌమ్యవేళ
లక్షణోపేతుల లక్ష్మణ శత్రుఘ్ను
లమహారి శేష చక్రాంశజులను
గవల వారల శత్రుగర్వేంధనాగ్నులఁ
బుత్రరత్నములు సుమిత్ర గాంచె
న క్కుమారులఁ జూచి యపుడు వసిష్ఠుండు
జాతకర్మంబులు ప్రీతిఁ జేసి

తే. [21] గారవంబున నట్టి కుమారవరుల
కర్థిఁ జౌలోపనయనంబు లాచరించి
వేదశాస్త్రములును ధనుర్వేద విధము
నస్త్రశస్త్రాగమముఁ జెప్పె నతిముదమున. 51

---

21. గారవంబొదవఁ గుమారవరుల కర్థిఁ జౌల ముపనయనంబును లీలఁ జేసి (ము)

వ. ఇట్లు సర్వలక్షణ సంపన్నులును సకల విద్యాప్రవీణులును మను
వంశ నిస్తారకులును నైన రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు వసిష్ఠ
మహాముని శిక్షం బెరుగుచుండి రంత. 52

సీ. సత్యధర్మాత్ముండు జనకాభిధానుఁడు
మిథిలాధినాథుం డమేయచరితుఁ
డలఘు బలాఢ్యుఁడు కలఁ డధ్వరార్థము
ధాత్రి శోధింపఁగఁ దత్తలమున
హలముఖంబున నప్పు డంబుజాయత నేత్ర
కమలపాణిద్వయి కమలవదన
బాలార్కకోటి ప్రభాభాసమానాంగి
సర్వలక్షణశీల సౌమ్యమూర్తి

తే. దివ్యభూషణరత్న దేదీప్యమాన
యంబుజాలయ హరిపత్ని యాదిలక్ష్మి
సకల జగములు రక్షింప జనకు ప్రోల
బాలభావంబుతోడ నుత్పత్తి యయ్యె. 53

క. ఇవ్విధమున నుదయించిన
య వ్వసుధాసుతకు సీతయనుపేరిడి తా
నవ్విభుఁడు దుహితగా మది
[22] నివ్వటిలన్ ప్రేమ కొనలు నిగుడఁగఁ బెనిచెన్. 54

వ. ఇట్లు మిథిలాధీశ్వరు మందిరంబున న మ్మహాలక్ష్మి పెరుఁగు
చుండెఁ దదవసరంబున. 55

విశ్వామిత్రుండు రామలక్ష్మణులఁ దోడ్కొని పోవుట :

క. విశ్వామిత్రుం డనఁగ [23] ము
నీశ్వర వర్యుండు వేల్పు టేటితటమునన్
శాశ్వతమగు క్రతుకృత్యం
బైశ్వర్యముతోఁ దొడంగె నద్రితనూజా! 56

---

22. నివ్వటిలెడు ప్రేమకొనలు నిగుడగ జెసెన్ (తి-హై)
23. మునీశ్వరుఁ డొకరుండు (ము)

చ. ఆ మునిచేతఁ జేయఁబడు నధ్వరముం దుది [24] యేదకుండఁగా
వేముఱవచ్చి రాక్షసులు విఘ్నమొనర్పఁగ మాటిమాటి క
ట్లా మఖదీక్ష సాగమికి నాత్మ నలందురి రావణాదులం
దా మడియింప విష్ణుఁ డవతారము దాల్చినవాఁడు రాముఁడై. 57

ఆ. అతనిఁ దోడితెచ్చి క్రతురక్ష సేయింతు
నని తలంచి గదలి యా క్షణంబ
రఘుకులాధినాథ రక్షితంబై న సా
కేతపురికి వచ్చెఁ బ్రీతితోడ. 58

వ. ఇట్లనేకమునిశిష్య సమేతుండై చనుదెంచిన యక్కౌశికునకుఁ బ్రత్యుత్థానంబు చేసి దశరథేశ్వరుండు కొడుకులుం దానును నమస్కరించి యర్ఘ్యార్చనలం దనిపి మహాత్మా భవద్దర్శనంబునం గృతార్థుండ నైతి నని కృతాంజలియై యాగమన ప్రయోజనం బడిగిన నమ్మహారాజున కమ్మునికుంజరుం డిట్లనియె. 59

మ. మనువంశోత్తమ నీదుప్రాపుగలుగ న్నాకేమి భారంబు శో
భన మెల్లప్పుడు నైన నామనవి చెప్ప న్వచ్చితిం జన్నమే
నమసంధింపఁగఁ దాటకాత్మజులు ఘోరాకారులై [25] వచ్చి య
ప్పని యేదింపఁగ నీక విఘ్నకరులై [26] బాధింతు రెల్లప్పుడున్.

క. ఆ యాపదలకు వెసటీ
యీ యెడకే వచ్చుటెల్ల నిది కార్యము భూ
నాయక! నీ సుతు రాము స
హాయముగా నిమ్ము [27] నాదు యాగము గావన్. 61

24. యుందకుండగా (మ-తి-హై)
25. యొవ్వనిన్, గొనసాగింపగనీక (హై)
యప్పనిన్ గొనయుందింపగ నీక (మ)
26. భంజింతు (తి). కుందింతు (హై) 27. నాకు (మ)

క. అని పేడి దశరథేశ్వరు
నమనయమున నియ్యకొల్పి యాతఁ డనుపఁగ రా
ముని లక్ష్మణుఁ దోడ్కొని పే
చనియెం గౌశికుఁడు శిష్యసంఘము గొలువన్. 62

ఆ. తత్ప్రయాణంబు వందు ధారుణీసురుల దీ
వసలు చెలఁగెఁ జదల ననిమిషాలి
పుష్పవృష్టి గురిసి పొరిఁ బొరిఁ గీర్తించి
రక్కుమారవర్యు లరుగు నపుడు. 63

వ. సర్వభూతంబులకు నదృశ్యులై యతివేగంబున రామలక్ష్మణుల
కుం బొడచూపి దివ్యకార్ముకాక్షయ తూణీర శస్త్రాస్త్రంబు లొసంగి
చనియె నంత న క్కుమారులును విశ్వామిత్రు వెనుకొని యనేక
కానన శైలంబులు గడచి చనునప్పుడు. 64

శ్రీరామచంద్రుండు తాటకను సంహరించుట:

చ. ముందటి త్రోవ కడ్డపడి మోమునఁ గోపము పిచ్చలింప నం
దంద దిశ ల్చెలంగ వెసనార్చుచు శూలము కేలఁగ్రాల మి
న్నందిన తన్నుఁ జూచి వెఱఁగంది మునీంద్రులు పొలుచుండఁగా
సుందుని భార్య తాటక యసూయ దలిర్పఁగ వచ్చెఁ జెచ్చెరన్.

వ. ఇట్లతికరాళరూపంబుతోఁ బఱతెంచు న ద్దానవిఁ గనుంగొని విశ్వా
మిత్రుండు రామలక్ష్మణుల వెనుకకుం[28] దిపుచుకొని చూచి యేయు
మని పలికిన న మ్మునీంద్రు ననుమతంబున రాముం డొక్క దివ్యా
స్త్రంబు దొడిగి యేయుటయును న య్యస్త్రం బురంబు దాఁకి
యా క్షణంబ. 66

క. దిక్కులు వ్రయ్యఁగ నొఱలుచు
గ్రక్కున ధరఁ ద్రెళ్ళి యొడుగఱచుచు వాతన్
ముక్కున నెత్తురు దొరఁగఁగ
రక్కసి వెసఁ దన్నుకొనుచుఁ బ్రాణము విడిచెన్. 67

28. దిగుచుకొని చూపి (మ-హై)

వ. [29] ఇ వ్విధంబున ఘోరాకారంబగు తన శరీరంబు విడిచి తాటక దివ్యశరీరంబు దాల్చి దివ్యాంబరభూషణాలంకృతయై రామచంద్రునకుం బ్రణమిల్లి [30] విష్ణులోకంబునకు జనియెఁ నప్పుడు దేవ మునిగణంబు లనేక ప్రకారంబుల రాముం బ్రశంసించి రంత నచ్చటు వాసి విశ్వామిత్రుండు నిజాశ్రమంబునకుం జనుటయు నందలి మునీశ్వరులు రామలక్ష్మణ సహితుండగు న మ్మునికుంజరు నర్ఘ్యపాద్యాది విధులం బూజించి రంత న కౌశికుండును దీక్షితుండై యజ్ఞం బుపక్రమించి విప్ర పురస్సరంబుగా వేల్చుచుండె నంత. 68

మారీచ సుబాహుల సంహారము :

ఆ. తల్లి చావెఱింగి తమ [31] మనంబులఁ గోప
మినుమడింప మిగుల నేపు రేఁగి
క్రూరులగు సుబాహు మారీచు లరుదెంచి
రఖిల మునిజనంబు లడలఁ గోరి. 69

వ. ఇట్లు వచ్చిన. 70

క. కనుఁగొని రాఘవుఁ డపు డొక
సునిశిత [32] దివ్యాంబకమున జొన్పి సుబాహున్
అనిఁ గూల్చెను మారీచుని
ననిలాస్త్రము దొడిగి యేసె నంబుధిఁ బడఁగన్. 71

వ. ఇ ట్లేయుటయు నారకరువలిం బ్రేరితంబగు చొక్కాకు చందంబున న య్యమ్మున నెగిరిపోయి మారీచుండు రాము పరాక్రమంబు దలంచి యనుశమిత క్రోధుండై శస్త్రాస్త్రంబులు విడిచి

29. ఇ వ్విధంబున గూలి (తి-హై)
30. స్తోత్రంబు చేయుచు విష్ణులోకంబునకు (హై)
31. మనంబున (మ)
32. దివ్యాస్త్రముచేను నొంపెడల సుబాహుని గూల్చెను (మ-తి-హై)

యొక్క యాశ్రమంబు చేరి తపంబు సేయుచుండె నంత విశ్వా
మిత్రుండును యాగసమాప్తి గావించి ప్రహృష్టహృదయుండై
యప్పుడు. 72

ఆ. నీరజాయతాక్షు నీలోత్పలశ్యాముఁ
గాకపక్షధరుని లోకవంద్యు
ననుజసహితు రాము నాలింగనము చేసి
[33] పొరిని బొరి నుతించెఁ బొలుపు మిగుల. 73

విశ్వామిత్రుండు రామలక్ష్మణులను మిథిలకుఁ బిలుచుకొని
పోవుట :

క. అత్తఱి మిథిలాధీశ్వరుఁ
డుత్తమమగు వాజపేయు [34] మొనరింపంగా
చిత్తమునఁ దలఁచి సన్ముని
సత్తములం బిలువఁ బంచెఁ జతురత వెలయన్. 74

వ. విశ్వామిత్రుండును నప్పుత్రుంబుఁ జూచు వేడ్క రామలక్ష్మణసహి
తుండై చనునప్పుడు తత్పథంబునందు. 75

క. మును గౌతమ శాపంబునఁ
బెనుఱాయై యున్న యలువ దుహిత యహల్యాం
గన రాముపాద సంస్ప
ర్శనమున నటు చూడఁ జూడ సతియై నిలిచెన్. 76

వ. అట్లు పాషాణభావంబు విడిచి యత్యంత రూపవతియగు నహల్యం
జూచి యచ్చెరువడి య క్కథనంబు గాధినందను వలన వినుచు

33. పూజసేయుచు పొరిపొరి నుతించె (హై)
పులక లెసగుచుండ బొరి నుతించె (తి)
పూజ లొనరజేసి పొరి నుతించె (మ)

34. మొనరింపఁగఁ ద, చ్చిత్తమున (ము),

మిథిలానగరంబునకుం జనుదెంచి రంత జనకుండును రాఘవురాక
విని ససైన్యుండై యెదురువచ్చి కృతప్రణాముండై యుప్పుడు.

సీ. ఇందీవరశ్యాముఁ గందర్పశతకోటి
సౌమ్యాంగు నుత్ఫుల్ల జలజనేత్రు
సర్వలక్షణ గుణసంపన్ను సంపూర్ణ
భూషణాలంకృతు భువనవినుతు
కంబుజోదరునిఁ బీతాంబరు రఘువంశ
జలధిచంద్రుని రామచంద్రుఁ జూచి
జనకభూపాలుండు తనకొల్చు వైకుంఠ
పతి యుకా నత్యంత భక్తిఁ జూచి

తే. హర్షనిర్భరమానసుండై రమేశు
నచ్యుతునిఁ గాంచి ధన్యుఁడనైతి నితని
కర్థి నిచ్చెదఁ[35] దన కూఁతునని తలంచి
భూషణాంబరాదులఁ బూజ[36] చేసి. 78

వ. అనంతరంబ విశ్వామిత్రాది మునిజనంబుల మధుపర్కాద్యర్చనం
బులం దనిపి పరితుష్టహృదయుండై వాజపేయమఘంబు సంపూ
ర్ణంబు గావించి యుంత. 79

క. ఆ త్ర్యంబకుని నెవ్వరికిని
నెక్కిడఁ దివియుంగ నేయు నెత్తఁ గదల్పన్
వెక్కసమగు నచ్చాపం
బొక్కటి జనకుండు[37] సుతకు నుంకువ చేసెన్. 80

వ. ఇటు[38] చేసి యా సుమహాకార్ముకంబు రామునకుం జూపి. 81

---

35. నా కూఁతు (తి-హై)
36. చేసె (తి-హై)
37. తెచ్చె నుర్విగలంగన్ (హై)
38. తెచ్చి ప్రియంబున రామునకుం జూపి (హై)

క. [39] ఇ వ్విలు విఱిచిన వారికి
న వ్వసుధాతనయ నిత్తు నన రఘువీరుం
డ వ్విపులచాప మెక్కిడి
నవ్వుచు వెసఁ దిగిచి దాని నడిమికి నిఱిచెన్. 82

శ్రీరామచంద్రుండు సీతను బెండ్లి యాడుట :

వ. ఇట్లు సకల మునిజనంబులు నచ్చెరుపడ న మ్మహాచాపంబు విఱి చినం జూచి జనకుండు సంతసించి రామచంద్రునకు సీత నిచ్చు వాఁడై యయోధ్యా నగరంబునకు దూతం బుచ్చుటయు దశరథే శ్వరుండు సహర్షమానసుండై వసిష్ఠ వామదేవ పుత్త్ర మిత్త్రా మాత్య సైన్య సమేతంబుగా నఖిల వైభవాలంకృతమగు మిథిలా నగరంబునకుం జనుదెంచుటయు జనకభూపాలుం డెదుర్కొని యుచితస్థలంబున విడియించి తదనుమతంబున వధూవరు లిరు వురకును. 83

చ. దొరయుట నిశ్చయించి మును దుగ్ధసముద్రుఁడు పంకజాలయన్ హరికిఁ బ్రియంబుతోఁ బఱణయం బొనరించిన మాడ్కి లోకసుం దరుఁడగు రామచంద్రునకుఁ దన్విఁ బయోరుహ పత్త్రలోచనన్ ధరణిజఁ బెండ్లి [40] చేసె విదితంబుగ నుత్తమలగ్న [41] వేళలోన్.

సీ. పదపడి తనపుత్త్రిఁ బద్మాక్షి నూర్మిళా
కన్య లక్ష్మణునకు గారవమునఁ
దన తమ్ముఁడగు కుశధ్వజుని కూఁతుల మాళ
వీ శ్రుతకీర్తుల విమలచంద్ర
వదనల నిరువుర వరుసతో భరత శ
త్రుఘ్నుల కధికకౌతూహలమున
నురువైభవంబుతోఁ బరిణయంబులు చేసెఁ
బెండ్లిదినంబులఁ బ్రీతితోడ

39. ఇ వ్విల్లు తివియువారికి (హై), ఇ వ్విలు దివిచినవారికి (ము)
40. చేసి (ము) 41. వేళతోన్ (ము)

తే. సకిల జనులకు భక్ష్యభోజ్యాదికముల
గంధ పుష్పాదులను నింపుగడలు కొలిపి
విప్రమునిని పూజ లొనరించె వేయి గతులఁ
జూడ నొప్పారె న మ్మహాశోభనంబు. 85

వ. ఇ వ్విధంబునఁ బరిణయంబు సంపూర్ణంబు గావించి యనేకతురంగ మాతంగ శతాంగ గోసహస్రంబులను దాసదాసీశతంబులను జిత్ర దుకూల మణి మండనంబులను దశరథేశ్వరునకు నల్లురకుం గట్నంబు లిచ్చి యనుపుటయు నబ్భూపాలుండు కొడుకులను గోడండ్రను దోడ్కొని సైన్యసమేతుండై యయోధ్యానగరంబు నకు వచ్చునప్పుడు తన్మార్గంబునందు. 86

శ్రీరామచంద్రుండు పరశురాముని భంగపరచుట :

చ. ప్రతిభట[42] కాలకాలుఁడు ప్రతాపరతజాఁడు సర్వలోక స
న్నుతచరితుండు సాహస ధనుర్ధరుఁ డుగ్రకుఠార హస్తుఁ డు
ద్ధతమృగరాజమూర్తి జమదగ్నితనూజుఁడు రాముఁ డడ్డమై
యతికుపితాత్ముఁడై దశరథాత్మజు రాఘవుఁ జూచి యిట్లనున్. 87

మత్తకోకిల. రామ ! నా పలు కేర్పడ న్వినుము రాజలోకమునెల్ల ను
ద్దామ సత్త్వుఁడనై [43] వధించి పతంబుమై ద్విజకోటికి
న్భూమి యంతయు ధారవోసి తపోవనంబున నుండియున్
నీ మహత్త్వము చెప్పఁగా విని నిన్ను నోర్వఁగ వచ్చితిన్. 88

వ. తొల్లి సకలరాజవంశ ధ్వంసనంబు సేయు నప్పు డిక్ష్వాకులు [44] నాకు మాతామహులగుటం జేసి యు జ్జనస్త్రీప్రార్థనంబునం జంపక కాచితి నిప్పుడు సకల రాజన్యుల కసాధ్యంబగు రుద్రచాపంబు విఱిచితి నని మచ్చరంబునం బెచ్చు పెరుఁగుచున్న వాఁడవు గావున నా తో సమరంబు సేయుము. 89

42. రాజు (హై), 43. జయించి ప్రతాపినై (తి) వధించి పదంపడిన్(హై)
44. నా కుల సుహులగుట భవజ్జనకుండు నంరికపచుండై ప్రార్థించె గాన చంపక (హై)

క. అది గాదీ వైష్ణవ మను
విదితంబగు నాదు విల్లు వెస నెక్కిడ నో
పుదు వేని చూడు మటుగా
కదియిది యన కొఱ నోర్వ నని యతిభీతిన్. 90

వ. శస్త్రాస్త్రంబులు విడిచి నన్ను శరణువొందు మని పలికి యంత నిలువక తనచేతి వైష్ణవచాపం బిచ్చుటయు రామచంద్రుం డా కార్ముకంబు పుచ్చుకొని యెక్కువెట్టి బాణంబు సంధించి యా కర్ణాంతంబుగాఁ దిగిచి సకల కర్మహీనుండగు విప్రుండుమం బోలె నిర్వీర్యుండై యున్న జామదగ్న్యునిం గని నగుచు నిట్లనియె.

ఆ. సన్మునీంద్ర ! నాదు సాయక మ్మ్రపతి
హతము గాన దీని కామిషముగ
నీదు సుకృత మెల్ల నేఁటి నిఱ్ఱు గాదేని
పదయుగంబుఁ ద్రుంచి భంగపఱతు. 92

సీ. అని పల్కి యతి భీషణాకారుఁడై యున్న
రాముని నవుడు భార్గవుఁడు చూచి
పరమాత్మమూర్తిగా భావించి హర్షాత్ముఁ
డై కేలు మొగిచి యిట్లనియె రామ !
రాఘవ! నీ గుణప్రాభవం బెఱుఁగక
పలికితి నా వర్ణబహ్మ మీవ
పరమాత్ముఁడవు నీవ పరమంబు నీవ యు
చ్యుతుఁ డవు నీవ శ్రీపతివి నీవ

తే. విష్ణుఁడవు నీవ వైకుంఠవిభుఁడ వీవ
కాలములు నీవ సర్వలోకములు నీవ
విశ్వరూపాత్మకుఁడ వీవ విశ్వములును
నీవ సర్వంబు దలఁపఁగ దేవదేవ ! 93

వ. మహాత్మా ! సకల స్థావర జంగమాత్మకంబైన జగంబున కుత్పత్తి స్థితి లయకారణంబును జతుష్టప్రపంచ గుణంబులును వేదంబులును యజ్ఞంబులు నోంకార వషట్కారంబులును వ్యక్తావ్యక్త స్వరూపంబులును నీవ కా నెఱింగితి నదియునుం గాక. 94

ఉ. నీరజనాథ! తొల్లియును నిన్నుఁ గుఱించి తపం బొనర్పఁగా
గౌరవలీల నీ పరశు ధర్మకృత బాణము లీవయిచ్చి తా
భూరమణీశులం[45] బ్రిదిలిపోవఁగ నీక వధించుటెల్ల నీ
నేరుప కాక వేఱొకఁడు నేనని వీడ్వడఁ జూడ నేటికిన్. 95

క. నిను నెఱుఁగక నృపనందనుఁ
డని యుద్ధతిఁ బెక్కుమాట లాడితినవి నీ
మనమునఁ దలఁపక నన్నుఁ గృప
నినుపుము నీ చరిత తెఱుఁగ[46] నేర్తు పె శార్ఙ్గి! 96

వ. అ య్యపరాధంబు సైరించి మదీయ సుకృతంబుపై నీ మహాస్త్రంబు ప్రయోగింపు మని యనేక ప్రకారంబులం బ్రశంసించి ప్రదక్షిణంబుగాఁ జనుదెంచి నమస్కరించిన జామదగ్న్యుం గనుంగొని రామచంద్రుం డతనికి నూర్ధ్వలోక గమన నిరోధంబుగా బాణంబు ప్రయోగించి య మ్మహాసంయమికి నమస్కరించి యర్ఘ్యపాద్యాది విధులం బూజించిన నతండు రామచంద్రుని వీడ్కొని నరనారాయణ స్థానంబునకుం జని తపంబు సేయుచుండె నంత.

దశరథుండు పుత్రమిత్రాదులతోడ నిజపట్టణంబున కరుగుట:

ఆ. దశరథేశ్వరుండు[47] తనయు శౌర్యముఁ జూచి
హర్షపులకితాంగుఁడై చెలంగి
సబలుఁడై విశాల సౌభాగ్య నిలయమై
పఱఁగుచున్న తనపురికి నరిగె. 98

వ. ఇ ట్లత్యంత వైభవంబున సప్పౌరజనంబు లెదుర్కొన విప్రపుణ్యాంగనా జనంబులు దీవించి సేసలు చల్ల భేరీపటహ నాద్యంబులును[48] వంది జనసంస్తుతులును మాగధగీతంబులును జెలంగ

45. బ్రతికి పోవగనీక (స), బొదివి పోవగనీక (తి)
46. నేర్తునె రామా (హై)
47. తనయుని శౌర్యంబు, కలరి హర్షపులకితాంగుఁ డగుచు(మ)
48. వందిమాగధజన (ము)

శుభముహూర్తంబునఁ బురప్రవేశంబుచేసె. రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు నిజదార సహితులై తల్లులకు నమస్కరించి వారిల చేతఁ బెక్కుదీవనలు వడసి నిరంతర క్రీడలు సలుపుచుండి రంత.

క. నారాయణుండు లక్ష్మియు
గారవమునఁ గ్రీడసలుపు కై వడి హృదయాం
భోరుహములు వికసిల్లఁగ
శ్రీరాముఁడు నవనిసుతయుఁ గ్రీడించి రొగిన్. 100

క. అనుపమ సౌఖ్యంబులతో
ననురాగిల్లుచుఁ గుమారు లందఱు పేడ్కల్
దనరఁగ పండ్రెండేఁడులు
చను నంతట నొక్కనాఁడు జనపతి ప్రీతిన్. 101

శ్రీరాముండు సీతాలక్ష్మణ సమేతుండై వనంబున కరుగుట:

ఉ. రాముని బిల్వఁ బంచి యనురాగముతోడుతఁ గౌఁగిలించి నె
మ్మోమునఁ జూడ్కి నిల్పి తలమూర్కొని యిట్లను రామచంద్ర ! నే
నీ మహనీయ రాజ్యభరమిం కిటఁ బూనఁగ నోపఁగాన నీ
భూమి భరించి సజ్జనులఁ బ్రోవుము నిత్యమహత్త్వ లీలతోన్. 102

క. అని పట్టముగట్ట దలం
పున సుద్యోగింపఁ గైక [49] పొరి నప్పలుకుల్
విని మున్ను దశరథేంద్రుఁడు
తన కిచ్చిన వరము లపుడు దలఁచి మనమునన్. 103

సీ. కలుషించి భూపతి కడకేగి యధిప ! నాఁ
డిచ్చిన వరము నీ విచ్చెదేని
భరతుని ధాత్రికిఁ బట్టంబు గట్టుము
లీల రాముని బదునాలుగేండ్లు

---

49. బోటి పలుకులన్ (మ.)

మునివృత్తిమై వనంబున వసియింపంగఁ
బనుపు నా కిది కోర్కి రఘునుడు నృపుఁడు
సత్యంబు దప్పక సమ్మతించుటయును
విభుని యాజ్ఞకు మీఱ వెఱచి రామ

తే. విభుఁడు రావణు వధియించు వెరవు దలఁచి
జనకతనయయుఁ దాను లక్ష్మణుఁడుఁ గూడి
జడలు వల్కలములు దాల్చి యడవి కరిగెఁ
బురముపౌరలు తముఁ జూచి పొగులుచుండ. 104

వ. ఇవ్విధంబున రామసౌమిత్రులు వనంబునకుం జనుటయుఁ బుత్త్రి
వియోగంబు సైరింపం జాలక దశరథేశ్వరుండు శరీరంబు విడిచె
నంత భరతుండును వసిష్ఠాది మునిజనామ్నాయంబునం దండ్రికిఁ
బరలోకక్రియ లాచరించి రాఘవు కడకుం జని యత్తెఱం గెఱిం
గించి మెల్లన నిట్లనియె. 105

ఉత్సాహ. అనఘ! పాపజాతి కైక యట్లు దొఱఁగి మిమ్ముఁ ద
వినయ మేది వెడలనడుచు వేధ కోర్వలేక తాఁ
దనువు విడిచి దివికి నేగె దశరథేశ్వరుండు యో
దినపతేజ! నీవురాక దిక్కులేదు [51] మా కిఁకన్. 106

క. అనవుడు రాముఁడు భరతుం
గనుఁగొని యిట్లనియె [52] నపుడు కైకకుఁ బనిలే
దనఘా! వనవాసవ్రత
మొనరించుట పరమధర్మ [53] ముత్తమ మరయున్. 107

---

50. జా॥ వె॥ అనఘ! పాపజాతియగు కైక కృపమాలి వినయ
మేది మిమ్ము వెడలనడచు, వెతకు నృపతి తనువు విడిచి
నాకము కేగె, దినపతేజ! మాకు దిక్కు నీవ (హై)

51. రాఘవా (మ)

52. వినుము (తి-హై)

53. యుక్తము నాకున్ (తి-హై)

వ. అట్లు గావున జనకశాసనం బొనరించి నీ వచ్చునంతకు నయోధ్యా
నగరంబునకుం జని ప్రజాపాలనంబు సేయు మనుటయు రాము
నకు నమస్కరించి యమ్మహాత్ముపాదుకలు శిరంబునఁ బాల్చుకొని
చని భరతుండు సకలమంత్రిపురస్సరుండై యప్పాదుకలు గంధ
పుష్పాదులం బూజించి నిచ్చలుగొల్చి నందిగ్రామంబునం దపంబు
సేయుచుండె. 108

తే. అంత రాముండు చిత్రకూటాచలమున
కరిగి యందు భరద్వాజుఁ డను మునీంద్రుఁ
జేరి ప్రణమిల్లి యమ్ముని[54] సింహ చేయు
నర్ఘ్యపూజల[55] తృప్తుఁడై యచట[56] నుండె. 109

క. వ్రతముల నుపవాసంబులఁ
బ్రతిదిన తీర్థముల మూలఫలపత్రములన్
బితృదేవతలం దనుపుచు
సతతము మునివృత్తిఁ దపము[57] సలిపెన్ భక్తిన్. 110

వ. ఇట్లత్యంత నియమాత్ముండై చరింపం గొంతకాలంబు చనునంత
నొక్కనాఁడు. 111

శ్రీరాముండు కాకాసురుని శిక్షించుట :

చ. జనకజ యంకభాగమున సంతసమారఁగ సుప్తుఁడై న య
జ్జనపతి డాయవచ్చి యతిసాహసియై యొక వాయసంబు దా
ననుపమమైన సీత వదనాంబురుహంబును గ్రాలు గన్నులున్
ఘనకుచకుంభయుగ్మమును గాంచి మనోజశరార్తచిత్తమై. 112

ఆ. సుడిసి బెడసి కదిసి చూపినఁ బోవక
జనకతనయ కుచము తనదు గోర
గంటిచేసి పఱచు కాకంబుఁ గనుఁగొని
కోప మొదవఁ జూచి భూపవరుఁడు. 113

54. సింహ మొసగు (మ) 55. గైకొని (మ)
56. నుండె (హై) 57. సలుపుచు నుండెన్ (హై)

సీ. దర్పించి యప్పుడు తనచేతి దర్భాంకు
 రంబు బ్రహ్మాస్త్రమంత్రంబుఁ గూర్చి
వైచిన అయకాల వైశ్వానరప్రభ
 నమ్మహాస్త్రము వెంటనంటఁ దగులఁ
గనుఁగొని కాకంబు కడుభీతి నఱచుచుఁ
 బఱచి ముజ్జగములు నుఱక తిరిగి
యింద్రాగ్ని యమ జలధీంద్ర కిన్నరవర
 బ్రహ్మరుద్రాదులపాలి కరిగి

ఆ. శరణు వేఁడుటయును సుర లెవ్వరును వాని
వెనుకఁ బెట్టుకొనఁగ వెఱచి పలికి
రవని రాముబాణ మప్రతిహత మది
మాన్పి నిన్నుఁ గావ మాకు వశమె? 114

క. శరణాగతవత్సలుఁ డ
ద్ధరణీశ్వరుఁ డట్టు గాన తడయక నీ వ
ప్పరమాత్ము శరణు వొందుము
కరుణించెడు నతఁడు నిన్నుఁ గాకమ యముడున్. 115

క. విని వాయసంబు క్రమ్మఱఁ
జనె లోకోత్తరుని రామచంద్రునిఁ గానం
జని యతనిమ్రోల నిశ్చల
తనువై పడియున్నఁ జూచి ధరణిజ కరుణన్. 116

ఆ. అపుడు దాని రాము నడుగులమీఁదట
శిరము మోవఁబెట్టి చేతఁ జూపి
యధిప! దీనిఁ గావు మని కేలు మొగిచిన
నవనిజాతఁ జూచి యల్ల నగుచు. 117

క. కరుణామృతసాగరుఁ డగు
తరణికులాధిశుఁ డపుడు [58]ధ్వాంక్షాధిపునిం
గరుణించి వెఱవ కని నిజ
కరకమలము చాఁచి యెత్తె గారవ మలరన్. 118

---

58. తవరగ నతనిన్ తద్దయు వేడ్కన్ (హై)

వ. ఇట్లు త్యంత దుశ్చరితంబగు కాకంబు రక్షించిన నదియును రామ
లక్ష్మణ జనకతనయలకుఁ బునఃపునః ప్రణామంబు లాచరించి
దివంబునకుం జనియెఁ దదనంతరంబ. 119

సీ. రామలక్ష్మణులు భరద్వాజు వీడ్కొని
యచ్చటి మునులు ద మ్మనుపరాఁగఁ
జిత్రకూటము డిగ్గి యత్రిమునీశ్వరు
నాశ్రమంబున [59] కేగ న మ్మునీంద్రుఁ
డెంతయు భక్తితో నెదురేగి తోడ్తెచ్చి
యాసనార్ఘ్యాది సుపూర్చ లిచ్చె
న మ్మహాముని భార్య యనసూయ సీతకు
నంబరాభరణ మాల్యములు నొసఁగి

తే. యంగరాగము లిచ్చి దివ్యాన్నపాన
విధుల నందఱఁ దృప్తి గావించె నంత
న ద్దినంబెల్ల న మ్ముని యాశ్రమమునఁ
బ్రేమ వర్తించి మఱునాఁడు రామవిభుఁడు. 120

వ. సీతా లక్ష్మణసమేతుండై య మ్మహామునికిం బ్రదక్షిణంబుగాఁ
జని నమస్కరించి య మ్మహాత్ము ననుజ్ఞ వడసి చని చని యతి
విషమ విపినమధ్యంబున. 121

శ్రీరాముండు విరాధునిఁ బరిమార్చి పంచవటీ తీరంబు చేరుట:

క. జ్వాలాభీల కరాళో
త్తాలాననుఁ డుగ్రశూల ధరుఁడు విరాధుం
డాలో నడ్డము దాఁకినఁ
గేలిగతిన్ రాముఁ డతని గీటణఁగించెన్. 122

వ. ఇట్లు ఖిల తపోధన విరోధియగు విరాధుం బరిమార్చి రామలక్ష్మణులు
శరభంగ మునీంద్రు నాశ్రమంబునకుం జనుదెంచిన. 123

59. ఆపుడ (హై)

క. ఆముని కుంజరుండును గడు
నేమంబునఁ బూజచేసి నిశ్చలమతియై
రాముస్ శుభగుణరాముస్
భీమరణోద్దాము దైత్యభీమున్ బ్రేమన్. 124

తే. అట్లు పూజించి య మ్ముని [60] యనువు వెడలి
మానితంబగు దివ్యవిమాన మెక్కి
గరుడ గంధర్వ కిన్నర గాన ములియ
బ్రహ్మపురి కేగె సందఱుఁ బ్రస్తుతింప. 125

వ. [61] అంత రాముండును న మ్మహాత్ము చరిత్రంబున కచ్చెరువొందు చుఁ జని మఱునాఁ డగస్త్యానుజుండగు సుతీక్ష్ణు నాశ్రమంబున కరుగుదెంచి యతనిచేతం బూజితుండై యందొక్కదినంబు వసి యించి యట్లనేక మునిజనాశ్రమంబులుం బుణ్యారణ్యంబులుం బుణ్యతీర్థంబులుం జూచుచుం జని దండకారణ్యంబు ప్రవేశించి పంచవటియను తీర్థంబునకుఁ జనుదెంచి తత్ప్రాంతంబున. 126

మ. కనిరా గౌతమగంగ నమ్ముఖకురంగ వ్రప్రసూనాంభోజినీ
వనసంభూత పరాగపూరిత విభాస్వత్తైరకతోత్సంగఁ దీ
ర నికుంజోదర సుప్త కేసరి కిశోరస్తోమచంగ న్వన
స్థానియూర్ధ్వ విభాస దర్పనుమనస్సత్సంగఁ బృథ్వీశ్వరుల్. 127

---

61. అ మ్మహాత్ము చరిత్రంబునకు రాముం డచ్చెరువందుచు చని చని మార్గమధ్యంబున నగస్త్యానుజుండగు సుతీక్ష్ణమునిం గాంచి యతనిచేత పూజితుండై య మ్మహామహు నాశ్రమంబున కొకదివసంబు వసియించి కదలి మఱునా డగస్త్య మునిం తపోవనంబునకుం జనుటయు న మ్ముని శిష్యగణ సమేతుండై బహుప్రకారంబుల పూజించిన యా రే యాతని పొంత వసియించి (పై)

వ. అమ్మహానది నవగాహనంబు చేసి పితృతర్పణంబు లాచరించి తత్తటంబునం బర్ణశాల నిర్మించుకొని మూలఫలపర్ణాదులం దేవ పితృదేవ బలివిధానంబు లొనరించి తచ్ఛేషం బుపయోగించుచు నయోధ్యానగరంబును మఱచి సీతాలక్ష్మణసమేతుండై రామచంద్రుండు సుఖంబుండె నంత. 128

ఉ. ఆ వనభూమి తాపసు లహర్పతితేజులు పుణ్యమూర్తు లా భూవరుఁ గానవచ్చి తగుపూజలఁ దృప్తియొనర్చి [62] వేడ్కమై దీవనలొప్ప నిచ్చుటయుఁ దిన్నని మోమున నవ్వెలర్పఁగా నా వసుధామరోత్తముల నందఱఁ గన్గొని రాముఁ డిట్లనున్. 129

మ. [63] ముదమే మీకు భవత్కుటుంబినులకు న్మోదంబె యిచ్చాగతిం జదువు ల్సాగుచునున్నవే క్రతువులన్ సాంగంబులై చెల్లునే విదితం బైన తపంబు [64] సేయునెడ నే విఘ్నంబులున్ లేక నెమ్మది వర్తింతురె యెల్లధర్మములు సంపన్నంబులే నిచ్చలున్. 130

చ. అనవుడు రాముఁ జూచి మును లందఱు నిట్లని రివ్వుగల్గ శోభనముల కాక మాకొక యుపాయము పుట్టునె యెందు మా తపోవనములు సొచ్చి రాక్షసు లవారణబాధలఁ బెట్టుచుండఁగా నిముఁ దొడగాన వచ్చితిమి నీరజపత్ర నిభాయతేక్షణా! 131

వ. అనిన విని రామచంద్రుం డిట్లనియె. 132

క. మునులార! యేను గలుఁగఁగ
దనుజుల కిఁక వెఱవవలదు తాత్పర్యముతోఁ
జని ప్రీతి తపము సేయుం
డని యభయం బిచ్చి వారి ననిపె ముదమునన్; 133

వ. అమ్మునీశ్వరులు నూఱడిల్లి నిజనివాసంబులకుం జని సుఖంబుండి రవ్విధంబునం బదుమూఁడేండ్లు వర్తించి రంత నొక్కనాఁడు. 134

---

62. వేనవేల్ (ము) (మ)
63. మది సంతోషమె మీకు మీసతులకున్ మర్యాగ లిచ్ఛాగతిం
64. సేయుదుర యే విఘ్నంబులున్ (హై)

శ్రీరాముండు శూర్పణఖ ముక్కు సెవులు గోయుట :

క. ఘోరాకార కరాళ
క్రూరానన వికటదంష్ట్రి కుటిలోద్ధత సం
చారిణి రావణు చెలియలు
నారీరూపమున శూర్పణఖ [65] చనుదెంచెన్. 135

వ. ఇట్లు చనుదెంచి ముందట. 136

క. కందర్పకోటి సుందరు
నిందీవర కోమలాంగు నిజతేజునిఁ బూ
ర్ణేందు సమానానను రఘు
నందను శ్రీరాముఁ బద్మనయనుం గనియెన్. 137

వ. కని చేతోజాతశరపాత చిత్తయై డాయం జనుదెంచి యిట్లనియె.

ఉ. ఎవ్వఁడ వీవు నీ జనకుఁ డెవ్వఁడు తాపసవృత్తిఁ దాల్చి నీ
విప్పనభూములం దిరిగె దేటికి నీసతి నామమెద్ది నా
[66] కివ్విధ మంతయు న్నెఱుఁగ నేర్పడ వేగమె చెప్పు నావుడున్
నవ్వుచు దానిఁజూచి రఘునందనుఁ డచ్చెరు వంది యిట్లనున్.

సీ. దశరథాధీశ్వరు తనయుండ శ్రీరాముఁ
డండ్రు నా [67] నామ మీ యంబుజాక్షి
జనకజ మద్భార్య సౌమిత్రి యీ ధను
ర్ధరుఁడు నాతమ్ముఁ డేఁ దండ్రి పనుప
నిష్వనంబులలోన నీ రీతి వర్తింతు
నెవ్వరు నీ నామ మేల వచ్చి
తనవుడు విని దైత్యవనిత యిట్లను విశ్ర
వసుని కూఁతుర సురవర విరోధి

---

65. యటు వచ్చెన్ (హై)
66. క వ్విధమంతయుం దెలియునట్లుగ (హై)
67. నామము నంబుజాక్షి (ము)

తే. యైన రావణు చెలియలు ననఘ ! నన్ను
శూర్పణఖ యండ్రు ధరఁ దానవులకు నెల్ల
హింస గావింపఁ బూని యీ విపిన మెలఁగు
చుండి నినుఁ జూచి మదనాగ్ని నోర్వలేక. 140

క. [68] చనుదెంచితి నినుఁ జేకొని
పనిగొను మ వ్వనిత నిపుడ భక్షించెద నీ
వనముల గిరిగహ్వరముల
జనవర ! కందర్పకేళి సలుపుద మెలమిన్. 141

వ. అని పలికి యతిఘోరాట్టహాస భీషణ వికృతవదన గహ్వరయై డాయం జనుదెంచిన దాని యాటోపంబు చూచి వైదేహిం దన వెనుకకుం దిగిచికొని కరం బలిగి. 142

క. ఆ కాకుత్స్థకులాధిపుఁ
డక్కజముగ దాఁపునున్న యడిదము గొని యా
రక్కసి యొఱలఁగ నొక్కట
ముక్కును గర్ణములు మొట్టమొదలికిఁ ద్రెంచెన్. 143

వ. ఇట్లు ద్రెంచుటయు [69] వికట శిరోరదంతతాడన మహాధ్వనయు రక్తపరిషిక్త వికృత వదనగహ్వరయుఁ గీలాలమిళిత వక్షోరుహ యుగళయు నిరంతరాశ్రుధారాపూరిత నేత్రయు వికీర్ణకేశయునై దిక్కులు చెలంగ నొఱలుచుం బఱతెంచి ఖరాలయంబు సొత్తెంచి యు త్తాలం గేర్పడం జెప్పిన దాని వికృతాకారంబు చూచి యప్పిశితాశనుండు దూషణత్రిశిరులు మొదలుగా దోషాచరులు పదునాలుగు వేల రథికవరులు గొలిచి చనుదేర రాముపయిం గవిసిన. 144

68. చఱుదెంచితి (ము)
69. విగత (ము)

శ్రీరాముండు ఖరదూషణాది రాక్షసుల వధించుట :

ఆ. అపుడు ధరణి వణఁకె సవనీపరాగంబు
భానుఁ గప్పె దిశలు పడలు వడియె
ఖరుఁడు గ్రీష్మకాల ఖరకరుండును బోలె
భయదలీల వచ్చెఁ బంచవటికి. 145

వ. ఇట్లు చనుదెంచిన యద్దైత్యుల కలకలం బాలించి సౌమిత్రిం గనుంగొని రామచంద్రుం డంతయు [70] నెఱింగి కవదొనలు బిగియించి కార్ముకం బెక్కిడి గుణధ్వని సేయుచుండె నంత. 146

క. అర్చుచు దానవసైన్యము
పేర్చిన దర్పంబుతోడఁ బిరిగొని శస్త్రా
స్త్రార్చులు నలుగడ నిగుడ నె
దిర్చి రఘూత్తముని దాఁకె దివిజులు దలఁకన్. 147

క. ఇప్పగిది దాఁక నే మని
చెప్పఁగ [71] బిట్టలుక రాజశేఖరుఁ డొకనిన్
దప్పి చననీక [72] యురవడి
న ప్పిశితాశములఁ గూల్చె నస్త్రప్రౌఢిన్. 148

వ. ఇట్లబ్బలంబు నిరవశేషంబుగా నుడిసిన దొరలు గడంగి యనేక నిశితాయుధంబులు ప్రయోగించుచు నురవణించినం గోపోద్దీపిత మానసుండై. 149

చ. దశరథరాజనందనుఁ డుదగ్రశరంబులు మూఁటవీఁకమై
త్రిశిరుని మస్తకత్రయము ద్రెంచి ధరం బడవేయ దూషణుం
[73] డశని సమానబాణమున న వ్విభు నేసిన దానిఁ ద్రుంచి క
ర్కశ నిశితాంబకంబు దొడి గ్రక్కున వక్షముదూఱ నేయుడున్.

---

70. నెఱింగించి (మ-తి-హై)
71. తెట్టలుక (హై)
72. యుద్ధతి (,,)
73. దశనములేని నాగపతి యట్లన రాముని ద్రుంచె కర్కశ(హై)

క. దూషణుఁ డొఱలుచుఁ గూలిన
రోషంబును వగయుఁ గదిరి క్రూరాకృతి దు
ర్భాషలు పలుకుచు ఖరుఁ డతి
భీషణముగ రాము దాఁకె భీతమృగాక్షీ! 151

ఉ. తాఁకిన రాఘవుండు బెడిదంబగు నమ్ములవెల్లిఁ దేల్ప న
క్కాఁకకు నోర్చి వాఁడు పరిఘంబున వైచిన నొక్క కోల నా
రోఁకలి త్రుంచివైచి పటురోష మహోద్ధతి వైష్ణవాస్త్రమున్
వీఁకమ గూర్చి య ద్దనుజవీరునిఁ గూలఁగనేసె ధారుణిన్. 152

వ. ఇవ్విధంబున నందఱం బరిమార్చిన రామచంద్రుని ననిమిష
లును ఋషులును ననేక ప్రకారంబులఁ బ్రస్తుతించిరి; లక్ష్మణుం
డును నన్నకుఁ బ్రణమిల్లి యతని చేతి శరశరాసనంబులు పుచ్చు
కొని సుఖంబుండె నంత నంతయుం గనుంగొని శూర్పణఖ లంక
కుం జని రావణుండున్న యాస్థానమండపంబు ప్రవేశించి ఘోరా
క్రందనంబు సేయుచు ని ట్లనియె. 153

శూర్పణఖ తన భంగపాటు రావణునితోఁ జెప్పుకొనుట:

ఉ. రాముఁడు లక్ష్మణుండు నను రాజకుమారులు దండకాటవీ
భూమికిఁ దండ్రిపంపునఁ దపోధన వేషముఁ దాల్చిపచ్చి యు
ద్దామబలాఢ్యులై వరఁగు దానవవీరుల నోర్వఁ బూని తా
రా ముని కోటికెల్ల నభయం బిడి లీలఁ జరింతు రెప్పుడున్. 154

క. నే వారిఁ జూచు వేడుకఁ
బోవుటయును నన్ను నిట్లు వోపుచ్చిరి నా
కై వచ్చి ఖరుఁడు బలముల
తో[74] వడిఁ బడి కెడసె రాము తూపుల చేతన్. 155

వ. అని చెప్పి మఱియు నొక్క విశేషంబు చెప్పెదఁ జిత్తగింపు మని
యిట్లనియె. 156

74. నని (ము–ప్రాసభంగము)

చ. పసిఁడి సలాక పూవిలుతు బాణము సొగసుధారసంబుపై
మిసిమి దలంప వెన్నెలల మీఁగడఁ జేసిన బొమ్మ కందువో
నుసిమిన చంద్రరేఖ బెళకొంపని కారుమెఱుంగుఁ దీఁగె యా
శశిముఖి రాముదేవి సతి సన్నుత యొవ్వన రాక్షసేశ్వరా ! 157

క. ఆ యింతి నీకుఁ బ్రియసతి
యై యుండుట లెస్సగాక యన్యులవనియు
వేయేల నీకు సతత
శ్రేయస్కర మిదియె సువ్వె చెప్పితి నన్నా ! 158

వ. అనిన విని దోషాచరేశ్వరుండు మనసిజోద్రేకంబును గోపంబును మనంబునం బెనంగొనం జనుదెంచి తపంబు సేయుచున్న మారీచుం దనకు సహాయంబుగాఁ గొని పంచవటికిం జనుదెంచె నంత న మ్మారీచుండు. 159

రావణుండు సీతాదేవిని లంకకుఁ గొనిపోవుట :

ఆ. కనకమృగము ఖ్యాతి [75] గనుపట్టి యు ప్పర్ణ
శాల మ్రోల మెలఁగి జనకతనయ
పతికిఁ జూపి దీనిఁ బట్టితెమ్మని పంచెఁ
గర్మఫలము గడవఁ గడిఁది గాన. 160

క. పనుపుట యు రామచంద్రుఁడు
ఘనశరచాపములు పూని కనకమృగము వెం
టను నంటి తగుల నదియును
వనభూములు దిరిగి భూపవరు [76] నొలయించెన్. 161

క. ఆ విధిఁ జన లక్ష్మణుఁడును
నా విభు వెన్నడిన నరిగె [77] న య్యెడను దశ
గ్రీవుఁడును లేచి డగ్గఱి
యా వసుధాతనయఁ గొని రయంబున నరిగెన్. 162

75. గనుపట్ట యు ప్పర్ణశాలలోన మెలఁగు జనకతనయ (హై)
76. నొటించెన్ (ము), నొప్పించెన్ (మ), నొత్రించెన్ (తి)
77. న య్యెడరు (తి-హై)

వ. ఇట్లు మృత్యుప్రేరితుండై యప్పరమసాధ్వి నెత్తుకొని చనె నప్పు డుగ్రకిరాత గృహీతయగు బాలహరిణియుం బోలె నబ్బాల వియ త్పథంబునం జని చని 163

క. కలఁగు న్వెఱఁబడు బ్రామ్పడుఁ
బలవించును దైత్యుఁ జూచి భయపడు మదిలోఁ
గలుషించి దిక్కులేమికి
నలమటపడుఁ బతిఁ దలంచు హా ! యని యేడ్చున్. 164

ఉ. దిక్కొక యింతలేక కడుదీనగతిం జెలవట్టినాఁడు వీ
డక్కట ! రామునాల జనకాత్మజ నన్విడిపించరయ్య యో
దిక్కరులార ! సిద్ధ ముని దేవతలార ! యటంచు నార్తినల్
దిక్కులు చూచి మ్రొక్కు సుదతీమణి కన్నుల నీరు గ్రమ్మఁగన్.

జటాయువు రావణునితో యుద్ధముచేసి పక్షములు తెగి కూలుట :

తే. ఇవ్విధంబునఁ బలవించు నింతిఁ జూచి
యయయు భయమునను లేక యుద్దాసవేంద్రుఁ
డరుగుచుండఁగ [78] నచట జటాయు వనెడి
పులుఁగుఱేఁ డప్పు డొక ప్రాంతమున వసించి. 166

శా. ఆ యార్తధ్వని యేర్పడన్ విని సముద్యల్లీల వీక్షించి క
ట్టా ! యే మిద్దిర రాముదేవి నిటు దుష్టాత్ముండు కొంపోయెడి
న్వేయు న్నేల దశాస్యమస్తకము లుర్విం గూల్తు నోర్తున్ దృణ
ప్రాయంబైన శరీర మానవడకేఁ బద్మాక్షి ! రక్షించెదన్. 167

వ. అని నిశ్చయించి వియత్పథంబున కెగసి రావణుని రథంబున కడ్డంబు వచ్చి యతిఘోరంబగు సంగరంబు చేసి యతనిచేతఁ బ్రభగ్నపక్షుండై జటాయువు ధరంబడియె; రావణుండును లంక కుం జని యమ్మహాదేవి నశోకవనంబున నునిచి యనేకరాక్షసాంగ నలం గావలివెట్టి సురక్షితంబు చేయించుకొని యుండె నంత. 168

78. ఘనుడు (హై)

ఆ. పసిఁడి మెకము మాయఁబడి పట్టనోపక
డానిఁ జంపి రామధరణివిభుఁడు
మరలివచ్చి వచ్చు తెరువున సౌమిత్రిఁ
గాంచి మానసంబు గళవళించి. 169

వ. అత్యంత దుఃఖాక్రాంతుండై యుతండును దానును బర్ణశాల కడకుం జని యచ్చట జనకతనయ లేమికి విషణ్ణహృదయుండై తదన్వేషణార్థంబు వనంబునం దిరిగి బహుప్రకారంబులం బలవించుచు వచ్చి వచ్చి ముందట. 170

ఆ. [79] భగ్నపాదపక్షుఁ బక్షింద్రు రుధిర సం
ప్లుతశరీరు శూరు నతుల పుణ్యుఁ
బర్వతాభగాత్రుఁ బరహితచారిత్రు
న జ్జటాయుఁ గాంచె నవనివిభుఁడు. 171

క. కని దగ్గఱి నీ వెవ్వఁడ
వని [80] యడుగుడు రామచంద్రుఁ డగు టెఱిఁగి సచే
తనుఁడై రఘుఁగొని మ్రొక్కుచు
నెనయఁగ నీ రెలుఁగుతోడ నిట్లని పలికెన్. 172

శా. దేవా! దేవందేవిఁ బుణ్యసతి సుస్వృత్తిన్ దశాస్యుండు నీ
లావుం బెంపుఁ దలంప కెత్తుకొని యుల్లాసంబునం బోవఁగా
నా వైదేహి మహార్తరావ మపుడే నాలించి యుద్ధంబుగా
వేవేగం జని తాఁకి పోరి యిటు లుర్విం గూలితి న్వానిచేన్. 173

క. పడఁతి విడిపించి దేవర
యడుగులకడఁ బెట్టు భాగ్య మబ్బక నిన్నుం
బొడగను నంతకు నసువులు
విడువక [81] యు వ్వార్త నీకు వినుపఁగ నుంటిన్. 174

---

79. భగ్నపాతపక్షు (ము), భగ్నపక్షుడైన (మ)
80. యడుగుట నతడు రాము డగు టెఱిగి (మ-తి),
యడుగుడు నతడు రాముడని యెఱిగి (హై)
81. యీ వార్త నీకు వినువగ గంటిన్ (మ)

క. అని విన్నవించి వినయా
వనతుండై రాముచరణ వారిజములపైఁ
దన శిరము మోపి యోగము
పనుపడఁ బక్షీంద్రుఁ డపుడు ప్రాణము విడిచెన్. 175

వ. ఇవ్విధంబున విగతాయువైన జటాయువుం గమంగొని రామ లక్ష్మణు లధికశోకాకులితచిత్తులై దశరథేశ్వరునకుం జేయు విధంబున నగ్నిసంస్కారాది కృత్యంబు లాచరించి రవ్విహగవల్లభుండునుం దత్ప్రసాదంబున బ్రహ్మాదులకు నగమ్యంబగు విష్ణులోకంబునకుం జనియె నబ్భూమీశ్వరులు నతని పరాక్రమ సౌహార్ద్రం[82] బులం గీర్తించుచు మాల్యవంతంబునకుం జనుదెంచి రంత.

రామలక్ష్మణులు శబరిచేఁ బూజితులై కబంధునిఁ జంపుట:

తే. శబరి యను ధర్మచారిణి సౌమ్యచిత్త
రాఘవాన్వయు లేతెంచు రాక యెఱిఁగి
యెదురు చని యర్ఘ్యపాద్యము లిచ్చి విహిత
పుష్పములచేత నతిభక్తిఁ బూజచేసి. 177

వ. అట మున్న సంగ్రహించియున్న మధుర ఫలమూలంబులు సమర్పించిన నమ్మహామతు లప్పదార్థంబు లుపయోగించి యపవిద్ధాధ్వఖేదులై శబరికిం బుణ్యలోకంబు లొసంగి యచ్చటు వాసి క్రౌంచవటికిం జని యమ్మహారణ్యంబునందు. 178

క. బంధుర బలవిక్రమునిఁ గ
బంధునిఁ గని రాముఁ డతని బాహుయుగము ని
ర్బంధమునఁ దునుమ నతఁ డఘ
బంధంబులఁ బాసి పొందెఁ బరమపదంబున్. 179

వ. ఇట్లత్యంత మదాంధుండగు కబంధునకుం బుణ్యలోకంబు లొసంగి యచ్చటు వాసి చని చని. 180

---

82. లగ్గించుచు (తి-హై)

శ్రీరాముండు గోదావరిని శపించి యనుగ్రహించుట :

సీ. దశరథాత్మజుఁడు గోదావరిఁ జొడగాంచి
సీత గానవె లోకమాత యనుచు
నడిగిన [83] య మ్మాట వినియును గౌతమి
వినని భంగినయున్న విభుఁడు గినిసి
జనులు నీయందు సుస్నాతులు గాకుండ
నపవిత్ర వగుమని యతికరోర
శాప మిచ్చుటయును నా పుణ్యతటినియు
వడవడ వడఁకుచు వరమునీంద్ర

తే. గణముఁ దోకొని శ్రీరాముఁ గానవచ్చె
న మ్మునీంద్రులు వినతులై యధికభక్తి
సంస్తుతించుచు రఘురామ ! జలజనేత్ర !
యంబుజోదర ! మా మాట లవధరింపు. 181

వ. దేవా ! [84] భవత్పాద కమలోద్భవయైన సకల లోకపావనియగు నీ పుణ్యతరంగిణికి శాపవిమోచనంబు చేసి లోకోపకారంబు గావింపుము జడస్వభావలగు నదులయెడ నింత యలుగుట కర్జంబుగాదని పలికి య ద్దేవు పాదకమలంబులు శిరంబు సోఁక మ్రొక్కించినం గనుంగొని భక్తవత్సలుండగు న ద్దేవుండు కరుణించి యిట్లనియె. 182

తే. శబరి [85] యాడిన పావనజలము నీ ప్ర
వాహమున గూడునప్పు డవ్వారి నాదు
శాపముక్తంబు గావించు సకలలోక
పావనత్వంబు నీ కిచ్చుఁ బద్మనయన ! 183

వ. అని పలికి రామచంద్రుండు తనచేతి శార్ఙ్గకోటి న ప్పుణ్యవాహినిం దెచ్చి గంగాప్రవాహంబునం గూర్చి య త్తీర్థస్నాతులకుం బున

83. వన్నది యా మాట వినియును (తి-హై)
84. భగవత్పాద (ము) 85. యమునది (హై)

రావృత్తి లేని విష్ణుపదంబుం బొందుటకు సంశయింప వలవదని
గంగాశబరీ సంగమస్నాన విశేషంబు చెప్పి మునిగణంబు వీడ్కొని
గంగ ననునయించి యచ్చటు వాసి చని చని. 184

రాముఁడు సుగ్రీవునితో సఖ్యము చేయుట :

ఉ. రాకొమరుల్గనుంగొనిరి రత్నగుహారమమాణ దివ్యనా
రీకముఁ బుష్పరేణుక పరిష్కృతకుంజర సన్మృగేశ్వరా
నీకము శృంగసంగళిత నిర్ఝరలోకము ఝర్ఝగండక
స్తోకము సానుజాల పరిశోభనదీకము ఋష్యమూకమున్. 185

క. అని యా శైలమహత్త్వముఁ
గొనియాడుచు దానిచెంతఁ గువలయగంధం
బునఁ బొల్చగు [86] పంపానది
గని యువగాహంబు చేసి కడు నుత్పుకులై. 186

వ. ఆ సమయంబున నాంజనేయుండగు హనుమంతుండు చను
దెంచి రామలక్ష్మణులకుం బ్రణమిల్లి సుగ్రీవు వృత్తాంతంబంతయు
జెప్పి యిట్లనియె. 187

తే. అతని కపకారియగు వాలి నడఁచి ప్లవగ
రాజ్య మాతని కిమ్ము ! నిర్వక్రలీల
వాఁడు నీ భృత్యుఁడై యున్న మూఁడులోక
ములును నీ చేతిలోనె యమోఘచరిత ! 188

వ. అని పలికి తదనుమతంబున సనతనూభవుం దోడ్కొని వచ్చిన
నతఁడు రామసౌమిత్రులకుం బ్రణమిల్లి నం గరుణార్ద్రదృష్టిం గటా
క్షించి యభయం బిచ్చి తద్విరోధియగు వాలి వధియించి
సుగ్రీవునిం గపిరాజ్యమ్మునకు నభిషిక్తుం జేసి యతనిం గొలిపించు
కొని తదనంతరంబ, 189

---

86. గంగానది (ము)

హనుమంతుఁడు లంకకుఁ బోయి సీతనుగాంచి వచ్చుట:

తే. వాయుపుత్త్రుఁడు మొదలైన వానరాధ
పతులఁ బలువుఁ గూర్చి యా క్షితితనూజ
యున్న యెడఁ జూచి రండని యు న్నరేంద్రు
నాజ్ఞ యొఱఁగించె నవ్వాడ య్యర్కసుతుఁడు. 190

చ. పనిచిన వారలున్ సకలపట్టణ కొనన శైల భూములం
[87] దొనరఁగఁ జూచి దక్షిణ మహోదధితీరము చేరి వానరు
ల్గనుఁగొనుచుండ వాయుజుఁడు గ్రక్కున నంబుధిదాఁటి లంకకుం
జని ధరణీసుత న్వెదకెఁ జయ్యన నప్పురియెంత యంతయున్.

వ. ఇట్లు వెదకి పొడగానక యశోకవనంబు పరీక్షించునప్పుడు.

చ. పలుచని మోము నేత్రజల పంకిలమై జిగిదూలి బోవ పే
నలి జడగట్టి వ్రేల మలినంబగు వస్త్రముగట్టి నల్లడ
న్బలువిడి రాక్షసాంగనల భర్త్సనలన్ భయమంది రాముపైఁ
దలఁపునఁ గుందుచున్న వసుధాసుతఁ గాంచె సమీరసూనుఁడున్.

వ. అట్లు పొడగాంచి. 194

ఆ. సీత యొగుట యొఱఁగి శ్రీరాము ముద్రిక
యిచ్చి మ్రొక్కి వార్త తెలుఁగఁ జెప్పి
య ప్పురంధ్రిచేత నానవాల్మణి [88] పుచ్చు
కొని యుదగ్రవృత్తి వనము పెఱికి. 195

క. వనపాలకు లగు పిశితా
శనులం బెక్కండ్ర బొరి సమరుట యెల్లన్
విని దనుజేంద్రుఁడు రోషం
బున నేడ్వురు మంత్రిసుతులఁ బుత్తెంచుటయున్. 196

87. దనరగ (ము-యతిభంగము)
88. గొని, కొనియు ధైర్యవృత్తి వనము (మ)

ఆ. వారు భయదలీల వాయుజుఁ బొదివి శ
స్త్రాస్త్రసమితి నొంప నతఁడు గినిసి
చేరి యొకని నొకని ద్రోరణస్తంభంబు
తోడ వేసి [89] వేసి ద్రుంచె నపుడు. 197

వ. ఇవ్విధంబున మంత్రిసుతులును సేనాధిపులును హతులగుట విని క్రోధంబున రావణుండు దన తనయు నక్షుం డను వానిం బుత్తెంచిన నతం డనేక బలసమేతుండై వచ్చి వాతూలనుతుం డాఁకి యతనిచేతం బంచత్వంబు నొందె నవ్వార్త విని మేఘనాధుం డరుగుదెంచినం బవనపుత్త్రుం డతనిచేతం బట్టువడి రావణుని కడకుం జని వచ్చినకార్యం బెఱింగించిన నతండు కలుషాత్ముండై పరిసరవర్తులం గనుంగొని. 198

చ. చీరలు తోఁకఁజుట్టి పెనుఁ జిచ్చిడి యి క్కపి దోలిరండు నా వారలు నట్లు సేయుడుమ వాయుతనూజుఁడు వాలవహ్నిచే దారుణలీల నొక్కయిలు దక్కకయుండఁగ లంకఁ గాల్చి కాఁ బోరన నబ్ధిగ్రుంకి వెసఁ బోయె వియద్గతి రాము పాలికిన్. 199

రాముని దండయాత్రాది కథనము :

క. [90] కని మ్రొక్కి యానవాలి
లిచ్చిన రాముఁడు సంతసిల్లి వెచ్చెర నవ్వే
ళన దండు గదలి దక్షిణ
వనరాశి తటంబునందు వానరసేనన్. 200

వ. విడియించుటయు నత్తెఱంగు విని రావణానుజుండును బరమ భాగవతుండు నగు విభీషణుం డగ్రజుండు తన బుద్ధివినమికి రోసి పుత్త్రదారాదుల విడిచి రాఘవు శరణంబు చొచ్చుటయు నమ్మహాత్ముండును సుగ్రీవాంజనేయాను మతంబున నతనిం జేకొని యుద్ధయుం బిచ్చి లంకారాజ్యంబున కభిషిక్తుం జెసె నాసమయంబున

89. చంపె దోర్బలమున (మ-హై)
90. చని (తి)

ఉ. లంకకుఁ బోపుమార్గ మకలంకుఁడు రాఘవుఁ [91] డబ్ధి వేఁడ ని
శ్శంక జడస్వభావమున సాగర మబ్బిన దోషమూర్తియై
కొంకక శార్ఙ్గముక్తశిత ఘోరశరంబున వారిరాశి నీ
రింకఁగఁ జేసె రాముఁ డదటిది జలగ్రహకోటి పెల్కఁగన్. 202

వ. అప్పుడు. 203

ఆ. భార్యతోడఁ గూడి పాథోధి వణఁకుచు
రాముఁ గాంచి మ్రొక్కి రత్నరాజిఁ
బూజసేయ నతఁడుఁ బోరి వారుణాస్త్రంబు
కలిపి జలధి నీరు పెరుఁగఁజేసె. 204

ఉ. ఈ గతి సాగరేంద్రుఁ గరుణించి రఘుప్రవరుండు వన్పఁగా
వేగమె యర్కజుండు కపివీరులతో నలుఁ బంప నాతఁ డు
ద్వేగముతోడఁ బర్వతము లొత్తుగ [92] మొల్లము పేర్చి [93] సేతువు
న్బాగుగఁ దీర్చి కట్టి మద మొసుకులేంద్రుఁడు సంతసింపఁగన్.

వ. ఇట్లు శతయోజన విస్తీర్ణంబగు సముద్రంబు బంధించి రాఘవేశ్వ
రుం డసంఖ్యంబగు కపిబలంబుతోఁ జనుదెంచి లంకపై విడిసిన.

క. సురవైరి వసుప నక్తం
చరవీరులు పురము వెడలి సరభసముగ వా
నరసేనఁ దాఁకి పోరిరి
సుర లాకసమున వసించి చూచి నుతింపన్. 207

వ. ఇట్లతిఘోరంబుగా రణంబు సేయునప్పుడు వానరు లరవాయి
గొనక యురవడించి తరు శిలాప్రహతుల నక్తంచర బలంబులం
బోరి సమరిన హతశేషులు కనుకనిం బఱచి పురంబు సొత్తెంచిన
న వ్విధంబు గన్గొని మేఘనాదుం డరుగుదెంచి. 208

91. డర్థి (ము)
92. మట్టము (హై), మల్లము (తి)
93. పేర్చి తా (తి)

తే. నాగపాశంబు వేసి గాసిలుల రాజ
సుతుల బంధించె దివిజులు [94] చూచి బెగడ
నపుడు దార్క్ష్యుని రప్పించి యసమ్మసహి
తతి నణంగించె రాముండు దుదగ్రలీల. 209

రామలక్ష్మణులు కుంభకర్ణేంద్రజిత్తుల సంహరించుట :

క. బలిముఖులచేత రాక్షస
బలములు మడియుటయు రామభద్రుండు శిఖ
జ్వలనార్చు లడరు నమ్ముల
గలనం బడనేసెం గుంభకర్ణునిం బెలుచన్. 210

తే. కుంభకర్ణుండు గూలుటం గ్రూరదృష్టిం
జూచి శోకించి రావణసూనుండై న
యింద్రజిత్తుండు పేర్చి కపీంద్రబలముం
గూల్చె బ్రహ్మాస్త్ర మేసి దిక్కులు వణంక. 211

ఉ. వానరసేన కూలుటయు వాయుతనూజుండు రాము పంపునన్
మానుగ ద్రోణపర్వత మమానుష విక్రమలీలం దెచ్చుటన్
దాన మహౌషధ ప్రతతిం దార్కొను వాయువు సోంకనంత నా
సేనలు దొంటియట్ల విలసిల్లె రయంబున నద్రినందనా! 212

ఆ. అపుడు దివ్యశరము లడరించి లక్ష్మణుం
డలిగి మేఘనాదు నవనిం గూల్చె
సకల దివిజగణము సంతోష మందంగా
వృత్రుం గూల్చు గోత్రశత్రు పగిది. 213

రావణుండు లక్ష్మణుని మూర్ఛిల్లం జేయుట :

ఇ ట్విధంబున దనయుండు వడుట గనుంగొని రోషభీషణమూర్తి
యై పౌలస్త్యుండు చతురంగ బలసమేతుండై పురంబు వెడలి
రాముపయిం గవిసె నంత సుగ్రీవ ప్రముఖంబగు తరుచ

94. చోద్యపడగ (హై)

సైన్యం బురవణించె నప్పు డధికసంగ్రామం బయ్యె న య్యవసరంబున సౌమిత్రి గసిమసంగి రాక్షససైన్యంబు సమయించుచు
రావణుం గదిసి యతని కోదండంబు ఖండించి రథరథ్యసారథు
లం దునుమాడి యనేకాస్త్రంబులం గలంచి యార్పుటయుఁ దదు
ద్రేకంబు సైరింపం జాలక దశగ్రీవుండు. 214

ఆ. అవుడు గలచి యట్టహాసంబుసేయుచుఁ
జదల నదరు లెగయ శక్తిపుచ్చు
కొని యదల్చి లక్ష్మణునిఁ[95] బూన్చి వైచిన
నురము నాటి యతఁడు నుర్విఁ బడియె. 215

క. సౌమిత్రిపాటు గనుఁగొని
రాముఁడు లయకాలుపగిది రణనిష్ఠురుఁడై
భీమాగ్ని సదృశబాణ
స్తోమం బడరించి రక్కసులఁ బొరిగొనియెన్. 216

క. ముందటి బలముల నెల్లను
క్రమందించుచుఁ గదిసి దివ్యమార్గణముల సం
క్రందనరిపు నంగంబులు
చిందఱ వందఱగ రాజశేఖరుఁ డేసెన్. 217

వ. ఇట్లియుటయు రామబాణంబుల కోర్వక మొగతిరిగి.

క. ఏ దెసఁ జూచినఁ జూడ్కికి
నా దెస రఘురామశతములై తోఁచఁగఁ బెం
పేది చెడ విఱిగి లంకకు
నా దశవదనుండు చనియె హతశేషులతోన్. 219

ఆ. అట్లు పగఱఁ దోలి యనుజన్ము దగ్గఱి
యడలు రాముఁ జూచి యాంజనేయుఁ
డరిగి యౌషధాద్రి నవలీలఁ దెచ్చి ల
క్ష్మణుని బ్రాణ మెత్తె సత్వరమున. 220

95. జూచి (తి-హై)

శ్రీరామచంద్రుఁడు రావణుని సంహరించుట ;

క. అంతయు విని దశవదనుం
డెంతయు రోషమున రిపుల[96] నేపణఁప మదిం
జింతించి యాభిచారము
సంతసమున వేల్పఁ దపుడు సాహసవృత్తిన్. 221

వ. సుగ్రీవాంగద ముఖ్య కపటికిం జని హోమ విఘ్నంబు గావించు
టయుఁ గోపోద్దీపిత మానసుండై. 222

సీ. మంగళస్నాతుఁడై మహనీయ దివ్యాగం
ధాంబరాభరణ మాల్యములు పూని
శతకోటి మార్తాండ సంకాశమగు రథం
బెక్కి దిక్కుల తేజ మక్కజముగ
ఘోరరాక్షస వీర కోటి నల్గడఁ గొల్వ
బహు కిరీట ప్రభ ప్రజ్వరిల్ల
యిరువది చేతుల నెసఁగు హేతుల మీఁదఁ
జారుభూషణకాంతి చౌకళింపఁ

తే. బటహరవముల దిక్కులు పడలు వడఁగ
మెఱసి కేతనరుచి మిఱుమిట్లు గవియ
సాహసోత్సాహలీలమై నతిశయించ
భయద రణకేళి కేతెంచెఁ బంక్తిముఖుఁడు. 223

వ. అయ్యవసరంబున. 224

క. మాతలి హరిదశ్వంబుల
నాతతముగఁ[97] బూఁచికట్టి యమరాధిపు తే
రాతఁడె నెఱింగి తెచ్చెడు
భూతల నాయకుఁడు వేడ్కఁ బొంపిరి వోవన్. 225

---

96. నే పణగగ న, త్యంతభయదాభిచారము (మ)
97. బూనినట్టి (మ-తి-పై)

వ. తద్రథధారా ఘుంఘ్ద్లై సింహనాద శార్ఙ్గజ్యారవంబుల దిక్కులు చెవుడు పడం జటులశరపరంపరలు పఱపి దానవ సైన్యంబు సమయించె నప్పుడు విమానారూఢులై యమరవరు లచ్చెరువంది వినుతించుచుండి రయ్యెడ. 226

ఉ. రాముఁడు రావణుండును బరాక్రమసంపద నుల్లసిల్ల ను
ద్దామ రథంబుతోడ బెడిదంబగు దివ్యశరంబు లొండొరు
న్వేమఱుఁ గాఁడ నేయుచును బీరము లావును నగ్గలింప సి
ద్ధామర కోటిచూచి వెఱఁగందఁగఁ బోరిరి క్రోధమూర్తులై. 227

వ. ఇట్లధిక సంగరోత్సాహులై యొండొరులం గెలువ నాస నీసునం బెనంగి యే డహోరాత్రంబు లెడతెగక పోరునప్పుడు రావణుండు హీనబలుం డగుట యుపలక్షించి రామచంద్రుం డర్ధచంద్రాస్త్రం బుల దశశిరంబు లొండొండ దునిమిన. 228

క. పుడమిం బడియెడు తలలును
బడి నవ్వెడు తలలు నట్టఁ బాసిన తలలున్
బడవచ్చు తలలు మొలుచుచు
వెడ వెడ బొబ్బిడెడి తలలుఁ బెంపు వహించెన్. 229

వ. ఇట్లెడతెగక [98] పొడము నుత్తకంబులం గనుంగొని యచ్చెరు వంది శంకర వరప్రసాదంబు గానోపు నిది యలంతులం బోవదని వితర్కించి. 230

మ. అపనీచక్రము వ్రయ్యఁ జావసుస బ్రహ్మాస్త్రంబు సంధించి లా
ఘవలక్ష్యస్ఫుట చిత్ర కౌశలము వీఁకంజూపి వీక్షించి రా
ఘవవంశోత్తముఁ డేసె మేరుసదృశాకారు న్మహావీరు శా
త్రవ జీమూత సమీరు దేవగణ శశ్వద్ద్రావణు రావణున్. 231

వ. ఇట్లేసిన. 232

---

98. పడు (ము)

తే. అమ్మహాబాణ ముర[99] మూడి యవల వెడలి
భూమి దారించి పాతాళమునకుఁ బాఱి
భుజగనాథులచేఁ దగఁ బూజ వడసి
వినుత లీలల నా రాము దొనకు వచ్చె. 233

వ. ఇవ్విధంబునం ద్రిలోకకంటకుండైన దశకంఠుండు పడుట గనుం
గొని సురలు పుష్పవర్షంబు గురియుచు రాఘవుం గీర్తించి రంత
రాఘవుండును విభీషణు లంకారాజ్యంబున నభిషిక్తుం జేసి యమ్మ
హాత్ముం గరుణార్ద్ర దృష్టిం జూచి యిట్లనియె. 234

తే. చంద్రసూర్యులు నిలయును సాగరములు
మచ్చరిత్రంబు నెందాఁక మహి వెలుంగు
నీవు నందాఁక నీ లంక యేలి పిదప
మత్పదంబునఁ బొందు ధర్మప్రవీణ! 235

శ్రీరాముండు సీతాసమేతుండై మరల నయోధ్యకు వచ్చుట

వ. అని యతనిం జరితార్థుం జేసి సకల మునిపరిష త్సన్నిధికి
వైదేహిం దెప్పించి యనాదరంబునం జూడకున్నఁ బతిచిత్తం
బెఱింగి యప్పురంధ్రీరత్నం బందఱు భయభ్రాంతచిత్తులై కనుం
గొనుచుండ నతినిబిడ జ్వాలంబగు జ్వలనంబుం బ్రవేశించి. 236

సీ. అంబుజాసన సురేంద్రాది దేవతలును
మునిసంఘములు వచ్చి యనలమధ్య
మున నున్న జానకిఁ గని భయాకులితాత్ము
లై రాముఁ గని మ్రొక్కి రామచంద్ర!
విశ్వంబు రక్షించు విష్ణుండవును జగ
ద్గురుఁడవు నీవ యీ పరమసాధ్వి
సాగరసంభవ సతి జగత్కల్యాణి
నిత్యానపాయిని నిఖిలమాత

99. మూది (మ)

సీ. యిమునిఁ బొందిన ప్రవ నాగ నెనక మెసఁగ
దేవ! నీ తోడఁ గూడి యీ ద్దేవి మెలఁగు
నిట్టి పావని నిందింప నెట్లువచ్చుఁ
బ్రేమ నీ ద్దేవి నెమ్మిఁ బరిగ్రహింపు. 237

వ. అనియగుసుం గాక సద్ధ్వానాలగు జను విద గిఁటు సు. శాపుల
శాపంబున రావణ సంహకర్తులై జనియించి దేవరచే సత్కృతులగా
విచారించి యీ ద్దేవిం దెచ్చి పంతియెఱిఁగ యమ్మేలకుం దేఁజూడ
వచ్చునే యని పలుకు సమయంబున. 238

క. జలధీంద్రుండుఁ దన కూఁతును
జలజాక్షున కిచ్చినట్లు జ్వలనుం డిట ని
ష్కళంకమోత్క నవని తనయను
గొంటా నటఁ దెచ్చి రామచంద్రున కిచ్చెన్. 239

వ. ఇట్లు సకలదేవతా సమక్షంబున నగ్నిదేవుండు సమర్పించుటయు
బతివ్రతాతిలకంబగు సీతం బరిగ్రహించి రామచంద్రుండు సంతు
ష్టాంతరంగుండై యంతకు మున్న యసురులచేత నిహ
తులైన వానరులు సంజీవితులై చనుదెంచి ప్రమోక్కిన సంతు
ష్టుండై యనుష్ఠుఁడు సీతాలక్ష్మణులును విభీషణుండును సుగ్రీ
వాది వలీముఖులును దన్నుఁ బరివేష్టించి యుండఁ బుష్పకా
రూఢుండై సురమునిగణంబులు కీర్తింప నయోధ్యా నగరాభి
ముఖుండై సముద్రంబు గడచి చని చని. 240

తే. మొగి భరద్వాజు నాశ్రమమునకు నేగి
యచట దనుపంగ గుహుని నిజాలయమున
దగిన పూజలు పడసి దు ... ప్రీతిభరతముఁ
బనిచె హనుమంతునుఁ బ్రేమ భరతు కడకు. 241

చ. పనివిని దాసుఁ సోదరుఁడు పావని గన్గొని యిట్లు నీవు వ
చ్చిన పనియేమి చెప్పుమని చెచ్చెర వేఁడిన నాతఁ డిట్లనెన్
వినుము భరతేశ! రాఘవుఁడు దేవియుఁ దాసును లక్ష్మణుండు నె
మ్మనమున మందరంగఁ బుష్పకవిమానముపైఁ [100] దగవచ్చె నాధుడున్.

100. నిదె వచ్చె (తి-హై)

తే. హర్షనిర్భరచిత్తుఁడై యనిలతనయుఁ
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి కాకుత్స్థకులుఁడు
సేమ మడుగుచు నత్యంతప్రేమ భరతుఁ
డెదురు చనుదెంచె సానుజస్ముఁడెలమిఁ గొలువ. 242

క. తల్లులు [101] వసిష్ఠుఁ డమ్ముని
వల్లభయును రాముఁ జూచు వాంఛ న్వేడ్కల్
మల్లడిగొన వచ్చిరి పఱది
మల్లాసముతోడఁ గడు సముత్సుకమతులై. 244

వ. ఇవ్విధంబున నత్యంత కౌతుకంబుతో నెదుర్కొని నందిగ్రామం బునకుం జని సహస్రకిరణ ప్రభాపటల దేదీప్యమానంబగు విమా నంబు డిగ్గి కృతప్రణాముఁడగు భరత శత్రుఘ్నులం గౌఁగిలించు కొని రామచంద్రుండు సీతాలక్ష్మణ సమేతుండై జననులకు వసి ష్ఠాది మునిజనంబులకు నమస్కరించి వారలచేత ననేకాశీర్వాదం బులు వడసె నంత సుమంత్రుండు చటులహయంబులం బూన్చిన కనకరథంబు సమర్పించి సాష్టాంగ దండప్రణామంబు చేసిన నత నిం గరుణించి తదవసరంబున మంగళస్నానం బాచరించి దివ్యాం బరాభరణ మాల్యానులేపనాలంకృతుండై యవ్విభుండు జనక తనయా సౌమిత్రులతోడ రథంబెక్కి భరత శత్రుఘ్నులు విభీషణ సుగ్రీవాంగద సుషేణ జాంబవదాంజనేయ నల నీల ఋషభ గంధ మాదనాది దండనాయకులును గుహుండును ననేక గజరథాశ్వా రూఢులై చనుదేర శంఖ భేరీ మృదంగ కాహళాది వాదిత్ర నాదం బులు వందిజన దేవస్తవంబులు ననేక విప్రాశీర్వాదంబులును రోదోంతరాళంబు నిండి చెలంగ ఋక్ష వానర దైత్య నిషాద బలంబులు బలసి చనుదేర నమ్మహానుభావుం డతిరమ్యంబగు నయోధ్యానగరంబు ప్రవేశించి పురజనంబులకుఁ గన్నులపండువు సేయుచు రాజమార్గంబు గడచి పెద్దమొగసాల నరదంబు డిగ్గి

101. వసిష్ఠుడను ముని, వల్లభులును (తి-ప్రై)

మంత్రి పురోహిత విభీషణ సుగ్రీవాంగద సహితుండై యంతః
పురంబు ప్రవేశించి తగిన తెఱంగున నెల్లవారల వీడ్కొలిపి తమ
[102] వృత్తాంతంబులు భరతాదులకుం జెప్పుచు సీతాసమేతుండై
సుఖంబుండె నంత. 245

శ్రీరామ పట్టాభిషేక మహోత్సవము :

సీ. అట కొన్నిదినములు గర్హాపానమున
శుభలగ్నమగు వేళ సొంపు మెఱయ
శ్రీరాము పట్టాభిషేకంబు సేయఁగఁ
దలఁచి మాంగళికపదార్థములు దెచ్చి
రాజలోకమునెల్ల రప్పించి సౌవర్ణ
మండపం బొనరించి మహితలీల
గశ్యప జాబాలి కపిల మార్కండేయ
మౌద్గల్య నారద మందపాల

తే. వామదేవాదులగు మునివరులఁ గూర్చి
మొగి వసిష్ఠుండు జపహోమములఁ దదుక్త
విధులఁ జేయించి యత్యంత విభవ మెసఁగఁ
గనకపీఠంబుపై రాముఁ గాకుత్స్థవిభుని. 246

క. సీతాసమేతముగ నిడి
పూతంబగు జలకమార్చి పుష్పాభరణ
శ్వేతాంబర చర్చలచేఁ
బ్రీతిం గైసేసి దేవబృందము [103] చదవన్. 247

సీ. పుష్పవర్షంబులు పొరిఁ బొరిఁ గురియంగ
వంది బృందములు కైవారములను
దేవదుందుభులును దివ్యగానంబులు
జయజయధ్వనులును సతత విప్ర

102. పోయివచ్చిన వృత్తాంతంబులు (హై)
103. వలరస్ (హై), చెలఁగన్ (మ-తి)

వేదనాదంబులు విలసిల్ల శుభముహూ
ర్తమునఁ దోడ్తెచ్చి శ్రీరామ విభుని
సీతతో నవరత్న సింహాసనంబుమీఁదఁ
గూర్చుండ నియమించి కొమరు మిగుల

తే. వరౌక్తిక చ్ఛత్ర మొసర లక్ష్మణుఁడు పూన
భరత శత్రుఘ్ను లలరఁ జామరలుఁ దాళ
వృంతములుఁ బట్టి నెంతయు సంతసమున
దాక్షసేశ్వరుఁ డెలమి దర్పణము చూప. 248

వ. సుగ్రీవుండు కనక కలశంబును జాంబవంతుఁడు పుష్పమాలికయు నంగదుండు తాంబూల పేటికయు నాంజనేయుండు దీప్త దీపంబును సుషేణుండు గరుడధ్వజంబును బూని సేవింప సకల పరివార సమన్వితులై [104] ధృష్టియు జయంతుఁడును విజయుండును సురాష్ట్రుండును రాష్ట్రవర్ధనుండును అశోకుండును దర్మపాలుండును సుమంత్రుండు నను బరఁగు నా ప్తమంత్రు లెనమంత్రులును బలసి సేవింప నిందీవరశ్యామ కోమల గాత్రుండును బద్మపత్రాయతాక్షుండును విశాలవక్షస్థ్సలుండును నాజానుబాహుండును బీతకౌశేయుండును నై లక్ష్మీసమేతుండగు నారాయణుండునుం బోలె సీతాసమేతుండగు రామచంద్రుండు బరమవ్యోమ సదృశం బగు నయోధ్యానగరంబున కభిషిక్తుం జేసి యమ్మహాభాగుం గనుంగొని వరఁతత్త్వంబుగా నెఱింగి దేవముని నరవానర సమూహంబులు నిటలతట ఘటితాంజలులై యిట్లని స్తుతియించిరి 249

భుజంగ ప్రయాతము.

నమస్తే హరే కృష్ణ నారాయణాఖ్యా
నమస్తే చిదానంద నానాస్వరూపా
నమస్తే ముకుందాయ నాకేశవంద్యా
నమస్తే జగద్రూప నాళీకనేత్రా 250

---

104. ధృష్టియు (మూ)

క. పరమపద వ్యోమాధిప!
పరమ బ్రహ్మస్వరూప! పరమానందా!
పరమ మునిమానసాంబుజ
పరిచిత నవచంచరీక! పరమోదాత్తా! 251

సీ. సీత జానకి లోకమాత నీతో నన
పాయనిదై వెల్గుఁ బరమపురుష
సరసిజాలయ గౌరి సావిత్రి పౌలోమి
స్వాహాళి నీతామనప్రభావ
భార్గవి సంపత్తి కౌసల్య నంబిక
రోహిణి సంజ్ఞ నారూఢి కెక్కి
పెక్కు రూపంబులఁ బెంపొంది విహరింప
న ద్దేవి తనగుణమైన యట్లు

ఆ. హరిశివాబ్జ జన్మ అసురేంద్ర పావక
శమన నిర్మృతి జలధిసఖ సమీర
ధనద రుద్ర చంద్ర దినవాథముఖ్యులై
నీవు వెలుఁగు దెపుడు నీరజాక్ష! 252

వ. మఱియును స్త్రీ రూపంబులెల్ల నద్దేవియుం బురుష రూపంబు లెల్ల నీవునుంగాక తక్కొండు గలుగ నేర్చునే? నీ నామంబు తారక బ్రహ్మంబని బ్రహ్మాదులు గీర్తింతు రిట్టి నిన్నుఁ గనుంగొని యేము కృతార్థులమైతిమి మా జన్మంబులు సఫలంబు లయ్యెనని సాష్టాంగ దండప్రణామంబు లాచరించినం గనుంగొని రామ చంద్రుం డిట్లనియె. 253

క. శ్రీపార్వతీశుఁడును ము
న్నీ పుణ్యస్తవము చెప్పె నిప్పుడు మీరల్
పే పఠియించితి రిది మీ
పాపంబుల నణఁచి విష్ణుపద మొసఁగూర్చున్. 254

వ. మఱియు నీ స్తవంబు పఠియించినవారికి సమర విజయత్వంబును భూతవేతాళకృత్యాది గ్రహపీడన చోర వ్యాఘ్రోరగ రాజ భయ

హరణంబును వాంఛితార్థసిద్ధియు నగునని యానతిచ్చి వారలం గరుణార్ద్ర దృష్టిం జూచి బ్రహ్మాదిదేవతలను నారదాది మునులను సుగ్రీవాది వానరులను జాంబవదాది ఋక్షవరులను గుహాది నిషాదులను నయ్యైప్రకారంబుల వీడ్కొల్పిన వారలును గృతకృత్యులై నిజనివాసంబులకుం జనిరి రాఘవుండు నంతఃపురంబునకుం జని సీతాసమేతుండై జననీ జనంబులకు నమస్కరించి యనుజ మంత్రి పురోహితాను మతంబున సకల మహీరాజ్యంబును ధర్మ క్రమంబునం బాలించుచుండె నని శంకరుండు గిరిజకు నెఱింగించె నని చెప్పుటయు న మ్మానవేంద్రుం డటమీఁది వృత్తాంతం బెట్లయ్యెనని యడుగుటయును. 255

మ. ధరణీదేవ కులాబ్ధిచంద్ర విలసద్దానాంబుధారార్ద్ర వి
స్తరహస్తాంబుజ మంత్రతరక్షణకళాచాతుర్య సాహిత్య గీ
తరసాస్వాదన లోలమానస [105] సధర్మజ్ఞాన శ్రీముప్పడీ
డీశ్వర కారుణ్యకటాక్షవర్ధిత మహాసౌభాగ్య భాగ్యోదయా! 256

క. రాయ గజసింహ! సుమనః
స్సాయకనిభ! సుందరాంగ! సద్వితరణ రా
ధేయ! [106] సమన్విత విభవ!
శ్రీయుత నయనాబ్జ! మంత్రిశేఖరమూర్తీ! 257

మాలిని. అసమ శరవిలాసా! హాస సత్కీర్తిభాసా!
వసు విసరవదాన్యా! వంది విప్రైక మాన్యా!
రసిక హృదయలోలా! ప్రౌఢవోదారలీలా!
యసదృశగుణబృందా! యబ్బయామాత్యకందా! 258

---

105. సదా ధర్మజ్ఞ (తి-హై)
106. వృష నిత్యవిభవ (హై)
107. పురందర విభవ (తి)

గద్య. ఇది శ్రీ నృసింహ వరప్రసాద లబ్ధ కవితావిలాస భారద్వాజ గోత్ర పవిత్రాయ్యలామాత్య పుత్ర సరసగుణధుర్య సింగనార్య ప్రణీతంబైన పద్మపురాణోత్తర ఖండంబునందు స్వాయంభువమనువు తపోమాహాత్మ్యంబును, రావణ కుంభకర్ణుల జన్మంబును, శ్రీరాము జన్మంబును, తాటకాహరణంబును, సీతావివాహంబును, పరశురాము వివాదంబును, వనవాసగమనంబును, కాకాసుర రక్షణంబును, విరాధవధయును, శూర్పణఖా నాసికా ఛేదనంబును, ఖరదూషణ త్రిశిర వధయును, సీతాహరణంబును, జటాయుమరణంబును, వాలివధయును, అంగాదహానంబును, సముద్రబంధనంబును, రావణ కుంభకర్ణ వధయును, విభీషణాభిషేకంబును, అయోధ్యా ప్రవేశంబును, శ్రీరామ పట్టాభిషేక మహోత్సవంబునను కథలుం గల యష్టమాశ్వాసము.

-)§(-

పద్మపురాణము

ఉత్తరఖండము—నవమాశ్వాసము

క. శ్రీవైభవేంద్ర! ముప్పడి
భూవల్లభ రాజ్యతంత్ర పోషణచరితా!
భావభవ సదృశరూప! ద
యావహ నయనారవింద! యబ్బయకందా! 1

వ. పరమ యోగవిద్యాగరిష్ఠుండగు వసిష్ఠుండు దిలీపున కిట్లనియె నట్లు శ్రీరామస్తవమాహాత్మ్యం బానతిచ్చి నగేంద్రనందనకు వృషభేంద్రగమనుం డిట్లనియె. 2

క. విభు! మ వ్విధమున రాజ్యం
బనుసంధించుచును రాముఁ డవనిజచిత్తం
బున కింపగు చందంబున
మనసిజ సౌఖ్యమ్ములఁ దేలె మన మలరంగన్. 3

సీ. మకరంద మధుమత్త మధుకర ఝుంకార
మహనీయ మాధవీమండపములఁ
జంద్రకాంతోపల జాలమార్గాగత
చంద్రికారసధౌత సౌధములను
గలకంఠ శుకకుల కలనాదసుందర
తరుపుంజ మంజులోద్యానములను
[1] మలయజాగరు పంకమద చంద్ర మృగమద
పరిమళసమృద్ధ భవనములను

ఆ. కేళిదీర్ఘికలను గృతకాద్రి గుహలను
గుసుమ తల్పములను గొమరు మిగిలి
జనకతనయఁ గూడి సతతంబు క్రీడించె
సౌమ్యమూర్తి రామజనవిభుండు. 4

---

1. మలయజాగరు కుంకుమ కురంగనాభాది (ము)

వ. ఇవ్విధంబున విహరించుచుండు నంత. 5

క. [2]జనకజ పతిచిత్తంబున
కనుగుణమై మెలఁగ నట సహస్రాబ్దంబుల్
చనఁగాఁ గాంతామణి యా
వనితకుఁ గర్భంబు దోఁచె వనరుహనయనా! 6

వ. అంతం గొన్ని దివసంబుల కొక్కనాఁడు 7

శ్రీరాముఁడు జనాపవాదంబునకై సీత నడవులకుఁ బంపుట:

శా. రాముఁడు పెద్దకాలము రావణు నింట వసించియున్న యా
కోమలి సీతఁ దెచ్చుకొని కూరిమి నొందు దలంపకున్న వాఁ
[3]డేమిటి మర్త్యుఁ డా నుతుఁ డెక్కడి [4]యిర్వురసంచు దుర్జన
స్తోమము నిందసేయు విని చుఱ్ఱున గ్రుక్కుచు రాముఁ [5]డాత్మలోన్.

వ. చింతాక్రాంతుండై సౌమిత్రిం బిలిచి శోకాశ్రుకలిత నేత్రుండును
గద్గదకంఠుండును నగుచు సీతకైన జనాపవాదంబు చెప్పిన నదరి
పడి యతం డిట్లనియె. 9

ఆ. నోరు ప్రుచ్చుఁగాక యీ రాజసతి నెట్లు
నింద సేయవచ్చు నృపవరేణ్య!
సకలదేవగణము సన్నిధి నగ్నిలో
నుఱికి శుద్ధయగుట మఱచితయ్య! 10

వ. అనిన విని రామచంద్రుం డిట్లనియె. 11

క. ఆ కాంతామణి తలఁపున
నే కీడును బొందకునికి యే నెఱుఁగుదు నీ
లోకాపవాద మిఁక నే
నే కతమునఁ బాపుకొందు నేర్పడఁ జెపుమా. 12

---

2. జనపతి చిత్తంబునకును, ననుకూలమై (హై)
3. డేమి యెఱుంగ (తి-హై)
4. యిర్వడియంచు (,,)
5. డంతటన్ (ము)

చ. అని కడు వెచ్చనూర్చి విభుఁ డాతని కిట్లను నిందఁ బొందు జీ
వనమునకంటెఁ బాయుట యుపశ్యమను మేలగు నింకఁ జాల సీ
జనకజఁ దోడుకొంచుఁ జని సన్మునియాశ్రమభూమి చేరువన్
వనమున డించిరమ్ము బుధవత్సల ! యుత్తరమీకు క్రమ్మఱన్.

క. అన విని లక్ష్మణుఁడును నాం
డని యుత్తరమాడ వెఱచి యవనితనయుం
గొనిపోయి గౌతమీతట
వనమధ్యమునందు విడిచివచ్చె నడలుచున్. 14

వ. అంత నక్కడ 15

ఆ. జనకతనయ తన్ను సౌమిత్రి యడవిలో
విడిచిపోక గాంచి యడలి యాత్మఁ
జింత మునిఁగి వంతఁ జేడ్పడి యెలుఁగెత్తి
[6] వనవి వనవి యేడ్చెఁ బతిఁ దలంచి. 16

సీ. అలిగి నొచ్చియు నోరఁ బలుకనీ పెనిమిటి
యే తప్పగని నన్ను నిట్లుచేసె
నెటి నాదు చెమట నెత్తురుగాఁగఁ దలఁకెడు
మఱఁది కానలఁ గాగుపడుచె నెట్లు
లతిభక్తి నలుకాళ్ల కడచేలు తొగ్గెడి
యత్తలే గతి నిర్దయాత్మలైరి
తగ నన్నుఁ దమపాలి దైవంబుగాఁ జూచు
మంత్రులే గతి నీతిమాలి [7] పోయి

ఆ. రకట ! నాదు కర్మ మదిడెుల చనిపోవ్వ
వ్రయ్యఁ బడెడునట్టి బ్రతుకుకంటెఁ
జావుమేలు పావజాతి గర్భం బేల
కలిగె నెవ్వరింకఁ గలరు దిక్కు. 17

---

6. వలవి వలవి (హై)
7. పొలసి (ము-తి-హై)

వ. అని బహుప్రకారంబులం బలవించుచున్న య య్యార్తరవంబు
విని వాల్మీకిమహాముని యచ్చటికిం జనుదెంచి ముందట. 18

క. ఆ శావననిధి గనియెను
శీతాంశు సమానవక్త్రఁ జిరతర దుఃఖో
పేతను సంతత పూతను
సీతను జనకాత్మజాతఁ జిత్తజు మాతన్. 19

కుశ లవ జననాది వృత్తాంతము :

వ. కని య వ్వతివ్రతాతిలకంబు నూరార్చి నిజాశ్రమంబునకుం గొని
పోయి సాదరంబునఁ బూజించె నచ్చటి మునిపత్నులు అందఱు నవ
నిజాత నత్యంత గౌరవంబునం బోషించుచుండి రంతఁ గతిపయ
దివసంబుల కొక్క శుభవాసరంబున. 20

క. సీతకు నుదయించిరి ప్ర
ద్యోతన శశినిభులు దోషదూరులు సుగుణో
పేతులు కాకుత్థాన్వయ
పూతులు కుశలవులు కవలపుత్త్రులు వరుసన్. 21

వ. ఇట్లుదయించిన య కుమారులకు వాల్మీకి మహాముని జాతకర్మాది
కృత్యంబు లాచరించి యత్యంత గౌరవంబునం బెనుచుచుండె
నంత. 22

క. లవణుం డనియెడి దైత్యుఁడు
భువనములకుఁ బీడసేయఁ బోరి శత్రుఘ్నుం
[9] డవనీశుఁడు తనుఁ బనుపఁగ
నవలీల వధించె వాని నాహవ భూమిన్. 23

వ. ఇట్లు సపుత్ర బాంధవంబుగా లవణాసురుం బరిమార్చి యతని
పట్టణంబగు మధురా నగరంబు సాధించె భరతుండు సింధునదీ

8. ప్రయ్య (హై)
9. డవనీశ్వరుండు బనుపగ (మ)

ప్రాంతంబున గంధర్వులం జయించి తద్రాజ్యంబు గొనియెం. లక్ష్మణుండు పశ్చిమంబున మల్లుల సాధించి మల్లదేశం బాక్రమించె ని ట్లందఱు నయ్యై రాజ్యంబుల కధిపతులై రామచంద్రు కడకుం జని సుఖంబుండి రంత. 24

క. ఒకనాఁ డొక విప్రుని బా
లకుఁడు మృతుండైన [10] నతఁ డలందురి కొకు
త్థ్సకులునకుఁ జెప్ప రాముఁడు
నకుటిలమతిఁ జూచి యొక మహారణ్యమునన్. 25

ఆ. తపము సేయుచున్న విపరీతధర్మ చూ
ద్రుని వధించి విప్రతనయుఁ గాచె
నిట్లు ధర్మనియతి నేపారి జగమెల్లఁ
దన్నుఁ బొగడ నేలె ధరణివిభుఁడు. 26

సీ. ఇవ్విధంబున ధాత్రి యేలుచు నైమిశా
రణ్యంబునకుఁ జని రామ విభుఁడు
జనకజపేరిటి కనకంపుఁ బుత్తడి
భార్యగా నిడుకొని పరమనియతి
వఱల నగ్నిష్టోమ వాజపేయాశ్వమే
ధాది యాగములు పెక్కాచరించి
సద్విజోత్తములకు సంపూర్ణ దక్షిణ
లిచ్చె లోకము లెల్లఁ బిచ్చలింప

తే. నంత వాల్మీకిమునియును [11] నర్థవేళ
సీతఁ దోడ్తెచ్చి విభునకుఁ బ్రీతిఁ జూపి
పలికె శ్రీరామ జానకిఁ బరమసాధ్విఁ
బ్రేమఁ దొల్లిటి యట్ల పరిగ్రహింపు. 27

వ. అనిన విని మునివల్లభునకు రఘువల్లభుం డిట్లనియె. 28

10. నాతఁ డల్లన (ము)
11. హర్ష మెసగ (హై)

ఆ. అనఘ సీత సాధ్వియగు టెఱుంగుదుఁ దొల్లి
సకల దేవమునుల సమ్ముఖమున
నగ్ని దేవుఁ డిచ్చినది గాదె లోకాప
వాదమునకు నిట్లు వలసెఁజేయ. 29

ఉ. నిందకు నోడియిట్లు ధరణీసుత మీ యెడ[12] కన్నిపుచ్చి యేఁ
గొందల మందుచుందు మునికుంజర ! యీ సభనున్న వార లి
ట్లిందఱుఁ జూడఁ బ్రత్యయము నిప్పుడు సేయుట లెస్సయన్న నా
సుందరి సభ్యులం గలయఁజూచుచు ధారుణిఁ జూచి యిట్లనెన్.

ఆ. తల్లి భూమి భూతధాత్రి నాపాలింటి
దైవమును వరుండు దానయైన
రామవిభునిఁ దక్కఁ గామించి యన్యుల
కలలనైన నెపుడుఁ దలఁచి యెఱుఁగ. 31

క. ఏ నిప్పుడు నిలువంగల
దాననయే వేదములును దథ్యము లగునేఁ
బూని మదీశుని ముందట
నీ నిఖిలము నెఱుఁగ మార్గమిమ్ము ధరిత్రీ ! 32

సీతాదేవి భూవివరమునందుఁ బ్రవేశించుట :

చ. అని దయపుట్ట నాడు జనకాత్మజ వాక్యములెల్ల నేర్పడన్
విని ధరణీవధూటి కడు విశ్రుతమైన బిలంబు చూపె న
త్యనుపమ భూషణాంబరసమన్వితయై నిజదివ్యరూప ముం
గొని వెస సీత నెత్తుకొని క్రుంగె సురల్ వెఱఁగంది చూడఁగన్.

వ. ఇట్లు రసాతలంబునకు డిగ్గఁ దదనంతరంబ దివ్యాంబర భూషణా
లంకృతయు వసుపాత్ర పూతులుంగ వరదాభయాంబుజ హస్తార
విందయును దివ్యనారీ సహస్ర పరివృతయును గరుడారూఢ

---

12. కన్ని పుచ్చియున్ గొందలపాటుతోడ మునికుంజర యుం
డుదు నిందునున్నవా రిందఱు జూడ (మ-తి-హై)

యున్నై వియత్పథంబున వెగసి దేవదుందుభులును దివ్యగానంబు
లును మొరయుఁ బుష్పవర్షంబులు గురియ మహాలక్ష్మి నిజమూర్తి
వహించి తన పూర్వస్థానంబగు పరమవ్యోమంబునకుం జనియె
నంతయుం గని సఖీజనంబు అద్భుత భయభ్రాంతచిత్తులై
జనకతనయ మహత్త్వంబు గొనియాడు నెలుంగులు నింగిముట్టె
న య్యవసరంబున. 34

ఉ. సీత యణంగి [13] బోక గని చింతిలి యెంతయు దుఃఖితాత్ముఁడై
భూతలనాయకుండు తనపుత్త్రులు మంత్రులు గొల్చిరాఁగ సా
కేతపురంబు చొచ్చి మదిఁగింక జనింపఁగ [14] రాజ్యభారమున్
బ్రీతి వహింపనొల్లక హరిం బురుషోత్తము భక్తిఁ గొల్చెన్. 35

ఆ. వ్రతము సలుపుచుండఁ గతిపయాబ్దములకు
దశరథక్షితీశు ధర్మపత్ను
లంత్య కాలమైన నరిగి రమ్మువ్వురు
విభునిఁ గూడ దేవవిభుని పురికి. 36

వ. ఇట్లు కాలగోచరలగు తల్లులకుఁ బరలోకక్రియ లాచరించి దుఃఖా
క్రాంతుండై యున్న యవసరంబున. 37

శ్రీరాముని సన్నిధికి యముండు వచ్చుట :

క. కమలోద్భవుండు పనుపఁగ
శమనుఁడు మునివృత్తి రామజనపాలు సమ
క్షమున కరుదెంచి లోచన
కమలము లలరంగ రాముఁ గనుఁగొని పలికెన్. 38

ఆ. వనజభవుఁడు నన్నుఁ బనిచె నీతో రెండు
మాటలాడు మంచు మనుకులాఢ్య!
యేకతమున నీకు నెఱిఁగింతు నెవ్వరి
నందు రాకయుండ నాజ్ఞసేయు. 39

---

13. బోవ (ప్రై)

క. అనవుడు రాముఁడు లక్ష్మణుఁ
గనుఁగొని యీ ద్వారమునను గదలక జతనం
బున నుండు మెట్టి మాన్యులు
చనుదెంచిన నపుడె నిన్ను సమయింతుఁ జుమీ. 40

వ. అని యాజ్ఞాపించి యభ్యంతర మందిరంబునకుం జనియె నచ్చట
వైవస్వతుండు రఘునందనున కిట్లనియె. 41

ఉత్సాహ. వినుము రామ! పరమపురుష! వేదవేద్య! ధారుణీ
జనులఁ బ్రోవ దనుజకులము సంహరింపఁ బూని యీ
మనుకులంబు నందుఁ బుట్టి మఱియు దశసహస్రహా
యనము లేలి తింకఁ గాలమయ్యె దివికి రావయా! 42

క. అని పలుకు నవసరంబున
ననఘుఁడు దుర్వాసముని ప్రియంబున ద్వారం
బునకుఁ జనుదెంచి లక్ష్మణుఁ
గనుఁగొని యిట్లనియె రాముఁ గనుఁగొను వేడ్కన్. 43

వ. చనుదెంచితి నమ్మహాత్ముం డెచట నున్నవాఁడో తోడ్కొని రమ్మ
నిన సౌమిత్రి వణంకుచుఁ బుణ్యాత్మా! యవ్విభుం డభ్యంతర
మందిరంబున నున్నవాఁ డవసరంబగు నంతకు నించుక నిలువుం
డనినం గోపించి యత్తాపసోత్తముం డిట్లనియె. 44

ఆ. భూపవరుని నిపుడు చూపక [15] యుంటివే
శాపమిత్తు ననినఁ జంచలించి
రాముకడకు నేగె సౌమిత్రి మునిరాక
యెఱుఁగఁ జెప్ప నతనుఁ డేగె దివికి. 45

వ. అంత. 46

14. రాజ్యభోగమున్, ప్రీతి భుజింపనొల్లక (ము)
15. చూపకుండిన శాప, మిత్తుననిన చంచలించి యతడు (ము)

క. ఆ మునిఁ గని య వ్విభుఁడును
క్షేమంబునఁ బూజచేసెఁ బెక్కు దెఱఁగులన్.
సౌమిత్రియు దుఃఖించుచు
రామున కెడయైతిఁ జెల్ల రే యని యాత్మన్. 47

వ. చింతాక్రాంతుండై చని సరయూప్రవేశంబు చేసి మానుషంబైన శరీరంబు విడిచి సహస్రఫణామణికిరణ దేదీప్యమానుండును నాగ కన్యాసహస్ర పరివృతుండును దివ్యస్రగ్వసన చందనలేపనాలం కృతుండును శతకోటి శీతాంశుసంకాశుండును దివ్యవిమానారూఢుం డునై విష్ణుపదంబునకుం జనియె ని వ్విధంబున లక్ష్మణుండు చనుట విని విషాదంబు నొంది రఘునందనుండు. 48

శ్రీరాముని పరమపదయాత్రా వృత్తాంతము :

సీ. తానును బైనమై తనయులఁ బ్రీతి రా
వించి రాజ్యము విభాగించి యిచ్చి
పరఁగఁ గుశావతీపుర మగ్రజున కిచ్చి
లవిరి శరావతి లవున కిచ్చె
భరత శత్రుఘ్నులుఁ బరువడిఁ దమ రాజ్య
ముల నాత్మజన్ముల నిలిపివచ్చి
రంత సుగ్రీవాదులగు వానరేంద్రులు
కోరి విభీషణ గుహులు నాత్మ

తే. సైన్యములతోడఁ జనుదెంచి జనవరేణ్యుఁ
గాంచి ప్రణమిల్లి గద్గదకంఠు లగుచు
దేవ ! నీతోన యేమును దివ్యపురికిఁ
గొలిచి వచ్చెద మిచ్చట నిలువలేము. 49

ఆ. అనినఁ జూచి వార లందఱ మాటలు
సమ్మతించి రామచంద్రుఁ డాత్మఁ
బ్రేమ మెసఁగ న వ్విభీషణు డగ్గఱఁ
బిలిచి యనునయించి పలికె నెలమి. 50

క. భూమియుఁ జంద్రార్కులు మ
న్నామము గల కాలమెల్ల ననువుగ రాజ్య
శ్రీమహిమ నీకు నిచ్చితి
నా మాటలు [16] వొల్ల సేయ నాయమె నీకున్. 51

క. అని బుజ్జగించి రాముఁడు
గొనకొని యిక్ష్వాకుకులుఁ [17] కుస దైవంబై
పెనుపొందిన దేవు జనా
ర్దను శ్రీరంగేశు దనుజు తమ్మున కిచ్చెన్. 52

వ. ఆ విధంబున నతని నొడంబఱిచి యనిచి హనుమంతుం గనుం
గొని నీవు నాకుం బరమభక్తుండవు గావున మచ్చరిత్రంబు గలుగు
నంతకాలంబును నిత్యుండవై వెలుంగుము నీవు రావలవదని
యాజ్ఞాపించి కాకుత్థ్సుండు జాంబవంతుం గనుంగొని యిట్లనియె.

ఆ. ద్వాపరమునఁ గంస [18] దమనార్థమై వసు
దేవునకు జనించి యే వెలుంగ
నచట నీకు నాకు నాహవమయ్యెడి
నంతదాఁక నిలువు మనని నీవు. 54

సీ. అని విచారించి తక్కినవారి రాకకు
సమ్మదంబును బొందె జనవిభుండు
అతులిత భవ్యశుక్లాంబర దివ్యభూ
షణుఁ డయి రాముండు సౌమ్యలీలఁ
జనుదెంచునప్పుడు సరసిజపాణులై
శ్రీ భూము లిరుదెసఁ జేరి కొలువ
వేదశాస్త్రపురాణ వివిధ విద్యలతోడ
సావిత్రి దనుఁ జేరి సంస్తుతింపఁ

---

16. కల్ల (హై)
17. కులదైవంబై (మ), కురుదైవంబై (కి)
18. వధనిమిత్తము (హై)

తే. బరఁగు దివ్యాయుధంబులు పురుషరూప
ములఁ భజింపంగఁ బరిచార ముఖ్యజనులు
భరత శత్రుఘ్నులును నిష్టబాంధవులును
మంత్రులును దన్ను గొలువంగ మహిమ వెలయ. 55

వ. మఱియు సుగ్రీవ నల నీల సుషేణ గవయ గవాక్ష గంధమాద
నాది ఋక్షవానరనాయకులు గుహాది నిషాదబలంబులును సామంత
దండనాయక ద్వారపాలకాది కింకరజనంబులును నయోధ్యా నగ
రంబునం గల బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రాది జనంబులు
పుత్త్రదారసమేతులై చనుదేరఁ బశు పక్షి మృగజాలంబును
జంగమస్థావరంబులును దనతోడనె బలసి చనుదేర రామచం
ద్రుండు సరయూజల ప్రవేశంబు చేసె న య్యవసరంబున సకల
దేవమునిగణపరివృతుండై చనుదెంచి పితామహుం డమ్మహాను
భావున కిట్లనియె. 56

చ. జలరుహనాథ! దేవమునిసంఘములు న్నినుఁ గొల్చు వేడ్క ని
మ్ములఁ నిదె వచ్చినారు నిజమూర్తి ధరింపుము మానుషత్వమై
వెలయు శరీరమున్ విడిచి వేగమె రమ్మని [19]పల్క నంతలో
వలఁ దను వుజ్జగించి నరపాలుఁడు దివ్యవిశేషమూర్తియై. 57

సీ. పీతాంబరంబును బృథులవక్షంబును
శ్రీవత్స కౌస్తుభ చిహ్నములును
నాజానులంబి బాహార్గళంబులు శంఖ
చక్ర గదా ఖడ్గ శార్ఙ్గములును
గటకాంగుళీయక గ్రైవేయ నూపుర
మకరకుండల మణిమకుటములును
నంస్మితాననమును సంఫుల్ల జలజాత
లోచనంబులు దయాలోకనములు

---

19. పల్కనంతలోపలఁ దను బుజ్జగించి (ము)

తే. నీలనీరద సంకాశనీలతనువు
గలిగి దిక్కులఁ దేజంబు గడలుకొనఁగ
సిరియు భూమియుఁ గెలఁకులఁ జేరికొలువ
నాదిపురుషుండు దానయై యట్లు నిలిచె. 58

వ. ఇవ్విధంబున సకల యోగీంద్ర హృదయనివాసం బగు దివ్య రూపంబుఁ గైకొని శతకోటి సూర్యతేజోవిరాజితంబగు విమాన మధ్యంబునఁ బారిజాతంబు క్రిందం బ్రణవమంత్ర బీజాక్షర కలితంబగు దివ్యపీఠంబున నాసీనుండై యుండె నంత భరత శత్రుఘ్నులు తమ తమ శరీరంబులు విడిచి నిజాంశంబులగు శంఖచక్రంబులం బ్రవేశించి రప్పుడు ఋక్ష వానర మనుష్య పశు పక్షి కీటక దంశ పిపీలికాది జంగమస్థావరంబులు సరయూజలావ గాహంబున నిజదేహంబులు విడిచి దివ్యశరీరంబులతో నవ్విమా నంబుఁ బ్రవేశించి తమ్మం బరివేష్టించి యుండ దేవదుందుభు లును గంధర్వగానంబులును నప్సరోగణ నృత్యంబులును దివ్య ముని సిద్ధస్తోత్ర జయజయ శబ్దంబులు నొకటఁ జెలంగ నప్పర మేశ్వరుండు బ్రహ్మాది దేవతలకు నగమ్యంబును సనాతనంబును నగు నవ్యయపదంబు నొంది లక్ష్మీసమేతుండై దివ్యభోగంబు లనుభవించుచుండె నని శ్రీరామునిపై భవ కథనంబు చెప్పి శంక రుండు గిరినందన కిట్లనియె. 59

ఆ. శ్లోకమైన నొక్క శ్లోకార్థమైన రా
మాయణము పఠించు నట్టి మనుజుఁ
డఖిల దురితవితతి నణఁగించి శ్రీవిష్ణు
పదము నొందు సకల బాంధవముగ. 60

ఆ. పుణ్యతముఁడ నైతి పొలుపొందు శ్రీరాము
కథ రచించి చెప్పఁ గంటి దుంటి
నింక నేమి వినఁగ నిష్టంబు గలదు న
న్నడుగు చిత్తగించి యద్రితనయ! 61

వ. అనిన విని హైమవతి హరున కిట్లనియె. 62

ఆ. ప్రమథనాథ రామభద్రు చరిత్రంబు
తత్పరతను వింటి ధన్యనైతి
లోకవంద్యుఁడైన శ్రీకృష్ణు లీలలు
వినెడు వేడ్క మనము తనివి సనదు. 63

క. వసుమతిఁ గావను బ్రోవను
అసురుల మడియింపఁ బూని హరి కృష్ణుఁడు నా
వసుదేవున కుదయించిన
యసదృశ కథనంబు నాకు నానతి యీవే.[20] 64

శ్రీ కృష్ణావతార కథ :

సీ. అనఁ జెప్పెఁ దత్కథ యదుకులోద్భవుఁ డగు
దేవమీఢుండను భూవిభునకు
సుదయించి వసుదేవుఁ డుదితార్క తేజుఁడు
ధర్మతత్త్వజ్ఞుఁడై తనరు నాతఁ
డుగ్రసేనుండను మర్త్యేశు వరపుత్త్రి
దేవకి యను పేరి తీవఁ బోఁడి
నహనీయ లీలతో మధురా పురంబునఁ
బరిణయం బగుటయుఁ గరము భక్తి

తే. మఱఁదిఁ జెలియలిఁ గంసుండు మహిమతోడఁ
గనకరథమున నిడుకొని యనుపఁ బోవ
వినిచె వశరీరి చదల నీ వెలఁది గన్న
యెనిమిదవ చూలుచేఁ గంసుఁ డీల్గు ననుచు. 65

20. ఈ పద్యము తరువాత (తి-హై) ప్రతులలో
క॥ అని శంకరుండు గిరిజం
గనుఁగొని యిట్లనియె లెస్సకథ యడిగితి పా
వనమును మోక్షప్రదమును
వినుత శుభావహము దీని విను మతిభక్తిన్.
సీ॥ అని చెప్పె ...."

క. అని పలికిన పలుకేర్పడ
వినికంసుం[21] డదిరి రోషవివశుండై యు
వ్వనిత సమయింపఁ జూచినఁ
గనుఁగొని వసుదేవుఁ డనియెఁ గరుణాత్మకుఁడై 66

ఆ. పూతచరిత! వినుము నీతోడఁ బుట్టిన
యీఁడు దబల వధకు నర్హ గాదు
గాన దీనిఁ గన్న సూనులఁ దోడ్తోడఁ
బుట్టినపుడె వచ్చి పొడ వడంపు. 67

క. అని యొడఁ బఱచుటయును నా
నని కంసుఁడు చంపుటుడిగి య ద్దంపతులన్
గొనివచ్చి తనదు గృహమున
నునిచి సమస్తంబు నడుపుచుండెఁ దగవునన్. 68

వ. ఇట్లయ్యిద్దఱు నిరుద్ధులై యున్న యవసరంబున నొక్కనాఁడు. 69

సీ. పృథ్వి ప్రజాఘోర పీడితయై దస్పి
కమలాసనుని సమ్ముఖమున కరిగి
మ్రొక్కి హస్తాంబుజంబులు మోడ్చి నమ్రయై
ప్రకట గంభీరోక్తిఁ బలికె దేవ!
దేవేశ! పరమాత్మ! పావనగుణపూర్ణ!
యనఘ! నా విన్నపం బవధరింపు
మసురాంశములఁ బుట్టి యవనీశ్వరులు పాప
కర్ములై తమ తమ ధర్మ మెడలి

తే. క్రూరగతి నొంది తొల్లిటి గుణము[22] లుడుగ
సత్యశౌచంబు లెడ[23] లయ్యె జగతి నెల్ల
సట్టివారల భరియింప నలవిగాదు
గాన నేనేమి సేయుదు నాసతిమ్ము. 70

21. డధికరోష (హై), డపారకోపవివశాత్ముండై (తి)
22. లుడిగి (తి-హై), లూడి (మ)
23. లయ్యె జగతి నెల్ల (తి-హై)

క. అని విన్నవించి ధారుణి
యును నంతర్ధాన మొందె నొనరఁగఁ గమలా
స నుఁడును సురముని గణములఁ
గొని యప్పుడె చనియె న మ్ముకుందుని కడకున్. 71

వ. చని య జ్జగన్నాథుం గనుంగొని సాష్టాంగ దండప్రణామం బాచ
రించి నిటలతట ఘటితాంజలియై యిట్లనియె. 72

శా. దేవా! సర్వజగన్ని కేతన! మదాంధీభూతులై యెల్లెడన్
దేవారాతులు కంసముఖ్యులు ధరిత్రీకాంతఁ బీడింపఁగా
నా విశ్వంభర యోర్వలే కడ లె నీ వాలించి త ద్దుఃఖమున్
వేవేగంబ యణంప ధారతరణావిర్భూతి గావింపవే. 73

క. అని విన్నవింప నాదిమ
ముని వాక్యము లాదరించి మురమర్దనుఁ డి
ట్లను వినుము యదుకులంబున
జనియించి మహీభరంబు శాంతి యొనర్తున్. 74

ఆ. అట్లుగాన మీర లందఱు భయమేది
యురుగుఁ డనిన విష్ణునను మతమున
వనజభవునిఁ దొట్టి యనిమిషు లందఱుఁ
జనిరి ప్రీతి నాత్మసదనములకు. 75

వ. అంతఁ గొంతసేపు చింతించి యనంతశయనుండు యోగనిద్రం
గనుంగొని యిట్లనియె. 76

తే. ఆ హిరణ్యాక్షు సుతులు [24] శంభాదు లార్వు
రవని నుదయింప నున్నవా రందులోన
నొకని నొకనిని దేవకి యుదరగృహము
నందుఁ బుట్టింపు వరుసతో నంబుజాక్షి! 77

24. శంభాదు (తి-హై)

క. అని [25] పనిచిన న మ్మాయయు
దనుజాధిపు సుతుని నొకని దత్సతి గర్భం
బున నిల్పినఁ బదినెలలకుఁ
దనయుఁడు పుట్టుటయు నెఱిఁగి తద్దయు నలుకన్. 78

వ. అతిభయంకరాకారుండై న కంసుండు పఱతెంచి. 79

ఆ. పురిటియింటిలోన పుడమిపైఁ బొరలుచుఁ
జెలఁగి యేడ్చుచున్న శిశువుఁ జూచి
కనికరంబు మాని కడకాలు వెసఁబట్టి
విసరి రాతితోడ వ్రేసి చంపె. 80

క. ఇ త్తెఱఁగున సమయింపఁగ
న త్తరుణీమణికిఁ [26] జూళ్లలాఱు చమటయున్
జిత్తంబుల వంతల గడు
సుత్తలపడి [27] పొక్కుచుండి రువిదయుఁ బతియున్. 81

సీ. అంత న య్యింతి యనంతాంశ మొనరంగ
నేఁడవగర్భ మింపెసఁగఁ దాల్ప
నది స్రవింపఁగఁ జేసి య మ్మాయ గొనిపోయి
రాత్రి రోహిణి యుదరంబునందుఁ
బెట్టిన న క్కొమ్మ పెంపొంద గర్భంబు
ధరియించి తగ భాద్రపదమునందుఁ
[28] జెనసి కృష్ణాష్టమి పెంపొంద రోహిణీ
వేళఁ దత్సతిగాంచె విమలదేహుఁ

తే. బుత్త్రి సంకర్షణుని నిత్యుఁ బుణ్యమూర్తి
నపుడు వసుదేవుఁడును బ్రియమందె నంత
నాదిపురుషుండు శ్రీకృష్ణుఁ డవ్యయుండు
కడఁక నేతెంచె దేవకీగర్భమునకు. 82

25. వనుచుడు (మ-తి-హై) 26. చూలు (తి-హై)
27. పొరలుచుండి (తి) 28. జెనసి (హై), బెరసి (తి)

శ్రీకృష్ణావతారాది వృత్తాంతము :

వ. ఇ ట్లివ్విధంబున దినదినంబునకుఁ బ్రవృద్ధంబగు న య్యష్టమ గర్భంబుఁ గనుంగొని కంసుండు భయాక్రాంతచిత్తుండై యనవర తంబును గాచుకొనియుండె నంత దశమాసంబులు చనుటయు.

క. శ్రావణ బహుళాష్టమిని శు
భావహమగు బ్రహ్మకారనక్షత్రవస
ద్దేవతలు వచ్చి మ్రొక్కఁగ
దేవకి కుదయించె వాసుదేవుఁడు ప్రీతిన్. 84

వ. ఇ ట్లుదయించిన. 85

క. తామరసనయను నీల
శ్యామలతను శంఖ చక్ర [29] శార్ఙ్గ ప్రభుజో
ద్దాము శతకోటిరవితే
జోమయు హరిఁ జూచి భక్తి ద్రొత్తిల నెలమిన్. 86

చ. త్రిదివులు సూచుచుండ వసుదేవుఁడు [30] ధారుణిఁ జాఁగిమ్రొక్కి త
త్పదములు కేలఁబట్టి తన ఫాలమునం గదియించి యిట్లనున్
సదమలతేజ! నా దెసఁ బ్రసన్నుఁడవై యుదయించితీ దురా
సదమగు నీదు తేజ ముపసంహరణం బొనరించి కావవే. 87

చ. అనవుడు నల్ల నవ్వి విభుఁ డానకదుందుభిఁ జూచి దివ్యమై
తనరిన రూపుమాన్చి విదితంబుగ నప్పుడు చిన్నిబాలుఁడై
మినమినఁ జూచు కన్నులును మెల్ల నియేడ్పును ముద్దుమోము నొం
పును మఱి దీర్ఘబాహుయుగమున్ [31] గొమరారఁగఁ దండ్రి ముందటన్

29. శార్ఙ్గాసి భుజో (వ్రా)
30. నా హరి జూచి మ్రొక్కి (,,)
31. దనరన్ పెనుపొందు వేడుకన్ (,,)

వ. వినోదించుచున్న కుమారుం గనుంగొని వసుదేవుండును దేవకీదేవి యును బరమానందకందళితహృదయులై మనంబులుం జెయ్వులుం జూపులు న ప్పావనియందె తగిలి తమ్ము మఱచియుండి రప్పుడు దలంచుకొని దేవకి పెదవులు దడుపుచుం బతి కిట్లనియె.

ఆ. ఇట్టి పట్టి పుట్టు టెఱిఁగె నే నిపుడు మా
యన్న వచ్చి చావ నడువఁ జూచు
చుండఁ జాల వీని నొకయమ్మ మీదిఁగిట
దాఁపవచ్చునేని దాఁప [32] రయ్య. 90

క. ఎక్కడివాఁ డయి పెరిగిన
ని క్కొమరుఁడు బ్రతికి మనకు నిహపరములకున్
దిక్కగు వీఁ డొకటయినం
దక్కక యిరువురము విషముఁ ద్రాగుద మనుడున్. 91

వ. అతండు డెందంబునం గొందలమందుచు నందవ్రజంబున నందను డించి వచ్చువాఁడై య చ్చేడియ కెఱింగించె న వ్వ డ ద్దివు మాయచే విమోహితులై సకల జనంబులు నిద్రావస్థం బొంది యుండుటయు. 92

ఉ. ఆ వసుదేవుఁ డెంతయు [33] రయంబున నర్భకుఁ నెత్తుకొంచుఁ దాఁ గావలియున్న కంసు నధికారుల నందఱ గన్నుఁ బ్రామి దు ష్టావృత గేహమున్ వెడలి య ప్పురవప్ర కవాటపంక్తి నా దేవు పదంబుమోపి ధరఁ ద్రెళ్లఁగఁ ద్రోచుచుఁ బోయె నొక్కఁడున్.

వ. ఇట్లు పురంబు వెడలి చన న మ్మార్గంబునందు. 94

చ. జెడిదపు వాన పైకొనఁ నుపేంద్రున కడ్డముగా ఫణావళి న్గొడుగుగఁ బట్టి రత్నరుచిఁ గోల్కొను చీకఁటిఁ బాఱఁద్రోచి వె న్నడి ఫణిరాజు రాఁగ యమునానది కృష్ణనిరాక గాంచి తా ల్నడయయి పాఱెనంత యదునందముఁ డన్నదిదాఁటి యవ్వలన్.

---

32. వయ్య (తి-హై)
33. భయంబున ,,

వ. నందగోప పరిపాలితయు గోపగోపీ సహస్రాధిష్ఠితయు ననవరత మంగళయు నగు వ్రేపల్లియం బ్రవేశించు నప్పుడు. 96

ఆ. కడఁగి విష్ణుమాయఁ బడి నిద్రవోయెడి
జనులఁ గాంచి నందుసదనమునకుఁ
జనియు నచట బిడ్డఁ గని శయ్య నిడుకొని
నిద్రవోవుచున్న నెలఁతఁ గాంచి. 97

క. తన చెలికాఁ డగు నందుని
వనితయ కా నిశ్చయించి వసుదేవుం డ
ల్లన తన తనయుని నందిడి
గొనకొని తత్పుత్త్రి నెత్తుకొని యి ల్వెడలెన్. 98

ఆ. ఇట్లు వెడలి వేగ మింటికిఁ జనుదెంచి
యెలమిఁ [34]దనదు కృత్య మెఱుఁగఁ జెప్పి
యచటఁ దెచ్చినట్టి యా బిడ్డ దేవకీ
దేవి చేతికిచ్చె దేవనిభుఁడు. 99

వ. దేవకియు న బ్బాలిక [35]నవికృత స్నేహంబున నెత్తుకొని సంత
సించి యుండె నప్పు డ చ్చిఱుతుక [36]రోదనంబుసేయు నాధ్వని
గృహరక్షకులు విని పఱతెంచి కంసున కెఱింగించిన నతండు కోపో
ద్దీపిత మానసుండై సత్వరంబునం జనుదెంచి సూతికాగృహంబు
ప్రవేశించిన. 100

క. దేవకియును న బ్బాలిక
పై వెసఁబడియున్న యాఁడుఁ బడుచిది దీనిం
గావు మిదె నీకు మ్రొక్కెద
నా విడువిడు మనుచుఁ గృప మనంబునఁ [37]దొాఱఁగన్. 101

34. దనయు (ము)
35. నతిస్నేహంబున (తి-హై)
36. రోదనధ్వని విని తద్గృహరక్షకులు వచ్చి కంసున (తి-హై)
37. గదురన్ (ము-తి)

ఆ. భగినిఁ బాయఁద్రోచి పట్టి పట్టిని గాలు
పట్టి [38] త్రిప్పుటయును నట్టహాస
మదము లొదవఁ గంసు నదరంట వక్షంబు
వగులఁ దన్ని యెగసె గగనమునకు. 102

వ. ఇవ్విధంబున నెగసి నిటల నయనాష్టభుజ కరాళరూపధారిణియై
యమ్మాయాశక్తి చదలనుండి కంసున కిట్లనియె. 103

మ. వినరా కంస ! మదాంధమానస ! ధర న్విష్ణుండు దేవార్థమై
దనుజధ్వంసము సేయ నిన్ను నడఁచన్ దా వచ్చి యీ దేవకీ
తనయుం డష్టముఁడై జనించె నిది తథ్యంబంచు [39] నా శక్తి స
య్యన నేగెన్ హిమవన్నగంబునకు దివ్యస్తోత్రము ల్మ్రోయఁగన్.

వ. ఇట్లు నిర్దేశించి మాయాశక్తి యేగుటయును భయభ్రాంత చిత్తుం
డై కంసుండు ప్రలంబాదులైన రాక్షసవీరుల రావించి యిట్లనియె.

ఆ. నాకు వెఱచి సకల నాకులు దుగ్ధాబ్ధి
కేగి చెప్పుకొనుడు నిందిరేశుఁ
డఖిలదైత్య దర్పహరణార్థ మిలమీఁద
మనుజుఁడై జనించె వినుఁడు మీరు. 106

వ. కామరూప సంచారులరు గావున నెవ్విధంబున నైన నతని వధి
యించుట కర్తవ్యంబని పనిచి కారాగృహంబునకుం జని దేవకీ
వసుదేవుల బంధమోచనంబు గావించె నంత వసుదేవుండును.

ఉ. ఉల్లములోనఁ బ్రేమ చిగురొత్తఁగ రాముని నెత్తు కొంచు వ్రే
పల్లెకు నేగ నందుఁడు సబాంధవుఁడై యెదురేగి భక్తి శో
భిల్లఁగఁ బూజసేయ మదిఁ బెంపు వహింప యశోద మ్రొక్కి య
ల్లల్లన నిచ్చెఁ గృష్ణుఁ దన యాత్మజు నా వసుదేవు చేతికిన్. 108

38. త్రిప్పె నదియె నట్టహాస, మదరు లొదవ (తి-హై)
39. నుం జెప్పి (మ)

క. ఇచ్చుటయు నెత్తుకొని కను
మచ్చికతోఁ గౌఁగిలించి మానమునఁ బ్రేమం
బచ్చువడ న య్యశోదకు
నచ్చతురుఁడు రాముఁ జూపి యనియె మృదూక్తిన్. 109

ఆ. ఏమి నోచి వడసితీ పుత్రరత్నంబుఁ
బరమసాధ్వి తన్వి పద్మనయన
పీనిఁ బెనిచినట్ల నా నందనుని నీవ
పెనిచి కొనుము ప్రేమకొనలు నిగుడ. 110

క. అని యప్పగించి యదుకుల
వనధి సుధాధాముఁడైన వసుదేవుఁడు నం
దునిఁ గౌఁగిలించుకొని తన
మన మలరఁగ నేగె నపుడు మధురాపురికిన్. 111

సీ. అంత యశోదయు నతిభక్తిఁ బుత్త్రుల
[40] నూరులపై నిడు నుగ్గువెట్టుఁ
దలల నూనియలంటుఁ ఒనువు లల్లనఁ దోము
పడలఁ జేతులుఁ గాళ్ళుఁ జాఁగఁ దిగుచు
నలుగిడి నులివేఁడి జలము దోసిటఁ బట్టి
తళిమి వీఁపుల మీఁదఁ జలుచుఁ గడుపు
లదుము మేనులఁ బసుపార్చు [41] దోయిట నీళ్లు
బడిసి జోతలు ద్రిప్పు మడమమున్న

తే. లలికములఁ బెట్టు నంగిళు లదుముఁ జెవులఁ
గౌలలి తిరిద్రిప్పు జెప్పలు పిటిచి యూఁదు
కొటుకలు వెట్టు మయ్యలఁ బెట్టిచీర
విచ్చి పఱపించు [42] పొదిగిళ్లఁ దెచ్చి యునుచు. 112

40. నూరుల నిడికొని నుగ్గువెట్టి(మ-హై)
41. దోగటి (మ-తి-హై)
42. పొదిగిళ్ళు విచ్చి యునుచు (హై),
పొత్తులుతెచ్చి యునుచు (తి)

చ. తిరుమణివెట్టు నౌదలలఁ దెల్లని చీరలు గప్పఁజిన్ని యా
భరణము లెల్లఁ బెట్టఁదగు భంగుల డగ్గఱి చన్నులిచ్చు వే
భరముగ నూపి[43] జోలలను బాడు ముదంబున నందగోప సుం
దరి యిది నిత్యకృత్యముగఁ దాఁ బెనిచెం దగ రామకృష్ణులన్.

వ. ఈ విధంబున ననుదిన ప్రవర్ధమానులగు న క్కుమారులకు వసు
దేవప్రేరితుండై యొక్క విప్రుండు చనుదెంచి జాతకర్మాది కృత్యం
బులు సలిపి యుం దగ్రజునకు సంకర్షణ రౌహిణేయ బలభద్ర
బలరామాది నామంబులుం దదనుజన్మునకు శ్రీధర వాసుదేవ
కృష్ణాది నామంబులు[44] నిర్దేశించి యశోదానందనులచేతం బూజి
తుండై యా ద్విజోత్తముండు క్రమ్మఱ మధురా పురంబునకుం
జనియె నంత. 114

పూతనాహరణాది కథనము :

క. పూతన యనియెడు బాల వి
ఘాతిని రాక్షసి యొకర్తు కంసుఁడు[45] వనుపన్
నే తన చన్నుల గరళం
బాతతముగఁ బూని ప్రీతయై చనుదెంచెన్. 115

తే. ఆ విధంబున వ్రేపల్లె కేగుదెంచె
యందఱును దన్నుఁ జూడంగ నందునింటి
కరిగి యచ్చట శయ్యపై నాదమఱచి
నిద్రఁ గూరిన తల్లిపై నెవము గొలిపి. 116

క. దీపముఁ జూచుచు చేతులు
చాపుచుఁ జెలరేఁగి నగుచు సరి నలుగడలన్
జూపులు పఱపుచు నాడెడు
పాపని శ్రీ కృష్ణు గోపబాలకుఁ గనియెన్. 117

43. జోగడలు (మ-తి-హై)
44. నుపదేశించి (ము)
45. బనుపం, గా తన చన్నుల (మ)

ఆ. కని తదీయ శయ్యఁ గదిసి యల్లన గ్రుచ్చి
యెత్తి తొడలమీఁద నిడి మొగంబు
చూచి మేనువంచి చూచుకాగ్రము పట్టి
చిన్నిబాలకునకు చన్ను గుడిపె. 118

వ. ఇవ్విధంబున నెత్తుకొని చన్నిచ్చుచున్న యన్నిశాచరిం గనుం
గొని దనుజమర్దనుండు. 119

శా. చన్ను దెమల్చి పాలును విషంబును నల్లనగ్రోలి నెత్తురుల్
గ్రన్ననఁ బీల్చి యెమ్ములను గండలుఁ జర్మమునంటు వాయ ద
ర్పోన్నతిఁ ద్రిప్ప నజ్జలధి హుంకృతితోఁ [46] దనరూపుతోడ న
న్నన్న యటంచుఁ గుయ్యిడి మహాధ్వని రోలుచుఁ ద్రెళ్ళి యాల్గుడున్.

ఆ. పల్లెవారు [47] లేచి పఱతెంచి కాంచిరి
కొండవోలె నేలఁ గూలియున్న
ఘోర దనుజమీఁద బోరగిలం బడి
చన్ను నివిరి కుడుచు చున్న శిశువు. 121

వ. కని యాశ్చర్యహృదయులై చూచుచుండి రంత నక్కలకలంబు
నకు యశోద యదరిపడి లేచి వచ్చి కృష్ణునిం గని వణంకుచుండ
నందుండును న న్నిశాచరి కళేబరం బెక్కి చని తద్వక్షంబునం
దున్న కుమారు నెత్తుకొని తెచ్చి యశోద చేతికిచ్చుటయును
గొడుకును గౌఁగిలించుకొని మజ్జనం బార్చి చన్నిచ్చుచుండె
నందుండునుం బూతన కళేబరంబు [48] ననేక ఖండంబులు గావించి
గోవ్రజంబు వెలుపలికిం దివిపించి తనయు పరాక్రమం బుగ్గడించి
యచ్చెరు వందుచుండు నంత నొక్కనాడు. 122

46. నిజరూపు దాల్చి (తి-హై)
47. వెరచి (మ-తి)
48. కడికండలు (హై)

తే. నీలవర్ణుని [49] మైకార్చి నిద్రవుచ్చి
య య్యశోదయు నిటనట నరుగు టెఱిఁగి
శకటరూపంబు దాల్చి రాక్షసుఁ డొకండు
మిన్ను లదరంగఁ ద చ్చయ్యమీఁదఁ బఱచె. 123

వ. ఇట్లు పఱతెంచి నిర్ఘాతఘోషంబుతోఁ దనపయిం బడిన న క్కపట బాలకుండు రాక్షసమాయయగు టెఱింగి. 124

క. చెరలాడుచు నతఁ డల్లనఁ
జరణంబులు చాప బండి జవ మఱి నెమ్మిన్
విఱిగి వెన దోరగల్లుగ
ధరఁ బడి నిజరూపుదాల్చి దానవుఁ డీల్గెన్. 125

ఆ. అ మ్మహాస్వనమున కదిరి గోవులు గోవ
భామినులును వచ్చి బండి క్రింద
గునిసి కాలివ్రేలు దనమోవి నిడుకొని
కెఱలు వొడుచుచున్న కృష్ణుఁ గనిరి. 126

వ. కని య చ్చేరువ ఘోరాకారుండై పడియున్న రక్కసుం గనుంగొని యచ్చెరువంది చూచుచుండి రంత యశోద యుడలుచుం బఱతెంచి. 127

ఆ. కొడుకు గ్రుచ్చియెత్తుకొని యంగకములెల్లఁ
బుటికిచూచి మన్ను దుడిచిపైచి
యంగరక్ష చేసి యందంద చన్నిచ్చి
యక్కుఁజేర్చి ముద్దు లాడుచుండె. 128

ఉ. అ య్యెడ రామకృష్ణులు ప్రియంబున నందవధూటి పెంప నొ
య్యొయ్య నొఱంగి బోరగిలి యూఁకర లిచ్చుచు మోములెత్తి యా
కయ్యల నల్లడన్ మెలఁగి జానులు మోపుచు లోఁగిలెల్ల దాఁ
రయ్యవనిం జెలంగి తడవాడిరి వ్రేతలు ముద్దులాడఁగన్. 129

---

49. మే యపుడు నివిరిపుచ్చి (హై),
బొక్కార్చి నిద్రపుచ్చి (తి), నీళ్ళార్చి నిద్రపుచ్చి (మ)

వ. అంత నొక్కవాడు కంసప్రేరితుండై కృష్ణు వధియింపం బూని యొక్క రక్కసుండు కుక్కుటంబై చనుదెంచి గృహాంగణంబున నాడుచున్న యతనిం గనుంగొని. 130

క. తెక్కలు [50] సారించుచు ధర
ముక్కునఁ బొడుచుచును జరణములు ద్రిప్పుచు న
ల్దిక్కులు సూచుచు డగ్గఱి
య క్కటికము మాని కృష్ణు నంటంగఁ బట్టెన్. 131

వ. అప్పుడు. 132

క. మిక్కుటముగఁ దనుఁ బట్టిన
కుక్కుట మసురుఁ డగు టెఱిఁగికొని యుఱచేతన్
జక్కన ప్రేసిన నెత్తురు
గ్రక్కుచు నతఁ డొఱలి యొడుకఱచుచు నీల్గెన్. 133

వ. ఇ ట్లొఱలుచుఁ గూలిన న మ్మహాధ్వని విని నందవ్రజంబువార లరుదెంచి కనుంగొని కృష్ణుం బ్రశంసించుచుండి రంత. 134

చ. అలసత నల్లనల్లఁ దడవాడుచుఁ దల్లి యెఱుంగకుండ లోఁ
గిలి వెలికేగుదెంచి యడఁకించుచు ప్రేతల యిండ్లుచొచ్చి వె
న్నలు గిలుబొడి యానఁ గని నవ్వుచు గోపికలెల్ల నెల్లెడన్
నొలవక తెచ్చి చూపిరి యశోదకు గోపకుమారుఁ గృష్ణునిన్. 135

వ. ఇవ్విధంబునం [51] జూపి చెప్పటయు యశోద కొడుకు నెత్తుకొని యాగ్రహంబున నిట్లనియె. 136

ఉ. ఇట్లగునయ్య కృష్ణ! పొరుగిండ్లకు వెన్నకుఁ [52] బోదువార నా
పెట్టిన చోట [53] నుండు మిటు బేలతనంబులు [54] మానుమన్న నా
పట్టి యటంచు నెన్నడుము ప్రన్నని దామెన త్రాట ఱోలితోఁ
గట్టి యశోద గోరసము గ్రమ్మఱ నమ్మఁగఁ బోయె న య్యెడన్. 137

---

50. సడలించుచు (తి-హై) 51. ప్రేతలెల్లం (హై)
52. బోయెదౌర (,,) 53. నుండకిటు (మ-హై)
54. మానరన్న (హై)

యమళార్జున భంజనము :

క. ఆ ఱోలీడుచుకొని తాఁ
బాటి వెనం బల్లె పొంతఁ బటు విటపములన్
[55] గాఱుకొను జోడుమద్దుల
దీఱకొనం జూచి వాసుదేవుఁడు కడిమిన్. 138

ఆ. వానిరెంటి నడమఁ దా నేగి య య్యులూ
ఖలముఁ దగులఁ బెట్టి చెలఁగి [56] నిగుడ
బిట్టు పెరిగి మిన్నుముట్టిన య య్యమ
ళార్జునంబు లపుడ యవనిఁ గూలె. 139

క. ఆ వ్విధమున ధర నొఱగిన
య వ్విటపధ్వనికి గోపు లరుదెంచిరి తా
రవ్వాసవముఖ దివిజులు
న వ్వసుదేవజునిఁ గనిరి హర్షాత్మకులై. 140

వ. కని యనేక విధంబులం బ్రశంసించి దామబంధ మహోదరుం డగుటం జేసి దామోదరుం డను నామంబు ప్రతిష్ఠించి దేవతలును నిజ నివాసంబులకుం జనిరి. అ య్యమళార్జునంబులుం దమ రూపంబు లుడిగి కిన్నరయుగళంబై కృష్ణప్రసాదంబున దేవ లోకంబునకుం జనియె. అంత యశోదయుం గొడుకు నెత్తుకొని నిజమందిరంబున కరిగె. ఆ సమయంబున నందుండు గోపవృద్ధు లతో విచారించి యి ట్లనియె. 141

క. ఈ పల్లె గట్టినది మొద
లావదలకు నగ్గమైతి మక్కట ! మనమిం
కీ పట్టున వసియింపుద
మే పొల మది పసులమేఁత కిరవగుఁ జెపుఁడా. 142

---

55. గిరుకొని (హై), గిరుకొము, గిరిగొను (తి)
56. నీల్గ (ము-తి-హై)

ఉ. నావుడు గోపు లందఱును నందున కిట్లని రింతకంటె బృం
దావనభూమి లెస్స యమునాతటినీతట మా పొలంబు దా
గోవుల మేఁతకున్ [57] దగును గోరి వసింతము పోదమంచు నా
నావిధభంగి జెప్పి నయనంబులు చేసిరి పుణ్యవేళలోన్. 143

రామకృష్ణుల వత్సపాలనాది వృత్తాంతము :

వ. ఇట్లు శుభముహూర్తంబునం గదలి బృందావనంబున కరిగి యతి
రమ్యంబులగు మందిరంబులు నిర్మించుకొని సుఖంబున్న యవ
సరంబున. 144

ఆ. అ య్యశోద ప్రోలనాడుచు నల్లనఁ
దప్పటడుగు లిడుచుఁ దడవియాడి
గొల్ల పడఁతు లిండ్ల నెల్ల ను దిరుగుచు
నాదవి రామకృష్ణు లొప్పి రపుడు. 145

ఉ. ముందర రావిరేకలును ముద్దుమొగంబులు గుండల ప్రభల్
చెందిన గండయుగ్మములుఁ జెన్నగుకమ్మలుఁ దొడ్డుఁ బల్లులున్
సందిటబ్రోయు నందియల చప్పుడు నొప్పఁగ నాడుచున్న యా
నందకుమారులం గని మనంబుల సంతసమంది రందఱున్. 146

సీ. అంతఁ [58] గ్రేపులఁ గావ నరుగు బాలురతోడ
సంగడం బొనరించి సంభ్రమమునఁ
దల్లికి నెఱిఁగించి తనుపారు చల్దులు
చిక్కంబులం దిడి యెక్కజముగ
గమిగూడి లేఁగల కదుపుల [59] మెలఁపుచుఁ
బొలమెల్లఁ దాపె యై కలయఁ దిరిగి
చందన గుడియల చదురు నుప్పనఁ బట్టి
లాడుచు ముద్దులు గూడి నిల్చి

---

57. కరము (మ—తి—హై)
58. వత్సల (,,)
59. పిలుచుచు (హై), త్రిప్పుచు (తి)

తే. [60]చెండుబంతుల వైచుచుఁ జెలఁగి ఉప్ప
ఉఱికి యోటమి వెట్టి చేచఱచి నగుచు
రామకృష్ణులు పెద్దలై ప్రేమతోడఁ
దప్పు శిక్షింప బాలురు నెమ్మితోడ. 147

క. క్రీడించుచుఁ గాళిందికి
దూడల మేపించి నీరు దూకొలుపుచు ము
న్నాడి వెస నీఁదులాడుచుఁ
గోడిగములతోడఁ జలిఁది గుడుతురు వేడ్కన్. 148

వ. ఇవ్విధంబున విహరించుచుండ నొక్కనాఁడు. 149

క. బకుఁడను దానవుఁ డొక్కఁడు
బకరూపముఁ దాల్చి కంసుపంపున వ్రేవ
ల్లెకు వచ్చి వత్సబాల
ప్రకరముతో నాడుచున్న పావనిఁ గృష్ణున్. 150

క. కని డాయవచ్చి యొడియుడు
దనుజుండగు టెఱిఁగి దైత్యదమనుఁ డతని స
ల్లిన నొక్క బాతవైచుట
యుమ నెఱకలు విఱిగి యొఱిగి యొఱలుచుఁ గెడసెన్. 151

వ. ఇట్లు బకాసురుం దునుమాడిన కొన్నిదినంబుల కొక్కనాఁడు రామకృష్ణు లనేక సహస్ర[61] బాలక పరివృతులై వత్సంబుల నొక్క జంజూతరుచ్ఛాయ నిలుపుకొని తారును ప్రమత్తులై నిద్రించుచున్న సమయంబునం గమలసంభవుం డమరగణసమేతుండై చనుదెంచి వత్సబాలక మధ్యంబున సుఖసుప్తుండైన కృష్ణుం గనుంగొని దేవతలతో నిట్లనియె. 152

---

60. చిమ్మబంతులు (తి-హై)

61. క్షేమ రక్షకులై గోపాలురునుం దారును నొక్క తరుచ్ఛాయ (హై)

తే. అఖిల వేదాంతవిదులకు నందరాని
పరమయోగాత్ము[62]డీ డ్రేళపడుచు లొద్దఁ
గన్ను నేమఱ నిద్రించుచున్నవాఁడు
పరమపుణ్యులు గారె యీ పల్లెవారు. 154

వ. అని ప్రశంసించి య మ్మహాత్ము చందఁ బెఱుంగుదము గాకయని విచారించి య బ్బాలకులను వత్సంబుల నపహరించి యొక్క యోలంబున డాఁచి బ్రహ్మ నిజనివాసంబునకుం జనియె నంత.

క. మేలుకని కృష్ణుఁ[63]డ బ్బలు
నాలోకించుచును బాలు రందఱు నే రీ
యీ లేఁగ కదుపు లన్నియు
[64]నే లాగున నేగె నాక్కా యిట నిద్రింపన్. 155

వ. అని పలికి లేచి నలుదిక్కులుం బరికించి యెందును వత్సంబులం గానక బెగ్గలంబున నిట్లనియె. 156

ఉ. అక్కట! వీరినందఱ మహాటవిఁ గోల్పడి యెంటికాంద్రమై
యొక్కడఁ జూచువార మిఁక యింటికి నేమని పోద మెంతయుస్
మక్కువతోఁ గుమారులకు మర్గుచుఁ దల్లులు ప్రేమఁడింపఁగాఁ
జెక్కఁగఁ జేఁపి క్రేపులకుఁ జేరిన యావులు దట్టుముట్టగన్. 157

తే. ఎట్లు చూతమంచు నెంతయుఁ జింతించి
పగలఁ బొగిలి కొంతవడికి నలువ
బాలకులను లేఁగపదువులఁ దా వచ్చి
యపహరించు టెల్ల నాత్మ నెఱిఁగి. 158

వ. అతని సేఁతకుఁ బ్రతికారంబు సేయవలెనని విచారించి య బ్బలి దేవు నందు మనిచి యొక్కరుండ యరిగి సకల జగత్స్రష్టయగు నా కృష్ణుండు. 159

62. డీ క్రియ (మ-తి-హై)
63. డందఱ (మ-హై)
64. నే లోకము (తి), నే లంకకు (సు)

తే. వారి రూపులుఁ జేష్టలు వర్ణములును
వళియుఁ బొడవులు వయసులు వస్త్రములును
భూషణంబులు గుణములు పొసఁగఁ దాల్చి
తనరె బాలురరూపంబు దానె రగుచు. 160

వ. మఱియు న య్యేఁడుప్రకారంబుల వత్సంబులుం దానయై యెప్పటి
యట్ల బలదేవుండుపుం దానును వారలం గూడుకొని కలసి సుఖిం
చుచుండి రంత సాయంకాలం బగుటయు వత్సంబుల[65] వెలుచ్చ
కొని తమ తమ నివాసంబులకుం జని చని. 161

ఉ. తల్లులుఁ దారుగోపకులు తామరతంపరలై సుఖించుచున్
దొల్లిటికంటె మక్కువలతో విలసిల్లిరి గోపులెల్ల న
ల్లల్లన వచ్చి క్రేపులఁ బ్రియంబున మూర్కొని యట్టు నాకుచున్
బెల్లుగ జన్నులిచ్చి కడుఁ బ్రేమముతోడ రమించె నయ్యెడన్. 162

వ. ఇవ్విధంబునఁ దన మాయామహత్త్వం బన్యు లెఱుంగకుండ
నేఁడు గాలంబు విహరించె నంత వనజగర్భుండునుం గృష్ణు చరి
త్రంబున కచ్చెరువంది వడవడ ఒడంకుచు వచ్చి వత్సంబులను
వత్సపాలురనుం దోడ్తెచ్చి య మ్మహానుభావునకు సమర్పించి
సాష్టాంగదండప్రణామం బాచరించి యిట్లనియె. 163

సీ. దేవ! తుభ్యం నమస్తే భువనేశ్వర!
శుద్ధసత్త్వగరిష్ఠ బుద్ధరూప!
యప్రమేయ పరమ నిత్యానందమయరూప!
వేదాంతగోచర వేదపురుష!
వసుధాంబు పావక వాయ్వంబరాదిత్య
చంద్రాత్మయుతరూప సర్వసులభ!
యజ్ఞాంశ యజ్ఞేశ యజ్ఞఫలప్రద!
సర్వచక్షుర్మయ సర్వశరణ!

తే. వాసుదేవ! మురాంతక! వనజనాథ!
కేశవాచ్యుత! భవ! హృషీకేశ! కృష్ణ!
భక్తవత్సల! వైకుంఠ! పద్మనాభ!
లోకలోచన శశినేత్ర! లోకవంద్య! 164

65. బిలుచుకొని (తి-హై)

వ. అని మఱియు ననేక ప్రకారంబులం బ్రశంసించి మహాత్మా! భవ న్మహత్త్వంబు విచారింపక యొనరించిన నా యపరాధంబు సైరించి నన్నుఁ గరుణారసార్ద్రదృష్టి వీక్షింపుమని పునః పునః ప్రణామంబు లాచరించి పరమేష్ఠి నిజనివాసంబునకుం జనియెఁ గృష్ణుండు సంతుష్టహృదయుండై స్వకీయ మాయావత్సబాలకుల నుపసంహరించి పూర్వవత్స బాలకులం బ్రతిపాలించుచు నంద వ్రజంబున కరిగె నచ్చటి గోపాలు రందఱుం గృష్ణమహత్త్వం బెఱింగి ప్రహృష్టహృదయులై యుప్పరమేశ్వరుం గీర్తించిరంత కొన్ని దినంబులకు. 165

చ. తలనునుఁ బీలిదండయుఁ గదంబపు గుత్తియుఁ జేత వేణువున్
సెలగయి కొమ్ము జల్లిముడి చెన్నగు కుండలరత్నకాంతులు
న్నెలమి దలిర్ప నే డెనిమిదేండ్లగు ప్రాయమునాఁడు గోపులన్
వెలువఁగఁ జొచ్చెఁ గృష్ణుఁ డరవిందదళాక్షుఁడు సిరితోడుగన్. 166

కాళియమర్దనము :

వ. ఇ వ్విధంబునం బశుపాలనంబు సేయుచు నొక్కనాఁడు కాళింది హ్రదంబున. 167

క. ఘోరాకారసహస్ర శి
రోరత్నమరీచి విజితరోచిష్మంతున్
భూరి బలసారు నిజఫూ
త్కార విషానలకరాళు కాళియుఁ గనియెన్. 168

మ. కని డాయంజని వల్లవప్రకర మాకంపింపఁ గుప్పించి తీ
వ్ర నినాదం బొదవంగ బిట్టుఱికె న వ్యాళేంద్రుఁ డుగ్రాకృతిన్
ఘనఫూత్కార [65] నిరర్గళానలశిఖల్ గ్రమ్ముంగ నేతెంచి బో
రనఁ దాఁకెన్ హరినీలకాంతి తను విభ్రాజిష్ణునిం గృష్ణునిన్. 169

65. వినిర్గళానల (తి-హై)

వ. ఇట్లత్యంత రౌద్రంబుగాఁ దలపడి కాలునంగం బిట్టట్టు గదల కుండఁ దన శరీరంబునం జుట్టుకొనుటయు [67] వదుముడు వడక యదువీరుండు ఘోరాకారుండై తన శరీరంబు వెనుచుటయును మహాభోగిభోగ మధ్యంబునం దిరుగు మందరంబును వోలె మంద రయంబునం దిరిగి పెరిగి యురువడించి. 170

చ. ఫణివిభు పుచ్ఛమున్ మలఁచిపట్టి భయంకర రేఖతోడఁ ద
త్ఫణములు ద్రొక్కి నిక్కి ఘనపాదహతిన్ గటిసూత్ర ఘంటికా
ఘణఘణ నాదముల్ మొరయఁగా వెస నృత్యముచేసె వల్లవా
గ్రణి మధుసూదనుండు బలరాముఁడు గోపులుఁ జూచి యార్వఁగన్.

వ. ఇవ్విధంబునం ద్రొక్కుటయు విషంబు గ్రక్కి నిశ్చేష్టితుండైన కాళియుం గని తద్భార్యలు చనుదెంచి ప్రాణదానంబు వేఁడుటయు శరణాగతవత్సలుండగు నద్దేవుండు కరుణించి యతనిం గనుంగొని యమ్మడుఁగు విడిచి ప్రాణంబులు గాచుకొని చనుమని నియమించిన నతండు దామోదర చరణాంకిత శిరస్కుండును బుత్త్రదార సమేతుండును నై సముద్రంబునకుం జనియె. అంతకుమున్న త ద్విషానలదగ్ధంబులైన తత్తీర ద్రుమంబు లన్నియుం బల్లవిత పుష్పితఫలితలలితంబులై తనర్చెఁ గృష్ణుండు నమ్మడువు వెడలి చనుదెంచె నతని పరాక్రమంబునకు దివిజగణం బచ్చెరువంది కీర్తించె నంత. 172

ఆ. [68] అకట ! సర్పరూపమై యొక్క దనుజుండు
ఘోరలీల శైలగుహయుఁ బోలె
మన్న నోరుదెఱచి యొగి గోపకుల నెల్ల
నొక్కమాటు మ్రింగె నక్కజముగ. 173

క. ఇవ్విధమున మ్రింగుటయును
నవ్విష్ణుఁడు దాని యుదర మటు వ్రచ్చుటయున్
నొవ్వ దరిఁ బెట్టు తోలుచు
నవ్విషధర మసుర యగుచు నసువులు విడిచెన్. 174

---

67. సిడిముడిపడక (తి), సుడివడక (మ) 68. అచట (తి-పై)

వ. ఈ తెఱంగున నఘాసురుం బరిమార్చి గోపాలకుల రక్షించి తొంటి యట్ల వారును దానును బృందావనమున విహరించుచుండె నంత. 175

క. ఖరకిరణకర భీకరగతి
ధరియింపఁగ రేక మఱియు ధాత్రీసతి ని
ర్భరతాప ముడుప జగములు
గర మమరాగిల్ల వానకాలము వచ్చెన్. 176

ఆ. కనక చిత్రరేఖ లొనరు నీలపటంబు
మింటి కడ్డ మొసవ మేలుకట్టు
నలుప గట్టె ననఁగ [69] దొలు మెఱుంగులతోడ
నీలమేఘపంక్తి నెగడెఁ జడల. 177

క. వారిదము కణఁక నంబుధి
నీరము ముత్యములు గూడ నెఱిఁ బీర్చి వెసన్
ధారుణి దొరగించిన గతి
వారక వడగండ్లతోడ వానలు గురిసెన్. 178

చ. దలమగు వానకాలము [70] నిదాఘముఁ ద్రెక్కొని నీళ్లఁ ద్రొక్కఁగాఁ
బెలుకుఱివాన [71] వెల్లిగమి పెల్లుగఁ గుయ్యిడినట్లు బేకముల్
నలుగడ మ్రోసె జీవుల మనంబుల యారట మెల్లఁ బాసె నిం
గొలయుఁగఁ బర్వతాగ్రముల నుండి మయూరము లాడె నార్చుచున్.

ఆ. పుడమి యను పురంధ్రి దొడిగిన మరకత
పద్మరాగశకల పంక్తు లనఁగఁ
దొలుత మొలచినట్టి దూర్వాంకురంబులు
నింద్రగోపములును నెసక మెసఁగ. 180

69. తొలకరి మెరుగుల (హై), తొలుకారు మెరుగులు (తి)
70. నిదాఘ మెదుర్కొని (మ)
71. పిల్లగమి (తి-హై)

వ. మఱియు ననేక ప్రకారంబులను వర్ణనీయంబులు నగు చరిత్రంబుల బలరామకృష్ణులు దమ యట్ల వయోఽనురూపంబులం బొల్చు గోపాలసహస్రంబులతో గోవులం గాచుచు బృందావనంబున విహరించుచు నతిరమ్య పక్వఫలవిరాజితంబగు తాళవనంబు గని యచ్చటికిం జను సమయంబున. 181

రామకృష్ణులు ధేనుకాది రాక్షసవధ చేయుట :

చ. గిరివరతుల్యదేహుఁ డతికిల్బిషచిత్తుఁడు రక్తలోచనుం
డురుతరకంధరుండు వివృతోద్ధతవక్త్రుఁడు ధేనుకుండు నాఁ
బరఁగిన దానవుండు ఘనపాదహతిన్ ధరయెల్లఁ గ్రుంగ భీ
కరఖరరూపమై యెదురుగాఁ బఱచెన్ [72] ఘననిస్వనంబుతోన్. 182

వ. ఇట్లతిరౌద్రంబుగాఁ బఱతెంచు నతని మొగదల నిలువ వెఱచి గోపాలురు కనుకనిం బఱచి కృష్ణు వెనుక కొదిఁగిన నదిగని కినుకం దనరి. 183

ఆ. నోరు దెఱచుకొనుచు బోరన ముందటి
చరణయుగళ మెత్తి జడిసి వ్రేయఁ
గడఁగఁ గృష్ణుఁ డొడిసి కడకాలు వెసఁబట్టి
విసరి తాడితోడ వ్రేసి చంపె. 184

వ. ఇట్లు ధేనుకాసురుం [73] బిలుకుమార్చి గోపాలకులుం దారును దాళఫలంబు లుపయోగించుచుఁ గ్రీడించి రామకృష్ణులు భాండీరవటంబుకడకుం జని యనేక ప్రకారంబులఁ బెన్నుద్దులై యాడుచున్న సమయంబున. 185

క. ఘనవిక్రముఁడు ప్రలంబుం
డను దైత్యుఁడు గోపరూపమై బలభద్రుం
దన యఱకటమున నిడుకొని
చనియెన్ గగనమున గోపసంఘము బెదరన్. 186

---

72. ఖరనిస్వనంబు (మ)   73. బరిమార్చి (తి-హై)

చ. కమఁగొని సీరి రక్కసుఁడుగా మదిలోన నెఱింగి నిష్ఠుర
ధ్వని యొసఁగంగ ముష్టి బొడువన్ వెసఁదాఁకి శిరంబు వ్రయ్యలై
ఘనరుధిరంబు దొత్తుకొని కాల వికారముగాఁగ గోలుచున్
దనుజుఁడు గ్రుడ్లు వెల్కఁతికి ధారుణిపైఁ బడి చచ్చెఁ జెచ్చెరన్.

వ. ఇ వ్విధంబునం బ్రలంబాసుర వ్వధియించినం గనుంగొని గో
పాలకులు రాముం బ్రశంసించుచు సాయంకాలంబున నందవ్రజం
బునకుం జని యచ్చట. 188

ఉ. వెన్నెలగాయఁ దెమ్మెరలు వీవఁగ గోపికలెల్లఁ బ్రేమతోఁ
దమ్ము భజింపఁ గూడుకొని దాఁగిలి మూఁతలవచ్చి వారలన్
గన్నులు [74] మూయుచున్ గదిసి కౌఁగిటఁ జేర్చుచుఁ బట్టి [75] తెచ్చుచోఁ
జన్నులు వట్టియెత్తి సరసంబులు వల్కుచుఁ గృష్ణుఁ డాడఁగన్.

ఉ. కొమ్ములు వంచి నేల వెసఁ గ్రొచ్చి కఠిల్లున ఱంకె వైచుచున్
జిమ్ముచుఁ గాలు ద్రవ్వుచును జెచ్చెరఁ గన్నుల విస్ఫులింగముల్
గ్రమ్మఁగ నంజనాద్రి నిభకాయముతో వృషభంబు రూపమై
గ్రమ్మఱ న య్యరిష్టుఁ డను రక్కసుఁ డొక్కఁడు వచ్చె నుద్ధతిన్.

వ. ఇట్లు వచ్చిన యా వృషభంబు చిందఱగొనిన చందంబునం గని
మసఁగి కవిసినంగని గొల్లలు తల్లడిల్లుచుం బాఱ కృష్ణుని మఱుఁ
గున నిలిచిన న య్యదుకుంజరుండు. 191

క. తనపైఁ గవిసిన వృషభముఁ
బెనఁగం బడనీక పట్టి పెరిగిన యలుకన్
వెనుకకుఁ ద్రోచుటయును నది
[76] యమువై వెసఁగూలి యసురయై పడి కెడసెన్. 192

74. మూయుచో (హై), మూయుచో (తి)
75. యొయ్యనన్ (హై)
76. యమురుధిరము వెడలగూలి (తి),
యమపరి జీవంబులేని యసురై నిలిచెన్ (హై)

ఆ. అతని పొటుచూచి యందఱు నెఱఁగంది
[77] మనములందు భక్తిఁ గొనలు నిగుడ
నందగోపతనయు నందంద కీర్తించి
రంత గొన్ని దినము లరుగుటయును. 193

క. హేషారవమున సురలును
ఘోషనివాసులును బెగడు గుడుపఁగ హయమై
రోషమునఁ గేశి యనియెడు
దోషాచరుఁ డేగుతెంచెఁ దుహినాద్రిసుతా! 194

వ. ఇ వ్విధంబున సకల జగత్ప్రళయభైరవాడంబరంబుగా మృత్యు
వక్త్రంబు సమానంబగు వదనంబు దెఱచుకొని పఱతెంచి కృష్ణు
పయిం గవిసిన నతండు. 195

ఆ. [78] చేతిఁ దొడికి క్రింది సెలవి కెలను బట్టి
యుసమలీల ముష్టి విసరి పొడువఁ
గులిశనిహతిఁ గూలు కొండకైవడి నిలఁ
గూలి కాళ్లు [79] గుదుచుకొనుచుఁ జచ్చె. 196

వ. ఇట్లు కేశి గతప్రాణుం డగుటయు దేవగణంబులు పుష్పవర్షంబులు
గురియుచుఁ గృష్ణుం బ్రశంసించిరి. కృష్ణుండు బలరామ సమే
తుండై గోపాలకసమూహంబుతోఁ గ్రీడ సల్పుచుండెనంత గొన్ని
దివసంబులకును.

మ. దళదిందీవర కోమలాంగమును మద్యద్బాహువులున్ మన్న మీ
సలు నంభోజదళాయతాక్షులు నిరాజద్రాజ బింబాస్యమున్
లలితగ్రీవము నీలవేణియు విశాలంబైన వక్షంబునై
యెలప్రాయంబునఁ జూడనొప్పె హరి[80]దా నింపొంది నానాటికిన్.

---

77. మనమునందు (ము)
78. చేతనొడిసి క్రిందిసెలవి నొక్కిపట్టి (తి-హై)
79. గుదులుకొనుచు (హై), తన్నుకొనుచు (మ)
80. పెంపారంగ నానాటికిన్ (ము-యతిభంగము)

క. బలుఁడును దొలు జవ్వనమున
నలరెన్ గోపికలు దమ్ము నతి[81] వేడుకతోఁ
గొలువఁ గరేణుల నడుమను
వెలుఁగుచు విహరించు గంధసింధుర మనఁగన్. 199

వ. ఇవ్విధంబున బలరామకృష్ణులు యౌవనంబు నివ్వటిల్ల నఖిల గోపాల పరివృతులై బృందావనంబున నిచ్ఛాగతి విహరించు చుండఁ గొన్ని దినంబుల కొక్కనాఁడు. 200

సీ. మహనీయ మణిమయ మంజీరములు పూని
పసిఁడితాఁగలి పచ్చపట్టు గట్టి
కమనీయ హస్తకంకణ ముద్రికలు దొడ్గి
లలినొప్పు కుండలములు ధరించి
కౌస్తుభ వనమాలికా కంఠభూషణ
క్రమహారములు వక్షమునఁ దాల్చి
కొమరొంద నెఱికప్పుకొప్పుపై బర్హిదా
మముచుట్టు వేనలి మలఁచి తుఱిమి

తే. మెఱయు మలయజపంకంబు మేన నలఁది
తిలక మొప్పారఁ గస్తూరిఁ దీర్చిపెట్టి
మదనశతకోటి లావణ్యమహిమ నొప్పి
నపుడు కృష్ణుఁడు శృంగార మవధరించి. 201

శ్రీకృష్ణుండు వేణునాదంబు సేయుచు గోపికలతోడ విహరించుట ః

చ. వలపలిపాద మడ్డమిడి వామపాదంబు ధరిత్రిమోపి మై
మలఁచి త్రిభంగియై నిలిచి మానుగ నర్ధనిమీలితాక్షుఁడై
యలసత దోఁప నంగుళము లార్చుచు నింపెసలార వేణువున్
వెలయఁగ నొత్తెఁ గృష్ణుఁ డరవిందదళాక్షుఁడు సౌమ్యమూర్తియై.

81. మోహముతో (హై), మోదముతో (తి)

తే. వట్టిమ్రాఁకులుఁ జిగురులు వెట్టె నచటి
ఘనశిలావళి మడుగులు గట్టఁ గరఁగె.
మృగసమూహంబు వినుచుండె మెలఁగ మఱచి
మించి కృష్ణుండు మురళి పూరించు నపుడు. 203

ఉ. మూతులు చాఁచి కన్నుఁగవమోడ్చి చెవుల్వెస [82] వేలవైచి యెం
తో తల నొండొకంటిఁ బడ నొత్తుచుఁ గ్రేపులకూడ నిచ్చ [83] నా
భ్రాంతి దొలంగి మైమఱచి వ్రాసిన చిత్రపురూపు లట్లవై
మేఁతలుమాని గోవులు రమించె ముకుందుఁడు వేణు వొత్తఁగన్.

క. ఆ నినదము విని యెంతయు
నానందము నొంది గోపికాంగన లెల్లన్
మానసములు కృష్ణునిపై
నూనఁగఁ దనుకించి చూచుచుండిరి ప్రీతిన్. 205

వ. మఱియును. 206

సీ. చిన్నబాలకు లేడ్వఁ జన్నులిచ్చుట మాని
తెర్లు బానలపాలు [84] దింపమఱచి
యిల్లాండ్ర మనియెడి యిల్వరు సెడలించి
తల్లుల కూఁతుల తగవు లుడిగి
మగ లెఱింగినఁ దమ మనువులు ముప్పాగఁ
గలుషింతురను [85] నోట కండలురివి
మోదిల్లు హరి వేణునాద మాలించుచు
నమ్మహాత్మునిమూర్తి యాత్మలందు

ఆ. నిలిపి మదనబాణ నిర్భిన్నహృదయలై
యింక నారు అదేల యితఁడె మనకు
దిక్కుగాక యనుచు నక్కజంబుగ వచ్చి
చూచి రింతులెల్ల నొరిదిఁ గృష్ణు. 207

82. జాయవైచియు, ఱ్ఱాతల (హై)
83. విభ్రాంతి (హై) 84. డించ (ము-యతిభంగము)
85. మాట కడలు విడిచి (తి), నోట కదల నుర్వి (హై)

తే. అత్తకోడలు మఱుమరా[86] లప్పచెలియ
అక్కమఱఁదలు వదినె యేరాలు తల్లి
కూఁతు రనువావు లెడలించి గోపరమణు
లందఱును గృష్ణుఁ గామించి రాత్మలందు. 208

వ. అప్పుడు. 209

చ. వలుద చనుంగవ ల్గదల వాలికకన్నులు సోల[87] వేనలుల్
నిలుకడ దప్పఁ గోరికలు నిక్కఁగ నీవులుజాఱ మేనులన్
[88]బులుకలు వుట్టి మైచెమరు వొంపిరివోవఁగ వచ్చిచూచి రిం
పలరఁగ వ్రేతలెల్ల జగదాత్మునిఁ గృష్ణుని దేవకీసుతున్. 210

తే. కొంత లందఱు నందంద గ్రందుకొనఁగఁ
జూచుచూపులు హరిమేన సొబగు మిగిలెఁ
గోరి ముత్యము లెడవెట్టి గ్రుచ్చి కలయఁ
బెనఁచి పైచిన నీలాలపేరు లనఁగ. 211

వ. ఇ వ్విధంబు న నతిమనోహరాకారలగు నాభీరనారు ల కుమార
కంఠీరవుం గమంగొని మారవికారం బగ్గలింప నందంద గదిసి.212

సీ. చిట్టంబు లంటుచుఁ జేసాఁచి యల్లన
నీలవర్ణుని మేను నివురువారు
తోఁద్రోపులాడుచుఁ దొడరు సందడిలోన
నిక్కి కృష్ణునికాలు ద్రొక్కువారు
వేణు వాలించెడి వెరవున హరిఁ జేరి
మొగిచన్నుఁగవ వీఁపు[89] మోఁపువారు
ప్రౌఢలై పలుతెంచి పద్మాక్ష యలసితి
లేవయ్య యని కౌఁగిలించువారు

---

86. లవ్వ (హై)
87. మైసరుల్ (హై)
88. పులకలు దట్ట లోచెమట (తి)
89. లాపువారు (ము-యతిభంగము)

తే. చెమరువో మీటు నెవమునఁ జెక్కునొక్కి
నలిననేత్రునిఁ గనుఁగొని నవ్వువారు
శౌరిరూపంబు తమ మానసముల నిలిపి
యొండు దలఁపక రమియించు చుండువారు. 213

వ. మఱియుఁ బెక్కుదెఱంగుల చిట్టకంబులం దట్టువడి పలుకులుం దలఁ
పులుం జెయ్వులుం జూపులుం దనయందుం దగులువడిన దిగువ
నేరకయున్న మగువలం గరుణించి య ప్పురుషోత్తముండు.214

సీ. లలితపల్లవ పుష్పఫల సమాకీర్ణమై
వఱలు బృందావన వాటికలను
గలహంస [90] కాదిక కలనాదకలితమై
పొలుపారు కాళింది పులినములను
[91] సురుచిరామృత తక్ర పరిమళోన్మీలిత
నీరసపర్ణ కుటీరములను
సౌగంధి కాంభోజ సౌరభవాతూల
లాలిత కాసారకూలములను

ఆ. జిగురుఁ బానుపులను సెలయేళ్ల పొంతలఁ
బ్రాంత మందపల్లె బహువిధముల
[92] ననమరతులఁ దనిపె నందంద వల్లవ
స్త్రీలతోడ శౌరి గేలి [93] సలిపి. 215

క. ఎక్కడఁ జూచినఁ గృష్ణుం
డక్కడ నొకయింతితోడ నంగజకేళిన్
జొక్కించుచు బహువిధముల
మక్కువలఁ జరించుచుండె మన మలరంగన్. 216

---

90. కారండ (తి-హై)
91. సురచితఘృత మహాపరిమళాన్విత సారనీరసౌవర్ణ కుటీరము [లను (హై)
92. సరసగతుల దనిపి సరవితో వల్లవ (హై)
93. సలిపె (తి-హై)

ఉ. వెన్నుఁడు నన్నుఁ రమ్మనియె విష్ణుఁడు నాకిదె తమ్మ వెట్టి నన్
గన్నులఁ దాల్చెఁ శౌరి నను గౌఁగిటఁ జేర్చె మురారి రాత్రి నన్
మన్నన చేసెఁ గృష్ణుఁడని మక్కువ పెక్కువ లెన్ని కొంచు వ్రే
యమ్మలు గ్రీడసల్పిరి దినంబులు రాత్రులు సమ్మదాత్మలై. 217

వ. మఱియు ననేక వ్రజాకారంబు లగు వినోదంబుల ననవరతంబును వల్లవీసమూహంబు మనంబులు పల్లవింపఁ జేయుచుఁ గృష్ణుండు నందవ్రజంబునం గ్రీడించె ననిన విని శివునకుఁ బర్వతరాజపుత్రి యిట్లనియె. 218

తే. ధర్మసంస్థాపనార్థమై ధరణిఁ బ్రోవ
నవతరించిన సర్వాత్ముఁడకట తాన
యిట్లు పరదార రతివాంఛ యెట్లు చేసె
నాకు నానతి యిమ్ము పినాకపాణి! 219

వ. అనిన విని రుద్రుం డిట్లనియె. 220

తే. దండకారణ్యవాసులై తపము సేయు
సన్మునీంద్రులు మును రామచంద్రుఁ జూచి
యమ్మహాత్ముని నిజమూర్తి నాత్మలందుఁ
దలఁచి సౌఖ్యంబు నొందిరయుఁ గనిరి నసక. 221

వ. సుందరులమై జనించియైన నమ్మహాత్ముని శరీరస్పర్శ సౌఖ్యంబు ననుభవించి నిత్యముక్తుల మగుదమని తలంచుచున్న మహా మునులు గోపికలై జనించిరి రామచంద్రుండు కృష్ణుండై యవత రించి వారలకోరికలు సఫలంబులు గావించె నదియునుంగాక స్త్రీ పురుషరూపంబు లన్నియు న ప్పరమాత్ము శరీరంబుల కాని తద్వ్య తిరిక్తంబులగు శరీరంబులు లేవట్లు గావున. 222

క. తన తనువుఁ దానె యాలిం
గన మొనరించిన విధంబ కాని మఱి పరాం
గన [94] లనఁగ రతియొనర్చుట
యన నతనికిఁ గలదె తలఁప నంబుజవదనా! 223

94. సంగతి యొనరించుట, ఘనునికి గలదే తలంప కంజదళాక్షీ (హై)

క. కామక్రోధాదులచేఁ
దామసులై యతనిఁ గదియు తరుణులు దనుజ
స్తోమమును ముక్తులై రఁట
హైమవతీ! యతని మహిమ యల్పమె తలఁపన్. 224

వ. అనిన విని గిరీంద్రనందన యచ్చెరువంది కృష్ణుం డటమీఁ దెట్లు విహరించె న వ్విధంబు వినవలతు నాన తిమ్మనిన శంకరుం డిట్లనియె నట్లు గోపికాజన పరివృతుండై హరి బృందావనంబున విహరించుచున్న సమయంబున. 225

శ్రీకృష్ణుండు గోవర్ధనగిరి నెత్తుట :

సీ. జలధర ప్రకరంబు [95] వలవల నై తోఁచె
వెలరారి దిక్కులు విశదమయ్యెఁ
దారాగణము మింట దట్టమై పొడచూపె
ఘటసంభవుని మూర్తి గానఁబడియెఁ
గమల కోరక కాంతిఁ గనుపట్టె కొలఁకులు
[96] విపులసైకతములై వెలసె నేఁలు
[97] అవని పంకము పోఁక మఱి దుల దుల నయ్యె
తెల్లు రెల్లలఁ బువ్వు మొల్లమయ్యె

తే. నెలమి సారసనినదంబు లింపుసూపెఁ
గమల నాభుండు మేల్కని కమలఁగూడె
నఖిల జనులకు నానంద మతిశయిల్లె
మలసి యేతెంచు శరదాగమంబు కతన. 226

ఉ. నెట్టన దిక్కు లన్నియును నిండి జగంబుల నిట్టవొట్టి యే
[98] పట్టునఁ బొల్చు జక్కవలఁ బాపి వియోగుల నొంచి మింటిపై
నొట్టి సమస్త వర్ణములు నొక్కటిచేసి సుధాంబు రాశిపైఁ
దట్టి వెలింగె వెన్నెల యుదగ్రత శారదవేళఁ జూడఁగన్. 227

---

95. వలవలనై తోచె (ము) 96. విమల (హై)
97. పొలము పంకములింకి దుబదుల నయ్యెను (హై)
98. పట్టున బొల్చి (ము)

వ. ఇట్టి శరత్సమయంబున నందవ్రజవృద్ధు లందఱుం బహువృద్ధి
యొంద నింద్రోత్సవంబు సేయ నుపక్రమించుటయు గోవిందుఁ
డది యుడిగించి గోవర్ధనగిరియాత్ర [99] సాటించి. 228

తే. బహువిధంబుల వచ్చళ్లు పానకములుఁ
బిండివంటలు నేతులుఁ బెరుగుఁ బాలుఁ
బాయసంబులుఁ దెప్పించి పద్మనాభుఁ
డమ్మహాద్రికి నుపహార మర్థి [100] నిచ్చి. 229

ఉ. ఆటల పాటలం [101] దనిసి యందఱు భోజనతృప్తులైన నా
కూటువఁజూచి యింద్రుఁ డతికోపముఁడై యిదియేమి యొక్కొ యేఁ
టేఁటను నన్నభిజించుటిది యింతయుఁ దప్పి చరించి రంచు మో
మోట దొఱంగి మేఘముల మున్నొకనఁ బంపుడుఁ దద్వ్రజంబుపై.

చ. పిడుగులు బిట్టు ప్రేలిపడఁ బిమ్మిటిఁ బొంది సమస్త జీవులున్
వడఁకఁగ నంత్యకాలమున వారిధులన్నియు నిట్టదొట్టిన
ట్లుడుగక యేడురాత్రులు మహోద్ధతి వానలుగుర్యఁ జూచి య
య్యెడరున కించుకేని మది నేఁ కరకుండఁగఁ జేసె వెన్నుఁడున్.

తే. అవ్వు డవలీల గోవర్ధనాద్రిఁ బెఱికి
పూని యొక [102] వ్రేల నెత్తుడు దాని క్రింద
గోపగోపీసహస్రంబు గోగణంబు
నుండి [103] రిల వారు మేడలో నున్నయట్లు. 232

వ. అంత. 233

క. వానలు వెలియుటయును హరి
యా నగరాజంబుఁ దొంటియట్టుల నిలుపం
బూని వ్రజవాసు లెల్లన
నూనంబుగఁ దన్నుఁ బొగడుచుండఁగఁ గణఁకన్. 234

---

99. సాగించె (హై) 100. నిచ్చె (,,)
101. దనిపి (ము) 102. కేల ము)
103. రింపార (హై)

వ. అత్తెఱంగంతయుం గనుంగొని శతక్రతుండు [104] భీతసంక్రాంత [105] చేతస్కుండై కృష్ణు కడకుం జని కృతప్రణాముండై హర్ష గద్గదవచనంబుల నిట్లనియె. 235

తే. పుండరీకాక్ష! త్రిగుణాత్మ! పుణ్యపురుష!
యజ్ఞమయ! వేదగోచర! యజ్ఞభోక్త!
హరి! హిరణ్మయ! సర్వభూతాత్మ! కృష్ణ!
నీకు మ్రొక్కెద రక్షింపు లోకవినుత! 236

సీ. ధారుణి యుదకంబు దహనుండు వాయువు
నభము చంద్రుఁడు దిననాథుఁ డాత్మ
కాలంబు క్రియలు దిక్కరులు పర్వతములు
నదులు నంబుధులును సలిలభవుఁడు
శివుఁడు దిక్పాలురు దివియుఁ బాతాళంబు
భూర్భువాదిక లోకములును గరళ
మమృతంబు నిగమంబు లధ్వరములు మంత్ర
ములు శక్తులెల్ల విద్యలును నీవ!

తే. శ్రీశ! సర్వేశ! కేశవ! శేషతల్ప!
వరద! వైకుంఠ! పద్మాక్ష! వాసుదేవ!
నే నెఱుంగక చేసిన యిట్టి తప్పు
లన్నియును సైఁచి [106] రక్షింపుమయ్య కృష్ణ! 237

వ. [107] అని మఱియు ననేక ప్రకారంబులం బ్రశంసించి గోవిందు ననేక దివ్యాంబరభూషణంబులఁ బూజించి యింద్రుండు సురగణ సమేతుండై దివంబున కరిగె నందాది గోపవృద్ధులందఱు కృష్ణు మహత్త్వంబు గొనియాడి సంతసం బందుచుండి రంత రామ కృష్ణులు దివ్యాభరణమాల్యానులేపనాలంకృతులై నందవ్రజంబు నకుం జని సుఖించుచుండి రంత నొక్కనాఁడు. 238

104. భీతసంకాశ (ము)
105. చేతస్కుండై వడవడ వడంకుచు స్వామిద్రోహుండ కృత ఘ్నుండనని కృష్ణు కడకుం జని (హై)
106. రక్షింపవయ్య నన్ను (ము)

క. మునిలోకోత్తరచరితుఁడు
వనరుహభవనిభుఁడు కలహవర్ధిష్ణుఁడు యో
గనిరూఢుఁడు నారదముని
మన మలరఁగ నేగుదెంచె మధురాపురికిన్. 239

కంసప్రేరితుండై యక్రూరుండు రామకృష్ణులవద్ద కేగుట:

వ. ఇట్లు చనుదెంచిన య మ్మహామునికిఁ గంసుండు కృతప్రత్యుత్థానుండై యర్ఘ్యపూజలం దనిపి [108] సుఖాసీనుండై యతనితో నిష్టాలాపంబు లాడుచు నల్లన [109] ప్రసంగంబు దివిచి యిట్లనియె. 240

చ. సురులకుఁ బ్రీతిగాఁగ మధుసూదనుఁ డ వ్వసుదేవునింటఁ బెంపరుదుగఁ బుట్టి గోవ్రజమునందుఁ జరించుట ధేనుకాదులం దరమిడి రూపుమాపుట యుదగ్రత శైలము నెత్తుటెల్ల విస్తరముగఁ జెప్పి కంసుదెసఁ దప్పకచూచి మునీంద్రుఁ డిట్లనెన్.

ఆ. అంతఁబోక నిన్ను నవలీలఁ దునుమాడి
కోరి నీ పురంబు గొనఁగఁ దలఁచి
వచ్చు కృష్ణుఁ డింత [110] వాలాయ ముని చెప్పి
యు మ్మునీంద్రవర్యుఁ డరిగె దివికి. 242

వ. ఇ త్తెఱంగున నెఱింగించి నారదుండు చనుటయుఁ గంసుండు భయభ్రాంతచిత్తుండై యిష్టమంత్రులుం దానును మంత్రాలోచనంబు సేయుచు నందు నత్యంతనీతిప్రవీణుండును ధర్మవత్సలుండును నగు నక్రూరుం గమ్మంగొని యి ట్లనియె. 243

---

107. మఱియు (ము)
108. సఖాసీనుండై (ము)
109. ప్రసంగవశంబున నిట్లనియె (హై)
110. డింక చెచ్చెరనని చెప్పి (తి)

సీ. దేవార్థమై హరి దేవకీగర్భంబు
నందు జన్మించుడు నర్ధరాత్రి
పంచనఁ గొనిపోయి వసుదేవుఁడను [111] దురో
న్నతుఁడు గోవ్రజమున నందునింటఁ
బెట్టివచ్చుటయును బెరిగి యా కృష్ణుండు
పెక్కండ్రు దనుజులఁ బిలుకుమార్చి
నను నోర్వ నిట వచ్చునని నారదుఁడు చెప్పె
నింతయు నిక్కువం బిపుడు [112] వాని

తే. బలునితోఁ గూడఁ దోడ్తెచ్చి బలియురైన
మల్లముఖ్యులచే నైన మత్తగజముఁ
గొలిపియైనను నిరువురఁ బిలుకుమార్ప
మంత నుడిగెడి నా మది వంతయెల్ల. 244

వ. [113] అట్లు గావున [114] నందవ్రజంబున కరిగి నంద యశోదలకును రామకృష్ణులకుం గట్టనిచ్చి వారిని ధనుర్యాగంబు నెపంబున దోడ్తెమ్ము పొమ్మని పనుచుటయు నక్రూరుం డా ప్రొద్దె రథంబెక్కి కదలి నందవ్రజంబునకుం జనుదెంచి ముందట. 245

తే. పద్మపత్రాక్షుఁ గౌస్తుభోద్భాసివక్షు
దివ్యకుండలు మృగమదతిలకకలితు
[115] గోపగోపికాపరివృతు గోపరూప
ధరుని శ్రీకృష్ణు వసుదేవతనయుఁ గనియె. 246

---

111. దురా, త్ముఁడు గోవ్రజంబున నందు నింట (ము-యతిభంగము)

112. బిపుడ యతని (తి-హై)

113. ఇట్లు (ము)

114. నందవ్రజంబునకుఁ జనుదెంచి (ము)

115. గోపగోపిక (ము.)

ఆ. [116] కని రథావతరణ మొనరించి హర్షాశ్రు
పులకితాంగుఁ డగుచుఁ గులిశచక్ర
జలరుహాంకితములఁ బొలుపారు హరిపాద
కమలయుగము మౌళిఁ గదియఁ జేర్చి. 247

వ. పునఃపునః ప్రణామం బాచరించి యనంతరంబ. 248

క. కైలాసశిఖర సదృశుని
నీలాంబరుఁ బూర్ణచంద్ర నిభవక్త్రుని హా
రాలంకృతవక్షస్థ్సలుఁ
దాలాంకునిఁ జూచి భక్తి తాత్పర్యమునన్. 249

వ. కృతప్రణాముండైన యతనిం గనుంగొని రామకృష్ణులు ప్రత్యుత్థానం బాచరించి కౌఁగిలించుకొని నిజగృహంబునకుం గొనిపోయి యుచితాసనం బిడి యర్ఘ్యపాద్యాది విధులం బూజించిన నయ్యదుశ్రేష్ఠుండును యశోదానంద బలరామకృష్ణులకు ననేకమణిమయా భరణాంబరంబులు గట్టనిచ్చి యందఱ గుశలం బడిగి రాజకార్యంబులగు నిష్ఠాలాపంబులం బ్రొద్దుపుచ్చి కృతాంజలియై కృష్ణున కిట్లనియె. 250

ఆ. ధరణిభార ముడుప ధర్మంబు రక్షింప
సురలఁ బ్రోవ దైత్యవరులఁ దునుమ
నవతరించినాఁడ వవని నారాయణ
మూర్తి వీవ! భోగమోక్షఫలద! 251

వ. ఒక్కవిన్నపం బవధరింపుము. 252

---

116. ఈ పద్యమునకు దీని తరువాతి వచనమునకు మారుగా
వ॥ కని రథావతరణం బొనరించి నీలనీరదనిభాంగుండగుచు కులిశజలరుహాంకితంబుల బొలుపారు శౌరి పాదయుగంబు మౌళిం గదియజేర్చి పునఃపునః ప్రణామంబు లాచరించి యంతరంబ–యని కలదు (హై)

తే. నలినసంభవ తనయుండు నారదుండు
కంసుసన్నిధి కేగి యేకాంతమునను
నీవు జనియించు టాదిగా నేటిదాఁక
వెలయు [117] నీ లీల లన్నియు విస్తరించి. 253

వ. చెప్పి యతనికి దేవరచేత మరణం బగుననియు నె వ్విధంబుననైనఁ
బ్రాణంబు గాచుకొని [118] యుండుమనియు నుపదేశించి య
మ్మహాముని చనియె నంత న ప్పాపాత్ముండును భయాక్రాంత
స్వాంతుండై మంత్రాలోచనంబు చేసి యెల్ల భంగుల మి మ్మిరు
వుర ధనుర్యాగమహోత్సవంబు నెపంబున మధురాపురంబునకుం
గొనిపోయి మహాగజ మల్ల వ్రజంబులతోఁ బోరించి తునిమి మఱి
నందాదులం దా నమయించువాఁడై విచారించి. 254

క. వసుదేవు గినిసి చెఱనిడి
పొసఁగఁగ మిముఁ దోడితేరఁ బుత్తెంచిన నే
మసలక యిటువని వింటిని
బిసరుహదళనయన ! నీవు ప్రియ [119] మొప్పారన్. 255

ఉ. వచ్చెద వేని రమ్ము బుధవత్సలమానస ! రాచకార్యమై
వచ్చినవాఁడ నన్న విని వారిజలోచనుఁ డ య్యుదాత్తమున్
మచ్చికతోడఁ జూచి గరిమంబుగ నిట్లను మమ్ముఁ జూడ ని
వచ్చుట యెల్ల బాంధవులు వచ్చుట మాకుఁ గృతార్థమానసా ! 256

వ. నీవు మాకు నంద వసుదేవు లెట్లట్ల కావున నీ వాక్యం బలంఘ
నీయం బని పలికి శౌరి మఱియు నిట్లనియె. 257

క. అచ్చటి బంధులనందఱ
మచ్చికతోఁ జూచువేడ్క మానసములలో
నచ్చుపడ నేమ యచటికి
వచ్చెద మనుచుండ నీవ వచ్చితి వనఘా ! 258

117. మి లీల (హై)
118. యేమరకుండుమని (హై)
119. మేపారన్ (,,), మెసలారన్ (తి)

ఆ. అని ప్రియంబులాడి యా ప్రొద్ద మధురకుఁ
గదలిపోవు పెద్దకు గడలుకొనఁగ
నున్న కృష్ణుఁ జూచి యువిదలుఁ బతులును
నతిభయంబు నొంది రాత్మలందు. 259

క. నందుండును గోపవృద్ధులు
డెందంబుల భయరసంబు దెప్పరమై యుం
దంద కనుంగవ నశ్రులు
గ్రందుకొనం దొరఁగ దైన్యకలితాననులై. 260

చ. కలఁగుచునున్న వారిఁ గని కంజదళాయతనేత్రుఁ డిట్లనున్
దలఁకఁగ నేల యే సకల దానవవీరులతోడఁ గంసునిన్
బొలియఁగఁ జూచి [120] రాజసుఖభోగము లందెదఁ జింతదక్కి మీ
రలు పయనంబులై కదలిరండని వారలు దాను రాముఁడున్. 261

సీ. పయనంబులై రంత పరిపక్వదధ్యాజ్య
పాయసాన్నంబులుఁ బానకములు
సురుచిరప్రీతి యశోద య య్యక్రూర
బల కృష్ణ నంద గోపాలకులకు
శిష్టబంధులకును నింపార వడ్డింప
జరయు రుజయు మాన్పఁ జాలునట్టి
మధురసాస్వాదన మహితభోజనముల
నందఱుఁ దృప్తులై యతిశయిల్లి

తే. పొసఁగఁ గర్పూరసహిత తాంబూలములను
గంధ పుష్పాదిపూజల బంధురముగ
నెలమి సుఖియించి య ద్దినమెల్లఁ గృష్ణుఁ
గొలిచియుండిరి పెద్దలు కొసలు నిగుడ. 262

---

120. రాజ్య (తి-హై)

ఉ. అంతఁ బయోజబంధుఁ డపరాచల సానుతటంబు చేర సా
యంతన కృత్యమున్ సలిపి యందఱు మజ్జనభోజనాదులన్
సంతసమంది యొక్క మృదుశయ్యపయిన్ యదువీరుఁ డంత దై
త్యాంతకుఁ డాదిభోగిశయనంబు సమంబగు పువ్వుఁ బాన్పునన్.

వ. సుఖశయనుండై యుండె నక్రూరుండు నిద్రింపనొల్లక యిష్టా
లాపంబులం బ్రొద్దుపుచ్చుచు నరవిందనయను పదారవిందంబు
లల్లనల్లన కరంబుల నొత్తుచు నప్పరమభాగవతుండు తనమనం
బున నిట్లని వితర్కించె. 244

క. ఇది రాజ్యం బిది భోగం
బిది మోక్షముగాదె నాకు నీ రే యిచటన్
త్రిదశులకు లేని మాధవ
పదసంసేవనము గంటి భాగ్యము కతనన్. 265

వ. అని హర్షాశ్రుపులకితశరీరుండై కమలాలయాకరస్పర్శనయోగ్యం
బులగు తత్పదాంబురుహంబులు శిరంబునం గదియం జేర్చుకొని
తన్నెఱుంగక పరిపూర్ణమానసుండై యుండె నంతఁ బ్రభాతం
బగుటయు. 266

క. బృందారకగణ నుతులను
వందిజనస్తుతుల భాగవత గానములన్
సుందరులు పెరువుఁ జిలికెడు
క్రందునఁ గృష్ణుండు మేలుకనియె భవానీ! 267

క. రాముఁడు పైనపు వేడుక
తో మేల్కని యు య్యశోదతో నెఱిఁగించెన్
దామరసాక్షుఁడు శౌరి మ
హాముదమునఁ దాఁ బ్రయాణమై యేతెంచెన్. 268

వ. ఇవ్విధంబునం జనుదెంచి కృతప్రణాములగు రామకృష్ణులం
గౌఁగిలించుకొని జయం బయ్యెడుమని దీవించి వీడ్కొలిపి దుఃఖా
క్రాంతచిత్తయు బాష్పకణకలిత కపోలయుగళయునై యశోద
యక్రూరున కిట్లనియె. 269

ఆ. అన్న ! వీరు నాకుఁ గన్నులుఁ [121] గాళ్లుమ
నేడుగడయుఁ జువ్వె [122] యిపుడు నాదు
పక్కఁ బాయనట్టి [123] పట్టుల నిను నమ్మి
యనుపుచున్న దాన నడలులేక. 270

వ. ఎన్ని విధంబులం గంసువలన నొకకీడు వుట్టకుండునట్లుగా పరసి
కొనువాఁడ వి కుమారులు నీకు నిల్లడయని రామకృష్ణుల నప్ప
గించి మఱియు నతనితో నిట్లనియె. 271

ఆ. [124] బావ ! నన్ను నమ్మి పట్టి నిల్లడవెట్టె
కటికి మనసువాఁడు కంసుఁ డనుచు
వీని నింతదాఁక నా నేర్పుళంగి నా
తనయుకంటెఁ బ్రేమఁ బెనుపఁ బెరిగె. 272

వ. అని పలికి య బ్బలదేవునిం బునరాలింగనంబును మూర్ధాఘ్రాణం
బునుజేసి యెట్టకేలకు వీడుకొలిపిన న య్యక్రూరుండును యశోద
కిట్లనియె. 273

ఆ. ఇంత యడలనేల ? యీ పుత్త్రు లిద్దఱు
కఱఁగి క్రూరుఁడైన కంసుఁ దునిమి
సకల రాజ్యభోగసంపన్ను లయ్యెద
రెల్లి నేటిలోన నిందువదన ! 274

వ. అని యూరడించి కృతప్రణాముండైన యక్రూరు నత్యంత సౌహా
ర్దంబునం జూచి యిట్లనియె. 275

క. మక్కువ వసుదేవునకును
మ్రొక్కితి మని చెప్పు మతని ముద్దియలగు మా
యక్కలకు నెఱిఁగి యిరవుర
నక్కున నిడియెత్తు కొంటి [125] ననియను మనఘా! 276

---

121. గాళ్ళులు (ము) 122. యెపుడు (తి) 123. పట్టిని (ము)
124. పరగ మిమ్ము నమ్మి పట్టి నిక్కడవెట్టి (హై)
125. ననుచను ననఘా (హై)

రామకృష్ణులు అక్రూరునితోడ మధురాపురంబునకుఁ బోవుట :

వ. అని చెప్ప నంపఁబు న య్యశోద వీడ్కొని చని రక్రూరుండు రామ కృష్ణులం దన రథంబెక్కించుకొని రథచోదకుండును దానెయై కదలి నందవ్రజంబు వెలువడియె నప్పుడు నందుండు గోపవృద్ధ సమేతుండయి దధ్యాజ్య ఫలాదులం గొని చనుదెంచె నంత నంద వ్రజసుందరీ జనంబు లందంద సందడించుచు నలుదెసలం జను దెంచి కృష్ణుం గనుంగొని యత్యంత దుఃఖాక్రాంతలై యిట్లనిరి.

చ. అకటకట! కృష్ణ! మమ్ము నిటు లందఱ నిక్కడ నొంటి డించి నీ
వెక్కడ [126] వోయెదో వెనుక నేమును వచ్చెద మింత కాలమున్
దిక్కయి ప్రోచి సౌఖ్యముల తీపులుచూపి మనోజవహ్ని చేఁ
బొక్కఁగఁ ద్రోచి పోవుటిది వోలునె నమ్మినవారిఁ ద్రెక్కొనన్.

క. ఇ వ్విధమున నీ వరుగఁగ
నెవ్వరి కడ నుండువార మిఁక నేఁటికి మే
మెవ్వరమై పొడచూపుదు
మెవ్వరికిని లేని సౌఖ్య మిచ్చితి మాకున్. 279

వ. అని యనేక విధంబుల దీనాలాపంబులు పలుకుచు రథంబున కడ్డంబుగాఁ జనుదెంచినఁ గృష్ణుఁ డయ్యంతులతో నిట్లనియె. 280

ఆ. ఇన్ని మాటలేల యేనాఁ డు దినముల
లోనవత్తు మీకు నేను గలుగ
నడల వలవ [127] దుండుఁ డనిన గోపికలెల్ల
నంతఁ బోక [128] రథము నడ్డగించి. 281

---

126. వోయెదీ (తి-హై)
127. దుడుగు డనిన (హై)
128. తీరి కడ్డగించి (తి-హై)

వ. అనేక ప్రకారంబుల నొడంబఱచుచున్న కృష్ణసంజ్ఞ నక్రూరుండు రథంబు రయంబునం బఱపిన నయ్యరదంబుఁ గూడ నోపక కందర్ప శరపీడితలై వెచ్చనూర్చుచు నెట్టకేలకు మరలి మరలి చూచుచు నక్రూరు నిందించుచు నిజనివాసంబులకుం జనిరంత నయ్యదువీరుఁడు రామకృష్ణసహితుండై మధురాపురమార్గంబునం జని యమునానది నుత్తరించి తత్తటంబున రథంబు డిగ్గి యున్నీట జలావగాహంబు చేసి యప్పుడ ప్పరమభాగవతుఁడు. 282

సీ. ఆచమనము చేసి యఘమర్షణ జపంబు
నాచరించుచుఁ గ్రుంకి యచటఁ జూడఁ
దజ్జలంబులలోన ధవళనీలాంగులఁ
గమల దళాక్షులఁ గ్రమ నీల
పీత వస్త్రుల రమ్యపూత చరిత్రుల
దివ్యభూషణ రత్న దీప్తతనులఁ
గమనీయతరహార కౌస్తుభోరస్కుల
బలరామకృష్ణులఁ జెలఁగి చూచి

తే. ప్రణతుఁడై లేచి వెలిఁజూడ రథముమీఁద
నున్న యిరువురఁ బొడగాంచి యన్ను మోడ్చి
యాత్మనీక్షించుచో మానసాంబుజమున
శేషపర్యంకుఁ గాంచె లక్ష్మీసమేతు. 284

క. వెఱఁగు పడి మేనఁ బులకలు
దుఱఁగలి గొని పొదల నెలుఁగు దొట్రిలఁ జెయ్యుల్
మఱచి యదుసత్తముఁడు కను
దెఱచి హరిం గాంచి వెస నుతింపఁగఁ దొణఁగెన్. 284

సీ. అవ్యక్త యవికార యవ్యయ పరమాత్మ
వసుదేవతనయ శివస్వరూప
సర్వభూతనియంత సర్వేశ సగుణాత్మ
భూత భూతవ్యాప్త భూతనాథ

గుణభర నిర్గుణ గోవింద కేశవ
పద్మనాభ రమేశ ప్రకృతి పురుష
శంఖ చక్రాంకిత శతకోటి రవితేజ
లక్ష్మీకుచోద్భాసి లలితవక్ష

తే. నాగపర్యంకశయన యనాదినిధన
నలినదళనేత్ర సచ్చిదానందరూప
భక్తవత్సల సౌమ్యాంగ పాపరహిత
నీకు మ్రొక్కెద [129]నన్నుఁ గరుణింపు కృష్ణ! 285

వ. అని యివ్విధంబున జపంబుచేసి సుగంధకుసుమంబుల నర్చించి జలంబులు వెడలి చనుదెంచి [130]తేరిపైనున్న రామకృష్ణులం గని భక్తిఁ బ్రణామం బాచరించిన నక్రూరు వదనం బాలోకించి కృష్ణుం డిట్లనియె. 286

ఆ. ఈ జలంబులోన నెవ్వరి నర్చించి
తేమి జపము చేసి తింత తడవు
నాకుఁ జెప్పుమనిన నలినాక్షుఁ గనుఁగొని
యదుకులాఢ్యుఁ డిట్టు లనియెఁ బ్రీతి. 287

తే. ఏమి చెప్పుదు నీశ సర్వేశ కృష్ణ
యేమి యద్భుత మిది నాకు నెఱుఁగరాదు
సర్వగతుఁ డగు నీ మూర్తి జగములెల్ల
నిండియున్నది [131]నీవు లేకొండు లేదు. 288

వ. ఎట్లనినం బృథివ్యప్తేజోవాయు రాకాశంబులును చతుర్విధభూతంబులును యజ్ఞంబులు నోంకార వషట్కారంబులును గార్యకారణంబులును భవన్మహత్వంబు జీమూతంబున నమృతంబున్న యట్లు సర్వంబు నీ శరీరంబునంద యణంగియుండు ధర్మ సంరక్షణ

---

129. కరుణింపు నిగమవినుత (మ-తి-హై)
130. యేటిదరిపైనున్న రామలక్ష్మణులం గనుంగొని (హై)
131. లేనిచో టెందులేదు (తి-హై)

పరుండవై నీవు మత్స్య కూర్మ వరాహాది వైభవంబులం బొంది దైత్యహరణం బొనరింతువని యనేక ప్రకారంబుల వినుతించి సాష్టాంగ దండప్రణామం బాచరించి వారునుం దానును రథం బెక్కి యతిత్వరితంబున. 289

క. మధుసూదన రాముల మృదు
మధురాలాపములఁ దగిలి మనమున హర్షాం
బుధిఁ దేలి యదుకులాధ్యుఁడు
మధురాపురి కేఁగుదెంచె మహిమ దలిర్పన్. 290

ఆ. ఇట్లు వచ్చి వారి నిరువురఁ ద త్పుర
ద్వారమునను నునిచి తానె వేగ
కంసు కడకు నేగి కడువేడ్క వసుదేవ
సుతుల రాక చెప్పె నతులయశుఁడు. 291

వ. చెప్పుటయును గంసుం డతనిం బూజించి రామకృష్ణుల ధనుర్యాగశాలకుఁ గొనిపొమ్మని [132] నియమించె నంత సాయాహ్న సమయంబున. 292

క. వసుదేవ తనయు లిరువురు
మసలక యప్పురము రాజమార్గంబునఁ బెం
పెసఁగఁగఁ [133] జనునప్పుడు వ
స్త్రసమూహము దెచ్చువాని రజకుని నెదురన్. 293

క. పొడగని నవ్వుచుఁ జీరలు
మడుగులు వేవేగఁ దెమ్ము మా కనవుడు వాఁ
డడిచిపడి నోరి కొలఁదులు
కడుకొని పెక్కఱచి కృష్ణుఁ గడవఁగఁ బల్కెన్. 294

వ. ఇట్లు ప్రల్లదంబు లాడిన రజకునిం గనుంగొని కృష్ణుండు. 295

132. నియమించి సంతుష్టాంతరంగుండై యుండెనంత (హై)
133. జనునెడ పతివ, స్త్రసమూహము దెచ్చువాని రజకుని గనియెన్ (ము)

ఆ. పిడుగు వ్రేసినట్లు పిడికిటఁ బొడిచిన
దవనిఁ ద్రెళ్లె రజకుఁ డసువులెడలఁ
జెలఁగి వానిచేతి చీరలు గోపసం
ఘమున కర్థితోడఁ గట్టనిచ్చె. 296

వ. ఇట్లు బలుండును దామును మృదులాంబరంబులు పూని యట మాలాకార గృహంబున [134] కరుగ నతం డెదురువచ్చి సవినయంబుగా వివిధసుగంధకుసుమంబులు సమర్పించి నమస్కరించిన శ్రీకృష్ణుండ పుష్పమాలికునకు నభిమతంబు లొసంగి ప్రసూనంబులు ధరియించి విపణిమార్గంబున నరుగు సమయంబున. 297

ఆ. పొలఁతివీఁపు నీఁచవోయిన చేతులుఁ
గుదియఁబడ్డ మెడయుఁ [135] గుందుకాళ్లు
గుజ్జుపొడవునైన [136] కోమలి యొక్కతె
గంధపాత్ర హస్తఁ గాంచె నెదుర. 298

క. కని శౌరి నవ్వుచును జం
దన మడిగినఁ జూచి గుజ్జుతరుణియు నగుచున్
తనచేతి గంధభాజన
మొనర సమర్పించి మ్రొక్కె నురుతర భక్తిన్. 299

వ. ఇచ్చుటయుం బుచ్చుకొని కృష్ణుండు బలరామ గోపాలసహితుండై యు ద్దివ్యచందనంబు నలందుకొని దాని [137] వికృతాకారంబుపైఁ దన పాదంబులు మోపుటయుం ద చ్చరణ సంస్పర్శంబున న య్యిందుబింబానన యత్యంత సుందరాంగియును సుకుమారియు నునై కృష్ణునకుం బ్రణమిల్లి నిజగృహంబునకుం జనియె నంత న క్కుమారు లతిరమణీయంబగు ధనుర్యాగశాల ప్రవేశించి. 300

---

134. కరుగు సమయంబున (ము)
135. కుంటికాళ్ళు (తి-హై)
136. కుబ్జను నొక్కెడ (తి-హై)
137. వికృతాంగంబుపై తన పాదంబు (హై-తి)

తే. అచట నర్చితమై బొలుపారు భుజగ
భోగ సన్నిభమైన కార్ముకముఁ జూచి
యిందిరేశుఁడు దాని నెక్కిడి యుదగ్ర
రవము చెలఁగఁగ విఱిచెఁ దీవ్రత దలిర్ప. 301

వ. అమ్మహాధ్వని విని కంసుండు భయాక్రాంతచిత్తుండై చాణూరాది
మల్లుల ననేక దైత్యపుంగవులను నిజమంత్రులం బిలిపించి యి
ట్లనియె. 302

మ. బలకృష్ణుల్ కడుఁగ్రొవ్వి దైత్యవరులన్ భంజించి [138] యుత్కృష్టి
చెలఁగ న్వారలఁ బట్టి తెచ్చితిమి మీచేనైన చందంబునన్
బలదర్పంబులు చూపి యెట్టిగతినైనన్ మల్ల యుద్ధంబునన్
బొలియింపుండు మదంబుఁ గొల్పి కరటింబోరింపుఁ డుగ్రాకృతిన్.

ఆ. ఎల్లి రేప వాంఛ్ర నిరువురఁ దునుమాడ
వలయు ననుచుఁ జెప్పి వారినెల్లఁ
బోవఁ బనిచె నంత నా వార్త కృష్ణుండు
విని మనంబులోనఁ గసలుగదుర. 304

వ. సంకర్షణసహితుండై యాగశాలయం దా రాత్రి పుచ్చెనంతఁ
బ్రభాతం బగుటయు. 305

క. మేలుకని రామకృష్ణులు
కాలోచితవిధులు దీర్చి ఘనతరవిజయ
శ్రీ లుల్లసిల్ల బహుగో
పాలురు గొలువంగ నుండి భవ్యస్ఫూర్తిన్. 306

వ. [139] మల్లయుద్ధ సన్నాహంబునం గైసేసి దివ్యగంధ భూషణాం
బరంబులు పూని యాగశాల వెలువడి సింహకిశోర యుగళంబునుం
బోలెఁ గంసునగరి కరుగుదెంచుచుండి రంత నక్కడ. 307

---

138. యుద్వృత్తులై (తి-హై)
139. సకల గోపాలసమేతుండై బాహు మల్లయుద్ధ (హై)

రామకృష్ణులు కువలయాపీడ చాణూర ముష్టికాసురుల సంహరించుట:

సీ. ఉగ్రసేనాత్మజుఁ డొప్పారఁ గైసేసి
విలసిల్లు మణిసౌధతలమునందు
ముష్టిక చాణూర ముఖ్యమల్లుల నెల్ల
రప్పించి యు య్యుద్ధరంగమెల్ల
నతిరమ్యముగఁ దీర్చి యాఖిలరాక్షస
గణము [140] నయ్యెయెడఁ గాపుపెట్టి
పెంపారు కువలయాపీడంబు నా నొప్పి
యష్టమదాపూర్ణమై హిమాద్రి

తే. సదృశమగు దంతి పెద్దమొగసాలనుంచి
తగిన పడవాళ్ల భటులను దండనాయ
కులను రాజులు నలుగడఁ గొలిచియుండఁ
బ్రీతి దళుకొత్త కృష్ణునిఁ బిలువఁ బనిచె. 308

ఉ. అంతట రామకృష్ణులు రయంబునఁ గయ్యపువేడ్క మోములన్
వింతదలిర్ప నొప్పెసఁగుఁ [141] బీరము రూపములైన యట్లు కా
లాంతకులీలఁ గంసుని గృహాంగణమున్ గదియంగవచ్చి ది
గ్దంతియుఁ బోలె నొప్పెడు మదావళముం బొడగాంచి రయ్యెడన్.

వ. [142]ఇట్లు కనుంగొనుచుండ న మ్మావంతుం డంకుశంబు నూది జళి
పించుచుఁ బైపయిం గొలిపిన నతిదారుణంబగు న వ్వారణంబును
మొత్తుపడించి కృష్ణుపయిం గసిమసంగి కవిసిన. 311

చ. తొలఁగక శౌరియుం గజము తొండముఁ గేలమలంచి పట్టినన్
నిలువఁగనీక రోహిణుఁడు నిష్ఠుర తోమరమెత్తి వైచినన్
జలకనఁ దప్పఁ గ్రుంకి మధుసూదనుఁ డాతని కాలువట్టి బె
ట్టిలవడఁ ద్రోచి త్రొక్కి సమయించెఁ జలంబు బలంబు నేర్పడన్.

---

140. నయ్యెడ లెస్స కాపుపెట్టి (హై) 141. వీరము (తి)
142. ఇట్లు పొడగాంచి కనుంగొనుటయు (ము)

వ. అప్పుడు. 312

శా. మావంతుండు ధరిత్రిఁ గూలుటయు న మ్మత్తేభ మత్యుద్ధతిన్
దేవానీకము తల్లడిల్ల హరిపై దీవ్రాకృతిన్ డాసినన్
లావుం జేవయుఁ దోపఁ బుష్కరము గేలంబట్టి వేత్రోవ ను
గ్గై విశ్వంభర వ్రాలె నగ్గజము ఘీంకారంబు ఘోరంబుగన్. 313

వ. ఇవ్విధంబునం గూలిన య క్కరివిషాణంబు పెఱికి యడిచినం [143] గుంభమధ్యంబున రుధిరధార లొలుకం జులుకన [144] బ్రాణంబులు విడిచె నట్లు కువలయాపీడంబుఁ బడనడిచి మహామహీధర పక్షభగ్నం బొనరించిన వజ్రహస్తుండునుం బోలె నొప్పి నంత గజదంతహస్తులై దండధరయుగళంబు చందంబునఁ గంసగృహ ద్వారంబుఁ దఱియం జనుదెంచు రామకృష్ణులం గనుంగొని సకల రాక్షసులును భయభ్రాంతచిత్తులై రాజాంతఃపురంబు బ్రవేశించి పిహితకవాటద్వారులై యుండిరంత. 314

ఆ. అట్టిచూచి కృష్ణుఁ డవలీల దగ్గఱి
తత్కవాటయుగముఁ దాఁచుటయును
భగ్నమై ధరిత్రిఁ బడియెఁ దద్ద్వారంబు
నందుఁజొచ్చి రెలమి నందసుతులు. 315

వ. ఇవ్విధంబునం జనుదెంచిన య క్కుమారవరులం గనుంగొని భయాకులచిత్తుండై కంసుండు చాణూరాది మల్లముఖ్యులం జూచి యిట్లనియె. 316

క. వసుదేవసుతుల నిరువుర
మసలక మీ బలిమి కలిమి మడియింపుఁడు మీ
రసదృశమగు నారాజ్యము
కొసరక మీకిత్తు మల్లకుంజరులారా! 317

వ. అని పలుకు న య్యవసరంబున. 318

143. కుంభమధ్యంబు పగిలి (తి-హై)
144. మావంతుండునుం బ్రాణంబులు విడిచె (ము)

సీ. మలయుఁ జాణూరాది మల్లుల చూడ్కికి
హేమాద్రిసదృశమై యేపు మిగిలి
కంసుని దృష్టికిఁ గాలాగ్నియును బోలెఁ
బడఁతుల కంగజభాతిఁ దనరి
వెస తల్లిదండ్రుల[145] కసలార బాలుఁడై
యదరి గోపకులకు ననుగులంపుఁ
జెలిమికాఁడై తోఁచి యెలమి దేవతలకుఁ
బరమాత్మరూపమై కరము[146] మిగిలి

తే. యాత్మవిదులకు బోధాత్ముఁడై వెలింగి
యుండులకు నన్నిరూపములై చెలంగ
సర్వగతుఁడైన కృష్ణుండు శౌర్యలీల
మల్లయుద్ధంబునకు వచ్చి మలయు నపుడు. 318

వ. వసుదేవాక్రూర నంద గోపాలాది సుహృజ్జనంబులు నంతఃపురాంగ
నలును బ్రాసాదంబుల నివసించి చూచుచుండ నంత దేవకి
కృష్ణుం గనుంగొని హర్షాశ్రు పూరిత నయనయై యుండె దివ్య
విమానారూఢులై దేవగణంబులు కృష్ణుం బ్రశంసించి జయ జయ
శబ్దంబులు చెలంగ జయింపుమని దీవించు చుండ శంఖ భేరీ
ప్రముఖ వాద్యంబులు మొరయ బలరామకృష్ణులు యుద్ధరంగం
బున నిలిచి రప్పుడు. 320

శా. క్షోణీచక్రము గ్రక్కతిల్లఁగ దిశల్ ఘూర్ణిల్ల గట్టించుచున్
జాణూరుం డతి భీషణస్ఫురణతో శార్ఙ్గిన్ వెసం దాఁకి యు
క్షీణంబైన బలంబుచూపఁ గని యా కృష్ణుండు రోషించి గి
ర్వాణశ్రేణి చెలంగఁ దాఁకెఁ గడు దర్పంబార న వ్వీరునిన్. 321

క. అప్పుడు ముష్టికుఁ డెంతయుఁ
జప్పుడుగా నార్చి మల్లచటుచుఁ బైపై
సుప్పరము దాఁటి కెలయుచుఁ
జెప్పం జిట్టలుగఁ దాఁకె సీరాయుధునిన్ 322

145. కెనలార (తి-పై) 146. మెఱసి (తి-పై)

వ. ఇవ్విధంబునం దలపడి కలయం బెరయు నప్పుడు నీలశ్వేతపర్వతంబులుం బోలెఁ గృష్ణబలభద్రులు మల్లయుద్ధ కౌశలంబు చూపు నెడఁ గృష్ణుతోడఁ జాణూరుం డత్యంత బలపరాక్రమంబునం బెనంగ నొండొరులం బట్టుచు విడుచుచు దాఁకుచుఁ ద్రోచుచు నద ల్చుచు ముష్టిఘాత పదతాడనంబుల నొప్పించుచుం బెక్కు విన్నా ణంబుల మెఱయుచు సింహశార్దూల కిశోరంబుల భంగిం జూచుచు నేచరులకు వెక్కసంబుగాఁ బెద్దసేపు క్రీడించి రప్పుడు జనార్ద నుండు. 323

శా. లీలంగాలును గేలు నంటసిల బల్మింబట్టి పీడించి [147] ముం గాలంగ్రుమ్ముచు [148] గాఢముష్టిఁ బొడువం గంపించి రక్తంబుతో లాలల్ గ్రమ్మఁగఁ దూలనెత్తి కడునుల్లాసంబుతోఁ ద్రిప్పి తా నేలం గూలఁగ వైచెఁ బ్రాణములు వానింబాసి వే వెల్వడన్. 324

వ. అప్పుడు. 325

ఉ. కంసుఁడు చూచి బెగ్గిల నకంపిత విక్రముడై ప్రలంబ వి ధ్వంసక ముష్టికు ల్దొడరి దర్పమెలర్పఁగఁ బోర వాని తుం గాంసము వట్టిచీఱి సముదగ్రగత వక్షము ముష్టిఁ గ్రుమ్ముడున్ మాంసము నెమ్ములున్ జదిసి మల్లవరుం డొఱగెన్ ధరిత్రిపై 326

బలకృష్ణులు కంస సునాభుల వధియించుట:

వ. ఇవ్విధంబునఁ జాణూర ముష్టికులు గతప్రాణు లగుట గనుంగొని కంసుండు తీవ్రవేదనాపీడితుండై చరించుచున్న యవసరంబున రామకృష్ణులు రోషావేశమానసులై య మ్మహాసౌధ శిఖరంబు నకుం జని యనేక దనుజపరివృతుండును సకలబంధుసమేతుండు నై యున్న యతనిం గనుంగొని వాసుదేవుండు. 327

---

147. మోకాలం (హై)

148. వజ్రముష్టి (,,)

ఉ. ముందలఁగేలఁ బట్టి ధర మోవఁగ వంచి మహో గ్రముష్టి నం
దంద రయంబునం బొడువ నాతఁడు నెత్తురు వాతఁ గ్రమ్మగాఁ
గ్రిందికి జాతి ధాత్రిఁ దళ్కిందుగఁ గూలి జవంబు దూలి మి
న్నందఁగ సోలుచు న్గెడసె నాకనివాసులు పిచ్చలింపఁగన్. 328

వ. ఇట్లు కృష్ణుచేతఁ గంసుఁడు నిహతుం డగుట గనుంగొని బల
భద్రుండు. 329

ఆ. కంసు తమ్ముఁడైన ఘను సునాభుని దృఢ
[149] ముష్టిఁ బొడువ వాఁడు ముడిఁగి కాళ్లు
దన్నుకొనుచు [150] బిట్టు ధరఁ ద్రెళ్లి ప్రాణంబు
విడిచె నమరు లెల్ల వెఱఁగు పడఁగ. 330

వ. ఇత్తెఱంగున సకలలోక కంటకులైన కంససునాభుల వధియించి
కృష్ణ బలరాము లంతఃపురంబునకుం జని వసుదేవ దేవకీ రోహిణు
లకుఁ బునఃపునః ప్రణామంబు లాచరించిన వారలును బుత్త్రులం
గౌఁగిలించుకొని రంత. 331

ఆ. దేవదేవుఁ [151] గృష్ణదేవు దేవకి చూచి
యెత్తు [152] కొనియుఁ గౌఁగిలించు [153] కొనియు
సమ్మదాశ్రు జలముఁ జన్నుల పాలును
గురిసెనపుడు ప్రేమకొనలు నిగుడ. 332

వ. కృష్ణుఁడును దల్లిదండ్రుల నూరార్చి బలరామాక్రూర వాసుదేవ
నందగోపాలాదులతోఁ దద్గృహంబు వెలువడు నప్పుడు పుష్పవర్షం
బులు గురియుచు దేవదుందుభులు మొరయించుచు ననేక ప్రకా

---

149. ముష్టిచేత బొడుప ముడిగి కాళ్ళ (హై)
150. నతడు (,,)
151. కృష్ణ దేవకి తా జూచి (,,)
152. కొనుచు (,,)
153. కొనుచు (హై), కొనుడు (తి)

రంబుల సంస్తుతించుచుఁ గృష్ణు వీడ్కొని యింద్రాది దేవత
లత్యంత సమ్మదంబున నిజనివాసంబులకుఁ జని రప్పుడు. ౩౩౩

క. నందాదులైన గోపకు
లందఱు[154] వికసించు మానసాంబుజములతో
నందంద మోదలు పరమా
నందంబునఁ దేలి కృష్ణునకు మ్రొక్కుటయున్. ౩౩౪

వ. అమ్మహాత్ముండు వారల కనేక మణిమయభూషణ దివ్యాంబరాను
లేపనంబులను దాసదాసీజనంబులను ననేక ధనరాసులను నొసంగి
నందునికిఁ బ్రణమిల్లి కౌఁగిలించుకొని వీడ్కొలుపుటయును
వారలు శోకసంతప్తచిత్తులై యెట్టకేలకు గోవ్రజంబునకుం జని
రంత ననేక విప్రజనంబులం బనిచి కంసాదుల కగ్నిసంస్కారం
బులు చేయించి మాతామహుండగు నుగ్రసేనుం గనుంగొని బల
దేవాచ్యుతులు నమస్కరించి. ౩౩౫

ఆ. అతని వెలుపుమాన్పి యందంద కౌఁగిటఁ
జేర్చి మనసు దుఃఖమార్చి యపుడు
యఖిలరాజ్యమునకు నభిషిక్తుఁ జేయించి
రమ్మహానుభావు లాదరమున. ౩౩౬

వ. ఇ వ్విధంబున నుగ్రసేను రాజుం గావించి యక్రూరాది యాదవ
ముఖ్యులతో మధురారాజ్యంబు ధర్మక్రమంబున బాలించుచుండి
రని రామకృష్ణుల బాల్యచరితంబులు చెప్పి శంభుం డంబిక కిట్ల
నియె. 338

సీ. అయ్యెడ వసుదేవుఁ డాత్మజులగు బల
రామకృష్ణుల కతిప్రేమతోడ
వేదోక్తి నుపనయనాది కృత్యంబులు
సలిపిన వార లాచార్యునొద్ద

154. చనుదెంచి (తి-హై)

నఖిల వేదంబులు నఖిల శాస్త్రంబులు
నఖిలాగమంబులు నభ్యసించి
సంస్కారులై పేర్చి సాందీపునకుఁ బ్రీతి
యలరించి మృతుఁడైన యతని తనయుఁ

తే. దెచ్చి గురుపూజ గావించి దివ్యలీలఁ
జెలఁగి వర్తింపఁ గృష్ణునిచేతఁ గంసుఁ
డీల్గు టేర్పడ విని దుఃఖ మినుమడింప
నతని భార్యలు తన కూఁతు లగుటఁ జేసి. 338

వ. కోపోద్దీపితమానసుండై మగధపతియగు జరాసంధుం డనేకాక్షౌహిణీ బలసమేతుండై వచ్చి మధురపై విడిసిన. 339

క. ఆ సమయంబునఁ గృష్ణుం
డా సైన్యము పెంపుఁ జూచి హర్షించుచుఁ బ
ద్మాసనసుత పదయుగళు ద
యాసక్తమనస్కు శ్రీశు నవ్యయుఁ దలఁచెన్. 340

వ. ఇవ్విధంబునం దలఁచుటయు నా క్షణంబ యప్పరమేశ్వరుండు దివ్యహయంబులం బూన్చిన సుగ్రీవ నామకంబు గరుడపతాకాభిరామంబును శంఖ చక్ర శార్ఙ్గ గదాద్యనేకాయుధ సమన్వితంబును దేవదుర్జయంబును సుమనోరథంబునునగు తన రథంబు దారుకుచేతం బుత్తెంచుటయుం గనుంగొని యద్దివ్యస్యందనంబున[155] కభివందనంబు లాచరించి గోవిందుం డమందానందంబున నగ్రజసహితుండై తద్రథారోహణంబు సేయునప్పుడు. 341

తే. మకరకుండల కేయూర మకుటరుచులఁ
బొలుపు మిగులంగఁ దన చతుర్భుజములందు
ఘనగదా శంఖ చక్ర శార్ఙ్గములు పూని
[156] కదనసన్నాహలీలతోఁ గదలె శౌరి. 342

---

155. ప్రదక్షిణం బాచరించి (హై)
156. కదలె సన్నాహలీలతోఁ గదలె శౌరి (ము)

క. బలుఁడును దివ్యములగు తన
హలముసలంబులు ధరించి [157] యరిభీషణుఁడై
బొలుపారి చదల దేవత
లెలమి నుతింపంగ [158] బిర మేడ్తెఱ మిగులన్. 343

జరాసంధుండు రామకృష్ణులతో యుద్ధంబు చేయుట :

వ. ఇవ్విధంబున రణసన్నాహంబులతోఁ బురంబు నిర్గమించిన యనర్గళంబగు మగధసైన్యంబునుం గడంగి తన రథంబు చుట్టుముట్టి తోమర పరిఘ శూల ముద్గర భిండివాలశూల భల్ల ప్రముఖంబులగు ననేకాస్త్రశస్త్రంబులు పైపయిం బ్రయోగించిన నించుకయును [159] నులికిపడక దారుకప్రేరితంబగు తన రథంబు తూర్ణంబుగాఁ బఱచునప్పుడు నీరసతృణకాండంబులపై విహరించు దావపావకుండునుం బోలెఁ దత్సైన్యమధ్యంబున విహరించు నమ్మహావీరుండు ఘోరాకారుండై శార్ఙ్గనిర్ముక్త శరశతసహస్రంబులఁ దదస్త్రంబులు నీఱు గావించి కసిమసంగి యబ్బలంబుల నణంగించిన. 344

సీ. పటు శార్ఙ్గనిర్ముక్త బాణలూనంబులై
యవనిపై [160] నొఱఁగెడు యరదములును
గౌమోదకీహతి ఘనకుంభములు వ్రస్సి
కూలి [161] ట్రోలెడు మహాకుంజరములు

157. యతి (హై)
158. వెడలె నిల పిక్కటిలన్ (,,)
159. సుడివడక (,,)
160. నొరగిన (ము)
161. రోజెడు (హై), డుల్లెడు (తి)

దారుణ కౌక్షేయ దారితాంగకములై
162 గాడుగులతోఁ బడు ఘోటకములు
దర్పితచక్ర నిర్దళితశరీరులై
ధారుణి వ్రాలెడి వీరభటులు

తే. నదరి ప్రేవులబ్రోవులు నస్థిచయము
పొడియు మాంసంబు రొంపియు మడుఁగులైన
రక్తములు గల్గి చూడ రౌద్రము 163 వహించె
మగధసేనలు గృష్ణుచే మడియునపుడు. 345

ఆ. కడఁగి హలముఖమునఁ గంఠంబు దగిలించి
తిగిచి ముసలమెత్తి నిగిడి వ్రేయఁ
దలలు వగిలి కూలు దంతి ఘోటక భట
చయముచేత సీరి సమర మొప్పె. 346

వ. ఇవ్విధంబున రామకృష్ణు లఖిలబలంబులం బరిమార్చుచు బొంగి కృష్ణుండు పాంచజన్యంబు పూరించిన. 347

ఉ. ఆ నినదంబు నిర్జరభయంకరమై అయమేఘగర్జిత
ధ్వానముభంగిఁ గర్ణములు వ్రయ్య గజాశ్వభటాళి ధారుణిం
బీనుఁగుపెంటలై తొరఁగఁ జేర్చిన మాగధసేన నుగ్రుఁడై
యా నలినాక్షుఁ డొక్క ప్రహరార్ధములోనన కూల్చె నయ్యెడన్.

వ. ఇవ్విధంబున సహస్రాక్షౌహిణీబలంబు శార్ఙ్గిచేత నిరవశేషం బగుట గనుంగొని నిలింపులు సొంపిరివోయి యమ్మహావీరుఁ బ్రశంసించుచు బుష్పవర్షంబులు గురిసి రిట్లు మడిసిన బలంబులం గనుంగొని జరాసంధుండు కోపోద్దీపితమానసుండై బలదేవు నెదుర్కొని.

చ. కడఁగి గుణధ్వనిం దిశలు గ్రక్కదలంగ మహోగ్రవృత్తితోఁ
బిడుగులువోని బాణములఁ బెల్లుగ నంబరమెల్లఁ గప్పుచున్
వడి నరదంబుఁ ద్రోలి రణవాంఛ మొగంబున నుల్లసిల్ల బ
ల్విడి బలదేవు దాఁకెఁ గొఱవిం గుటిమై వెసఁదాఁకు కైవడిన్. 350

162. గురుతులు గొనియున్న (తి-హై) 163. వహించి (ము)

క. జాఁకి శరవృష్టిఁ బొదువుడు
వీఁకన్ బలుఁ డదరి రథము వే దిగి హలమున్
రోఁకలియుఁ బుచ్చుకొని వెస
నాఁక గొనక కవిసె మగధనాయకు మీఁదన్. 351

ఆ. [164] ఇట్లు దాఁకి రౌద్ర మేపార ముసలంబు
ద్రిప్పివైచుటయును [165] దీవ్రమైన
పిడుగుభంగి మ్రోసి పడుటయు సూతుండు
మడిసెఁ దేరువిఱిగె మ్రుగ్గెహరులు. 352

వ. ఇట్లు విరథుండై జరాసంధుండు రథంబు డిగ్గి గదాహస్తుండై సీరిపైఁ గవిసిన. 353

మ. అలుకం జేర్చి ప్రలంబమర్దనుఁడు దా నవ్వీరు కంఠంబునన్
హల మత్యుగ్రతతోఁ దగిల్చి ముసలం బంకించి యుందంద నొ
క్కలుఁడై వ్రేయఁగ నంగముల్వదలి [166] రక్తంబుచ్చి మూర్ఛిల్లె [167] బె
ట్టిలపైఁ జచ్చినయట్లు వ్రాలె [168] మగధుం డింపేది యజ్ఞాననా! 354

వ. ఇ వ్విధంబున వ్రాలి యత్యుగ్ర కంఠీరవంబున కగ్గంబగు భద్ర దంతావళంబునుం బోలె బలదేవ కరగృహీతుండగు జరాసంధుం గని జనార్దనుండు కరుణాసమేతుండై యతని విడిపించి యగ్రజ సమేతుండై రథంబెక్కి మరలి మధురాపురంబునకుం జనియె నట జరాసంధుండును రాముచేతం బరాజయంబు నొంది సిగ్గువడి దీన వదనుండై నిజపురంబునకుం జని యచ్చట నిలువనేరక మహాబల సమేతుండగు కాలయవనుం డను రాజుకడ కరిగి దుఃఖితుండై యతనితోడ. 355

---

164. అట్లు దాకి రౌద్రమగు ఘోరముసలంబు (హై)
165. దివ్యమైన (ము)
166. రక్తంబుచ్చి (హై)
167. చెట్టిలపై వేర్చిన యట్లు గూలె (హై)
168. మగధుం డా వేళ నజ్ఞాననా (ము-యతిభంగము)

కాలయవనుండు మధురపై దండెత్తి వడియుట :

చ. హరి వసుదేవునింటఁ బ్రియమార జనించుట రాక్షసావళిన్
దరమిడి ద్రుంచివైచుట యుదగ్రతఁ గంసుని రూపుమాపి త
ద్ధరణియు రాజ్యమున్ గొనుట దర్పమునం దనునొంచి సేనలన్
బొరిగొనుటెల్లఁ జెప్ప విని భూపవరుం డతిరోషమూర్తియై. 356

క. సకల ధరాధీశ్వరులన్
బ్రకటంబుగఁ గూర్చి మ్లేచ్ఛబలములు దనుఁ బా
యక కొలువ నతఁడు సమరో
త్సుకుఁడై హరిమీఁదవచ్చె తుహినాద్రిసుతా! 357

వ. ఇట్లనంత బలసమేతుండై కాలయవనుండు తనమీఁద వచ్చుట
విని గోవిందుండు వసుదేవోగ్ర సేనాక్రూరాదులతో విచారించి
తదనుమతంబున. 358

క. మనకింక మధురలోపల
నునికి ప్రమాదంబ యనుచు నూహించి సము
ద్రునిఁ గొంతభూమి వేఁడుడు
ననువమముగ నబ్ధి రైవతాచలముకడన్. 359

వ. ముప్పది యోజనంబులు విడిచి పురంబునకెడ యిచ్చుటయుఁ ద
న్మధ్యంబునఁ గృష్ణుం డా క్షణంబ. 360

సీ. బహురత్న గోపుర ప్రాసాదతతులును
వణలు జాంబూనదవప్రములును
మరకత హరినీల మణితోరణంబులు
కొమరారు శశికాంత కుడ్యములును
వివిధవజ్రస్తంభ భవనవాటికలును
విమలముక్తా మణివేదికలును
గమనీయ చిత్రిత గరుడకేతనములు
నతులిత సుందరోద్యానములును

తే. ప్రాకటంబైన విపుల [169] తటాకములును
గలిగి దివిజేంద్రు పురికంటెఁ జెలువు మిగుల
ద్వారవతినాఁగ నొప్పారు పేరిటోడ
మెఱయు పట్టణ మెలమి నిర్మించె శౌరి. 361

వ. ఇట్లు నిర్మించి. 362

ఆ. మథురలోన [170] నాదమఱచి నిద్రించిన
నరులనెల్ల నొక్కనాఁటి రాత్రి
ద్వారవతికిఁ దెచ్చి వారికి వారికి
నిరవులైన యట్టి యిండ్ల నిలిపె. 363

వ. ఇ వ్విధంబున నిలిపిన. 364

చ. తెలతెలవేగ సందఱును దిగ్గన మేల్కని వచ్చి చూచుచో
వెలయు పసిండిమేడలు నవీనగృహంబులు వస్త్రభూషణా
వలులును సర్వసంపదలు వారి కవారిగఁ జాలునట్లు పెం
పలరఁగఁ జూచి చోద్యపడి యచ్యుతుఁ గీర్తనచేసి రయ్యెడన్.

వ. ఇ వ్విధంబున సకలజనంబులు నత్యంత సమ్మదంబునం బొంది ద్వారవతీపురంబున వసించియుండి రయ్యవసరంబునఁ గాలయవనుం డనంత బలసమేతుండై చనుదెంచి మథురపై విడిసె నంత. 366

క. బలదేవుండును గృష్ణుఁడు
బొలుపుగ దివ్యాయుధములు పూని సముద్య
ద్బలులై మ్లేచ్ఛబలంబులఁ
బొలియించుచుఁ [171] బోరి రపుడు భూధరుఁ డెలమిన్. 367

---

169. తటాకవములును (తి—మ)
170. నిండ్ల (హై)
171. బోరి బోరి (ము)

తే. ఘనగదాదండహస్తుఁడై కాలయవనుఁ
డడరఁ జనుదేర వాఁడును గమలనాభుఁ
గని ముదంబును సంభ్రమంబును బెనంగఁ
బటుగదాహస్తుఁడై వచ్చె బవరమునకు. 368

క. వానిం గనుఁగొని కృష్ణుఁడు
దా నోడినభంగి నచటు దరలి పఱచుడున్
వే నిగిడి వాఁడు వెనుకొని
తా నేగుచు నుల్లసనములు దనుకఁగఁ బలికెన్. 369

చ. నిలునిలు కృష్ణ! [172] నే నెగువ నీ వెటు వోయెదు పోకుపోకు నీ
యలవుఁ బలంబుఁ [173] జూపుము భయంపడి పోవుట బంటుపంతమే?
యిలఁగల రాక్షసాధముల నేర్చి వధించిన యట్లుగాదు నా
బలుగద కగ్గమై తెచట నాలిన నేఁడెటు పోవు తప్పునే! 370

వ. అని యనేకప్రకారంబులం బలుకుచు వెనుదగుల నమ్మహాత్ముం డతిత్వరితంబుగం బఱచి యొక్క గిరిగహ్వరంబు సొచ్చి యచట నట మున్న సుఖసుప్తుండై యున్న ముచికుందుం డను మహామునిం గని కృష్ణుం డదృశ్యుండై యుండె నంతఁ గాలయవనుండు గదాహస్తుండై తోన చని నలుదిక్కులుం బరికించి యచ్చట నిద్రించుచున్న ముచికుందుం గనుంగొని కృష్ణుండకాఁ దలంచి యతని నుద్దేశించి. 371

ఆ. పాఱిపోయి వచ్చి [174] బడిసొచ్చి యీ పెద్ద
నిద్రబోవఁ గృష్ణ! నీకుఁ దగునె?
నిన్ను నిపుడ దీర్ఘనిద్ర పుచ్చెద నంచుఁ
బెలుచ నురము [175] దన్నఁ దెలిసి యతఁడు. 372

---

172. నే గలుగ (హై), నే నెదుర (తి)
173. జూపక (తి-హై)
174. వడి గుహసొచ్చి యీ (హై)
175. వ్రేయు (ము)

శ్రీకృష్ణుండు ముచికుందునికి మోక్షం బొసంగుట:

ఆ. అదరి మేలుకాంచి యతిహుంకృతిధ్వని
నిగుడఁ గన్నుఁగొనల నప్పు లురలఁ
గాలయవను దిక్కుఁ గలుషించి చూచుడు
నతఁడు భస్మమయ్యె నా క్షణంబ. 373

వ. ఇట్లు కాలయవనుం గాలగోచరుం జేసి ముచికుందుండు. 374

ఆ. కనియె నెదుర వికచ కమలాయతేక్షణు
శంఖచక్రహస్తు సౌమ్యవదను
నిందిరా సమేతు నిందీవరశ్యాముఁ
గోమలాంగు లోకగురునిఁ గృష్ణు. 375

క. కని నాభాగ్యము భాగ్యం
బని పల్కుచు లేచివచ్చి హర్షాశ్రులు గ
న్గొనలన్ దొరఁగఁగ ధారుణి
దనువంతయు మోపి మ్రొక్కి తాత్పర్యమునన్. 376

తరల. అనఘ! ధన్యుఁడనైతిఁ బుణ్యుఁడనైతి[176]నెందు మదీయ జీ
వనము పావనమయ్యె నాదు[177] తపంబు నేఁడు ఫలించె[178] నేఁ
దనరఁ గాంచితిఁ గృష్ణ మాధవ దానవాంతక కంసభం
జన సనాతన నీకు మ్రొక్కెద సర్వలోక నియామకా. 377

వ. దేవా వాసుదేవ దామోదర సంకర్షణ రామప్రద్యుమ్నా నిరుద్ధా ధోక్షజ నృసింహ రాఘవాచ్యుతానంత గోవింద విష్ణు జిష్ణు నారాయణ పరమాత్మ ముకుందాది నామంబుల విహరించు నీకుం బరమ భక్తి నమస్కరించెద నన్నుం గృత కృత్యుం గావించి రక్షింపుమని యనేక ప్రకారంబుల సంస్తుతించు ముచికుందుం గనుంగొని ప్రహృష్ట హృదయుండై యప్పరమకల్యాణుం డిట్లనియె. 378

---

176. నేడు (తి-హై)
177. భవంబు (తి-హై)
178. పద్మనిభలోచన (తి-హై)

క. [179] హితవచన నీకు దక్కితి
నతిశయమగు వరము లిత్తు నడుగు మనుడుఁ ద
త్పతి యను నో పరమేశ్వర
యతులిత మగు నీదులోక మానతి యీవే. 379

వ. అనవుడు నట్ల కాకనుడు న ప్పురుషోత్తముఁ జూచి మ్రొక్కి య
య్యనఘుఁడు శంఖ చక్రయుత హ స్తచతుష్కము పుండరీక లో
చనములు నీలవారి ధరసన్నిభ కాయముఁ దాల్చి తార్క్ష్య వా
హనుదయ నవ్యయంబయిన యచ్యుత లోకము కేగెఁ జెచ్చెరన్.

వ. అని యిట్లు ముచికుందు మోక్షకథనం బద్రిజ కెఱింగించుట విని
దిలీపుండు కృష్ణ మాహాత్మ్యంబున కచ్చెరు వంది య ప్పరమాత్ముం
డట మీఁద నెట్లు విహరించె నానతిమ్మని యడుగుటయును. 381

తరల. ద్రవిళ కేరళ చోళ గౌళ విదర్భ కోంకణ సింధు మా
ళవ యుగంధర పాండ్య కుంతల లాట భోట మరాట భూ
ధవ సభాంతర వర్తి కీర్తి [180] విధాన వైరి విదారణా
కవిజనాశ్రయ రాజనీతియుగంధరా! గుణబంధురా! 382

క. [181] సారాసార వివేక వి
శారద నృపనీతి చతుర సంశోధన వి
స్తార యశోధన ముప్పడి
భూరమణ విశేష రాజ్యభూషణ కృత్యా! 383

మాలిని. అమలిన ఘనకీర్తీ హారిధర్మానువర్తీ
ప్రమద కలితచిత్తా ప్రస్ఫురద్దానవిత్తా
శమిత విబుధ దైన్యా సంభృతారాతి సైన్యా
[182] క్రమవివరణమంద్రా కందనామాత్య చంద్రా! 384

---

179. కుతలేశ నిన్ను మెచ్చితి(హై), హితవచన నిన్ను మెచ్చితి (తి)
180. విలాస (ము-యతిభంగము)
181. సారసపారవివేకా (ము)
182. క్రమవితరణధుర్యా కందనామాత్యవర్యా (తి-హై)

గద్య. ఇది శ్రీ నృసింహ వరప్రసాద లబ్ధ కవితావిలాస భారద్వాజ గోత్ర పవిత్రాయ్యలామాత్య పుత్ర సరసగుణధుర్య సింగనార్య ప్రణీతంబైన పద్మపురాణోత్తర ఖండంబునందు[183] శ్రీ రామాయణోత్తర కథనంబును, భూభార హరణార్థంబు దేవకీ వసుదేవుల కుదయించుటయును, వసుదేవుం డక్కుమారుని నంద వ్రజంబునం బెట్టి యశోద కుదయించిన యోగమాయం దెచ్చుటయును, బలకృష్ణులు నందవ్రజంబునం బెరుగుటయును, కృష్ణుండు పూతనను వధియించుటయును, శకట హరణంబును, తృణావర్తాసురవధయును, యమళార్జున[184] భంజనంబును బకాసురమర్దనంబును, వస్త్రాపహరణంబును, కాళియమర్దనంబును, అఘాసుర విదారణంబును, [185] ధేనుకాసుర వధయును, ప్రలంబ భంజనంబును, అరిష్ట నిర్దళనంబును, కేశిమరణంబును, బృందావనక్రీడయును, గోవర్ధనోద్ధరణంబును, బలరామకృష్ణుల నక్రూరుండు మధురాపురంబునకుం గొనివచ్చుటయును, కువలయాపీడ చాణూర ముష్టికాదులతోడం గంసుం బొలియించుటయును, వసుదేవ దేవకీ బంధమోక్షణంబును, ఉగ్రసేన రాజ్యస్థాపనంబును, రామకృష్ణులు సాందీపునివలన విద్యలభ్యసించుటయును, గురుపుత్రదానంబును, జరాసంధ యుద్ధంబును, ద్వారకా నిర్మాణంబును, గాలయవనుం గాలగోచరుం జేయుటయును, ముచికుంద మోక్షణంబును నన్నది నవమాశ్వాసము.

---

183. శ్రీరామజానకీ విభవంబును, సీతాగర్భోత్పత్తియు, జానకీ పరిత్యాగంబును, కుశలవోత్పత్తియు, లవణాసుర వధయును, శ్రీరామాశ్వమేధంబును, బ్రహ్మోపదిష్టమార్గంబున యముండు చనుదెంచుటయు, లక్ష్మణ నిర్యాణంబును, శ్రీరామ నిర్యాణంబును, కృష్ణావతార సూచనంబును, భూభార . . ... (హై)

184. మోక్షణంబును (ము)

185. ధేనుక హరణంబును (ము)

ప ద్మ పు రా ణ ము

ఉత్తరఖండము_దశమాశ్వాసము

క. శ్రీ గౌరమాంబ నందన
సాగరగంభీర శిష్టసన్నుత భూరి
త్యాగయశఃపూరిత ది
గ్భాగ దినేశప్రతాప కందచమూపా ! 1

వ. పరమయోగ విద్యాగరిష్ఠుండగు వసిష్ఠుండు దిలీపున కిట్లనియె
నట్లు కృష్ణుండు కాలయవను న్వధియించుట గిరిజ కెఱింగించి
శంకరుండు మఱియు నిట్లనియె. 2

క. వనరుహనయనుం డవ్విధ
మున యవనేశ్వరునిఁ దునిమి ముచికుందునకున్
దన లోకమిచ్చి వచ్చుట
విని మగధేశ్వరుఁడు రోషవివశాత్మకుఁడై. 3

జరాసంధుండు రామకృష్ణులతో మరల యుద్ధంబు చేయుట

చ. హరిఁ బొడగాంచి యాజికి రయంబునఁ గోల్తలసేయ నుగ్రత
న్గరి రథ వాజి సద్భటనికాయము చుట్టుముట్టి పేర్చి ని
ష్ఠురశరవృష్టిపైఁ గురియుడుం బలకృష్ణులు రోషలీల మా
సరముగఁ దాఁకి యొక్కనిమిషంబున సేనల రూపుమాపుడున్. 4

మ. కని వేగంబున మాగధాధిపుఁ డహంకారంబుతోఁ బేర్చి రా
మునిపైఁ దీవ్రతఁ దేరు దోలి [1] కులిశంబు ల్పోని బాణంబులన్
జెనకం [2] బెంపుఁ జలంబుఁ బూన్చుకొని యా సీరాయుధుం డేగి య
జ్జననాథాగ్రణి తేరిమీఁది కుఱికెన్ సంరంభ [3] తీవ్రాంగుఁడై. 5

---

1. కులిశంబునోప్పలు (ము)
2. బెన్నుసలంబు బుచ్చుకొని యా సీరాయుధుం (తి-హై)
3. దీప్తాంగుడై (తి-హై)

వ. ఇవ్విధంబున లంఘించి సూతుం గిటణించి రథ్యంబుల నవనిం గూల్చి యతని యురం బుపలక్షించి యందంద మోఁదుటయు నతండు మూర్ఛిల్లి ధరం బడియె. అమ్మృగధపతి మడిసెన కాఁ దలంచి బలదేవుండు మరల శౌరిరథం బెక్కె. నంత జరాసంధుం డును గొంతసేపునకు మూర్ఛదెలిసి భగ్నబలుండై హతశేషులతోఁ దన పురంబున కరిగె రామకృష్ణులు లబ్ధజయులై మధురాపురంబు నకుం జని యచట నుండనొల్లక సపరివారులై ద్వారకాపురంబు నకుం జని సుఖంబుండి రంత నొక్కనాఁడు. 6

చ. అతులిత దివ్యరత్నకనకాంచితమై మును విశ్వకర్మ ని
ర్మితమయి దివ్యమై పొలుపుమీఱవ తత్సభ నింద్రుఁ డంపునన్
జతురత వాయుదేవుఁడు ప్రసన్నమతిం గొనివచ్చి దేవకీ
సుతునకు నిచ్చె నందఱును జూచి మనంబున సంతసిల్లఁగన్. 7

వ. ఇవ్విధంబున సురేంద్రుండు తనకుఁ బుత్తెంచిన సభ గనుంగొని కృష్ణుం డుగ్రసేనాది రాజవృద్ధామాత్య పురోహితసమేతుండై శుభముహూర్తంబునం దత్సభాప్రవేశంబు చేసి [4] తదీయ సింహా సనంబున దివిజగణసమేతుండగు పురందరుండునుంబోలెఁ బొలు పొందె నంత. 8

రామకృష్ణుల వివాహాది వృత్తాంతము :

క. ఘనుఁ డిక్ష్వాకు కులాధిపుఁ
డనఘుఁడు రైవతుఁడు దెచ్చి యాత్మతనూజన్
వినుత గుణాంచిత రేవతి
యను కన్యకనిచ్చె బలున కర్మిలి వెలయన్. 9

క. ఇచ్చుటయును ఘనవిభవం
బచ్చుపడం బెండ్లి సేయ నవ్వేలఁదుకతో
మచ్చికలఁ జెలఁగె రాముం
డిచ్చల శచిఁగూడి వెలుఁగు నింద్రుని భంగిన్. 10

4. య ద్దివ్యసింహా .... (తి-హై)

తరువోజ.
అవని విదర్భపురాధ్యక్షుఁడు భీష్మ
    కుఁడను రాజన్యుఁ డింపదరంగఁ గనియెఁ
గవల వారలలోన ఘనురుక్మి సుతునిఁ
    గనియెను రుక్మిణిఁ గమలాంశజాత
నవిరళంబుగ జనకాత్మజ సీత
    యా రాజదుహితయై యవతారమొందెఁ
దివిరి రాముఁడు కృష్ణదేవుఁడై దేవి
    దేవకికిని బుట్టఁ దెలియంగ నెఱిఁగి. 11

క. ఇవ్విధమున నా రాజున
కవ్వనజాలయ జనించి యతిగౌరవముల్
నివ్వటిలఁ బెరిగి నిచ్చలు
న వ్విష్ణుఁడు భర్తగాఁగ నాత్మఁ దలంచెన్. 12

చ. కదలని క్రొమ్మెఱుంగు కసిగందని కెందలిరాకు నాఁచుతోఁ
బొదువని తూఁడు బంగరపుఁ బుత్తళిమవ్వపుఁ బువ్వు భర్గుతో
నెదురని కామునమ్ము ఫణి యెంగిలిగాని సుధాంశురేఖ నా
నొదవుచునుండె రుక్మిణి పయోరుహనాభుని భాగ్యరేఖ తాన్. 13

వ. ఇత్తెఱంగున దినదినప్రవర్ధమానయై కృష్ణుండు తనకు వరుండు గావలయునని యనేక వ్రతనియమంబు లాచరించుచుండె నంత నంతకుమున్న హిరణ్యాక్ష హిరణ్యకశిపులను దైత్యులు చేదివంశంబున శిశుపాలదంతవక్త్రులను నామంబులం జనియించి యఖిల సమగ్రులై చరించుచుండి రంత. 14

సీ. ఆ శిశుపాలున [5]కర్మిలి రుక్మిణి
    నడుగఁ బుత్తెంచుడు నమ్మహీశు
నారూఢమతి వివాహమునకుఁ దగు ముహూ
    ర్తము నిశ్చయము చేసి ధరణిలోని

5. కతివేడ్క (హై), కనురక్తి (తి)

రాజలోకమునెల్ల రప్పించి [6] పురమున
అత్యంతకల్యాణ మధికలీలఁ
జేయించె నంతట శిశుపాలుఁడును పెండ్లి
కాయితంబై తన యనుఁగులైన

తే. బంధుజనులును మఱి జరాసంధుతోడి
సకల నృపతులుతోడు రా సమదలీల
బహుళ కరి రథ హయ వీరభటులతోడ
దర్ప మేర్పడవచ్చె విదర్భపురికి. 15

వ. ఆ తెఱంగున వివాహోత్సవంబునకు వచ్చిన రాజలోకంబుగమునం
గాని రుక్మిణి విచారించి చతురమానసుండగు తమ పురోహితు
పుత్త్రుం బిలువంబంచి యేకతంబున. 16

క. తనకుం గృష్ణుని రూపము
మనమునఁ దగులుటయు నతఁడు మగఁడుగ వ్రతముల్
నుముకొని సలుపుటయును జై
ద్యుని రాకయుఁ దెలియ నతనితో నెఱిఁగించెన్. 17

వ. అఱలేక యెఱింగించి మఱియు నిట్లనియె 18

ఆ. నీవు ద్వారవతికి వేవేగ చని కృష్ణుఁ
గాంచి యతనితోడ గౌరవమున
ని వ్విధంబు దెలియ నెఱిఁగించి య వ్విభుఁ
దోడితెమ్ము [7] పొమ్ము దురితరహిత! 18

క. అని పనుప నతఁడు నచటికిఁ
జని బలకేశవులఁ గాంచి సయ్యనఁ దన వ
చ్చిన కార్యమెల్ల మంతన
మున నెఱిఁగించుటయు శౌరి ముదితాత్ముఁడై. 20

6. వేగమ, అత్యంత కల్యాణ మతిశయిల్ల (హై)
7. వేగ దోషరహిత

వ. అవ్విప్రున కర్ఘ్యపూజ లాచరించి యా ప్రొద్దె పైనంబయి సర్వాయుధ సమేతంబును విహంగమనంబునునగు తన దివ్యస్యందనంబు బలదేవ దారక సమేతంబుగా నారోహణంబు చేసి యతిత్వరితంబున విదర్భపురంబునకుం జనుదెంచె నంత నక్కడ. 21

చ. హరి యరుదెంచునప్పుడు ప్రియాంపడి యందఱుఁ జూచుచుండఁగాఁ
బరిణయవేళ రుక్మిణి నపారవిభూషణయుక్తఁ జేసి చె
చ్చెర శిబిరంబులోన నిడిచేరి సఖీశతకంబు గొల్చి రా
పురబహిరంగణంబునకుఁ బొల్పుగ దుర్గకు మ్రొక్కఁ దెచ్చుడున్. 22

చ. కనుఁగొని శౌరి రుక్మిణియెకా మదిఁ బూచి రథంబు డిగ్గి స
య్యన గుడిలోనికిం జని ప్రియంబున దేవి భజించుచున్న య
వ్వనరుహనేత్రఁ బూర్ణశశివక్త్రఁ పయోరుహ [8] కోశసుస్తనిం
[9] గన దురునీలవేణిఁ గలకంఠిఁ గనుంగొనె సంభ్రమంబునన్. 23

వ. కని యందఱు వెఱఁగంది చూచుచుండ నబ్బాలికం గౌఁగిలించి యెత్తుకొని రథంబుపై నిడుకొని కృష్ణుండు బలదేవ దారకసహితుండై వియత్పథంబునకుం జనియె నంత. 24

ఆ. కృష్ణుఁ డివ్విధమునఁ [10] గ్రీడమై రుక్మిణి
నపహరించి వేగ మరుగుటెల్ల
విని విదర్భ మగధ జనపాల శిశుపాలు
రాత్మలందు మిగుల నాగ్రహించి. 25

వ. రథారూఢులై యనేకరథ తురంగ భట సమూహంబులతో పురంబు వెడలి యతిత్వరితంబునఁ గృష్ణురథంబు వెంటనంటం దగులుటయు సీరి శౌరి కిట్లనియె. 26

---

8. కోరకస్తనిన్ (హై)
9. ఘనమ్మృదు ,,
10. గ్రుమ్మరి (పు-యతిభంగము), కీర్తింప (హై), గికుఁ ంచి (తి)

క. ఎదిరిం దమ్ము నెఱుంగక
మదమున మనమీఁద వచ్చు మనుజాధిపులన్
దుది నొందించెద నిలువక
కొదమని యరదంబు డిగ్గి భుజయుగ మదరన్. 27

క. లాంగల ముసలంబులు వీఁ
కం గొని తత్సేనఁ జొచ్చి కడఁగి బలుఁడు తాఁ
జెంగలువ మడువులో మా
తంగము విహరించునట్లు తలఁపించె వెసన్. 28

వ. ఇ వ్విధంబునం గదిసిన య వ్వీరుం గనుంగొని మగధనాథాది భూపాలు రొక్కపెట్టఁ బురికొలుపుటయుఁ జతురంగబలంబులు నర వాయిగొనక యనేకాస్త్రశస్త్రంబులు పైఁగురియ గోవంబురూపంబు దాల్చినభంగిం బొంగి పెనువాన చినుకులకు మొగంబు వంచి చనుదెంచు వృషభంబునుం బోలెఁ గసిమసంగి బలంబులం బొలి యించునప్పుడు లాంగల ప్రహరణంబులం జిదురుపలై చదియం బడిన యరదంబులును ముసలంబునం గొసరుకొనక విసరి యడి చినఁ బిడుగడచిన గైరిక ప్రవాహశైలంబుల గతిం దలలు వగిలి రుధిరధారలతో నొఱలుచు నొఱగు నేనుంగులును నిష్ఠురముష్టితాడ నంబుల మొగంబులు వగిలి తిరుగుడుపడి పుడమింబడి మడియు తురంగంబులును బదతాడనంబుల మెదలమిడుకనేరక కూలియు పదాతిచయంబును గీలాలప్రవాహంబునం దేలి పాఱెడు పీనుంగు లును నెత్తురుమడువులలోని మెదడున మునింగి కదలనేరని చతు రంగబలంబులును ఖండంబులగు తొండంబులును జొత్తుకొన్న నెత్తురులును దునుకలైన పునుకలును ఖూర్ణంబులైన కర్ణంబులును వ్రక్కలైన వ్రక్కలును మురిసిన శస్త్రంబులును విరిసిన జోళ్లును గ్రుమ్మరిల్లిన బొమ్మిడికమ్ములును గుంపులుగొను పడగలును జింపులైన గొడుగులును బతియలైన పలుకలును గుఱుకులుకొనిన ప్రేవులును విఱిగిన చేతులును కొఱగిన కళేబరంబులును వీడిన వెండ్రుకలును నాడెడు నట్టలును గలిగి యప్పుడ పొలికలను

గనుంగొను వారల కక్కజంబై రౌద్రబీభత్సభయానకంబు లుత్పా
దించె నప్పు డబ్బలభద్రు కోల్తలం గని యోహటించి జరాసంధ
శిశుపాలాది మహావీరులు కనుకనిం బఱచి రయ్యవసరంబున. 29

క. బలుని దలకడచి రుక్మియు
నిలునిలు మని కృష్ణుఁ దాఁకి నిష్ఠురబాణం
బులఁ బైపైఁ దొఱఁగించుచు
దలపడుటయుఁ జూచి నవ్వి దైత్యాంతకుఁడున్. 30

చ. అల్లన చాప మందుకొని యాతని సారథిఁ గూల్చి వాజులన్
ద్రుళ్లడఁగించి కేతనము ద్రుంచి రయంబున నొక్కకోలచే
విల్లును నారియుం దునుమ వీరము డింపక యవ్వ డద్ధరా
వల్లభుఁ డుగ్రఖేటకము వాలును జేకొని దాఁటె నుర్వికిన్. 31

క. దాఁటి [11] తనుఁ బూఁచి వ్రేయఁగ
నూటాడెడు నతనిఁ గృష్ణుఁ డొక యమ్మున నొ
క్కూఁటున నడిదముఁ బలుకయుఁ
దూఁటలుగా నేయ వాఁడు దొలఁగక కడిమిన్. 32

ఆ. రథముమీఁది కుఱికి రయమున హరివక్ష
ముగ్రముష్టిఁ బొడువ నురక శౌరి
కడఁగి వానిఁబట్టి పెడకేలు వెసగట్టి
యపుడు కత్తివాతి యంబకమున. 33

క. తల గొఱిగి విడిచిపెట్టిన
దులుపుకొనుచు వెల్లఁదనము దుఃఖము సిగ్గున్
గలపఁగ బీరము లావును
బొలిపోయి విదర్భరాజపుత్త్రుఁడు మరలెన్. 34

వ. ఇవ్విధంబున రుక్మిఁ బరాభవించి దేవకీతనయుండు బలదేవ
దారక రుక్మిణీసహితుండై నిజస్యందనం బెక్కి యతిత్వరితంబున
ద్వారకానగరంబునకుం జనుదెంచె నంత. 35

---

11. తనమీద (తి-హై)

సీ. శుభవాసరంబున శోభనలగ్నమున
నిశ్చయం బొనరించి నిఖిలబంధు
జనులను రప్పించి సకల మంగళపదా
ర్థములను దెప్పించి రమణమెఱయ
యదువృద్ధులగుచున్న యక్రూర రామోగ్ర
సేనాదులగు రాజశేఖరులను
నందాది గోపాలబృందంబు గోపికా
తతియు యశోదయుఁ దనదు పేడ్క

తే. నేగుదెంచిన చుట్టాల నెల్లఁ బ్రీతి
నలిపి వసుదేవుఁ డెంతయు సత్కరించె
నింతులకునెల్ల దేవకి యొసకమెసఁగ
పలయు కృత్యంబు లెల్లను వరుసఁజేసె. 36

క. రోహిణియును రేవతియు వి
వాహమునకు వచ్చినట్టి వామాక్షుల ను
త్సాహమునఁ బూజచేసి మ
హాహర్షముఁ బొందియుండి రాత్మలలోనన్. 37

క. దేవకియు [12] వేడ్కతో గృహ
దేవతలను బూజచేసి ధృతినందణ వం
శావనులఁ దనిపె నపుడు మ
హావైభవ ముల్లసిల్ల నద్రితనూజా ! 38

వ. అప్పుడు వసుదేవుండు సకలబాంధవ రాజసమూహంబును వృద్ధ
యాదవులు మహాద్విజసమూహంబును నర్ఘపూజలం దనిపి విప్రాను
మతంబునం బుణ్యాహవాచనాది కృత్యంబు లాచరించి వాసుదేవ
రుక్మిణులకు మంగళస్నానంబు చేయించి దివ్యాంబరా భరణ
మాల్యానులేపనంబుల నలంకరించి వివాహసమయంబు నగుట
ననేక వృద్ధపుణ్యాంగనలు సేసలువెట్టుచు నుద్వాహమండపంబు
నకుం దెచ్చి. 39

12. దేవకి గృహదేవతలను (ము)

క. తెరదీరవట్టి యిరుపుర
నిరువంకల నిలువఁ బెట్టి యింపుదలిర్పన్
సుర యక్ష సిద్ధ కిన్నర
నరకాంతలు తమ్ము భజించి వలఁ గీర్తింపన్. 40

సీ. సుముహూర్తమని [13] వేడ్క సురలు సల్లడ నిల్చి
అలి మంగళాష్టకంబులు పఠింప
నిత్యమంగళ మని నిఖిలార్థివరులుమ
జెలువారఁ గై వారములు రచింప
జయజయ ధ్వనులతో సకల దేవతలును
జదల నెల్లెడ నిల్చి సంస్తుతింప
నత్యంత కల్యాణ మనియుఁ బేరంటాండ్రు
పాటించి [14] పెండిలిపాట బాడ

ఆ. దేవదుందుభులును దివ్యగానంబులుఁ
బుణ్యకీర్తనములు భూరినుతులు
రూఢిఁ జెలఁగ నపుడు రుక్మిణీకృష్ణుల
వరవివాహవైభవంబు వొలిచె. 41

వ. అంత శుభలగ్నంబునఁ దెరదిగవిడుచుటయుసు వధూవరు లత్యంత
ప్రేమాతిశయంబునం బొంది యొండొరులం గమంగొను నప్పుడు.

సీ. తరుణి చేఁ దలఁబ్రాలు హరిమౌళిఁ బోయుచోఁ
జముఁగ్రేవ మెఱుఁగులు చౌకళింప
నన్యోన్య ముఖవీక్షణాసక్తులైనచోఁ
గలువలు దమ్ములుఁ జెలిమిసేయఁ
బ్రథమ సంగమకాంక్షఁ బ్రసరించు తలఁపులఁ
బొడమి మేనులయందుఁ బులక లొలయఁ
గన్నియ పతికరగ్రహణంబు సేయుచోఁ
బంచబాణుఁడు పునర్భవుఁడు గాఁగఁ

13. భూమిసురులు (తి-హై)
14. పెండ్లిపాటలను బాడ (ము-యతిభంగము)

తే. గల్పతరువును లతయును గలసి మెలసి
యొక్కకుదుటమ మొలచి పెంపొదవినట్లు
పెండ్లి పీరంబుపై నుండి ప్రేమపొలయ
న వ్వధూవరు లొప్పారి రపుడు చూడ. 43

వ. ఇ వ్విధంబున హోమానంతరంబున నుద్ధవుండు త ద్దంపతులను వసుదేవోగ్రసేన బలదేవులకును దేవకీ రోహిణులకును నభివంద నంబులు చేయించి యఖిల రాజలోకంబునకు విప్రజనంబులకును నందగోపాది గోపాలవృద్ధులకును యశోదాది గోపికానముదయం బునకును ననేక మణిమయాభరణ దివ్యాంబరాదులు గట్నంబు లిచ్చిన నందఱును భక్ష్యభోజ్యాదివిధులం దృప్తులై రామకృష్ణుల వీడ్కొని నిజనివాసంబులకుం జని ర త్తెఱంగున వివాహంబు సంపూర్ణం బగుటయు. 44

చ. అతులిత భర్మహర్మ్య నివహంబుల మవ్వపుఁ బువ్వుఁ బొమ్పులన్
శతదళపత్రనేత్రుఁడు ప్రసన్నత రుక్మిణితోడఁ గూడి సం
తత రతికేళిఁ దేలుచు మనంబున నొండు దలంపకుండె సం
శ్రితయగు లక్ష్మితోడ విహరించుచునున్న ముకుందుఁడో యనన్.

వ. ఇ వ్విధంబున ననవరతసౌఖ్యంబు లందుచు రుక్మిణీసహితుండై వాసుదేవుండు ద్వారావతియందు విహరించుచుండెనని యంబిక కెఱింగించి త్ర్యంబకుండు మఱియు నిట్లనియె. 46

శ్రీకృష్ణుఁడు సత్యభామాదులఁ బెండ్లి యాడిన కథ :

క. సత్రాజిత్తుం డనియెడు
ధాత్రీశ్వరుపుత్త్రి సత్యఁ దామరసాక్షిన్
మైత్రి పెమపొంద నంబుజ
నేత్రుండు వివాహమయ్యె నంబుజనయనా ! 47

వ. ఇ వ్విధంబున ధరణ్యంశంబున జనియించిన సత్యభామ ద్వితీయ పత్నిగా వరించి తదనంతరంబ. 48

క. నీలాంశంబునఁ బుట్టిన
కాళిందీకన్యఁ దన్విఁ గమలాప్తసుతన్
గాలుని సోదరిఁ బద్మవి
శాలనయనఁ బెండ్లియయ్యె శౌరి ముదమునన్. 49

వ. మఱియు స్వయంవరదత్తయగు విందానువిందుల తనయ మిత్ర
వింద యను నిందువదనఁ జతుర్థభార్యయు సప్తవృషభం డను
రాజు కూఁతు నాగ్నజితిఁ బంచమభార్యయుంగా వివాహంబయి
కృష్ణుండు రమించుచున్న సమయంబున. 50

సీ. అచట సత్రాజిత్తుఁ డర్కు నుద్దేశించి
తప మాచరింప నాతనికి మెచ్చి
మహనీయ దివ్యశమంతక మను పేరి
మాణిక్య మొసఁగ న మ్మనుజవరుఁడు
తన తమ్ముఁడగు ప్రసేనుని కిచ్చుటయు నాతఁ
డ మ్మణి ధరియించి యర్కసదృశుఁ
డై వెలుంగుచునుండ నచటికిఁ గృష్ణుండు
చుట్టమై వారలఁ జూడవచ్చి

తే. తగినపూజలఁ దృప్తుఁడై తానువారు
నచట వర్తించి కృష్ణుండు నవ్వటాల
త మ్మహామణిఁ జూచి యిమ్మనిన శౌరిఁ
గని ప్రసేనుండు నవ్వుచు ననియె నెలమి. 51

క. దినదిన మెనిమిది బార్వుల
[15] కనకం బిది గురియుచుండు గావున నీ ర
త్ననిధాన మొరున కీ రా
దని పలుకుడు నూరకుండె నంతట మఱియున్. 52

వ. ప్రసేనసహితుండై కృష్ణుం డనేక భటసహస్రంబుతో మృగయా
వినోదార్థంబు వనంబునకుం జని యనేక మృగంబులం బొలియిం

15. కనకంబులు (ము)

చుచుం ద్రిమ్మరు సమయంబున ప్రసేనుం డొక్క మృగంబు
వెనుకొని మహాధనుర్ధరుండై యొక్కరుండు గిరిబిలారణ్యంబుఁ
బ్రవేశించె నంత. 53

ఆ. అమిషార్థ మచటి కరుదెంచి యొక సింహ
ముఱక యా ప్రసేను గఱచి చంపె
వనములోన జాంబవంతుఁ డా కేసరిఁ
దునిమి మణిని బుచ్చుకొనుచు నరిగె. 54

ఉ. అంతటఁ దీవ్రభానుఁ డపరాంబుధిఁ గ్రుంకఁ జతుర్థిచంద్రుఁ డ
త్యంత మనోజ్ఞుఁడై యుదితుఁడైనఁ గనుంగొని కృష్ణుఁ డయ్యర
ణ్యాంతమునన్ బ్రసేను నట నారసి కానక సద్భటాలితోఁ
జింతిలివచ్చెఁ దత్పురికిఁ జిత్తము కుత్తల మందుచుండఁగన్. 55

వ. ఇట్లు చనుదెంచుటయునుం బురజనులు సంశయించుచుఁ గృష్ణు
నుద్దేశించి తమలో నిట్లనిరి. 56

క. తనకేమి కొఱఁత కృష్ణుఁడు
మనమునఁ గనికరములేక మణికై యకటా!
వనమునకు వేఁట నెపమునఁ
గొనిపోయి ప్రసేనుఁ జంపఁ గూడునె తనకున్. 57

వ. అని పలుకు జనాపవాదంబున కులికి కృష్ణుండు చింతించి యింత
యుఁ జతుర్థిచంద్ర దర్శన దోషంబు గానోపు నిట్టి మిథ్యాభి
యోగంబుఁ బాపుకొనవలయు నని యూహించి ద్వారకాపుర నివా
సుల కెఱింగించి శంఖ గదా హస్తుండై యొక్కరుం డవ్వనంబున
కరిగిన యొక్క గిరిగహ్వరంబు గని తన్ముఖంబున జాంబవంతుని
చేత మృతంబైన కంఠీరవంబు గనుంగొని య జ్జనార్దనుండు త
ద్బిలప్రవేశంబు సేయునప్పు డందు సకల రత్న దేదీప్యమానం
బైన యొక్క దివ్య గృహంబునందు. 58

తే. జాంబవంతుని సుతు జాది చపలనయన
యనుపమంబగు పసిఁడి యుయ్యెలఁ గుమారు
నునిచి కడచేరు చేఁబట్టి యూఁచి యూఁచి
ఘన శమంతకాఖ్యమణి బాలకునకుఁ జూపి. 59

తే. మును ప్రసేనుని సింహంబు దునిమె దాని
జాంబవంతుఁడు బోరాడి చంపి తెచ్చె
ని మ్మహామణి నీ కబ్బె నేడ్పుమాన
వన్న సుకుమార యని పాడుచున్న దాని. 60

క. కని దగ్గఱి బెడిదంబుగఁ
దన శంఖం బొత్తుటయును దత్తఱపునఁ ద
ద్ధ్వని కదరి జాంబవంతుఁడు
చనుదెంచెను గృష్ణుతోడ సమరము సేయన్. 61

చ. ఇటు చనుదెంచి ఋక్షపతి యేపునఁ గృష్ణుని వీఁకఁ దాఁకి ది
క్తటములు ప్రయ్యనార్చి[16] బెడిదంబుగ ముస్తముపూఁచి వ్రేయుడున్
జటులతఁ బేర్చి యాతని భుజంబు గదంగొని వ్రేయ వాఁడు చెం
గటఁ జనుదెంచి పేపొడిచె[17] నంబుజదళాక్షుని వక్షముగ్రతన్. 62

వ. ఇవ్విధంబునఁ గృష్ణజాంబవంతు లొండొరుల కోహటింపక కోపో
ద్దీపితులై సాటోప సంరంభంబులు చూపుచుఁ జలంబు డింపక పది
దివసంబు లుడుగక మల్లయుద్ధంబు సేయుచుండ ఋక్షపతి క్షీణ
బలుండై యధోక్షజుని నిరీక్షించి యపుడు రామచంద్రుని వాక్యం
బులు దలంచుకొని యితండు వసుదేవసుతుండు గానోపు నని కర
కమలంబులు మొగిడ్చి యిట్లనియె. 63

క. ఈ వసుమతి మును నాతో
నే వీరులు పోర నోప రిటు పోరితి నీ
వా వసుదేవ సుతుండవు
గావుగదా చెప్పవయ్య కరుణాభరణా! 64

16. బెడిదంబుగ హస్తము పూని (హై)
17. నబ్జదళాక్షుని (ము-యతిభంగము)

చ. అనవుడు జాంబవంతుఁ గని యల్లన నవ్వుచు శౌరి యిట్లనున్
విను వసుదేవ సూనుఁడఁ బవిత్రుఁడఁ గృష్ణుఁడు నాఁగ నెల్లెడన్
దనరుదు నా శమంతమణిఁ దక్కక ప్రముచ్చిలి తెచ్చినాఁడ వొం
డన కది దెచ్చియిమ్ము మఱియువ్వలఁ జూతముగాని నావుడున్.

చ. విని ధరఁజాగి మ్రొక్కి యదువీర కృతార్థుఁడ నైతి నాదు జీ
వనము పవిత్రమయ్యెఁ గరువంబుగ నిచ్చట నమ్మి మంచు నె
ల్లను [18]సమరంబు సేయఁగఁ దలంచియె యప్పని సిద్ధిఁబొందె నిన్
గనుఁగొనఁ గంటి దేవరకు నమ్మిన దాసుఁడ నేనె యెల్లెడన్. 66

క. నిను నెఱుఁగక మోఱకమునఁ
బెనఁగంబడి చేయిమోవ బెరసితి నిదె నీ
మనమునఁ దలఁపక నమ లోఁ
గొని దయ రక్షింపు గోపగోపీరమణా! 67

వ. అని పునః పునః ప్రణామంబు లాచరించి యనేక దివ్యరత్న
సింహాసనంబున నునిచి పాద ప్రక్షాళన మధుపర్కాద్యుపచారంబు
లం బ్రీతుంజేసి యతిప్రీత మానసుండై జాంబవంతుండు. 68

క. తన కూఁతుఁ గన్యకామణి
ననుపమ మణిగణ విభూషణాంగి పయోజా
ననఁ దెచ్చి వాసుదేవున
కెనసిన ప్రియభార్యగాఁగ నిచ్చె ముదమునన్. 69

క. [19] గుణ గణమణి యగు కాంతా
మణితోడన యా శమంతమణిఁ గానుకగాఁ
బ్రణమిల్లి యపుడు నారా
యణునకు నర్పించె భల్లుకాగ్రణి భక్తిన్. 70

వ. ఇవ్విధంబున జాంబవతీ కన్యకం బరిణయంబై కృష్ణుండు జాంబ
వంతుం గృతార్థుం జేసి నిజపురంబునకుం జని య య్యింతివలన
నత్యంత సంతుష్ట హృదయుండై సుఖించు చుండె నని చెప్పె
రుద్రుండు. 71

18. నుచితంబు (ము) 19. మణిగణగుణయగు (ము)

ఆ. సొగసి భాద్రపదపు శుద్ధ చతుర్థిఁ జం
దురునిఁ జూచినట్టి దోష మొదవి
హరియు నిందఁ బొందె నటు గాన నా రేయి
వలదు చంద్రుఁ జూడ వనరుహాక్షి! 72

వ. ప్రమాదంబునం జూచిన మానవులకు నీ శమంతకమణి కథాశ్రవ ణంబునం దద్దోషంబు హరించుననని చెప్పె నట్లు కృష్ణుండు విహ రించు చున్నంత గొన్ని దినంబులకు. 73

ఆ. ధరణి మద్రరాజు తన పుత్రికల స్వయం
వరమహోత్సవంబు పరఁగఁ జేయ
నచటి కరిగి కృష్ణుఁ డయ్యద్దలను దాన
తెచ్చి పెండ్లియయ్యె [20] నిచ్చ వెలయ. 74

వ. ఇవ్విధంబున రుక్మిణియును సత్యభామయునుం గాళిందియు మిత్రవిందయు [21] నాగ్నజితియును జాంబవతియును సులక్షణ యును సుశీలయు నను నీ యెనమండ్రును దనకు నగ్రభార్యలు గా నిష్టోపభోగంబు లనుభవించుచుండె నంత. 75

సత్యభామతోడఁ గృష్ణుండు నరకాసురుని వధింపఁ బోవుట :

క. ధరణీదేవి తనూజుఁడు
నరకాఖ్యుఁడు భూరిబలుఁడు నక్తంచరుఁ డు
ద్ధురుఁడై ప్రాగ్జ్యోతిషమను
పురమేలుచు నుండె [22] నఖిల భోగాస్పదుఁడై. 76

సీ. అతఁడు మహోగ్రుఁడై యఖిల రాజన్యులు
సమితులై తనశాసనమున [23] మెలఁగ
సమిత బలంబుతో నమరేంద్రు సాధించి
సురలోకమంతయుఁ జూఱవుచ్చి

20. తేజరిల్ల (హై) 21. అగ్నిజిత (ము)
22. నిఖిలభోగాస్పదమై (ము) 23. వెలుగ (ము)

నొంచిన దేవతాసుదతులఁ జెఱవట్టి
యఖిల వస్తువులను నపహరించి
యమరేంద్రు హయమును నైరావతంబును
గొనిపోయి తనయింట నునిచి కల్ప

తే. తరువు లన్నియుఁ దెప్పించి తన విహార
వనములోపల నాటించి వజ్రమాది
యైన సాధనములు దానపూని యెందు
[24] నజిత విక్రముఁడై పేర్చి యంతఁ బోక. 77

ఆ. అఖిల దేవమాతయైన య య్యదితి కుం
డలము లంటఁ బట్టి బలిమిఁ గొనియె
ధనదుపురము మీఁదఁ జని శంఖ పద్మాది
నిధుల కెల్లఁ దాన యధిపుఁ డయ్యె. 78

వ. ఇవ్విధంబున సకల దిక్పాల పురంబులు నాక్రమించి యఖర్వ గర్వ బలసమేతుండై గరుడ గంధర్వ సిద్ధ విద్యాధర సమూహంబులు తన్ను ననవరతంబును భజియింప దివ్యనృత్య గానంబులు చెలంగ నఖిలైశ్వర్యంబులం బొంపిరివోయి నరకాసురుం డెదురు లేక విహరించుచుండె నంత. 79

ఉ. దేవత లెల్లఁ గూడుకొని దీనతఁ బొంది సురేంద్రుఁ గూడి యిం
కేవలి కేగువార మిఁక నెవ్వరు దిక్కు ధరిత్రి గావమన్
బ్రోవను దుష్టరాక్షసుల బొంక మణంపను గృష్ణుఁడున్న వాఁ
డా వసుదేవ నందమున కంతయుఁ జెప్పుదమంచు [25] శీఘ్రతన్.

తే. అతుల భోగాఢ్యమగు ద్వారవతికి నేగి
మణిమయంబైన త త్సభామండపమున
దివ్యసింహాసనంబునఁ దేజరిల్లు
వనజలోచనుఁ గృష్ణునిఁ గనిరి ప్రమోల. 81

24. నఖిల (ము), యమిత (తి)
25. దీనులై (తి)

వ. ఇవ్విధంబునం జనుదెంచిన యింద్రాది దేవతలం గనుంగొని శ్రీకృష్ణుండు ప్రత్యుత్థానంబు చేసి వారల కాసనార్ఘ్యాదిపూజ లాచరించి యాగమన ప్రయోజనం బడిగిన నింద్రుం డయ్యుపేంద్రు నుద్దేశించి. 82

ఆ. ధరణితనయుచేతఁ దమువడ్డ [26] యిడుమలు
నతఁడు దివిజలోక మణఁచుటయును
నదితి కుండలంబు లపహరించుటయును
గృష్ణుతోడఁ జెప్పె జిష్ణుఁ డపుడు. 83

వ. ఇట్లు తెలిపిన మహాత్మా! యివ్విధంబునస్సైన నతని వధియించి దేవలోకంబు నుద్ధరింప నలయునని కృతప్రణాములైన దివిజులం గరుణించి మీరలు నిజనివాసంబులకుం జనుఁడని వీడ్కొల్పి వైనతేయుం దలంచుటయుఁ దక్షణంబ. 84

తే. పక్ష విక్షేపసంభవ పవనహతుల
గిరులుఁ దరులును భగ్నమై ధరణిఁ దొఱఁగ
గగన గతివచ్చి తార్క్ష్యుఁడు కరము భక్తి
జలజలోచనునకు మ్రొక్కి నిలుచుటయును. 85

క. కని [27] దివ్యాయుధధరుఁడై
యనుపమముగ సత్యభామ యతి [28] కుతుకముతోఁ
దనతోడఁ గదలఁ గృష్ణుఁడు
వినతాసుతు నెక్కి [29] వెడలె వినువీధి వెసన్. 86

వ. ఇవ్విధంబున నత్యంత తేజోమూర్తియై సూర్యమండలంబునుం బోలె వియద్గగనంబున ననేక భీకర రాక్షసావరణ రక్షితంబగు నరకపురంబునకుం జనుదెంచిన. 87

26. పొట్లను (ము)
27. దివ్యాంబర ,,
28. వేడుకతో (హై), మోదముతో (తి)
29. వచ్చె వినువీధి దెసన్ (తి-హై)

సీ. అప్పురి దైతేయు లంతరిక్షంబునఁ
జనుదెంచు కృష్ణుతేజంబుఁ గాంచి
యత్యంత కుపితులై యసికుంత ముద్గర
పరిఘ తోమర గదా ప్రాస ముసల
శూలాది సాధన [30] స్తోమసమన్వితు
లై పురికొని రాఁగ నహితుఁడైన
యనలు చందంబున నతితీవ్ర చక్రధా
రార్చుల న మ్మహోగ్రాస్త్ర శస్త్ర

తే. సమితిఁ బొడిచేసి నిష్ఠుర శార్ఙ్గ ముక్త
బాణశిఖిచేత దానవబలము నేర్చి
పాంచజన్యంబు పూరింప బలములెల్ల
భ్రమసి తెగ్గిలి మూర్ఛల పాలువడియె. 88

చ. బలములు దూలిపోలఁ గని బాహుబలంబున దండనాయకుల్
తలఁ గొలువంగ నొక్క మొగిదంతి రథాశ్వ బదాతిసంఘము
ల్దలముగఁ బేర్చియార్చి బెడిదంబుగఁ దాఁకి మహాస్త్రసంతతిన్
బలువిడిఁ జంప బిట్టలుకఁ బంకజనాభునిఁ గప్పి రీసునన్. 89

వ. ఇవ్విధంబున నప్పురంబు నీరంధ్రంబుగాఁ బై పైఁ దొరఁగు దనుజ శస్త్రాస్త్రంబులకుం దెమలక వర్షధారా పిహితంబగు శైలంబునుం బోలెఁ గేలిగతిన్ విహరించుచుఁ గేశవుం డద్దనుజ బలంబులం బొలియించు నవ్వుడు శార్ఙ్గ ధనుర్ముక్త శిలీముఖ నిర్భిన్న శరీరులగు మహావీరులును, నందకప్రహరణంబులం దుండంబులు ఖండంబులు నై కొండల గతిం గుండుకొనంబడిన వేదండంబులును, నిష్ఠుర గదాఘాతంబులం జిదురుపలై చదిసి పుడమిం బడి కెడయు హయంబులును, అవక్ర చక్రధారా నిర్దళితంబులగు రథంబులును, ప్రొగ్గిన యుగ్యంబులును, [31] నుగ్గులగు ప్రగ్గంబు

30. స్తోమంబుపై పైచి, పురికొల్పుడును మహాపెంపుమీర (హై)
31. విరిగిన కేతనంబులును నుగ్గులగు (హై)

లును, గూలిన కాల్బలంబులును, గాలువలగు కీలాలంబులునుం జిద చిదం బరఁగు మెదడును గడికండలగు సారథులును వ్రక్కలైన పక్కెరలును, జినిగిన సీసకంబులును దొల్లెడు మస్తకంబులును ద్రుళ్లెడు కబంధంబులును రోఁజెడి కళేబరంబులునుం గలిగి యుద్ధరంగంబు అయకాలవిహరణ స్థలంబునుం బోలె నతి భీషణం బయ్యె నయ్యెడఁ బక్షీంద్ర పక్షవిక్షేపజనిత మారుత ప్రేరితంబై చొక్కాకుల చందంబునఁ దూలు భటకరటి ఘోటకగాత్రంబులచేతం బలాయితం బగు బలంబునుం గనుంగొని నరకుం డతిరోషభీషణ మూర్తియై కేశవుం గనుంగొని. 90

గీ. ధనురాద్యాయుధయుతమై
యనుపమమై దివ్యమై వియద్గమనంబై
ఘన కేతనయుక్తంబై
తనరిన రథమెక్కి వచ్చె దర్పం బొలయన్. 91

వ. ఇట్లెలుంగున నత్తేరు కృష్ణుపయిం బఱపించి యతనితో నిట్లనియె.

ఆ. వాసవాదులెల్ల పలసలు దీసిరి
నన్ను నెదురలేక నలిననేత్ర
నరుఁడ వైన నీవు నాతోడ దొరయంగఁ
బోలుఁ బోలదనక బేలవైతి. 93

క. ఎక్కడికిఁ బోవవచ్చుం
జిక్కితిగా కింక నరకుచే నీ యసువుల్
దక్కునె మ్రింగిన సేనం
గ్రక్కించెదఁ బోక నిలుము కంసధ్వంసా! 94

మ. అని దర్పోద్ధతిఁ బల్కి భూమితనయుం డందంద నిర్ఘాత ఘోర [32] నిశాతాద్భుత కాండముల్ పఱపుడున్ రౌద్రంబునం జేర్చి యా దనుజ ధ్వంసియు వాని బాణవితతి న్వారించి తీవ్రాస్త్ర ము ల్దనువుం దూఱఁగ నేయ నాతఁడు మహాదర్పోజ్జ్వలాకారుఁడై. 95

32. నిశాతక్షుర కాండముల్ (తి-హై)

చ. గరుడుని మీఁద నుగ్రతరకాండము లేసి సరోజనాభు మే
నురు[33] శరవృష్టిఁ దేల్చి మఱియొక్కట ఫాలమునాట నేయుచున్
హరి కసుఁగ్రీవ కెంపొలయ నాతనివి ల్దునుమాడి వైచి తీ
వ్ర రుచిర[34]సాయకంబును నురంబున నేసినఁ బేర్చి యార్చుచున్.

క. హరి కులిశాహతిఁ దూలిన
ధరయో యనఁ దనశరంబు దాఁకిన యంతన్
ధరపై నరకుఁడు గూలుడు
హరి యచటికి డాయవచ్చి యాతనికి ననియెన్. 97

క. భూమిసుత నీ ప్రగల్భత
కే మెచ్చితి వరము వేఁడు మిచ్చెద ననియెన
దామోదరపనయన కేశవ!
నీ ముందటఁ బ్రాణమిచ్చి నెగడిన నాకున్. 98

వ. అవ్యయంబగు మోక్షంబు గలుగుటకు సంశయంబు లేదు గావున
నింతకంటె వరంబొం డెద్దియైనను లోకోపకారార్థం బొక్కటి వేఁ
డెద నవధరింపుము. 99

క. దేవర ముందర ప్రాణము
నే విడిచిన దినమునందు నే నరుఁడైనన్
భావించి మంగళస్నా
నావృతుఁ డగునేని యాతఁ డవ్యాహతుఁడై. 100

వ. నరలోకంబు చూడక యవ్యయపదంబు నొందునట్లు[36] వరంబిమ్ము
నినఁ గృష్ణుండు కరుణించి యతని కోరినట్ల యొసంగె నది కార

33. తర (ము)
34. సాయకంబున నురంబు రయంబున నేసి యార్చినన్
35. గిరివరు చందమున సురలు కీర్తింపంగా (హై) (తి-హై)
గిరి వడువున విదిసి తల్లక్రిందుగ ధరపై (తి)
36. వరంబు కృపసేయు మింతియు యడిగెద ననిన కృష్ణుండు
నవ్వుచు నతడు కోరినట్ల (హై)

బగుటఁగా నాశ్వయుజ కృష్ణచతుర్దశి యతనిపేర నరకచతుర్దశి యనం బ్రఖ్యాతంబయ్యె ని వ్విధంబున పరంబు వడసి నరకుండు శాతదాంబుజ సన్నిభంబులును నజ హరీంద్రాది దేవతావంద నీయంబులు నగు వాసుదేవు చరణకమలంబులు శిరంబున మోపి దైత్యతను వుజ్జగించి దివ్యశరీరుండై విష్ణులోకంబునకుం జనియె నంత. 101

సీ. దేవదుందుభులును దివ్యసన్నుతులును
గర మొప్ప మ్రోయంగఁ గమలనయనుఁ
డురురత్నయుతమైన నరకుని పురిఁ జొచ్చి
యతఁడు లావునఁ దెచ్చినట్టి దేవ
హయమును గులిశంబు నైరావతాదుల
నింద్రుని [37] కొప్పించి యొసఁగు నిధుల
ధనదున [38] కొప్పించి తగినవారల సొమ్ము
లన్నియు వారల కర్థి నిచ్చి

తే. యవనిపుత్త్రుఁడు తగఁ బెండ్లియాడఁ గోరి
త్రిజగములయందు మే లేర్చి తెచ్చినట్టి
రాజకన్యల వికసితాంభోజముఖుల
విమలనేత్రలఁ బదియాఱువేల సతుల. 102

క. కనుఁగొని కృష్ణుఁడు వారల
కనురాగము దోఁప నుచితమగు లగ్నమునన్
మునిసమ్మతముగ నందఱ
కనుగుణముగ సన్నిమూర్తులై వరియించెన్. 103

వ. ఇట్లు వివాహంబై షోడశసహస్ర సుందరులను గామగమనంబగు నింద్రవిమానంబునం దిడి దేవదూతలచేత ద్వారకాపురంబునకుఁ బుచ్చి యప్పురుషోత్తముండు. 104

---

37. కర్పించి (హై)
38. కిప్పించ (తి-హై)

ఆ. నరకసుతులు దన్ను శరణంబు వొందుడు
నతిదయాంతరంగుఁడైన శౌరి
యతని రాజ్యమునకు నభిషిక్తుఁ గావించి
యగ్రసుతున కప్పు డభయమిచ్చె. 105

వ. ఇ వ్విధంబున భగదత్తున కభయం బిచ్చి ప్రాగ్జ్యోతిషంబు వెలు
వడి సత్యభామాసమేతుండై వైనతేయారోహణం బాచరించి
యతిత్వరితంబున స్వర్గలోకంబునకుం జని యింద్రాలయంబు
ప్రవేశించి యంతఃపురంబునకున్న యదితిం గనుంగొని భార్యా
సమేతుండై యభివందనం బాచరించి య ద్దేవి దివ్యకుండలం
బులు సమర్పించిన. 106

పారిజాతాపహరణము :

క. ఆ దేవి కృష్ణు నచ్యుతు
నాదిపురుషు నాత్మపుత్త్రి నాలింగన మ
త్యాదరతఁ జేసి మధుప
ర్కాదుల సంప్రీతుఁ జేసె నానందమునన్. 107

క. వసు రుద్రాదిత్య మరు
ద్విసరంబులు నింద్రుఁ దొట్టి వినయంబులు పెం
పెసఁగఁగఁ బూజలు చేసిరి
వసుదేవ తనూజుఁ గృష్ణు వనరుహనయనున్. 108

ఆ. సత్యభామ యపుడు శచిమందిరంబున
కేగ నే ప్పురంధ్రి యెదురువచ్చి
కౌఁగిలించి తెచ్చి కనకాసనం బిడి
పూజచేసె భక్తిపూర్వకముగ. 109

వ. ఇ వ్విధంబునం బూజించి యిష్టాలాపంబు లాడుచున్న సమయం
బున. 110

క. అమరేంద్రభృత్యుఁ డొక్కఁడు
కొమరారఁగఁ బారిజాతకుసుమంబులు ప్రి
యముతోడఁ దెచ్చి తనకున్
సమర్పణము సేయుటయును శచి హర్షమునన్. 111

ఆ. భ్రాంతితోడ సత్యభామ చూచుచుమండఁ
దత్ప్రసూనచయముఁ దనదు నీల
కబరిఁ దుఱిమి నీకుఁ గా వర్షమీ పువ్వు
లమరభోగభాగ్య మనుడు సత్య. 112

క. సిగ్గును గలుషంబును మన
మగ్గల మెరియింప లేచి యాత్మేశు హరిన్
డగ్గరి య వ్విధమంతయు
నెగ్గుగ నెఱిఁగించి మఱియు నిట్లని పలికెన్. 113

ఉత్సాహ. పారిజాతమున్న యట్టి ప్రాభవమున నన్నుఁ దాఁ
జీరికైనఁ గొనక పలికె జిష్ణుదేవి యిప్పు డీ
భూరుహమును ద్వారవతికిఁ బూని తెచ్చితేని నా
కోరికలు ఫలించుఁ గృష్ణ! గోపికామనోహరా! 114

వ. అని యభిలషించిన న య్యిందువదనం గరుణించి మందర
ధరుండు. 115

ఉ. ఆ తరుణీలలామకుఁ బ్రియంబుగ వేచని కాంచె నా జగ
త్పూతము సక్షయార్తి పరిభూతివిధాన సమర్థ సత్ఫలీ
వ్రాతము నవ్యపుష్పమకరంద విలోలుపమత్త షట్పదో
పేతము దత్తనిర్జర సమీహితజాతముఁ బారిజాతమున్. 116

చ. కనుఁగొని య మ్మహీరుహము గ్రక్కున [39] వేళ్లకు నూడఁదిసి య
య్యనఘుఁడు దార్క్ష్యుపై నిడి రయంబున నింతియుఁ దామునెక్కి య
య్యనిమిషలోక మెల్లను భయంపడ వెల్వడివచ్చెఁ బక్షిరా
డ్ఘనతర పక్షవాతహతిఁ గ్రమ్మిన మేఘచయంబు దూఱఁగన్. 117

39. వేళ్ళతా నెత్తి వేడ్కతో (హై), వేళ్ళతో నెత్తికొంచు (తి)

వ. ఈ విధంబునఁ గృష్ణుండు పారిజాతాపహరణంబు సేయుట విని
శతక్రతుం డత్యంత కుపితాత్ముండై వసురుద్రాదిత్య మరుద్గణ
పరివృతుండును నైరావణారూఢుండునై యతిత్వరితంబుగం జని
జనార్దనుం జుట్టుముట్టి శరవర్షంబులు గురిసిన. 118

క. వారల శస్త్రాస్త్రంబులు
వారించి మురారి బాణవర్షము పైనొ
సారముగఁ గురిసి శంఖము
పూరించుడుఁ దద్బలంబు [40] పొడచెడి విఱిగెన్. 119

చ. విఱిగిన సేనఁ జూచి మది విస్మయమంది సురేంద్రుఁ డాజికిన్
బిఱుసన కభ్రవారణము భీమజవంబునఁ గంపమద్రిపై
నఱిముఱిఁ గొల్పి వజ్రము మహాద్భుత విక్రమలీల వైవఁ బె
ల్లుఱుకుచువచ్చు బల్పిడుగులోయన మ్రోయుచువచ్చెఁ జెచ్చెరన్

వ. ఇవ్విధంబునం బఱతెంచు నింద్రసాధనంబుఁ గనుంగొని కృష్ణుండు
లీలాగతిం బట్టుకొనుటయు నిర్జరేశ్వరుం డైరావణావతీర్ణుండై
[41] మార్గంబునం బఱతెంచి చేతులు మొగిచి యయ్యదూత్తమున
కిట్లనియె. 121

ఆ. అనఘ! దేవయోగ్యమైన యీ పారిజా
తంబు నవని నిడుట తగవుగాదు
గాన నాకుఁ బ్రియముగా నిమ్మహీజంబు
మరల నిచ్చిపొమ్ము కరుణతోడ. 122

వ. అనిన విని సురేంద్రునకు నుపేంద్రుం డిట్లనియె. 123

చ. [42] మదవక సత్యభామ యవమానము నీ సతిచేత నొంది న
న్నడిగిన నీవధూటికిఁ బ్రియంబుగ నీ తరు విచ్చినాఁడ ని
ప్పుడమిన యుండనిమ్ము మఱి పొల్పుగ నే ధరఁబాసిపోవ న
ప్పుడ చనుదెంచి నీవు గొనిపొమ్ము సురేశ్వర! యిమ్మహీజమున్.

40. పొడవరి (హై)
(తి-హై)
41. తూర్ణంబునం బరతెంచి దండప్రణామం బాచరించి చేతులు
42. ఎడపక సత్యభామ నవమానము (ము-యతిభంగము)

వ. అని పలికి యతనికి వజ్రం బొసంగిన సురేంద్రుం డట్లకాక యని
దేవగణసమేతుండై దివంబునకుం జనియెఁ గృష్ణుండు నింద్రా
దుల నోడించి పారిజాతంబు గొని సత్యభామాసమేతుండై సకల
మునిస్తోమంబులు చెలంగ ద్వారకాపురికిం జనుదెంచి గరుడావ
తీర్ణుండై యంతఃపురంబునకుం జని సుఖంబుండె నంత. 125

ఆ. సత్యభామ పారిజాతంబు తన గృహాం
గణమునందు నిలిపి కరమువేడ్క
మహితలీలఁ గృష్ణు మన్నన నఖిల భో
గాఢ్యయై వెలింగె నతివలందు. 126

క. కందర్పకోటినిభుఁ డర
విందనిభేక్షణుఁడు శౌరి విశ్వమయుం డా
సుందరులఁ దనిపె రతులను
నందఱకును నన్నిరూపులై రేతెల్లన్. 127

వ. ఇవ్విధంబునం గృష్ణుండు క్రీడించుచుండె నంత. 128

క. శౌరి హరి రుక్మిణులకును
భూరియశోధనుఁడు ప్రథమపుత్త్రుండై తా
మారాంశంబునఁ బుట్టెఁ గు
మారుఁడు ప్రద్యుమ్నుఁ డరివిమర్దనుఁ డెలమిన్. 129

తే. అతఁడు శంబరుఁడను రాక్షసాధ్యుఁ జంపి
వాని [43] సుత మాయవతి యను వనరుహాక్షి
బరిణయం బయ్యె నప్పు డయ్యిరువురకును
నొనర ననిరుద్ధుఁ డను పుత్త్రుఁ డుదితుఁ డయ్యె. 130

వ. అ య్యనిరుద్ధుండు బాణాసురనందన యగు నుషాసుందరిం బరి
ణయం బయ్యె న త్తెఱం గెఱింగించెద నాకర్ణింపుము. 131

---

43. సతి (ము)

అనిరుద్ధుం డుషాకన్యకను బెండ్లియాడుట :

క. బలితనయుఁడు బాణాసురుఁ
డలఘు బలాఢ్యుండు వాని యాత్మజ యుషనాఁ
జెలువమరు కన్య యొక నా
డలసత నిద్రించియుండి యా సతి కలలోన్. 132

ఆ. కమలనయను నీలకాయు నాయతబాహు
నిందుసదృశవక్త్రు సుందరాంగు
బహువిభూషణాఢ్యుఁ బదియాఱు సమముల
కొమరు నొక్క రాచకొమరుఁ గాంచె. 133

వ. ఇవ్విధంబున స్వప్నగతుండగు నక్కుమారుని సాభిప్రాయం
బున నందంద కనుంగొని యంతకంతకుఁ దమకం బగ్గలించి
యతనిఁ గరతలంబునఁ దెమల్పం దలంచి యదిరిపడి మేల్కని
యతనిం గానక నలుదిక్కులు పరికించి మదనబాణనిర్భిన్న హృద
యయై తన మనంబున నిట్లని వితర్కించు. 134

మ. ఇది స్వప్నంబొ? తలంప నిక్కమగునో? యీ సౌమ్యరూపాఢ్యుఁ డా
త్రిదశేంద్రాదులలోన లేఁ డితనితోఁ దీపార భాషించి యిం
పొదవం బొందక మందభాగ్యనగు నే మద్వ్యత్రి మేల్కాంచి నే
డదయుండైన మనోజు బాణముల [44] కి ట్లగ్గంబనైతిం గటా! 135

క. ఎక్కడి పురుషుఁడొ యాతం
డెక్కడి తల్పంబొ యెచటి కేగితినో నే
డక్కట! నా నోములు గడు
నిక్కము లగునేని నిదియ నిక్కల గాదె! 136

ఆ. అనుచు వెచ్చనూర్చు నందంద దలపోయుఁ
బొగులు [45] మరల నిద్రబోవఁ దలఁచు
నతనిరూపు సొబగు నాత్మలోపల నించుఁ
గలఁగుఁ బలవరించుఁ గళవళించు. 137

---

44. కగ్గం బైతిగా యక్కటా (ము-యతిభంగము)
45. మిగుల నిద్ర బోవదలచు(హై), మరల నిద్ర బోవదలచు(తి)

వ. ఇట్లు మదనవేదనాపరవశ యగు నుషాంగనం గనుంగొని ప్రాణ వయస్యయు నత్యంత చతురమానసయు నగు చిత్రరేఖ చను దెంచి యిదియేమి నిమిత్తం బిట్లీల బహుప్రకారంబుల వలవరంబు లాడెద వంతయు నెఱింగింపుమని యడిగిన నయ్యింతి యి ట్లనియె. 138

తే. ఏమి చెప్పుదు నొకచోద్య మిందువదన!
యేను నిద్రించుచుండంగ నిచట నిపుడు
మన్మథాకారుఁడైన కుమారుఁ డొకఁడు
వచ్చి నన్నుఁ జూపుదీపుల వలలఁ బెట్టె. 139

క. ఆ పురుషుని డగ్గఱనెడఁ
బాపపు సిగ్గడ్డపడియెఁ బై పడకుండం
జూ పోపక నను విధి [46] యెడఁ
బాపుటకై మేలుకొలిపెఁ బ్రాణవయస్యా! 140

వ. అని చెప్పి య య్యింతి కరంబు కరంబునం దెమల్చి వెచ్చనూ ర్చుచు మొగంబునం జూడ్కినిలిపి దీనవదనయై యిట్లను నెన్ని భంగుల న క్కుమారుం డోకొని రాక తక్కిన మన్మథాస్త్రంబుల మేము దొరంగుదు ననినం జిత్రరేఖ యిట్లనియె. 141

ఆ. ఎవ్వఁడగు బెఱింగి యెబ్బంగి దోడ్తెత్తుఁ
గడపరాని వలపు గలిగె నీకుఁ
గడిఁది వచ్చె నాకుఁ గలగన్న చోటిక
గంపఁ దెచ్చినట్లు కమలనయన! 142

సీ. అని పల్కి య య్యింతి యఖిలలోకంబులఁ
[47] బచరించు పురుషరూపంబులెల్లఁ
బటములోపల వ్రాసి పఱఁతి కే కతమునఁ
గొనివచ్చి [48] వేర్వేరఁ దనకుఁ జూప

---

46. బెడ (తి-హై) 47. ప్రచరించు (తి)

48. పెక్కుర దనరఁ జూప (ము)

గరుడ కిన్నర యక్ష గంధర్వపతులను
మునుల దేవతలను మొగినిజూచి
పుడమిపైఁ బొలుపారు భూవిభోత్తములనెల్ల
వీక్షించి యాదవవీరులైన

తే. సాంబ సాత్యకి రామాదిజనులఁ గాంచి
కృష్ణుఁ గనుఁగొని కన్నాఁగి కెలననున్న
యనఘుఁ బ్రద్యుమ్నుఁ బొడగని యాత్మలోన
సంతసంబును బ్రేమంబు వింతసేయ. 143

ఆ. ఇతఁడె కాఁగ నోపు నతఁ డింతవయసు లే
దిట్టివాఁడ యింక నెట్టులొక్కొ
యనుచుఁ గెలననున్న యనిరుద్ధు రూపంబుఁ
గాంచి కౌఁగిలింపఁ గాంక్షసేసె. 144

వ. ఇట్లు కనుంగొని సంతుష్టాంతరంగయై య క్కన్నియ చిత్రరేఖ
కిట్లనియె. 145

క. నీ కుశలత్వముఁ దగవును
నాకులకును బొగడ వశమె నళినదళాక్షీ!
నా కలలో వచ్చిన యతఁ
డీ కొమరుఁడ యితనిఁ జేర్పు మే గతినైనన్. 146

వ. అని పలికి తత్పదంబులపైఁ గన్నీరు దొరుఁగం బ్రణమిల్లి లేవక
యున్న యుషాకన్యకం బ్రుచ్చియెత్తి కౌఁగిలించుకొని చిత్రరేఖ
యిట్లనియె. 147

క. పేరును రూపును నెఱిఁగితి
నీరజముఖి [49] యింతయేల నేఁ గలుగంగా
నా రాచకొమరుఁ దెచ్చెద
నీ రేయి సుఖింపు నీకు నిమ్మగుఖంగిన్. 148

49. వగవనేల నే నెఱుఁగంగా (ము)

వ. అని పలికి యా క్రీడద్దె కదలి యు మ్మాయావతి యనేక దైత్యాంగనలతో ద్వారావతికిం జనుదెంచి యా రాత్రి యంతఃపురంబున సుఖసుప్తుండైన యనిరుద్ధుని మోహాక్రాంతుం జేసి యెత్తుకొని మాహిష్మతీపురంబునకు వచ్చి యచ్చటఁ బ్రాసాదంబున నిద్రితయైన యుషాతల్పంబునం బెట్టి చనుటయు నతండు మేల్కని విస్మయాకులచిత్తుండై కలయం బరికించునప్పుడు. 149

చ. విడియుఁ దనర్చు చంద్రకళ వేనలి సొనలఁ దేఱిచూడ [50] నొ
ప్పిదమగు కంతుశస్త్రమిలఁ బండిన యాకులురాలి కొల్చు నా
మృదులత నాఁగఁ జూడ్కులకు మించి తనూలత దన్ని పాన్పుపై
నొదిగిలి కన్ను మోడ్చుకొనియున్న యుషం బొడగాంచె నచ్చటన్.

వ. కని కందర్పశర నిరుద్ధుండై యనిరుద్ధుం డ య్యిందువదన నంతకంతకుం గదిసిన. 151

క. అదిరిపడి మేనుమేనునఁ
గదిసిన వరుఁ జూచి లేచి కచభర [51] మొడలన్
బ్రిదిలిన పయ్యెదఁ జనుఁగవ
నదిమికొనుచు శయ్యడిగ్గి యంగన నిలిచెన్. 152

వ. ఇట్లు నిలిచి. 153

మ. కన్యారత్నము యాదవోత్తముని వేడ్కం జూచె న వ్వేళ రా
జన్యశ్రేష్ఠుఁడు న వ్వధూతిలకము న్సాపేక్ష నీక్షించె ని
ట్లన్యోన్యప్రమదంబు లీనుకొనఁగా నాలో మరుండేసె నా
జన్యంబుల్ తుదిముట్ట పిగ్గు లురులన్ సంతాపనాస్త్రంబులన్. 154

వ. ఇ వ్విధంబునం గముంగొని మదనబాణసంతాపంబు సైరింపజాలక తమకం బగ్గలించి యు క్కుమారుం డ క్కన్నియ నాలింగనంబు

---

50. నా, ప్పిదముగఁ గంతుశస్త్రముల వేరిన యాకుల గాలి కొల్పునన్ (ము)

51. మడరన్ (ము)

చేసి శయ్యాతలంబునకుం దెచ్చి సురత[52] సౌఖ్యంబులం బ్రొద్దు
పుచ్చును నొండొదలంపక యవ్విధం బన్యు లెఱుంగకుండు
నట్లుగా నొక్క మాసంబు విహరించి రంత నంతఃపుర వృద్ధాంగన
లత్తెఱం గెఱింగి యంతయు బాణాసురునకుఁ దేటపడ నెఱింగిం
చుటయు నతండు కోపోద్దీపితమానసుండై. 155

క. ఘనబలులగు రాక్షసులం
గనుఁగొని వేవేగ మీరు కన్యావాసం
బున మన్న యతని నిచటికిఁ
గొనిరండని పనుచుటయును గొనకొని వారల్. 156

సీ. చనునప్డు పువ్వులశయ్యపై నింపార
న క్కన్యకామణి యంకతలము
నందు నిద్రించిన యనిరుద్ధుఁ బొడగాంచి
తెలిపి రమ్మని వేగఁ బిలుచుటయును
నతఁడు రా ననుటయు న ద్దైత్యు లుగ్రులై
య వ్వీరుమీఁద శస్త్రాస్త్రవృష్టి
గురియుడు నాతఁడుఁ గోపించి తోరణ
స్తంభంబు పెఱికి యుద్దండలీల
తే. దండధరుభంగి నందఱఁ జెండిపైచి
నిరవశేషంబు గావింప సురవిరోధి
యలుక దీపింపఁ గార్ముకహస్తుఁ డగుచు
యుద్ధసన్నద్ధుఁడై యనిరుద్ధు కడకు. 157

వ. చనుదెంచుచున్న సహస్రబాహు కడకు నారదుండు చని యతని
చేతం బూజితుండై యిట్లనియె. 158

---

52. సౌఖ్యంబులం దనిపి పుష్పబాణు చరితార్థుంజేసి యి వ్విధం
బున నత్యంత సౌఖ్యంబుల బ్రొద్దుపుచ్చుచు (తి-పై)

క. విను మతఁడు యదుకులోద్భవుఁ
డనిరుద్ధుఁడు కృష్ణు మనుమఁ డాతనితో నీ
వనిసేయ వలవ దనుటయు
విని య మ్ముని ననిచి దైత్యవిభుఁ డనిరుద్ధున్. 159

క. కనుఁగొని వాలమ్ములు పై
నినుచుటయును నతఁడు గినిసి నిష్ఠురపరిఘం
బున వైవ బాణుఁ [53] డదిపలు
తునియలు గావించి యలుక దూఁకొన నంతన్. 160

వ. నాగపాశబద్ధుం గాపించి యనిరుద్ధుఁ గారాగృహ నిరుద్ధుం గావించె నంత నా వృత్తాంతం బంతయు నారదువలన విని యత్యంతకుపితాత్ముండై మురమర్దనుండు విహగపుంగవారూఢుండై సంకర్షణ సాంబ సాత్యకి ప్రద్యుమ్నాక్రూర సహితుండై యనేక రథ తురంగ మాతంగ భటసహస్రంబులతో బాణుపురంబుపైఁ జనుదెంచె న య్యవసరంబున. 161

సీ. అట ముమ్న బలిపుత్రుఁడగు బాణుఁ డతిభక్తి
నను బూజసేయ నాతనికి మెచ్చి
వేఁడుము వర మన వాఁడును బ్రణమిల్లి
యీశాన వర మిచ్చెదేని నాకు
నంగరక్షకుఁడవై యనిశంబు మత్పుర
ద్వారంబు నందుఁ బెంపార నిలిచి
యుండుము నీవన్న నొండు దలంపక
ప్రమథగణంబుతోఁ బాయకేను

తే. నచట వసియించి యుండి నే నబ్జనయను
బలము లేతేరఁ బొడగాంచి బలము మెఱసి
లీల వృషభేంద్రుపైఁ గేల శూలమొప్ప
ఫాలనేత్ర హుతాశనజ్వాల లొదవ. 162

53. యిల (ము)

క. స్కంద గణేశులఁ దోడై
క్రందిలి యిరుదెసలఁ దఱుమ గణనాథ బలం
బందంబు చెలఁగి యార్పుల
సందడి మిన్నందఁ గృష్ణు సైన్యముఁ దాఁకెన్. 163

వ. ఇవ్విధంబునం బ్రళయకాల జ్వాలాభీల కరాళ శరీరులగు ప్రమథనాథు లనేకు లసి ముసల ముద్గర చక్ర భిండివాల తోమర కుంత త్రిశూలాదుల నగణనాస్త్రశస్త్రంబులు యాదవసేనపై దొరఁగింపఁ బెరిగిన యలుకం దత్సైన్యంబు అనేకాస్త్ర ప్రయోగంబులం బదస్త్రంబుల రూపుమాపుచుఁ గలయ బెరసె నపు డార్పులు నదల్పులు నట్టహాసంబులు భేరీప్రముఖ వాద్యంబులు గరి తురగ బృంహిత హేషారవంబులు రథనేమి స్వనంబులు బలభేది హేతి సంఘట్టన ధ్వానంబుల ననుకరించి దిక్కులు పిక్కటిల్ల సమరగణంబులకు వెక్కసంబుగాఁ బోరాడునప్పుడు శూలంబులం గ్రుచ్చియెత్తిన బొమ్మల క్రియం ద్రెళ్లు వీరభటులును ముద్గర ప్రహారణంబులం దలలు వగిలి యొరలుచుఁ గూలు నేనుంగులును చక్రాది సాధనంబులచేత నుగ్గులై రథిరథ్య సారథి సహితంబులై పదాతుల పయిం బడియుంబడు రథంబులును తరవారి కత్తుల నరవాయి గొనక మొత్తినఁ దుత్తుమురై పడిన హయంబులును అవయవ భేదంబు లేర్పఱుపరాక నుడిసిన రాహుత్తులును కొఱప్రాణంబులతోఁ బొరలు నడపీనుంగులును కీలాల ప్రవాహంబులం దేలిపోవు కళేబరంబులునుం గలిగి సంగరం బతిఘోరంబయ్యె నప్పుడు తన బలంబు లదుముడు వడుట గనుంగొని వాసుదేవుండు బలరామ ప్రద్యుమ్నాది యోధవరులతోఁ దఱిమి యనేకాస్త్ర శస్త్రంబులు ప్రయోగించిన మద్బలంబులు దిరుగుడువడి నిలువ నోర్వక కనుకనిం బఱచె న య్యవసరంబున. 164

క. [54] తిరిగిన సేనలఁ గమఁగొని
పెరిగిన దర్పమున శూలభీకర రోచు
ల్పొరిఁ బొరి దిక్కుల నిగుడఁగ
[55] హరి దాఁకెతి నతిభయంకరాకృతితోడన్. 165

క. ప్రద్యుమ్నుండుఁ గుమారుఁడుఁ
బ్రద్యోతన తీవ్రు లగుచు బవరంబున క
ట్లుద్యుక్తులై యెదిర్చిరి
విద్యుత్ప్రభ లొదవు హేతి విసరముతోడన్. 166

క. గణనాథుండును సంక
ర్షణుఁడును న్గొండొరుల బెరసి సమరం బతి భీ
షణముగఁ జలిపిరి దివిజ
ప్రణుతులు చెలఁగంగ నపుడు పద్మదళాక్షీ! 167

వ. ఇట్లు తలపడి యత్యంత రోషావేశంబునం బోరునప్పుడు సీరాయు
ధుండు రథంబుడిగ్గి చనుదెంచి. 168

క. ముసలమున దంతివక్త్రునిఁ
గొసరక ప్రేయుటయు నతని కొమ్ము [56] మురిసి మై
యస మెడలి నెత్తు రొలుకఁగ
వెస నా పుత్త్రునిని దఱిమి ప్రేయఁగఁ బఱచెన్. 169

వ. ఇ వ్విధంబునం దిరోహితుండైన వినాయకుం గమంగొని సకల
దేవమునిజనంబులు నతని నేకదంతుం డని ప్రశంసించి రట్టియెడఁ
బ్రద్యుమ్న శిఖివాహను లతి భీమంబుగాఁ బోరాడి యన్యోన్య
ప్రహరణంబుల నిరువురు మూర్ఛితులైనం దత్సారథులు రథం
బులు దొలంగం దోలుకొని పఱచిరా సమయంబున. 170

---

54. విరిగిన (తి)
55. హరి దాకెను (హై)
56. విరిగి (హై)

మ త్తకోకిల. ఏమఁ గృష్ణుఁడుఁ బోరుచో నతఁడేడు బాణము లేయుడున్
వాని నన్నిటిఁద్రుంచి యుద్ధతి వాసుదేవుని మీఁదటన్
బూని దివ్యశరంబు లేయుడుఁ బొల్లవోవక యాతఁడు
గ్రానలాస్త్రముచేత నాదు శరాలి నీఱుగఁ జేయుడున్. 171

క. తాపజ్వరమను బాణము
చాపంబునఁ గూర్చి మంత్రసంస క్తముగాఁ
గోపం బావక యపుడే
నా పురుషో త్తముని మీఁద నడరించుటయున్. 172

తే. తలలు మూఁడును రక్తనేత్రములు గలిగి
ప్రళయకాలోగ్ర పావకప్రభలు నిగుడఁ
గడఁగి యేతెంచు న వ్విశిఖంబుఁ గాంచి
యంబుజాక్షుఁడు శీతజ్వరంబు దొడిగి. 173

వ. అ మ్మహాస్త్రంబు నాపై ప్రయోగించిన నతివిషమంబులగు నయ్యు
షువు లొండొంటిం దార్కొని మండుచుఁ బోరుచు సకలజనంబులకు
నిరంతర పీడ నొందించుచుండె నేతత్క థనంబు వినువారలకు నీ
జ్వరతాపోపశమనం బగునని చెప్పి మఱియు నిట్లనియె న మ్మ
హాస్త్రం బేసి మురారి యాలోన. 174

మ. చటులోగ్రంబగు మోహనాస్త్రము వెసన్ శార్ఙ్గంబునం గూర్చిది
క్తటముల్ ప్రయ్యఁగ నార్చియేయ నది యుద్యద్వేగమై వచ్చి తాఁ
కుటయున్ మూర్ఛమ నావులింతలును నాకుంగూరి యంగంబు లా
రటముం బొందఁగ నేలవ్రాలి బలుమూర్ఛం బొందితిన్ గోమలీ!

ఆ. ఇట్లు నేను బడుట నీక్షించి మనమునఁ
గినుక డరఁ గొమరుఁడు కృష్ణుతోడి
యుద్ధమునకు వచ్చి హుంకారమాత్రాన
విఱిగిపాఱె సురలు వెఱఁగు పడఁగ. 176

వ. ఇ వ్విధంబునం గుమారుఁడు వాఱుట గనుంగొని యాదవశ్రేష్ఠుండు
పాంచజన్యంబు పూరించినఁ బ్రమథులు భయభ్రాంతులై కనుకనిం
బఱచి పురంబు సొత్తెంచుటయుం గోపారుణితనేత్రుండై యప్పుడు.

౭. మహనీయ హాటక మణిమయస్యందనం
బెక్కి దిక్కులఁ దేజ మక్కజముగఁ
గటకాంగుళీయక ఘనరత్నదీప్తుల
బాహుసహస్రంబు ప్రజ్వరిల్లఁ
బృథుల హేతివ్రాత భీషణద్యుతిజాల
మర్కమండలరుచి నతకరింప
భీషణ సముదగ్ర భేరీరవంబులు
బెరసి దిక్కులఁ బెనుబీఁట లెగయ

తే. బహుళ రథదంతి ఘోటక భటనికాయు
మెలమితోడను దనుఁగొల్వ బలుచలంబు
నెసఁగ హరిమీఁదవచ్చు కరీంద్రుమాడ్కిఁ
బురము వెలువడి బాణుండు హరి నెదిర్చె. 178

౮. ఇ వ్విధంబున దాఁకి య గ్గరుడవాహనుపై ననేక పరిఘ ప్రాస శూల తోమర ముసల ముద్గర భిండివాలాది శస్త్రాస్త్రంబులు పైపయిం గురియుటయు న మ్మహావీరుండు సహస్రధారంబగు సుదర్శనంబు ప్రయోగించుటయు నది,య య్యాయుధంబుల నీఱుగావించి య బ్బలిపుత్త్రుని భుజవన విచ్ఛేదనంబు గావించు న య్యవసరంబున. 179

౯. కైలాసమున నుండి కడువేగమున నీవు
చమదెంచి [57] యప్పుడు వినయ మెసఁగఁ
బ్రణమిల్లి యంజలి ఫాలంబుపైఁ జేర్చి
కృష్ణ! కేశవ! హృషీకేశ! పరమ
యనఘ! నీ నామ సహస్రస్తవంబును
బఠియించుచుండ నా భక్తి కీవు
మెచ్చి తొల్లి యు వర మిచ్చితి సౌభాగ్య
మెన్నఁడు బొలివోక యెసక మెసఁగ

57. హరిఁ గాంచి (తి-హై)

తే. నకట ! నా పతి సమ్మోహనాస్త్రనిహతిఁ
దమ్ము నెఱుఁగక మూర్ఛిల్లి యున్నవాఁడు
గాన న వ్విభుప్రాణంబు గాచి నన్ను
వెలయ రక్షింపు మిపుడని వేఁడుటయును. 1

క. విని కరుణాన్వితమతియై
యొనరఁగ హరి యు మ్మహాస్త్ర ముపసంహరణం
బొనరించుడు నప్పుడు నా
తనువునఁ జైతన్య మొదవి తగ మేల్కంటిన్. 1

వ. ఇట్లు తెలిసి సముత్థితుండనై య మ్మహాత్మ్నుం గనుంగొని ప్రా
జలినై యిట్లంటి. 1

సీ. కృష్ణ ! జగన్నాథ ! కేశవ ! పరమాత్మ !
కారణపురుష విగ్రహవిహార !
సర్వలక్షణయుక్త ! సర్వజగద్రూప !
త్రిగుణాత్మ ! యుద్భవ స్థితిలయేశ !
యీశ ! పరేశ ! సర్వేశ ! యార్తత్రాణ !
బ్రహ్మబోధక ! పరబ్రహ్మరూప !
సౌశీల్య గుణయుక్త ! షడ్గుణపారీణ !
వాత్సల్యసాగర ! వాసుదేవ !

తే. సకలభూతాత్మ ! జంగమస్థావరాది
రూపచైతన్య ! నిర్గుణరూపరహిత !
శుద్ధ బుద్ధస్వరూప ! విశుద్ధచరిత !
యర్థి నాకుఁ బ్రసన్నుండ వగుము కృష్ణ ! 18

వ. దేవా ! ప్రజ్ఞానవిజ్ఞానంబులును మేధాదృష్టి ధృతిస్మృతి మనీష
లును క్రతుకర్మ ఫలంబులును బ్రహ్మాది దేవతాసమూహంబులును
బంచభూతంబులును మిత్రామిత్ర స్వరూపంబులును భవత్స్వరూ
పంబుల నా యపరాధంబు సైరించి నన్నుం గరుణార్ద్రదృష్టిం
జూడుమని పల్కి మఱియు నిట్లంటి. 184

క. బలి సుతుఁడగు బాణాసురుఁ
డలయక నన్నుఁ బూజసేయ నమరత్వంబే
నలవడ వరమిచ్చితి నా
పలుకులు వృథగాకయుండఁ బంకజనాభా! 185

తే. నన్ను మన్నించి యతని ప్రాణంబు గావు
మని కృతాంజలి నగుటయు నా క్షణంబ
పాణియుగళంబుతో బాణుప్రాణ మునిచి
చక్ర మప్పుడ హరి యుపసంహరించె. 186

వ. ఇ వ్విధంబునం ద్రివిక్రమ చక్రధారావిదారిత బాహారణ్యుండై
బాణాసురుండు పుష్పితకింశుకంబునుం బోలెఁ జనుదెంచి యచ్యు
తునకు సాష్టాంగ దండప్రణామంబు లాచరించి తన పురంబునకుం
గానిబోయి. 187

మ. జనలోకాఢ్యుల రామకృష్ణులఁ దగన్ సద్భక్తిఁ బూజించి స
య్యన రత్నాభరణాదులన్ దగఁ బ్రియంబారన్ సమర్పించి య
య్యనిరుద్ధున్ విడిపించితెచ్చి యుషతో నందంద మ్రొక్కించి యి
ట్లనియెన్ దేవర! ప్రాఁతవాఁడ! నను నిత్యానంద రక్షింపవే. 188

వ. అని పలికి పితృ పితామహ ప్రపితామహాదు లగుటం బలి విరోచన
ప్రహ్లాదులం బేర్కొని వారలు భవద్దాసానుదాసు లగుటఁ దలఁపోసి
నన్నుఁ గృతార్థుం జేయుమని ప్రణమిల్లిన నతనిం గరుణించి
శుభముహూర్తంబున నుషానిరుద్ధుల నత్యంతవిభవంబునం బరి
ణయం బొనరించి య ద్దంపతుల దివ్యరథారూఢులం జేసి సంక
ర్షణ ప్రద్యుమ్నానిరుద్ధోషాసమేతుండై గరుడవాహనుండు ద్వారా
వతికిం జనుదెంచి సుఖంబుండె నంత. 189

క. అనిరుద్ధుండును నుషయును
గనకనివాసములఁ బ్రేమ గడలుకొనంగా
మనసిజలీలలఁ జెలఁగిరి
యొనయఁగ శచిఁ గూడి కొలుచు నింద్రుని భంగిన్. 190

వ. అని యిట్లు బాణాసుర కరహరణం బద్రిజ కెఱింగించి రుద్రుండు మఱియు నిట్లనియె. 191

పౌండ్రక తత్పుత్ర వధ :

సీ. అవనిని బౌండ్రకుం డనురాజు వారణా
శి పురంబు నేలుచు శిష్టనియతి
నవిముక్త తీర్థంబునందుఁ బండ్రెండేండ్లు
పంచాక్షరీ జపవరత గలిగి
మొగిఁ బునశ్చరణాంతమునఁ దన నయనంబు
వుచ్చి మత్పదములఁ బూజసేయ
నతని భక్తికి మెచ్చి యవనీశ వేఁడుము
నయ మొప్ప వరమిత్తు ననుఁడు బొంగి

తే. పూని యివ్వుడు వరమిచ్చెదేని నాకు
దేవదానవవరులచేఁ జావులేక
వాసుదేవుండునా ధర వాసికెక్క
విష్ణురూపమ్ము నా కిమ్ము విమలచరిత ! 193

చ. అనవుడు గోరినట్టి వర మాతని కిచ్చినఁ బుండరీకలో
చనములఁ బద్మశంఖ ఘనచక్ర గదాఢ్య చతుర్భుజంబులం
గనదురు పీతవస్త్ర ఘనకౌస్తుభకుండల సత్కిరీట హా
రనిచయము న్వెలుంగ నతిరమ్యతఁ గృష్ణునిమూర్తి దానయ్యె.

వ. ఇ వ్విధంబునఁ గృష్ణుని చిహ్నంబులు గలిగి యతండు వాసు దేవ నామంబుతో నఖిల జగంబునందునుం జరించుచుండ నొక్క నాఁడు నారదుం డతనిపాలికిం జని పూజితుండై యిట్లనియె. 194

ఆ. నీవు ధాత్రి వాసుదేవుఁడ నని గర్వ
మునఁ జరించె దిచట వినుము ద్వార
వతి నివాసుఁ డతఁడు వాసుదేవుఁడు గాక
నీకు నట్టిపేరు నిక్క మగునె. 195

క. అతని నోర్వక నీ కీ
ఖ్యాతియు లభియింప దనుచుఁ గమలజతనయుం
డా తలఁ జనుటయుఁ బౌండ్రుం
డాతతమగు సేనఁగూర్చి యతి రభసమునన్. 196

వ. గరుడపతాకాభిరామ రథారూఢుండై చటుల [58] తురంగ మాతంగ శతాంగ సంకులంబగు నేకాక్షౌహిణీ బలపరివృతుండై ద్వారకా పురంబు నిరోధించి విడిసి కృష్ణకడకు దూతం బుచ్చుటయు వాఁడును న మ్మహాత్ము సన్నిధికిం జని [59] యతని వాక్యంబుల నిట్లనియె. 197

మ. విను కంసాంతక ! కాశికాపతి మహావీరుండు పౌండ్రుండు [60] పెంపునఁ దేజంబున వాసుదేవుఁ డనఁగాఁ బొల్పొందు ని ద్ధాత్రిలో
జనునే యిద్దఱు వాసుదేవు లనినిన్ సాధింప నీ పట్టణం
బునకున్ వచ్చినవాఁడు నీ వతనితోఁ [61] బోరాడవే కేశవా ! 198

క. అని పలుకుటయును వానిం
గనుఁగొని కృష్ణుండు క్రోధకంపితమతియై
వినతాసుతవాహనుఁడై
చనుదెంచెం బౌండ్రుతోడి సమరంబునకున్. 199

వ. ఇ ట్లరుగుదెంచి యేకాక్షౌహిణీ బలసమేతుండును శంఖ చక్ర గదా పద్మహస్త చతుష్టయుండును కిరీట కుండల కౌస్తుభాలంకృతుండును గరుడపతాకాభిరాముండును నగు నతనిం గనుంగొని. 200

క. హరి శార్ఙ్గ మందుకొని ని
ష్ఠుర లయకాలాగ్ని తుల్య సునిశితశరము
ల్దొరగించి వాని సేనం
బరువడి నిమిషంబులోన భస్మము చేసెన్. 201

58. భట తురంగ రథాంగ (ము)
59. జని యిట్లనియె (ము) 60. పేపున (ము)
61. బోరాడవే రావనా (ము)

వ. ఇవ్విధంబున నక్షౌహిణీబలంబు మడియించి. 202

చ. మఱియొక యమ్ము పుచ్చుకొని మాధవుఁ డొక్కట శంఖచక్రము
ల్గిఱికొన వానిచేతు లవలీలను నాలుగు ద్రుంచివైచి చి
చ్చఱపిడుగట్లు మ్రోయు బలు చక్రమునం దల ద్రెవ్వ నేయుడు
న్వలు కిరీటకుండల[62]ఘనద్యుతితో నెగసెన్ వియద్గతిన్. 203

వ. ఇట్లెగసిన పౌండ్రుమస్తకంబు మహోల్కాపాతంబై వెలుంగుచు గగనంబునం బఱచి కాశీపురంబున నతని యంతఃపురంబునం బడుటయుఁ దత్పురజనంబు లందఱు భయభ్రాంతచిత్తులై కనుంగొని యిదియేమి యనుచుండిరంతఁ బౌండ్రుండు వాసుదేవుచేత నిహతుం డగుట యెఱింగి. 204

సీ. తమతండ్రి మస్తము తప్పకచూచి య
తని తనూభవుఁడగు దండపాణి
యత్యంతకోపుఁడై యవిముక్తమున కేగి
యతినిష్ఠతోఁ బురోహితులఁ గూర్చి
కడఁగి మహేశ్వర క్రతుకర్మ మొనరించి
యనిశంబు వేల్వ న య్యగ్నివలన
నుదయించెఁ గృత్తి మహోగ్రకాలానలా
భీలాననంబును శూల ఖడ్గ

తే. హస్తము ల్దీప్తపింగ జటావళియును
భస్మదీప్తాంగకములుఁ గపాలరుండ
మాలికలుఁ బూని భీషణోత్తాలలీల
మొనసి చనుదెంచి యా రాజు మ్రోల నిలిచె. 205

వ. ఇవ్విధంబున నుద్భవంబైన కృత్తి యఖిల జగద్భయదంబుగాఁ బొడసూపినఁ బౌండ్రపుత్త్రుండు దానిం గనుంగొని యఖిల యాదవ పుత్త్రదారసహితంబుగాఁ గృష్ణు వధియించి రమ్మని పనుచుటయు నది యా క్షణంబ. 206

---

62. మినద్యుతితో (ము)

తే. ప్రళయదంభోళిశతకంబు పగిదిఁ బెలుచ
దిక్కు లదరంగ నార్పుచు నక్కజముగ
నతిభయంకరముగ ద్వారపతికి వచ్చి
నచటి జనులెల్లఁ బొడగని యదరిపఱవ. 207

వ. అప్పుడు. 208

క. ఎఱమంటలు వెస నుమియుచుఁ
బఱతెంచిన కృత్యఁ జూచి పంకజనాభుం
డుఱఁ భయమందు జనముల
వెఱవకుఁడని యాదరించి వీరత మెఱయన్. 209

సీ. అత్యంత భయద సహస్రారయుక్తంబు
నతితీవ్రఘోర శస్త్రాస్త్రమయముఁ
బ్రళయార్కకోటి ప్రభాభాసమానంబుఁ
బ్రకటశస్త్రాస్త్ర దురాసదంబు
నతులిత శతయోజనాభోగమును సర్వ
భూతసేవితమును భూతయుతముఁ
బ్రణవసంయుతమును బ్రత్యక్షరాక్షస
క్షయకారణము నగు చక్ర మపుడు

తే. కినిసి యా కృత్యపైఁ బ్రయోగించుటయును
వెఱయు వైశ్వానరప్రభ వెలుఁగవచ్చు
నమ్మహాస్త్రముఁ గని కృత్య బమ్మరించి
వెఱచి పిఱుసని వినువీథిఁ బఱచె మరలి. 210

వ. ఇవ్విధంబునం బఱచి యమ్మహేశ్వరశక్తి వారణాశికిం జని
దండపాణినగరు ప్రవేశించుటయును సుదర్శనంబు దాని వెను
వెంటనే చని కృత్యగర్భంబగు పౌండ్రకసుతుని సుత బంధు
మిత్రసమేతంబుగాఁ గాశీపుర హర్మ్య ద్వార తోరణసహితంబుగా
భస్మంబు చేసి సకల మునిదేవస్తోత్రంబులు చెలంగ నమ్మహా
స్త్రంబు క్రమ్మఱ ద్వారావతికిం జని కృష్ణహస్తంబు నలంకరించె
నని పౌండ్రక తత్పుత్ర కృత్యాహరణం బంబిక కెఱింగించి త్రి
పురాంతకుండుమఱియు నిట్లనియె. 211

క. వినుము చరాచర గురుఁడగు
వనజాక్షుఁడు మనమునందు వాంఛ దనరఁ బెం
పున నింద్రప్రస్థపురం
బునకుం జనుదెంచెఁ బాండుపుత్త్రుల కడకున్. 212

జరాసంధవధ :

వ. ఇట్లు చని వారలచేత సత్కృతుండై ధర్మనందనునకు రాజసూయ
యాగబుద్ధి పుట్టించి దిగ్విజయంబు సేయ నుపక్రమించి. 213

సీ. సమరోగ్రుఁడగు జరాసంధుండు ధాత్రిలో
నఖిల రాజన్యుల నాజినోర్చి
మచ్చరంబునఁ బట్టితెచ్చి తాఁ జెఱనిడి
పాపంబు దలఁపక బలిమి మెఱసి
కెలనికి భయముగాఁ గృష్ణచతుర్దశి
నెలనెల నొక్కనిఁ బిలుకుమార్చి
భైరవప్రీతిగా బలి యొనర్చుట విని
వానిఁ జంపింపఁగ వలను దలఁచి

తే. భీమపార్థులఁ దోకొని పెంపుమెఱయ
నతని నగరికి నతిథులై యరుగుటయును
నాతఁ డెదురేగి యర్ఘ్యపాద్యాది పూజ
లిచ్చి చేతుల మొగిడించి యిట్టులనియె. 214

క. ఎచ్చోటనుండి యిచటికి
విచ్చేసితి రిపుడు వేదవిదులగు మీమీ
[63] యిచ్చల వచ్చు ధనంబే
విచ్చెద నను వేఁడుఁ డనుడు నెల నవ్వొలయన్. 215

వ. వాసుదేవుం డతని కిట్లనియె. 216

---

63. యిచ్చగు ధనము ల్వలసిన (హై),
యిచ్చలకు వచ్చు ధనమే (తి)

ఉ. ఏ వసుదేవనందనుఁడ నీతఁడు భీముఁడు వీఁడు పార్థుఁడౌ
భూవిదితుండనైన నినుఁ బూని వధింపఁగ నిందురాక మా
మూవురలోన నొక్కరు నమోఘబలాఢ్యుని నేరికొమ్ము వాఁ
డే విధి మల్లయుద్ధమున [64] నప్పుడ నిన్నని నోర్చు నావుడున్.

క. విని నవ్వుచు మగధాధిపుఁ
డనిలాత్మజుఁ గోరికొనుడు నాయితమై పెం
పున న య్యిద్దఱు మదవ
ద్ఘనదంతావళ యుగళముగతి నుద్ధతులై. 218

వ. అత్యంత భీమంబుగా భీమజరాసంధులు మల్లయుద్ధప్రకారంబునం
బెక్కువిన్నాణంబులు మెఱయుచు నొండొరులకు [65] వట్రవడక
దిక్కులు పిక్కటిల్ల నార్చుచు చలంబులు దింపక యిరువదియే
నహోరాత్రంబు లుడుగక యుద్ధంబు సేయునెడ వాయునందనుం
గనుంగొని గోవిందుం డిట్లనియె. 219

ఆ. ఇన్నిదినము లయ్యె నిటు నీవు పోరెద
వింతకెంత బలియుఁ డింతయేల
పవనపుత్త్ర! వీనిపట్టి పాలార్పక
చిందువందు చేసి చీఱవైవు. 220

చ. అనవుడుఁ గృష్ణుఁ జూచి యనిలాత్మజుఁ డబ్బలుఁ బట్టి త్రిప్పి గ్ర
క్కన [66] ధరవైచి త్రొక్కి కడకా లొకకేల నిఱిచియెత్తి వే
[67] చెనటఁగనీక మున్ను జరచే నదుకైన శరీరమంతయున్
బనుపడ రెండువ్రయ్యలుగఁ జీపి రిపుం [68] బరిమార్చి నార్చుచున్.

---

64. నిప్పుడు నిన్ను జయించు నావుడున్ (హై)
65. పట్టుబడక (తి-హై)
66. బడవైచి (హై)
67. చనవగనీక (ము-యతిభంగము)
68. బరిమార్చి యార్చుచున్ (ము)

వ. ఇవ్విధంబున నఖిల జగద్ద్రోహియగు జరాసంధుని వాయుపుత్త్రు చేత నిహతుం గావించి మధుసూదనుం డతనిచే నిరుద్ధులగు రాజ లోకంబునెల్ల విడిపించుటయు వారలు భీమార్జునుల దీవించుచుం దమ తమ నివాసంబులకుం జనిరి కృష్ణుండు నమ్మగధదేశంబున కతనిపుత్త్రు నభిషిక్తుం జేసి భీమార్జునసహితుండై మరలి యింద్ర ప్రస్థ పురంబునకుం జనియె నయ్యవసరంబున. 222

శిశుపాల దంతవక్త్రుల వధ :

సీ. ధర్మతనూజుండు ధరణిపైఁ గల విప్ర
రాజలోకమునెల్ల రాజసమున
రప్పించి శుభవేళ రాజసూయాధ్వరం
బర్థిఁ జేయుచు భీష్ము ననుమతమున
నగ్రపూజావిధి హరికి నిచ్చుటయును
జననాథులందఱు సంతసిల్లఁ
జేదిభూపతి యగు శిశుపాలుఁ డెంతయుఁ
గోపించి మదమున నేపురేఁగి

తే. యగ్రపూజకు గోవిందుఁ డర్హుఁ డగునె
యనుచు ధర్మజు నిందించి యంతఁ బోక
కృష్ణుఁ గనుఁగొని భయమేది కెరలి పెక్కు
ప్రల్లదంబులు భర్జించి పలుకుటయును. 223

చ. కనుఁగొని పద్మనాభుఁ డతిగాఢతరంబగు చక్రమెత్తి య
మ్మనుజవరేణ్యు పై వ సముదగ్రత మింటను మింటనంట స
య్యనఁ జని రాజలోకము భయంపడ వాని శిరంబు ద్రుంచె న
య్యనిమిష సిద్ధకోటి వెఱఁగంది జయధ్వని సేయుచుండఁగన్.

వ. ఇవ్విధంబున హరిచేత నిహతుండై శిశుపాలుండు జన్మత్రయా వధి యగుటయు దివ్యశరీరుండై వరమపదంబునకుం జని విష్ణు సాలోక్యంబున వసియించెఁ గృష్ణుండునుం బాండవులందో డ్కొని తన పురంబునకు వచ్చె నంత. 225

క. తమ యన్న కృష్ణుచేతను
సమయుట విని రోష మొదవ సబలుండై యు
ద్యమలీల దంతవక్త్రుఁడు
సముదగ్రత మధురమీఁదఁ జనుదెంచె వడిన్. 226

వ. ఇట్లు శిశుపాలానుజుండు మధురపై విడియుట విని వాసుదేవుండు రథారూఢుండునుం జక్రాది సాధనసమేతుండునునై చనుదెంచుటయు నతనిం గనుంగొని చేదిసైన్యంబు లనేక శస్త్రాస్త్రంబులు పైఁ గురిసిన. 227

మ. హరి లీలాగతి కార్ముకంబు గొని యుద్యత్తీవ్రనిర్ఘాత ని
ష్ఠురకాండంబులు నించి వారల శరస్తోమంబు వారించి చె
చ్చెరఁ దత్సేనల రూపుమాపుటయు రాజీవాక్షు నీక్షించి య
ద్ధరణీనాథుఁడు వచ్చెఁ బోరికి సముద్దండ ప్రచండాకృతిన్. 228

తే. ఇట్లు తలపడి మనమున నీసు మిగిలి
తొడరి గోవింద దంతవక్త్రులు చెలంగి
యొక్క రాత్రియుఁ బగలు నొండొరుల మిగిలి
వివిధగతిఁ బోరి రమరులు వెఱఁగుపడఁగ. 229

క. ఇత్తెఱఁగునఁ బోరుచు హరి
చిత్తంబునఁ గినుకబొడమఁ జైద్యునితల యు
ద్వృత్తి [69] గద నడవ నాతఁడు
నెత్తురు గ్రక్కుచును గెడసి నేలకు వ్రాలెన్. 230

వ. ఇట్లు గతప్రాణుండై దంతవక్త్రుండు విష్ణుసాయుజ్యంబు వడసి దివంబునకుం జనియె నట్లు సనకాదుల శాపంబున జయవిజయులు మూఁడు జన్మంబుల నవతరించి విష్ణునిహతులై తత్ప్రసాదంబునం బరమయోగి గమ్యంబగు పరమవ్యోమంబునకుం జని నిత్యముక్తులై సుఖించుచుండి రిట్లు దంతవక్త్రునిం బరిమార్చి యమునానది యుత్తరించి. 231

69. నడుపంగ (ము)

క. నందయశోదల గోపి
సందోహముఁ జూచు వేడ్క సందడిగొనఁగా
నందవ్రజంబునకు గో
విందుఁడు చనుదెంచె నధికవిభవం బెసఁగన్. 232

శ్రీకృష్ణుండు నందగోపాలాదులకు ముక్తి నొసంగుట :

వ. ఇట్లు వచ్చిన నందకుమారుని నెదుర్కొని తోడ్తెచ్చుటయుఁ గృష్ణుం డందఱకుం దగినభంగి సంభావనంబులు చేసి యశోదానందులను గోపవృద్ధులను గౌఁగిలించుకొని యనేక మణిమయాభరణ కనకాంబరాదులం దృప్తి సలిపె నంత. 233

తే. చెలఁగి యందఱు విందులు సేయుచుండ
నిష్టభోజనములఁ దృప్తి యొసక మెసఁగ
వల్లవీతతిఁ దొల్లింటి [70] వలెను దోఁప
నందఱకు నన్ని [71] రూపు లొయ్యన ధరించి. 234

క. బృందావనతరువులఁ గా
ళిందీపులినములఁ బెక్కులీలాగతు లిం
పొందఁగఁ బరిపరిరీతులఁ
గందర్పక్రీడఁ దనిపెఁ గమలాక్షుఁ డొగిన్. 235

వ. ఇవ్విధంబున మాసద్వయం బందుండి పయనంబగు వాసుదేవుం గనుంగొని నందాదివృద్ధులు గోపగోపీ సహస్రంబులు నత్యంత దుఃఖాక్రాంతులై యమ్మహానుభావున కిట్లనిరి. 236

ఆ. అనఘ కృష్ణ ! మమ్ము నందఱ నిబ్భంగి
విడిచిపోయె దిచట నడవిలోన
నిన్నుఁ బాసి యొక్క నిమిషంబు నోర్వలే
మెఱుఁగఁ జెప్పు మాకు నెద్ది తెరువు. 237

70. వడువు దోఁప (తి-హై)
71. రూపములై తనర్చి (తి-హై)

క. అని వేడుకొనుడు వారలఁ
గనుఁగొని కృష్ణుండు కరుణ గడలుకొనంగా
దనలోకము నందవ్రజ
జనులకు నందునకు నిచ్చె సంప్రీతి మెయిన్. 238

వ. ఇట్లొసంగుటయుం బుత్త్రదార సమేతులగు గోపగోపీజనంబులును బశు పక్షి మృగాది జంతుసమూహంబును గృష్ణప్రసాదంబునం దమ తను శరీరంబులు విడిచి దివ్యశరీరంబులు దాల్చి మణివిమానారూఢులై బ్రహ్మాదులకు నగమ్యంబగు విష్ణులోకంబునకుం జనిరట్లు నందవ్రజ నివాసుల నిత్యముక్తులఁ గావించి వసుదేవనందనుం డనేక మునిగణస్తూయమానుండై ద్వారావతికిం జని సకల యాదవసేవితుండును షోడశసహస్రనారీ పరివృతుండునై బహుప్రకారంబులం గ్రీడించుచుండె నంత నొక్కనాడు. 239

శ్రీకృష్ణుండు కుచేలుని కైశ్వర్యం బొసంగుట :

సీ. బలరామకృష్ణుల బాలసఖుండును
విప్రుండుఁ గేవల వేదమూర్తి
యత్యంత కృపణాఢ్యుఁ డతిజీర్ణమలిన వ
స్త్రుఁడు జీర్ణకేశుఁడు దురితరహితుఁ
డతిభక్తితోడ జొన్నటుకులు పిడికెఁడు
చినిఁగిన కొంగునఁ జెనయ ముడిచి
మడఁచి చంకిట నిడి యెడనెడ నిల్చుచు
ద్వారకాపురికి నేపార నేగి

తే. వఱలు రుక్మిణినగరికి వచ్చి యచట
విష్ణుఁ డుండఁగఁ జొచ్చి తా వెఱచియున్న
యతని కెదురేగి యడుగుల కర్థి నెఱఁగి
తోడుకొనివచ్చి సంప్రీతితోడ శౌరి. 240

తే. పారిజాతంపుఁ బువ్వులపాన్పుమీఁద
నతఁడుఁ దానును గూర్చుండి యంగమెల్ల
[72]నదఁక నిట్టట్టు ననువొప్ప నొడలు పుణికి
యుల్లసవ్వుచు సేమంబు లడిగె నంత. 241

తే. కనక కలశంబుతోడఁ బావనజలంబు
దెచ్చి రుక్మిణి యమ్మహాదేవు నడుగు
లల్లనల్లనఁ గడిగి యర్ఘ్యార్చనముల
భక్తిగావించి యమృతాన్న [73] పానములను. 242

వ. అతనికిం దృప్తి [74] యావహించె వాసుదేవుండు సకర్పూరతాంబూ
లంబును బెట్టించి. 243

తే. అతని కొంగున ముడిచిన యాపనాళ
పృథుకముల మూట విడిపించి ప్రేమతోడ
సతివలకుఁ బెట్టి తానును నారగించి
యతనిఁ బొమ్మని యనిచె మురాంతకుండు. 244

వ. ఇవ్విధంబున వీడ్కొలిపినం జనిచని యవ్విప్రుండు తనమనం
బునఁ గృష్ణు నుద్దేశించి. 245

ఉ. పుట్టుగు దెల్పుకొన్న గతిఁ [75] బూని సఖుండని చూడవచ్చినన్
వట్టి ప్రియంబులాడి వరివంటక మించుక పెట్టఁగాని నా
యొట్టిన లేమిఁజూచి తడి [76] యొత్తుల దోవతియైన నీడ యే
పట్టునఁ బేదవారలకు బాంధవు లెక్కడివారు చూడఁగన్. 246

72. గనంగ నట్టిట్టు చలియింప నొడలు పుణికి
(ము-యతిభంగము)
73. పానకముల (ము)
74. గావించి (తి-హై)
75. పూర్వ (తి)
76. యొత్తిన దోవతులైన నియ్యడే (హై)

వ. అని విచారించుచుఁ దన పురంబునకుం జనుదెంచునప్పుడు నిజ గృహం బనేక ధనధాన్యాది వస్తువిస్తారంబును దాసదాసీజనసమ్మర్దంబును నత్యంత సంవిధానంబునునై కొలుపారుటం గనుంగొని యింతయుఁ గృష్ణుని ప్రసాదంబ యని తలంచుచు న వ్విప్రుండు నిజభార్యాసమేతుండై లలితవస్త్రాభరణ గంధమాల్యాలంకృతుండై యిష్టోపభోగంబు లనుభవించుచు ననేక యాగంబులు చేసి బహుపుత్త్రసమేతుండై యుండి కాలావసానంబున విష్ణుపద ప్రాప్తుండయ్యె న య్యవసరంబున. 247

భారతకథాసంగ్రహము :

సీ. పరమపావనులగు పాండునందనులకు
దుర్యోధనుఁడు గడు దుష్టబుద్ధి
నపకార మొనరించి కపటజూదం బాడి
యవనియు రాజ్యంబు నపహరించి
వెడలించుటయు వార లడవులఁ బండ్రెండు
సంవత్సరంబులు సలిపి విరటు
పురమున నొకయేఁడు నరు లెఱుంగకయుండ
వర్తించి య ప్పాండువరుని పాలు

తే. తనకు నిమ్మని వేఁడంగ ధార్తరాష్ట్రుఁ
డవనిపాలిక తగవేది యాగ్రహించి
ధరణిరాజుల నెల్ల నుద్ధురతఁ గూర్చి
యుద్ధమున వారినోర్వంగ నుత్సహించె. 248

వ. ఇట్లు సమరసన్నద్ధుండై యేకాదశాక్షౌహిణీ సంఖ్యగల చతురంగ బలంబులతోఁ బన్నుటయును ధర్మనందనుండు నిజానుజులగు భీమార్జున నకుల సహదేవులను సాత్యకి విరాట ద్రుపదాది బంధుమిత్త్ర జనంబులను నానాదేశరాజన్యులం గూర్చి యేడక్షౌహిణుల బలంబులతో మోహరించె న య్యవసరంబున. 249

ఆ. పాండుసుతులతోడి బాంధవంబునఁ గృష్ణుఁ
డర్జునునకు సూతుఁడై కడంగి
యతనియందుఁ దన మహాశక్తి యంతయు
నునిచి భారతాజి యొనరఁ జేసి. 250

మ. ధరణీభార మణంపఁ బూనిన మహాధన్యుండు కృష్ణుండు దాఁ
బోరి దుర్యోధన పాండునందనులకుం బోరాట గల్పించి సు
స్థిరపుణ్యస్థలమై వెలింగెడు కురుక్షేత్రంబునం దాజిలో
నిరువాగుం బరిమార్చి నిల్పెఁ దన నేర్పొప్పార నబ్జాననా! 251

వ. ఇవ్విధంబున భీష్మ ద్రోణ కర్ణ దుర్యోధన దుశ్శాసన విరాట ద్రుపద ధృష్టద్యుమ్నాది యోధవీరసహితంబుగా నష్టాదశాక్షౌహిణీ బలంబు మడియించి తద్రాజ్యంబున ధర్మనందను నభిషిక్తుం గావించి సంతుష్టాంతరంగుండై ద్వారకాపురంబునకుం జనుదెంచి సుఖంబుండె నంత నొక్కనాఁడు. 252

శ్రీకృష్ణార్జునులు విప్రకుమారులఁ బునరుజ్జీవితులుగఁ జేయుట :

క. ఏ నారేఁడుల ప్రాయము
వాని మృతుఁడైన తనయు వారకగొని వి
ద్యానిధి బ్రాహ్మణుఁ డొక్కఁడు
తా నేడ్చుచు వచ్చెఁ గృష్ణు ద్వారంబునకున్. 253

వ. ఇట్లు చనుదెంచి తనయు కళేబరంబు తద్ద్వారంబున డించి హాహాకారం బెసఁగ నాక్రందించుచు నవ్విప్రుం డిట్లనియె. 254

ఉ. అక్కట! పేద[77] పాఱుఁడ నిజాత్మజు లేవురు మున్న చావఁగా
నొక్కఁడు తక్కియున్న నితఁడూఁతగ దుఃఖము నిస్తరింపఁగా
నక్కటికంబు మాలి విధియాఱడి నే డిటు చేసె నింక నే
నెక్కడఁ జొచ్చువాఁడఁ గమలేక్షణ! యీ సుతుప్రాణ మెత్తవే.

77. బ్రాహ్మణుఁడ నాత్మజు లేవురు (హై)

క. అని పలుకు విప్రుమాటలు
వినియును హరి యూరకుండె వేగమె యవ్వే
ళను యర్జునుఁ డరుదెంచెను
మున మఱఁగ వాసుదేవు మందిరమునకున్. 256

వ. చనుదెంచునప్పుడు తద్ద్వారంబున మృతబాలకు నెత్తుకొని యేడ్చుచున్న బ్రాహ్మణుం గనుంగొని కరుణాయత్తచిత్తుండై యర్జునుండు యిదియేమి యని వృత్తాంతం బంతయుఁ దెలియ నడిగి యవ్విప్రున కిట్లనియె. 257

క. నీ కొడుకు ప్రాణమెత్తెద
శోకం బడి నమ్ముఁ జూడు సువ్రత యని సు
శ్లోకుఁడు సంజీవని మం
త్రాకలిత శరంబులేసె నబ్బాలునిపై. 258

వ. ఇట్లు సంజీవని మంత్రాభియుక్తంబులగు దివ్యబాణంబుల నబ్బాలుండు లబ్ధజీవుండు గాకుండుటం గనుంగొని పృథాపుత్త్రుండు వృథాప్రతిజ్ఞుండును నిర్విణ్ణహృదయుండును నై బాణాసనంబు విడిచి ప్రాణపరిత్యాగంబుసేయ నుద్యుక్తుండగు నెఱింగి యంతఃపురంబు వెలువడి చనుదెంచి కృష్ణుండు బ్రాహ్మణుం గనుంగొని.

క. చచ్చిన తనయుల మరలం
దెచ్చెదనని యూఱడించి దీనుండగు వి
ప్రచ్చుని నాశ్వాసోక్తుల
నచ్చపల ముడిగించి యా మురాంతకుఁ డెలమిన్. 260

తే. అతఁడు దాను దార్క్ష్యవాహనము నెక్కి
ఘనపథంబున విష్ణులోకమున కరిగి
యచట మణిమయ దివ్యసింహాసనమునఁ
బొల్చు నారాయణుని లోకపూజ్యుఁ గనియె. 261

వ. ఇవ్విధంబున లక్ష్మీసంయుక్తుండగు నద్దేవునిం గనుంగొని కృష్ణార్జునులు కృతప్రణాములు అగుటయు నప్పరమేశ్వరుం డుభయ

బాహుల నిరుపురం గౌఁగిలించుకొని యాగమన ప్రయోజనం బడిగినఁ గృష్ణుం డిట్లనియె. 262

ఆ. వేదవేద్య ! యొక్కవిప్రుండు నిఱుపేద
యాతని తనయు లేగు రంతరింప
వారి మరలఁ దెచ్చువారమై నిన్నుఁ గొల్వ
వచ్చినార మనుడు వారిఁ జూచి. 263

క. నారాయణుండు దయఁ బెం
పారంగ న విప్రసుతుల న య్యౌవయసుల్
గూరినవారల నాక వి
హారుల మరలంగ దెచ్చి హరి కర్పించెన్. 264

తే. విబుధలోకంబునందున్న విప్రసుతులు
వచ్చుటయు వారిఁ జేకొని వనజనయనుఁ
డ మ్మహామూర్తి వీడ్కొని యర్జునుండు
దాను న బ్బాలకులఁ గూడి తార్క్ష్యు నెక్కి. 265

వ. అనేక దేవగణస్తూయమానుండై ద్వారకానగరంబునకుం జనుదెంచి మృతుండైన విప్రబాలుండు సచేతనుండై కూర్చుండం గనుంగొని కృష్ణుండు తన తెచ్చిన కుమారుల నేవుర నా బ్రాహ్మణునకు నిచ్చుటయు నతండు సంతుష్టాంతరంగుండై కృష్ణార్జునుల దీవించుచుం జని పుత్రదారసమేతుండై సుఖంబుండెఁ బార్థుండు నిర్వర్తితప్రతిజ్ఞుండై వాసుదేవు వీడ్కొని యింద్రప్రస్థపురంబునకుం జని సుఖంబుండె నంత. 266

సకలయాదవ సంక్షయాది కథనము :

తరువోజ.

హరికి షోడశసహస్రాంగనలందు
నయుతాష్టసంఖ్యల యాత్మసంభవులు
పరువడి నుదయించి బలగర్వితులును
బహుదారయుతులును బహుపుత్రపౌత్ర

పరివృతులుగ వారి బలఁగంబు సంఖ్య
బ్రహ్మకునైన నేర్పడ లెక్కపెట్టఁ
దరముగాఁ దిట్టి సంతానంబు కలిమిఁ
దామరసాక్షుండు దనరెను నపుడు. 267

వ. మఱియుసుం బ్రద్యుమ్నాదులగు రుక్మిణీతనయులును వారిపుత్ర
పౌత్రులును సంకర్షణ సాత్యకి కృతవర్మాదులగు యాదవవీరులును
వారి కుమారవర్గంబును నసంఖ్యంబై యుండునట్టి సమూహంబు
పృథివికి భారం బగుట యెఱింగి కృష్ణుండు విచారించుచుండె
నంత నొక్కనాఁడు. 268

సీ. యమునాతటంబున నఖిల యాదవులును
సంతతక్రీడలు సలుప నచటఁ
దపము సేయుచునున్న ధన్యుఁ గణ్వునిఁ గాంచి
య కుమారులు నవ్వులాటకందు
సాంబుని స్త్రీరూపసంపన్నుఁ గావించి
ముసలంబు గడుపున మోఁపి మీఁదఁ
జెక్కుచీరలు చుట్టి నెక్కొన్న గర్భిణి
యగు భంగిఁ గావించి య మ్మునీంద్రు

తే. నడుగులకుఁ జాగి మ్రొక్కించి యయ్య మాకుఁ
దెలియ నానతియీవె యీ తీగెఁ బోఁడి
కూఁతు గాంచునో యటుగాక కొడుకుఁ గనునొ
యనుచుఁ బ్రహసింప న మ్మౌని యాత్మఁ [78] గనలి. 269

క. ఈ కృత్రిమసతి యిప్పుడు
మీ కులమునకెల్లఁ దాన మృత్యు వనంగా
దూఁకొని ముసలముఁ గనునని
సాకతమతి వారి కతఁడు శాపం బిచ్చెన్. 270

78. నలిగి (హై)

వ. ఇవ్విధంబున శపించిన వార లందఱు భయభ్రాంతస్వాంతులై కృష్ణు కడకుం జని శాపప్రకారం బెఱింగించిన నమ్మహాత్ముండు ముసలంబు చూర్ణంబు గావించి యమునాహ్రదంబునం జల్లించినం ద చ్చూర్ణబీజంబులు వజ్రమయంబులగు నంభోజంబులై యుద్భవించెం గనిష్ఠాంగుళప్రమాణ ముసలశేషాయస శకలంబ మ్మడుఁగున నిక్షేపించిన. 271

క. దాని నొకమీను మ్రింగుడుఁ
బూనిక జాలకుఁడు నాఁగ బోయయొకం డా
మీనుంబట్టి త దుదరము
లో నా శకలంబుఁ గాంచి లోలుపబుద్ధిన్. 272

క. ఆ యుక్కుఁ దునుక తనకును
సాయకమౌఁగఁ జేసి యెఱుకు చరియింపంగా
నాయెడ యాదవు లొకి నా
డాయతమతిఁ గృష్ణసహితులై కడు వేడ్కన్. 273

వ. బలభద్ర ప్రద్యుమ్నా నిరుద్ధ సాత్యకి చేకితాన కృతవర్మాదులగు యాదవు లందఱును సముద్రతీరంబునకు జాతరసేయు నెపంబునం జని యచ్చట. 274

చ. బహువిధ దివ్యపానములు భక్ష్యసమూహము మాంసరాసులు
న్విహిత మహోపహారములు పేయువిధంబుల నాని తృప్తులై
సహజవివేకము ల్దొలఁగి సంతస మందుచుఁ జొక్కి యయ్యదూ
ద్వహులు చరించి రెంతయు ముదంబున నాసవపానమత్తులై.

చ. పలుకులఁ దొట్రుపాటుపడఁ బొలుచు నాడుచుఁ [79] బేర్మిమర్మముల్
పలుకుచు నొండొరుం గడపఁబొలుచు నంబుధి నీఁదులాడుచున్
జలములు మీఁదజల్లుచును జక్కన నోళులువెట్టి చీరుచున్
మలఁగక పెద్దపిన్న యను మన్నన లేమితి క్రీడ సల్పుచున్. 276

79. బేర్పి (తి-ప్రై)

వ. ఇవ్విధంబునఁ దమ్ముఁ దా మెఱుంగక మాచ్ఛరంబునం బెచ్చు పెఱిగి పయోజనాళంబులు పెఱుకుకొని యొండొరులఁ గలియం బెరసి వ్రేట్లాడుసమయంబున నవి వజ్రసన్నిభంబులై తాఁకుటయు నన్యోన్య ప్రహరణంబుల నంగలు జర్జరీభూతశరీరులై ప్రాణంబులు విడిచి రివ్విధమున మూఁడుకోట్ల యాదవవీరులును విగత శరీరులై దివ్యదేహంబులు దాల్చి విష్ణుపదప్రాప్తులై రట్టియెడ.

శ్రీకృష్ణ నిర్యాణాది వృత్తాంతము:

సీ. అన్నలు దమ్ములు నత్యంతమిత్రులుఁ
దనయులు మనుమలు ననుఁగుఁ జెలులుఁ
గలవారలెల్ల నొక్కటఁ దమలోఁ బోరి
మృతులౌట చూచి యచ్యుతుఁడు పురికి
నరుదెంచుచును దస్సి తెరువున బహులతా
సంవృతంబైన వృక్షంబుక్రిందఁ
బద్మాసనస్థుఁడై పరమాత్మ రూపంబు
దాన కావున నొండుతలఁపు లుడిగి

తే. దివ్యభోగాఢ్యుఁడై యాత్మఁ దెలిసి నిలిచి
వాయువులనెల్ల బంధించి వలను మెఱసి
బ్రహ్మపదమున వడిపించి ప్రకృతిఁ గనువు
విడువ నుంకించుచున్న య వ్వేళయందు. 278

తే. జాలకుండము వ్యాధుఁ డచ్చటికి వేఁట
వచ్చి పొదగాంచె బహులతావలిఁ బెనంగి
యున్న పొదలోన జానువు లూఁచిపొలుచు
నబ్జచక్రాంకితంబగు హరిపదంబు. 279

క. కని యాతఁడు మృగపోతం
బను తలఁపున ముసలశేషమగు బాణము శిం
జినిఁ గూర్చి యేయ హరిపద
మున వెలయఁగ నాటి పెలుచ [80] మున్నొకని వెడలెన్. 280

---

80. నవ్వల (ము-యతిభంగము)

వ. ఇట్లు సకలయాదవ విధ్వంసకారణంబగు ముసలశేషాంబకంబు ద
చ్చరణంబు గమియ నాటుటయుఁ బరమ సమాధినిష్ఠుండగు
విష్ణుండు చలచిత్తుండై యున్నం గనుంగొని కిరాతకుండు మను
ష్యుండుగాఁ దలంచి భయసంభ్రమాక్రాంతుండై డాయం జను
దెంచి కృష్ణుం డగుటెఱింగి వడవడ వడంకుచు గద్గదకంఠుండై
యిట్లనియె. 281

ఆ. అయ్య! యేల యిట్టి యడవిలో నొంటిమై
నున్నవాఁడ వింత యొఱపుదఱిఁగి
యెఱుకలేక నిన్ను నేసితి మృగమని
యేమి సేయువాఁడ నిద్ధచరిత! 282

క. అని దుఃఖించుచుఁ దత్పద
వనరుహములమీఁద బాష్పవారి దొరఁగఁగా
బనవుచునున్న కిరాతునిఁ
గనుఁగొని కృష్ణుండు కరుణ కనుఁగవ నొలయన్. 283

ఆ. కాలగతులనైన కర్మంబుఁ దప్పింప
నేరికైనఁ దీఱ దింత దీని
కడలనేల నీకు నపరాధలేశంబు
లేదు వెఱవకంచు లేవనెత్తి. 284

వ. అతనికిఁ దనలోకం బిచ్చుటయును జాలికుండు తత్ప్రసాదంబునఁ
బుత్రదార సమేతుండయి తత్క్షణంబ మానుషతను వుజ్జగించి దివ్య
శరీరుండై బాలార్కకోటిసంకాశంబగు దివ్యవిమానం బెక్కి దివ్య
మునిగణస్తూయమానుండై పునరావృత్తివర్జితంబును శాశ్వతంబును
సర్వోపనిషన్మయంబును సనాతనంబునగు వాసుదేవలోకంబున
కరిగి నిత్యముక్తుండై సుఖంబుండెఁ దదనంతరంబ. 285

ఆ. శంఖ చక్ర వజ్ర జలజాత జలచర
చిహ్నకముల మిగులఁ జెలువు మిగులు
నంబుజాయతాక్షు నడుగుల చొప్పున
దారుకుండు వచ్చెఁ దేరుగొనుచు. 286

వ. ఇట్లు చనుదెంచిన దారుకుం గనుంగొని కృష్ణుం డిట్లనియె. 287

ఆ. కుంతిపుత్త్రుఁ బార్థుఁ గొనిరమ్ము వేగంబ
యింతమాత్రలోన నిచటి కనుడు
నాతఁ డరిగి క్రీడి కా వార్త యెఱిఁగించి
తోయజాక్షు కడకుఁ దోడితెచ్చె. 288

వ. ఇ వ్విధంబునఁ గరిపురంబుననుండి ప్రహరార్ధమాత్రంబున చను దెంచి రథావతరణంబు చేసి కిరాతసాయకస్యూతచరణకమలుండై యేకతంబయున్న కృష్ణుం గనుంగొని కృతప్రణాముండై కన్నీరు దొరఁగం దలవంచుకొనియున్న యర్జునుం జూచి య మ్మహాత్ముం డ ప్పరమభాగవతున కి ట్లనియె. 289

ఆ. పార్థ! యేను విష్ణుపదమున కేగెద
నట్లు గాన శోక మపనయించి
నీవు ద్వారవతికి వేవేగ చని వారి
కిచటి వార్తలెల్ల నెఱుఁగఁ జెప్పు. 290

వ. రుక్మిణీప్రముఖులగు మద్భార్య లెనమండ్ర నస్మచ్ఛరీరంబుతోడ నగ్నిప్రవేశంబు చేయించి తక్కినవార లందఱం గొనిపోయి నీవు రక్షింపుము కొందలమందక చను మంత్యకాలంబున [81] మత్పదం బునం బొందఁగలవాఁడవని వీడ్కొల్పిన నర్జునుండును బాష్పా కులితలోచనుండై రథంబెక్కి దారుకసహితుండై ద్వారకా పురం బునకుం జనియె నంత. 291

సీ. జలజసంభవు దొట్టి సకలదేవతలును
జయజయధ్వనులతోఁ [82] జదల నిలిచి
దివ్యసంస్తుతులును దివ్యదుందుభులును
వలనొందఁ బువ్వులవాన కురియ

81. నీవును మత్పదంబు బొందగలవాడవని యతని (హై)
82. జెలగి సకల (ము-యతిభంగము)

విచ్చెయు శ్రీకృష్ణ వేదమయాత్మక
యనవుడుఁ దనపూర్వ తనువు విడిచి
సర్గసంరక్షణ సంహారకారణ
దివ్యవిగ్రహమునఁ దేజరిల్లి

ఆ. సకల దేవమునులు సంప్రీతిఁ [83] గొలువంగ
వైనతేయు నెక్కి వలను మెఱసి
యఖిల యోగిగమ్యుమై సనాతనమైన
విష్ణుపదము నొందెఁ గృష్ణుఁ డబల! 292

వ. అ య్యవసరంబున నర్జునుండు కృష్ణాంతఃపురంబున [84] నాక్రం
దించిన నందఱుఁ బురంబు నిర్గమించి కృష్ణకళేబరము కడకుం
జనుదెంచి తత్ప్రాంతంబునం బడియున్న యదుకుమారుల నం
దఱం గాంచి యంత కంతకు శోకం బగ్గలించి యప్పుడు. 293

సీ. బలభద్ర సాత్యకి ప్రద్యుమ్న ముఖులైన
యాదవవీరుల యంగయష్టు
లనుపమ దివ్యమాలాదులఁ గైసేసి
చందనాగురు కాష్ఠసమితి పేర్చి
వేదోక్త విధినుంచి వెలిఁగెడి యగ్నిలో
నోలిఁ దద్భార్య లొండొరులకంటెఁ
బరమసమ్మదమునఁ బాడుచు నాడుచు
[85] సమత నగ్నిప్రవేశములు చేసి

---

83. తమగొల్వ (తి-హై)

84. రథంబు డిగ్గి వసుదేవోగ్రసేనాక్రూరాది యదువృద్ధులను, దేవకీ ప్రముఖాది మాతృజనంబులను రావించి వారలతోడ బలదేవ ప్రద్యుమ్నానిరుద్ధాది యాదవ మరణంబును, కృష్ణ పరమపద ప్రాప్తియు నెరిగించి వారునుం దానును హాహా కారంబు లొలయ నాక్రందించి (తి-హై)

85. నమర (హై), నమత (తి)

ఆ. తనువు లుజ్జగించి తమ భర్తలును దారు
దివ్యతనువు లొంది తేజ మెసఁగ
సమరసిద్ధవరుల కందని శ్రీవిష్ణు
పదముఁ బొంది రపుడు పద్మనయన! 594

వ. మఱియు సకలజగద్గురుండగు వాసుదేవు శరీరంబు దివ్యమాల్యా
నులేపనంబులం బూజించి యుత్తమకాష్ఠంబులం జితిపేర్చి వేదోక్త
విధి నఖిలవిప్రజనానుమతంబున నర్జునుండు సంస్కారంబు లాచ
రించె నంత నమ్మహాత్ము భార్యలగు రుక్మిణియు సత్యభామ
యుఁ గాళిందియు మిత్రవిందయు నాగ్నజితియు జాంబవతియు
సులక్షణయు సుశీలయు ననువార లెనమండ్రు మహాజ్వలనంబు
ప్రవేశించి నిజభర్తృ శరీరంబుఁ గౌఁగిలించుకొని విగతజీవులై
దివ్యవిమానారూఢులై సంకర్షణస్థానంబునకుం జని సుఖంబుండి
రంత. 295

క. హరిదొట్టి సకల యాదవ
వరులకుఁ బరలోక విధులు వాసవపుత్రుం
డురుతర భక్తి నొనర్చెను
గురులకు నొనరించు నట్లు కువలయనయనా! 296

తే. అంత సుగ్రీవ మేఘపుష్పాది హరులఁ
బూన్చి చక్రాదిసాధనంబులు వహించి
దారుకుఁడు పుండరీకాక్షు తేరుగొనుచు
నందఱును దన్నుఁ జూడంగ నరిగె దివికి. 297

సీ. తదనంతరంబ సుధర్మాఖ్య యగుదేవ
సభయును నప్పారిజాతతరువు
నింద్రలోకంబున కేగె నందఱుఁ జూడ
నంతట నొక్కనా డర్ధరాత్రి
నప్పురం బంతయు నంభోధి ముంపుడు
వలల బ్రహ్మక్షత్ర వైశ్య శూద్ర
జనులును నచ్చటి స్థావరాదికములుఁ
బశుపక్షి కీటక ప్రభృతి బాఱ

తే. వృద్ధ వనితాదులును యదువృద్ధులైన
యుగ్రసేనాదులును మేము లుజ్జగించి
దివ్యతనువులు దాల్చి యుదీర్ణ లీల
నందఱును నేగి పొందిరి హరిపదంబు. 298

వ. ఇవ్విధంబున నప్పురం బంతయు జలపూర్ణం బగుటయు నవ్వేళ
నర్జునుండు కృష్ణ భార్యలగు షోడశ సహస్రాంగనలం దోడ్కొని
హస్తినాపురంబునకుం జనుదెంచు సమయంబున నరణ్యమార్గంబు
నందు. 299

క. త్రోవకు నరిపడి [86] దస్యులు
బోవకు మని రెండు మైలఁ బొడుపొడు మనుచున్
లావున పార్థునిఁ దాఁకి శ
రావలి [87] దొరఁగించి రత్యుదాత్తత బెరయన్. 300

వ. ఇవ్విధంబున నెల్లయెడలం గలయ నలమి యంతకంతకుం
గదిసి. 301

శా. కోపోద్దీపితులై కిరాతులు కడుం గ్రూరాస్త్ర సంతానముల్
పైపై నేయుడుఁ గ్రోధదీప్త [88] మతియై పార్థుండు విల్లందియ
చ్చాపం బెక్కిడి వంపదింపఁ దనకున్ శక్యంబు గాకున్నఁ దా
[89] నేపుం జెవయు దూలి దీనముఖుఁడై యాక్షించుచు న్నిల్చినన్.

తే. [90] అక్కిరాతకు ల య్యంబుజాక్షసతులఁ
బట్టుకొనిపోయి రెంతయు బలిమి మెఱసి
చేయునదిలేక పార్థుండు చిత్రరూపు
భంగి నిలుచుండి చూడంగఁ బంకజాక్షి! 303

86. పోయలు (హై) 87. గురియించి (హై)
88. తనుడై (ము)
89. నేపుం దూలి కిరీటి దీనముఖుఁడై (ము)
90. ఈ 303, 304, 305 సంఖ్యలుగల పద్యములు వచనము
(హై) ప్రతిలో నధికము

క. నిమిషార్థంబున సకలము
సమయింపఁగ నోపు సవ్యసాచియు నపు డ
క్షముగతిఁ దుదిన ట్లయ్యెను
కమలోద్భవునియతి గడువఁ గలరే యితరుల్. 304

వ. ఇ వ్విధంబున షోడశసహస్ర భామినులుం గిరాతగృహీతలై
చని ర వ్విధం బెఱింగించెద నాకర్ణింపుము. 305

ఆ. దేవసతులుఁ దొల్లి తివిరి యష్టావక్రు
వరము పేర్మిఁ గృష్ణు వనజనయనుఁ
బొంది యతని శాపమునఁ గిరాతులపాలఁ
బడిరి విధికృతంబు గడవరాదు. 306

వ. ఇ వ్విధంబునఁ గిరాతవర్గంబు చేత నోటువడి యర్జునుండు శోకా
క్రాంతచిత్తుండై తన మనంబున నిట్లని వితర్కించె. 307

సీ. అక్కట! నా మహత్త్వమును నస్త్రబలంబును వీటిఁ బోవఁగా
దెక్కలికాండ్రచేతఁ గడు దీనతఁ [91]బొందితి నన్ను నమ్మి యి
ట్లిక్కడ వచ్చి యీ తరుణు లిందఱు ముచ్చులపాలఁ బోయిరే
నిక్కడి వార్త లగ్రజుల కేమని చెప్పుదు నేమి సేయుదున్. 308

ఆ. అరయ నాదుశక్తి యంతయుఁ గృష్ణుని
తోన చనియె నింక దుఃఖమేల
యనుచుఁ బ్రొద్దుగ్రుంకి యల్లనఁ దనయిల్లు
చేరె సవ్యసాచి చిన్నవోయి. 309

వ. ఇ వ్విధంబునం జని తన పరిభవంబును గృష్ణాది యాదవ శరీర
త్యక్త కథనంబును ద్వారావతిని సముద్రంబు ముంచుటయును
ధర్మనందనున కెఱింగించి వ్యాసవాక్య ప్రబోధితుండై పార్థుండు
సర్వసంగపరిత్యాగంబు చేసి సన్న్యసించి పరమ విరక్తుఁడయ్యె
న వ్విధంబున. 310

91. బొందించి (ము)

మ. అవనీభారము మాన్ప యాదవసుతుండై పుట్టి వ్రేపల్లెలో
వివిధక్రీడలు సల్పి రాక్షసుల నుర్విం గూల్చి తద్ద్వారకా
ధవుఁడై పల్వురు భార్యలం బనిపి పుత్రశ్రేణి బెంపొంది రా
జ్యవిభూతిం బొలుపారి భక్తులకు మోక్షం బిచ్చి కృష్ణుం డొగిన్.

వ. నందవ్రజ మధురా ద్వారకా నివాసులగు పశు పక్షి కీట దంశక వృక్ష లతా గుల్మాదులకు శాశ్వతముక్తి ప్రసాదించి నిజభార్యాసమేతుండై వాసుదేవలోకంబున ననవరతసుఖంబు లనుభవించుచుండె నని సకల కల్యాణగుణయుక్తుండగు శ్రీకృష్ణుని యవతారకథనం బంబిక కెఱింగించి శంభుండు మఱియు నిట్లనియె. 312

శ్రీకృష్ణుని ప్రభావ కథనము :

తే. అఖిల దురితాంధకారంబు లణఁచి సర్వ
మంగళంబులు గూర్ప సమర్థమైన
యద్భుతంబగు కృష్ణమహాత్త్వ మెల్ల
నెఱుఁగఁ జెప్పితి నీకు నే నెఱిఁగినంత. 313

క. హరిసన్నిధి నీ కృష్ణుని
చరితం బే నరులు వినినఁ జదివిన నతి వి
స్తరమతి నొరులకుఁ జెప్పిన
దురితంబు లణంగుఁ బొందుదురు హరిపదమున్. 314

సీ. వ్రేపల్లెలో చిన్ని [92] పాపఁడై తిరుగుటఁ
దలఁచిన పాపము ల్దలఁగిపోవు
ద్వారకాపురి నేలు టారూఢి దలఁచిన
సర్వసంపదలును సంభవించు
నతఁడు రాక్షసకోటి నణఁచుటఁ దలఁచిన
విజయాభివృద్ధులు వేగఁ బొందు
కాశిలోపలఁ గృత్తిఁ గాల్చుటఁ దలఁచిన
భవరోగభయములు పాఱిపోవుఁ

92. పాపని దలచిన, భవరోగదోషములే పాసిపోవు (హై)

ఆ. పొసఁగ గోపసతులఁ బొందుటఁ దలఁచినఁ
గామ్యసిద్ధు లెల్ల గలుగు నరుల
కిన్ని చెప్పనేల యె ట్లుఁగిఁ దలఁచిన
నతఁడు వారి కిచ్చు నభిమతములు. 315

వ. అని చెప్పి (శంకరుండు పర్వతరాజపుత్త్రికి) మఱియు నొక్కరహ
స్యంబు చెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె. 316

తే. నరుఁడు మేల్కాంచి శ్రీశ కృష్ణాయ యనుచుఁ
గోరి శ్రీకారమును నమస్కార పదము
నాది నంత్యంబునం దిడి యర్థిఁ దలఁప
నతఁడ యిహపర సాధకుం డద్రితనయ! 317

శ్లో. కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే,
ప్రణతక్లేశనాశాయ గోవిందాయ నమోనమః. [93] 318

క. అని యీ మంత్రముఁ బ్రత్యహ
మును నేనరుఁ డుచ్చరించుఁ బొరి నొకమఱి య
జ్జనుఁ డుభయలోక సంహతిఁ
జెనయక హరిపదముఁ జెందు శీతాద్రిసుతా. 319

వ. అని శ్రీకృష్ణ మంత్రప్రభావం బానతిచ్చి శంభుండు మఱియు
నిట్లనియె. 320

ఆ. ధర్మరక్ష సేయ దనుజులఁ ద్రుంపను
బుడమి భక్తజనులఁ బ్రోవఁ గోరి
యఖిల దేవసేవ్యుఁడగు వాసుదేవుండు
పెక్కువై భవములఁ బెంపునొందు. 321

93. ఇంకొక శ్లోకము. "వాసుదేవ ముకుందశ్చ శ్రీధర శ్శ్రీజనా
ర్దనః, నారాయ [ణశ్చ] పేంద్రశ్చ శ్రీకృష్ణాయ నమో
నమః" అధికము (హై)

చ. త్రిపురము లోర్చునప్పుడు హరిం బరమాత్ముని బూజసేయ నా
కపుడు ప్రసన్నుఁడై దివిజు లందఱుఁ జూడఁగ బుద్ధరూపమై
చపలత బౌద్ధశాస్త్రముల [94] సంతతమున్ దనుజాళినెల్ల మో
హపరులఁ జేసి ధర్మవిగతాత్ములుగా నొనరించె నేర్పునన్. 322

వ. మఱియు నారాయణాస్త్రరూపంబై నాఁడు దోడ్పడుటం జేసి తత్ప్ర
సాదంబునం బురంబులు సంహరించితి న ద్దేవుండు కలియుగాం
తంబున [95] విష్ణువ్రత దేవప్రభలమ విప్రదంపతులకుఁ బుత్రుండై
కలికిరూపంబున నుద్భవిల్లి మహారౌద్రులగు మ్లేచ్ఛబలంబులం
బరిమార్పం గలవాఁడని జనార్దను దశావతార కథనంబు సంక్షేప
రూపంబునం ద్ర్యంబకుం డద్రితనయ కానతిచ్చుట విని దిలీప
భూపాలుం డటమీఁద నేమి చెప్పెనని యడుగుటయు. 323

స్రగ్విణి. రాజనీతి క్రియారంభ దిక్పూర వి
భ్రాజి సత్కీర్తి సంపన్న విప్రప్రియా
రాజరాజోపమా ప్రాజ్య దానక్షమా
భూజనస్తుత్య శ్రీభోగ [96] భాగ్యోదయా. 324

క. విద్వద్రక్షణ సకల జ
గద్విమత విశుద్ధచరిత కమలేక్షణ పా
దద్వయకలితహృదయ బ
[97] సద్విప్రార్ణవ మహేంద్ర [98] సంపత్కీర్తీ! 325

94. చయ్యన న ద్దనుజాలినెల్ల (హై)
చాలగ జెప్పుచు వారినెల్ల (తి)
95. విష్ణుశర్మ (హై)
96. భాగ్యోన్నతా (తి-హై)
97. సద్వంశార్ణవ (హై). సద్విప్రార్ణవ (తి)
98. సంభృతకీర్తి (తి-హై)

మాలినీ. నవకమలదళాక్షా ! న్యాయ [99] విద్యార్థిరక్షా !
భువనసుతచరిత్రా ! పోషితాశేషమిత్రా !
కవిజనవన [100] భోజా ! గౌరమాంబాతనూజా !
యవిరళగుణబృందా ! యౌభళామాత్యకందా ! 326

గద్య. ఇది శ్రీనృసింహవరప్రసాదలబ్ధ కవితావిలాస భారద్వాజగోత్ర పవిత్రాయ్యలామాత్యపుత్ర సరసగుణధుర్య సింగనార్యప్రణీతం బైన పద్మపురాణోత్తర ఖండంబునందు రుక్మిణీహరణంబును, సత్యభామాది మహాదేవీ వివాహంబులును, శమంతకమణి కథనంబును, కృష్ణుండు జాంబవంతునోడించి తత్పుత్రియగు జాంబవతిని వరించుటయును, సులక్షణా సుశీలా స్వయంవరంబును, నరకాసుర వధయును, షోడశసహస్రరాజకన్యకా పరిణయంబును, పారిజాతాపహరణంబును, బాణాసురనందనయగు నుషాంగనకై చిత్రరేఖ యనిరుద్ధుం దత్పురంబునకుం గొనిపోవుటయును, బాణాసుర భుజవన విచ్ఛేదంబును, పౌండ్రక వధయును, కృత్యాది విధ్వంసనంబును, భీమసేనుచేత జరాసంధుం బొలియించుటయును, శిశుపాల దంతవక్త్రి సంహారంబును, నందవ్రజ నివాసులకు విష్ణులోకం బొసంగుటయును, స్వర్గగతులగు విప్రబాలుర మరలం దెచ్చి వారి జనకునకు సమర్పించుటయును, భారతకథాసూచనంబును, సకల యదుకుమార పరిక్షయంబును, పరమధామగమనంబును, ద్వారావతిని సముద్రంబు ముంచుటయును, అర్జును తపశ్చరణంబును నన్నది దశమాశ్వాసము.

—)|(—

---

99. విద్యాతిశిక్షా (హై)
100. నతిభాజా (ము)

పద్మపురాణము

ఉత్తరఖండము—ఏకాదశాశ్వాసము

క. శ్రీతనయరూప! పటుతర
చాతుర్యాలాప! నిత్యసత్యకలాపా!
భూతల పావనచరితా!
ఖ్యాత విమతదళనకోప! కందచమూపా! 1

వ. పరమయోగ విద్యాగరిష్ఠుండగు వసిష్ఠుండు దిలీపున కిట్లనియె. 2

క. హరుచేత నట్లు కృష్ణుని
చరితం బంతయును విని ప్రసన్నహృదయయై
గిరిరాజపుత్రి మనమునఁ
బరమాశ్చర్యంబుఁ బొంది పతి కిట్లనియెన్. 3

తే. హేమగిరిచాప! సకలసురైకసేవ్య!
యద్భుతంబుగ రామకృష్ణావతార
కథలు విని సంతసంబయ్యెఁ గల్పశతము
వినినసైనను వీనులు తనివి సనవు. 4

వ. దేవా! సర్వలోక కల్యాణశరణ్యుండగు విష్ణుని పూజాప్రకారంబులు
వినఁ గౌతుకం బయ్యెడి నానతిమ్మనిన రుద్రుం డిట్లనియె. 5

విష్ణుపూజాప్రకార తన్మాహాత్మ్య కథనము :

క. విను మర్చనసంస్థాపన
మనఁగ స్వయంవ్యక్త మనఁగ నగు ద్వివిధంబై
మును లోహ దారు శిలలం
దనరిన ప్రతిమాదులెల్ల స్థాపనము లగుసే. 6

వ. మఱియు న ప్పరమేశ్వరుం డింద్రాది దేవతలకు మహాపురుషు
లకుఁ బ్రత్యక్షంబై జంబూద్వీపంబున భారతవర్షంబునం దనకు

విహారస్థలంబులైన ప్రఖ్యాతక్షేత్రంబులు శ్రీరంగంబు కాశి ప్రయాగ సాలగ్రామ శైలంబు ద్వారావతి నైమిశారణ్యంబు బదరికాశ్రమంబు ఘృతశౌచంబు పాసహరంబు కాంచీపురం బనంతశయనంబు వాసుదేవాచలంబు నారాయణాద్రి వారాహంబను నివి మొదలుగాఁ గల ప్రశస్తస్థానంబులు స్వయంవ్యక్తంబు లనంబడు నివి సర్వకామ ఫలప్రదంబులును సర్వమంగళావాసంబులును సర్వదేవతాపూజనీయంబులునై యొప్పుచుండు. 7

క. ఈ తీర్థంబుల విష్ణుని
బ్రాంతిగఁ బూజించునట్టి పావనచరితుల్
పాతకసంఘముఁ బొందక
యాతతముగ విష్ణులోక మందుదు రబలా ! 8

ఆ. వేదమంత్రతతుల విధినియుక్తముగ సం
స్థాపనంబు సేయఁ దనరు వరపు
భాగవతుల కదియుఁ బరఁగ గ్రామ గృహార్చ
నములు నసఁగ రెండు క్రమము లయ్యె. 9

వ. అందు గృహార్చనంబులకు సాలగ్రామ శిలారాధనంబు విశిష్టంబని మునులు చెప్పుదురు. 10

సీ. వరగ నర్చన మంత్రపఠన యాగంబులు
నాత్మయోగమును జక్రాంకితములు
నామకీర్తన సేవనలు విష్ణుభక్తి స
మారాధనంబులు నసఁగ నొప్పు
నీనవక్రియలను నేపారి విప్రుండు
వాసుదేవార్చన వలయుఁ జేయ
క్షత్రియశ్రేష్ఠుఁ డర్చన మంత్రపఠనంబు
లును జక్రచిహ్నంబులును ముకుంద

తే. నామసంకీర్తనా సేవనములు విష్ణు
భక్తిపరతయు వందన [1] భావనములు
ననఁగ నీ సప్తవిధులను నలవఁడించి
వనరుహాక్షునిఁ బూజింపవలయుఁ జువ్వె. 11

వ. మఱియు వైశ్యుండు శంఖచక్రాంకన సేవన వైష్ణవార్చన మంత్ర పరన నామకీర్తన వందనంబు లను షట్కర్మయుక్తుండై హరిం బూజింపవలయు; శూద్రుండు శంఖచక్రాంకన సేవావందన సంకీర్తన [2] విష్ణుభక్త్యార్చనంబు లను పంచవిధంబులనుం బురుషోత్తమార్చనంబు సలుపవలయు నందుకు మానసార్చనంబు సర్వసాధారణంబు విశేషించి పూజాకర్మంబు స్వాధికారానురూపంబున ననుష్ఠింపవలయు. 12

ఆ. ఇతర దైవసేవ లెఱుఁగ కన్యార్థసా
ధనము లెడలి రాగమునకుఁ జొరక
ముక్తి గోరుచుండ మొగి నెవ్వరైనను
నచ్యుతార్చనమున కర్హు లబలె! 13

క. శ్రౌతస్మార్త [3] క్రియలను
నాతతముగ విష్ణుపూజ నొనగుఁ జేయుఁగఁ దా
నా తెలిఁగు దొఱఁగి చేసిన
పాతకుఁడు ధరిత్రిలోనఁ బాషండుఁ డగున్. 14

తే. కాన వర్ణానురూపప్రకార విధుల
నర్చనలు సేయవలయుఁ దా నచ్యుతునకు
స్వాధికారంబు చింతించి శాస్త్రభంగి
[4] జాతిరాహిత్య భక్తినిశ్చలతఁ [5] దగిలి. 15

1. భావములును (ము)
2. విష్ణుభక్త్యర్చనంబులను
3. క్రియలను, యాతతముగ (ము)
4. జాత్య (,,)
5. గలిగి (హై)

ఆ. శమము దమము దపము శౌచ సుస్తేయంబు
మద్యమాంససేవ మానుటయును
భూతహితము సత్యమును నహింసయు నివి
జనుల కఖిల ధర్మసాధనములు. 16

ఆ. వేగుజామ లేచి వెస వార్చి యాచార్య
భక్తిc దలcచి విష్ణుc బంకజాక్షుc
దలcపునందు నిలిపి తనరు నామసహస్ర
మును బఠింపవలయుc బురుషుc డెలమి. 17

క. మలమును మూత్రము నూరికి
వెలి నుత్సర్జనము చేసి విధివంతముగాc
గల శౌచాదికకృత్యము
లలయ కనుష్ఠించి వార్చి యర్ఘస్థితితోన్. 18

సీ. తగినకాష్ఠంబున దంతధావనవిధి
సలిపి తులసివనస్థలమునందుc
దత్పత్రములతోను దగు మూలమంత్ర గా
యత్రులు చెప్పుచు నంగకములc
గలయంగ నలcది తజ్జలము భాగీరథీ
[6] జలమని మదిలోన సంస్మరించి
యఘమర్షణ [7] స్నాతుcడై యష్ట పురుషసూ
క్తములచే సమ్మార్జనము నొనర్చి

ఆ. యొసcగ మూలమంత్ర మిరువదియెనిమిది
మాఱు లుచ్చరించి మంత్రము మద
కములు ద్రావి దేవగణ పితృతర్పణ
కారి యగుచుc గొంగునీరు పిడిచి. 19

---

6. జలమటా (తి-హై)
7. స్నాతుడై పూర్వసూక్తమం, త్రములచే సమ్మార్జనము నొనర్చి (ము)

వ. ధౌతవస్త్రధారుండై యప్పుణ్యమూర్తి కనూర్ధ్వపుండ్రంబులు పూర్వోక్తప్రకారంబున ధరియించి సంధ్యాదికృత్యంబు లాచరించి గృహంబున కరుదెంచి యాచమించి యర్చనాలయంబున కరిగి.

సీ. అత్యంత నిష్ఠతో నర్చపీఠంబుపై
నిండుగఁ బువ్వులు నెఱపి యందుఁ
జతుర స్వయంవ్యక్త సంస్థాపనములలో
సంప్రాప్తమగు గృహార్చన విశేష
మాగమోక్తంబుననైన శ్రౌత స్మార్త
విధినైనఁ బరమాత్మవిధినిఁ గృష్ణు
హరిఁ బ్రతిష్ఠితుఁ జేసి గురుఁడు చెప్పిన భంగి
మఱవక నిశ్చల మానసమునఁ

తే. బూజసేయంగ వలయుఁ దా భూమిదేవుఁ
డందు శ్రౌతంబు వైఖానసాఖ్య మయ్యె
స్మార్త మరయంగ వాసిష్ఠసరణియయ్యెఁ
బాంచరాత్రంబు నాగమఫణితి యండ్రు. 21

వ. అట్లు గావున క్రియాలోపంబు సేయక యావాహనాసనార్ఘ్యపాద్యాచమనస్నాన వస్త్ర పుష్ప గంధ ధూపదీప నైవేద్య తాంబూల నీరాజన నమస్కారోద్వాసనంబులను షోడశోపచారంబులం బురుషసూక్తోచ్చారణంబున నొండె విష్ణుపూజ గావింపవలయు నది యెట్లనిన.

సీ. మును పీఠమున జనార్దను నావహించియు
నాసనం బిడి ముద్రికాదివిధులు
పాద్యంబు విమలాంబు పాత్రలఁ దులసీ ద
ళములును బుష్పగంధములు నునిచి
యాచమనం బిచ్చి యభ్యంజనము చేసి
కస్తూరికాదులఁ గట్టిపెట్టి
స్నానంబు గావించి తగువస్త్ర మర్పించి
పుష్పగంధాదులఁ బూజచేసి

ఆ. మొగి దశాంగధూపమును దీపమును మంత్ర
పూతముగ నొనర్చి ప్రీతితోడ
భక్ష్య భోజ్య లేహ్య పానీయకములు నై
వేద్య మిచ్చుటొప్పు విష్ణువునకు 23

వ. మఱియు కర్పూరసహితతాంబూలంబు సమర్పించి నీరాజనంబిచ్చి పుష్పాంజలి చేసి నమస్కరించి పరమభక్తిం బ్రార్థించి. 24

ఆ. పద్మనాభుఁ జారుపర్యంకతలమునఁ
బవ్వళింపఁ జేసి భక్తితోడఁ
జతురలీల [8] నామసంకీర్తనము చేసి
హోమవిధి యొనర్పు టొప్పు నదియు. 25

వ. విష్ణునైవేద్య శేషాన్నంబు ఘృతప్లుతంబు గావించి ప్రజ్వలిత వైదికానలంబున [9] పురుషసూక్త శ్రీసూక్త మంత్రంబులం బ్రత్యేకంబ వేల్చి తదనంతరంబ మంత్రరత్నంబున నూటెనిమిది యాహుతు లిడి కేశవాది నామంబుల నిత్యముక్తులం దలంచి వేల్చి యవ్విధంబునం బరమ భాగవతోత్తముండగు బ్రాహ్మణుండు హోమం బొనరించుట కర్తవ్యంబు. 26

సీ. భూమి నీలావిమలాముఖ శక్తులు
ప్రథమావరణమునఁ బ్రస్ఫురింప
నా తరువాత [10] ననంతప్రముఖులైన
దేవతలును వాసుదేవ సత్య
ముఖ్య విష్వక్సేనముఖ్య సంకర్షణ
ప్రముఖ సన్మూర్తులు గ్రమముతోడ
నావరణములుగా భావించి హృదయ పం
కజమును జ్ఞానార్థకరముచేత

---

8. నాడి (ము)
9. పురుషసూక్తవచనంబులం (ము)
10. ననంత ఖగేంద్రాది (తి-హై)

ఆ. మేలుకొలిపి యందు నొలిఁ గర్ణికమీఁద
వణలు చంద్ర సూర్య వహ్నిమండ
లముల శ్రుతులు మూఁడు గ్రమమునఁ గలుగఁ జిం
తించి వైష్ణవుండు ధృతి యెలర్ప. 27

క. మానుగ తదూర్ధ్వతలమున
నానామంత్రౌఘబీజ నవమణికలితం
బై నెగడు దివ్యపీఠ మ
నూనంబుగ నుండఁ దలఁచి యురుతరభక్తిన్. 28

సీ. ఆ పీఠకముమీఁద నర్కసమద్యుతిఁ
బొలుచు మంత్రాక్షరవిలసితముగ
నష్టదళాంబుజ మావాహనముచేసి
తన్మధ్యమున రమాధవునిఁ బరము
శతకోటి శశిబింబసదృశుఁ జతుర్భుజు
జలజాయతేక్షణు శంఖ చక్ర
ఖడ్గ గదాహస్తుఁ గౌస్తుభ శ్రీవత్స
తులసీదళామోద లలితవక్షు

తే. చారుకుండల హార కేయూర మకుట
దివ్యనూపుర చరణ దేదీప్యమాను
శ్రీసమాయుక్తుఁ బీతకౌశేయకలితు
విష్ణు నాసీమఁగాఁగఁ భావించి మ్రొక్కి. 29

మ. మతి న ద్దేవునిఁ గూర్చి వైష్ణవమహామంత్రంబు వే యెండెఁ దా
శతవారంబుల యెండెఁ జేసి జపమున్ సంపూర్తిగావించి తాఁ
బితృదేవార్చన చేసి భాగవతులన్ బ్రేమంబునం గొల్చి స
మ్మతి నభ్యాగతతృప్తి సల్పి మఱి సమ్యక్చిత్తుఁడై భక్తితోన్. 30

వ. తులసీదళ మిశ్రితంబగు విష్ణుపాదోదకంబుఁ దత్ప్రసాదంబు నుప
యోగించి మఱి భుజింపవలయు గృహస్థుండగు విప్రునకు యక్ష
రాక్షసాది బలిపూజ లర్హంబులు గావు మద్యమాంస భుక్కులగు
భూతంబులం గొల్చిన నాసవపానదోషంబు సంభవించి రౌరవాది
నరకంబులంబడుం గావునఁ దదీయారాధనలు వలదు. 31

ఆ. తామసమున భూతతతి భుక్తశేషాన్న
మనుభవించు విప్రుఁ డబల! వినుము
నిగిడి తనదు మేని నెత్తురుఁ జీముఁను
గ్రోలుచుండు నరకకూపమునను. 32

వ. నుతియు యక్ష పిశాచ బ్రహ్మరాక్షసప్రీతిగా భుజియించు విప్రుండు చండాలుం డనంబడు యజ్ఞాదులం బూజించిన యతివ లనేక యుగంబులు కాలసూత్రాది నరకంబు లనుభవించి పిదప క్రిమి కీటక సూకరాది కుయోనులయందుఁ బుట్టుదురు గావున నవైదిక దేవార్చనంబు పరిహరణీయంబు. 33

ఆ. అన్యదేవసేవ యన్యకాంతాసక్తి
పరధనాపహృతియుఁ బ్రాణిహింస
నలి నభక్ష్యభక్షణము నగమ్యాగమ
నములు నరుల కివియు నరకగతులు. 34

సీ. అవియు నెట్లంటేని యఖిలేశు హరిఁ బూజ
సేయక యొరుఁ బూజ సేయుటయును
దనభార్యయుండఁగ మనమున నొరుకాంతఁ
గోరుటయును లోభగుణము గదిరి
అలిఁ బతిగ్రహములు పలువాలు గొనుటయు
నపనిలోఁ బరధనాహరణ మయ్యెఁ
గ్రతుకర్మములఁ గాక కడఁగి యే జీవికి
నెగ్గుసేయుట ప్రాణిహింస యయ్యె

ఆ. ముల్లి దెలికపిండి ముల్లంగియును నీరి
బీఱ మునగకాయ [11] బింబఫలము
వఱలు తుంబి తెల్లవంకాయ మధుమాంస
ములు నభక్ష్యకములు ముదిత! వినుము. 35

---

11. బిల్వఫలము (ము)

వ. అదియునుం గాక యవైష్ణవాన్నంబును బతితాన్నంబును విష్ణు సమర్పితంబులు గాని ద్రవ్యంబులు నభోజ్యంబులగు పతిత పాషండ వికర్మస్థ సంసర్గంబు లగమ్యాగమనంబు లనంబడు పరమ భాగవతోత్తముండగు బ్రాహ్మణుం డింత నట్టు పరిహరింప వలయుఁ బాపయుక్తంబగు నేనిఁ దన కులజనంబు నైన గ్రామం బైన దేశం బయినను విడువవలయుఁ దర్కవాదంబులు నిరయ హేతువులు గావున వాని విడువవలయు మఱి [12] స్వకర్మజ్ఞాన భక్తి సాధకుండు వైష్ణవుం డనం బడు హరియాజ్ఞా రూపంబున కర్మ జ్ఞానాదు లొనరించు విప్రుండు పరమ భాగవతుండును [13] నే కాంతియు ననంబరఁగు వాసుదేవ ప్రియంబుగాఁ గర్మజ్ఞానాదు లాచరించు నతండు పరమైకాంతియు పరమభాగవతోత్తముం డన వెలుంగు మఱియును. 36

సీ. అందఱుఁ దమతమ యాచార రీతులుఁ
గర్మసుజ్ఞానాదికంబు నెప్పుడు
విష్ణు సంప్రీతికై వెలయఁ జేయుందగుఁ
గడఁగి యవైష్ణవాచార మెల్ల
నెదలించి ధరఁ బరమైకాంతి యగు వాఁడు
సకల కర్మంబులు సడల విడిచి
నిత్య నైమిత్తిక నియమంబు లుడిగించి
విష్ణు భక్తిజ్ఞాన విమలబుద్ధి

తే. నచ్యుతుఁడు సర్వగతుఁడని యాత్మఁ దెలిసి
యతని సద్భక్తి యెడలక యనుదినంబు
తత్పదారాధనమున బంధములఁ బాసి
యవ్యయానంద మోక్షంబు నందు [14] నెపుడు. 37

---

12. స్వధర్మ (ము)
13. బరమైకాంతియు („)
14. నరుడు („)

క. కర్మజ్ఞానాదికముల
నిర్మలుఁడగు హరికిఁ బ్రియము నిగుడఁగ భక్తిన్
బేర్మి యొడఁగూడ మదిలో
నర్మిలి నర్చింప వలయు నచ్యుతు నెపుడున్. 38

సీ. [15] నైమిత్తికంబున నారాయణునకు వి
శేషార్చనము భక్తిఁ జేయవలయుఁ
[16] బొలుపొందఁ గార్తికమున జాతిపుష్పాలఁ
బూజించుచును భక్తి పూర్వకముగఁ
గమలాక్షుబ్రోల నఖండదీపం బిడి
నెలయును నిబ్బంగిఁ గొలిచి యుండి
మాసాంతమైన బ్రాహ్మణభోజనము వెట్టి
నతఁడు ప్రాపించు నచ్యుతపదంబు

తే. నొగి ధనుర్మాసమున నరుణోదయమునఁ
బుండరీకాక్షు నిచ్చలు పూజచేసి
పాయసంబును బులగంబు భక్ష్యములును
మొగి సమర్పించు నాతఁడు మోక్షగామి. 39

వ. మఱియు మాఘమాసంబున సూర్యోదయావసరంబున నదీస్నానంబు చేసి నీలోత్పల మాధవీప్రసూనంబుల మాధవు నర్చించి కస్తూరీ కుంకుమాగరు చందనంబులు సమర్పించి ఘృతపాయస సమేతోపహారంబు లిచ్చి యి వ్విధంబునఁ గొల్చి మాసాంతంబున బ్రాహ్మణోత్తముల కిష్టభోజనంబు లిడు న ప్పరమ భాగవతోత్తముం డుభయవంశంబుల వారునుం దానును విష్ణులోకంబున వసియించియుండు. 40

15. నైమిత్తికంబైన (ము)
16. ప్రీతి గార్తికమున జాతిపుష్పంబుల (తి-హై)

ఆ. పరఁగ ఫాల్గుణమున నరుఁడు సుస్నాతుఁడై
యుదయ వేళ విష్ణుపదయుగంబుఁ
గొమరు మిగులఁ గ్రొత్తగురువింద పువ్వులఁ
బూజచేసి భక్తి పూర్వకముగ. 41

వ. శర్కరాజ్య సూపాన్నంబు లుపహారం బిచ్చుచు వ్రతంబు సలిపి మాస సంపూర్తి యగుటయుఁ బరమ భాగవతులకు భోజనంబిడు నతండు పునరావృత్తిలేని పరమపద ప్రాప్తి నొందు మఱియును.

మ. మధుమాసంబున రేపు శుద్ధమతితో మర్త్యుండు సుస్నాతుఁడై
మధువైరిం [17] గళహార చంపకముల న్మాంగల్యలీలన్ యధా
విధిఁ బూజించి గుడాన్న పాయసము నైవేద్యంబు గావించి యి
ట్లధికంబైన వ్రతంబు సల్పి మఱి యిష్టాన్నంబు విప్రాలికిన్. 43

వ. పెట్టి నతనికి నశ్వమేధ ఫలంబును సహస్ర వర్షంబులు విష్ణుం బూజించు ఫలంబును సిద్ధించు మఱియును. 44

తే. కోరి వైశాఖమున నవ వారిజముల
విష్ణుఁ బూజించి యుపచార విధు లొనర్చి
పానకంబును దధ్యన్న బహుపదార్థ
తతియు నుపహారమిచ్చి వ్రతంబు సలిపి. 45

క. మాసాంతంబున విష్ణూ
పాసన మొనరించి పరమభాగవతుల కు
ల్లాసమున భోజన మ్మిడు
నా సుకృతికిఁ గలుగు మీఁద నక్షయ ఫలముల్. 46

సీ. [18] జ్యేష్ఠమాసమున సుస్నాతుఁడై విప్రుఁడు
పాటల సౌగంధి పద్మములను
నీలోత్పలంబుల నీలవర్ణునిఁ గృష్ణు
నర్చించి యతిభక్తి ననుదినంబుఁ

17. గళహారపంచకమున న్మాంగల్య (ము)
18. జ్యేష్ఠ (ము-యతిభంగము)

పానక పహఁకాల ఫలసమేతంబగు
నుపహార మర్పించి [19] యొగిన నిట్లు
మాసంబు కడపట నుతి విప్రసమితికి
నిష్టభోజన మర్థి నిడెడు నతఁడు

తే. కోటిగోవుల ద్విజులకుఁ గోరి యిచ్చు
నట్టి ఫలమును బొంది దేహాంతరమున
[20] నజ భవామర వరులకు నందరాని
హరిపదప్రాప్తుఁడై యొప్పు నద్రితనయ! 47

వ. నుతియు నాషాఢంబునం బ్రాతఃకాలంబునఁ బుండరీకాక్షు బిల్వ ప్రసూనంబులం బూజించుచుఁ బాయసాన్నంబు సమర్పించి నెల కడపట బ్రాహ్మణభోజనం బిడు నతండు షట్సహస్ర వర్షకృత విష్ణు పూజాఫలంబుఁ బొందు. 48

ఆ. పొసఁగ శ్రావణమునఁ బున్నాగ కేతకీ
పుష్ప సమితిఁ గృష్ణుఁ బూజచేసి
మేలి శర్కరాజ్య మిశ్రితాపూప మ
హోపహార మిచ్చి యుల్ల మలర. 49

క. నెల నిండుటయును [21] దగు వి
ప్రుల కిష్టాన్నంబు పెట్టుపుణ్యుఁడు జన్మం
బులఁ బొందక హరిపదమునఁ
గల గొన బహుకల్పశతము గాఁపురముండున్. 50

వ. భాద్రపదంబునం గుంద కురవకంబుల హరి నారాధించి గుడ సమ్మిశ్రిత క్షీరాన్నంబులు సమర్పించిన వాఁడు కోటిగోదాన ఫలప్రాప్తుండగు. ఆశ్వయుజంబున నీలోత్పలంబుల వాసుదేవు

---

19. మొగిన యిట్లు (ము-యతిభంగము)
20. నబ్జ భవ నిర్జరాదుల కందరాని (హై)
21. దనయి, ష్టుల కన్నముపెట్టి పుణ్యు డురుతరజన్మం (ము)

నర్చించి ఘృతదుగ్ధాన్నివహారం బిచ్చు నతఁడు [22] పుత్ర దార సమేతుండై కల్పకోటి సహస్రంబు [23] ద ల్లోకంబున విహరించు.

సీ. [24] శ్రవణంబునందున శనివాసరంబునఁ
గామరారు నుభయపూర్ణిమలయందు
గ్రహణంబులందు సంక్రాంతులయందును
హరికిఁ బ్రీతిగ విశేషార్చనములు
సేయంగవలయు విశేషించి గురుమ్మృతా
హంబున విష్ణుయాగంబు చేసి
[25] వేదమంత్రంబుల వెలయఁ బుష్పాంజలి
యిచ్చి పాయసమున నెసఁగ వేల్చి

ఆ. విష్ణుభక్తులైన విప్రుల కిష్టాన్న
భోజనంబు లిడిన పుణ్యనరుఁడు
కులమువారు దాను గోటియుగంబులు
విష్ణులోక మొంది వెలయు నగజ! 52

వ. మఱియు నొక్క విశేషంబు చెప్పెద నే డహోరాత్రంబులు విష్ణు నారాధించి విశేషపుష్పంబుల నిచ్చలు పూజించుచు శ్రీగీతలం బ్రతి శ్లోకంబునం బుష్పాంజలి సమర్పించి ఘృతపాయసంబుల సహస్రాహుతులు మంత్రరత్నంబున వేల్చుచు ని బ్బంగిఁ జల్పియెని మిదవ దినంబున నవభృథస్నానంబు చేసి పరమభాగవతోత్తము లకు నిష్టభోజనంబు లిడు నప్పుణ్యుండు సకలదురితవిముక్తుండై విష్ణులోకంబున నాకల్పశతంబు సుఖంబు లనుభవించుచుండు. 53

22. సకల బంధుసహితుడై (హై)
23. విష్ణుపదంబున (హై)
24. శ్రావణంబున యందు (ము)
25. వేదమంత్రములపై వెలయంగఁ బుష్పాంజ లిచ్చి పాయస మున నెసఁగ వేల్చి (ము)

ఆ. [26] వరతరంబు విష్ణుభక్తార్చనం బెందు
హరికి నర్చసేయు నంతకంటె
నతని దాసజనుల నతిభక్తి నిచ్చలు
[27] గొలుచు టుఱవు సువ్వె కుధరతనయ! 54

మ. హరి నర్చించియు వైష్ణవోత్తములఁ దా నర్చింప కున్నేని న
ప్పురుషం డెందును భక్తిదాంభికుఁడునాఁ బొల్పొందు నట్లౌట న
వ్వరమేశార్చన సేయుకంటె [28] మది నద్భక్తిం దదీయార్చనా
పరులన్ బూజలఁ దన్పఁ గావలయు విప్రశ్రేష్ఠఁ డెల్లప్పుడున్. 55

వ. అని విష్ణుపూజాప్రకారంబును నిత్యనైమిత్తికార్చనా విశేషంబును శంభుండు గిరిజ కెఱింగించెనని చెప్పి వసిష్ఠుండు మఱియు నిట్లనియె నట్లు గిరీంద్రనందన హరిపూజాప్రకారంబంతయు విని సంతుష్టాంతరంగయై శంభుం గనుంగొని. 56

ఆ. చంద్రఖండజూట! సర్వజ్ఞ! నీ ప్రసా
దమునఁ జేసి సకల ధర్మములను
బరమగోప్యమైన హరిభక్తి విధమును
వింటి ధన్యనై తిమంటి ననఘ! 57

. అని పలికి వివమితానన
వనరుహయై కేలు మొగిచి వరుతో భూభృ
త్తనయ యటు లనియె హరిపద
వనజార్చనసేయు వాంఛ వఱలెడు నాకున్. 58

. అట్లు గావున ననవరతంబు నద్దేవు నర్చించెద నాకు ననుజ్ఞయిమ్ము.

---

26. తరతరంబు విష్ణుచరణార్చనముఁ జెంది (ము)
27. గొలువవలయు సువ్వె (తి-హై)
28. కడు (తి-హై)

చ. అనవుడుఁ జంద్రశేఖరుఁ డగాధిపనందనఁ గౌఁగిలించి యి
ట్లను నది [29] మేలు మేలు హరి[30]నాద్యుని నచ్యుతుఁ బూజసేయు మి
ప్పనిఁ గృతకృత్యవయ్యెదవు భాగవతోత్తమ సేవసేయు మిం
పెనయు గురూపదేశమున నిప్పుడు బీతకురంగలోచనా! 60

ఆ. అనుడు నట్లకాక యని భర్త పీడ్కొని
భూమిధరతనూజ వాసుదేవ
సంయమీంద్రు కడకుఁ జని ప్రమొక్కి యతనితో
హరుఁడు దనకుఁ జెప్పినట్టి విధము. 61

వ. చెప్పి కరకమలంబులు మొగిడ్చి మునీంద్రా! విష్ణుపూజా ప్రకా
రంబు నా కెఱింగించి నన్నుఁ జరితార్థం గావింపుమనిన నా ముని
యద్రిజం గరుణార్ద్రదృష్టిం గటాక్షించి వేదతుల్యంబగు విష్ణునామ
సహస్రమంత్రోపదేశంబును విష్ణుపూజా విధానంబును నుపచార
క్రియలు నెఱింగించినం బార్వతియు నిజసదనంబగు రజతాచలం
బునకుం జనుదెంచి నిత్యంబును విష్ణు నారాధించుచు సహస్రనామ
జపంబు సేయుచుండె నంతం గొన్ని దినంబులకు. 62

క. ఒకనా డేకాదశియం
ద కుటిల [31] గతి నుపవసించి యా ద్వాదశి నా
డకలంకు [32] వాసుదేవుని
ప్రకటితమతిఁ బూజచేసి ప్రమథాధ్యుఁ డొగిన్. 63

ఉ. పారణసేయఁ బ్రొద్దగుడు బాలసుధాకరమౌళి వేడ్కఁ బెం
పారఁగ నద్రిజం బిలిచి యర్ధిమెయిం జనుదెమ్ము బొత్తునం
[33] గౌరి భుజింత మీవనుడుఁ గొంకుచుఁ బ్రాంజలియై భవాని య
మ్మారవిభూతి కిట్లనియె మంజులవాక్యము లుల్లసిల్లఁగన్. 64

---

29. చాలమేలు (హై)
30. నార్యుని (ము)
31. మతి (తి-హై)
32. వామదేవుని (ము)
33. గౌరి (ము-యతిభంగము)

ఆ. భవదనుజ్ఞ వడసి పట్టితి నొక వ్రతం
బవధరింపు హరి సహస్రనామ
జపము సేయవలయు సర్వజ్ఞ! మీ రాద
గించి నన్ను ననుగ్రహింపుఁ డనిన. 65

ఉ. అల్లని నవ్వుతోడ వృషభాంకుఁడు శైలతనూజ కిట్లనున్
ఫుల్లసరోరుహాక్షి! కడుఁ బుణ్యవు ధన్యచరిత్ర వీవు నీ
యుల్లమునందు భక్తి పురుషోత్తమ నామసహస్రకంబు శో
భిల్లఁ[34] బఠించు టెంతయును బ్రేమము నాకుఁ దలంచి చూడఁగన్.

శివుండు పార్వతికి శ్రీరామనామ ప్రభావం బెఱింగించుట:

ఆ. అంత దడయనేల హరినామ సాహస్ర
జపముకంటెఁ గడుఁ [35]ప్రశస్త ఫలద
మైన యర్థ మొక రహస్యంబు చెప్పెద
వినుము చిత్తగించి వనరుహాక్షి! 67

ఆ. శ్రీశ రామ రామ శ్రీరామ యని మనో
రాము యే రమింతుఁ బ్రకటమైన
ప్రేమ శ్రీసహస్రనామ సంకీర్తన
తుల్యమని తలంచు తోయజాస్య! 68

క. రా మొదలగు శబ్దము లవి
యేమేనియు విన్నమాత్ర నెనకం బెసఁగన్
రామాహ్వయ మను శంకను
నా మది సంతసముఁ బొందు నగవరతనయా! 69

క. రా యని పలికిన నరుఁ డొక
మాయనునో యనుచు నచట మది నిలిపి యుభి
ప్రాయజ్ఞుఁడనై యెప్పుడుఁ
బాయక యూలించుచుందుఁ బర్వతపుత్రీ! 70

34. చరించుటింతయును (హై)
35. ప్రశస్తమైన యర్థ మొకటి కడురహస్యంబు చెప్పెద (హై)

వ. అట్లు గావున శ్రీరామనామం బుచ్చరించి కృతభోజన వగుమని యానతిచ్చిన య గ్గిరీంద్రపుత్రియుం బ్రియుం డుపదేశించిన చందం బాచరించి య మ్మహాదేవుండునుం దాను నారగించి పిదప సుఖాసీనయై యిష్టాలాపంబులం బ్రొద్దుపుచ్చుచుఁ జంద్ర శేఖరుం గనుంగొని కృతాంజలియై యిట్లనియె. 71

ఆ. మును సహస్రనామమును తుల్యముగ రామ
నామ మీరు చెప్పఁ బ్రేమ మెనఁగె
రామవిభుని కెన్ని నామంబులగు నవి
తెలియ నానతిండు దేవదేవ ! 72

వ. అనిన విని శంకరుండు పార్వతిం గనుంగొని రామచంద్రునికి సాహస్రాహ్వయంబులు గలిగియుండు నందు నత్యంతముఖ్యం బులు నఖిల వేదమతానుసారంబులు నఖిలార్థసాధనంబులు ననంత పుణ్యఫలదంబులు నఖిల మునిజన జేగీయమానంబులునగు నష్టో త్తరశత నామంబులుం గలవవి తేటపడ నెఱింగించెద సావధాన చిత్తవై యాకర్ణింపుమని చెప్పం దొణంగె. 73

శ్రీరామాష్టోత్తర శతము :

వ. శ్రీరామ, రామభద్ర, రామచంద్ర, శాశ్వత, రాజీవలోచన, శ్రీమంత, రాజేంద్ర, రఘుపుంగవ, జానకీవల్లభ, జైత్ర, జితా మిత్ర, జనార్దన, విశ్వామిత్రప్రియ, దాంత, శరణాగతత్రాణ, వాలిమర్దన, వాగ్మి, సత్యవాక్, సత్యవ్రత, సత్యవిక్రమ, [36]వ్రత పర, హనుమదాశ్రయ, కౌసలేయ, ఖరధ్వంసి, విరాధహరణ, విభీషణరక్షక, దశగ్రీవ శిరశ్ఛేదన, సప్తతాళ విభేదన, హరకోదండ ఖండన, జామదగ్న్య మదహరణ, వేదాంతసార, తాటకాంతక, వేదాత్మ, భవరోగవైద్య, దూషణ త్రిశిరాంతక, త్రిమూర్తి, త్రి గుణాత్మక, త్రివిక్రమ, త్రిలోకాత్మ, పుణ్యచారిత్ర కీర్తన, త్రిలోక

౩౬. వ్రతధర (ము), వ్రతఫల (హై)

రక్షక, ధన్వి, దండకారణ్యవాస పుణ్యకరణ, అహల్యాపావన, పితృభక్త, వరప్రద, జితేంద్రియ, జితక్రోధ, జితామిత్ర, జగద్గురు, ఋక్షవానర సంయుత, చిత్రకూటాశ్రయ, జయంతత్రాణ, వరద, సౌమిత్రిసేవిత, దేవాదిదేవ, మృతవానరజీవన, మారీచహరణ, మహాదేవ, మహాభాగ, మహాభుజ, దేవస్తుత, సౌమ్య, బ్రహ్మణ్య, మునిసంస్తుత, మహాయోగి, మహోదర, సుగ్రీవరాజ్య సంస్థాపన, సర్వపుణ్యాధికఫల, సర్వాఘనాశన, ఆదిపురుష, మహాపురుష, పరమపురుష, పుణ్యోదయ, మహాసార, పురాణపురుషోత్తమ, స్మితవక్త్ర ([37] శ్వేతాతపత్ర), మితభాషణ, పూర్వభాషి, రాఘవ, అనంతగుణగంభీర, ధీరోదాత్తగుణోత్తర,మాయామానుషచారిత్ర, మహాదేవాదిపూజిత, సేతుకృత్తు, జితవారాశి, సర్వతీర్థమయ, హరి, శ్యామాంగ, సుందర, శూర, పీతవాస, ధనుర్ధర, సర్వయజ్ఞాధిప, జరామరణ వర్జిత, శివలింగ ప్రతిష్ఠాత, సర్వావగుణవర్జిత, గుణప్రతిష్ఠిత, పరమాత్మ, పరబ్రహ్మ, సచ్చిదానందవిగ్రహ, పరంజ్యోతి, పరమధామ, పరాకాశ, పరాత్పర, పరేశ, పారగ, సర్వభూతాత్మక, శివ అను నివి శ్రీరామనామాష్టోత్తరశతంబు. 74

సీ. అతిగోప్యమైన యీ యర్థంబు ప్రేమతో
 నీ కెఱింగించితి నీరజాక్షి!
యెవ్వఁ డీ జపముఁ బఠించిన కోటిజ
 న్మముల పాతకములు నాశమొందు
సతనికిఁ బగవార లతివశ్యులై యుందు
 రవనీశ్వరులు దాసులై చరింతు
రసలంబు చల్లనౌ నఖిలభూతగణంబు
 ననుకూలమైయుండు నతనియింటఁ

37. 'శ్వేతాతపత్ర' నామము (ము) ప్రతిలో నున్నట్లు ఇతర ప్రతులలోగాని మూలములోగాని లేదు.

ఆ. గదలకుండు లక్ష్మి గ్రహదోషములుఁ బాయు
నేమి గోరెనేని నెసఁగి విష్ణు
సదనమందుఁ దాను బదితరంబులవారుఁ
గల్పకోటిశతము గదలకుండ్రు. 75

ఆ. ధన్యు రామచంద్రుఁ దరుణదూర్వాదళ
శ్యాముఁ బీతవస్త్రు జలజనేత్రు
సంస్తుతించువారు సంసారనరక దుః
ఖముల బొంద రెపుడుఁ గమలవదన! 76

శ్లో. రామాయ రామభద్రాయ రామచంద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాఃపతయే నమః. 77

క. అను నీ మంత్రము జపముగ
ననుదినముఁ బఠించు మనుజుఁ డఘముక్తుండై
విను విష్ణుని సాయుజ్యము
పునరాగమనంబు లేక పొందు భవానీ! 78

వ. అని శ్రీరామనామ మహత్త్వంబు సవిస్తరంబుగా నెఱింగించినఁ బర్వతరాజనందన యానందాశ్రుకలితనయనయై పతికిఁ బ్రణమిల్లి ప్రాంజలియై యిట్లనియె. 79

ఆ. వరద రామచంద్ర చరితంబు కల్పశ
తములు వినినసైనఁ దనివిలేదు
ధన్యనైతి నీదు దయ నాకు హరిభక్తి
జన్మజన్మములకు సఫలమొందు. 80

చ. అని కొనియాడి నా జవ మహర్నిశముం బఠియించి విష్ణునిం
బనువడఁ బూజసేయుచును భాగవతోత్తమ గౌరి భక్తితో
ననుపమలీలఁ గూడి రజతాచల కందరమందిరంబులన్
వినుత సువర్ణహర్మ్యములఁ వేమరు సౌఖ్యమునొందె నిమ్ములన్. 81

వ. అని చెప్పి వసిష్ఠుం డిట్లు నివసల్లఘుండు దిలీపభూపాలున కిట్లనియె. 82

ఆ. పరమ గుహ్యతమముఁ బావనంబును నైన
హరి మహత్త్వమెల్ల హరుఁడు ప్రీతి
శీతశైలసుతకుఁ జెప్పిన విధమెల్లఁ
దెలియ నీకుఁ జెప్పితిమి నృపాల ! 82

వ. ఈ యుమామహేశ్వర సంవాదంబు వినినవారలు సకల దురిత వినిర్ముక్తులై పునరావృత్తి లేని విష్ణులోకంబున సర్వబంధు సహితులై సుఖంబుండుదు రది పూర్వయుగంబుననైన రామావతార కథ యెఱింగించితి భావియుగంబున నిక్ష్వాకువంశంబు బావనంబు సేయ బొంటె భవత్పుత్రుండగు దశరథునకుఁ బుత్త్రుండై య ప్పురాణపురుషోత్తముండు లోకోపకారార్థంబు రాముం డన నుదభ్ విల్లం గలవాఁడని యెఱింగించుటయు భూపాలచంద్రుం డ మ్మునిచంద్రున కిట్లనియె. 84

ఆ. సర్వధర్మములును స్వర్గమోక్ష[38] ప్రద
సాధనములు నీ ప్రసాదమహిమఁ
జేసి విని కృతార్థచిత్తుఁడ నైతి స
న్మునివరేణ్య ! లోకవినుతచరిత ! 85

భృగుమహర్షి బ్రహ్మరుద్రాదులకు శాపం బొసంగుట :

వ. మఱియు నొక్కకథ వినం గౌతూహలం బయ్యెడి న త్తెఱం గాన తిమ్ము వలయుననని య న్నరేంద్రుం డిట్లనియె. 86

చ. పరమ మునీంద్ర శంకరుఁడు పంచముఖుండు త్రిలోచనుండు మం
దర ధర దివ్యదేహుఁ డనఁ దానుతి కెక్కియు నీచవర్తనం
బరఁగిన యోని లింగయుత భావము నేల వహించె న మ్మహా
చరితము నాకుఁ జెప్పుము ప్రసన్నమతిన్ గడువిస్తరంబుగన్. 87

38. ప్రత (ము)

వ. అనిన విని వసిష్ఠుం డమ్మానవపతిం గనుంగొని శుద్ధమనస్క
లగు వారల తలంపు శ్రేయస్కరంబు గావున నీ వడిగిన ప్రశ్నం
బత్యంతగోప్యం బ త్తెఱఁ గెఱింగించెదఁ జిత్తగింపుము. 87

సీ. ఘనుఁడు స్వాయంభువ మనువు ధర్మాత్ముఁడై
యతినిష్ఠతో మందరాచలమున
విష్ణుసత్రమునాఁగ వెలయు యాగముసేయ
నచటికి సర్వవేదార్థవిదులు
బాలసూర్యానల ప్రభులు తత్త్వజ్ఞులు
సౌమ్యాత్ములై మహాసంయమీంద్రు
లందఱుఁ గూడి తత్త్వార్థ పరిజ్ఞాన
మమతగోష్ఠి వినోదములఁ దగిలి

తే. బ్రహ్మ రుద్రా చ్యుతులలోన బ్రాహ్మణులకుఁ
బూజనీయుఁడు సౌమ్యుఁడుఁ బుణ్యతముఁడు
సత్యనిష్ఠుఁడు గురుఁడును శాశ్వతుండు
నైన య ద్దేవుఁ డెం దెవఁ డరసి చూడ. 89

క. [39] ఏ దేవు భ క్తశేషముఁ
బాదోదకములును బరమపావనములు భూ
త్రిదేవతలకు సురలకు
నే దేవుఁడు పూజనీయుఁ డెఱుఁగం జెపుఁడా. 90

వ. అని వితర్కించుచున్న య మ్మునిసంఘంబునందు. 91

క. కొందఱు దేవతలకుఁ బతి
యిందుధరుం [40] డనిరి కొంద ఱింతకుఁ బతి పెం
[41] పొందిన పద్మజుఁడని రిఁకఁ
గొందఱు సూర్యుండు లోక [42] గురుఁ డనిరి ధృతిన్. 92

39. ఆ దేవు (ము) 40. డనిన (హై)
41. పొందగ పద్మభవుం డన (హై)
42. గురుడని పలుకన్ (తి-హై)

ఆ. సర్వలోక గురుఁడు సత్యయుక్తుఁడు శాశ్వ
తుఁడు సనాతనుండు దురితరహితుఁ
డిందిరాసనాథుఁ డిల విప్రపూజితుం
డనిరి కొంద రాఢ్యులైన మునులు. 93

వ. అ త్తెఱంగునం దమకుఁ దోఁచిన చందంబులం బలికి వివాదించు చున్న సభాసదులం గలయం గనుంగొని స్వాయంభువమను విట్లనియె. 94

చ. మీయెడ నేల సంశయ మమేయ గుణాఢ్యుఁడు పుండరీక ప
త్రాయత లోచనుండు దివిజావలి కెల్లను బూజనీయుఁ డా
మ్నాయ వివేకసాతుఁడు సనాతనుఁ డచ్యుతుఁ డుండ[43] గా మఱి
న్వేయును జెప్పనేల యవివేకుల రాజస తామసాత్ములన్. 95

క. [44] అని మనువు వలుకు పలుకులు
విని సంశయ ముడుగలేక వేదార్థవిదుల్
మునులు భృగు మహర్షీంద్రునిఁ
గనుఁగొని ప్రణమిల్లి యనిరి కడు మత్సరులై. 96

తే. హరిహరాంబుజ గర్భుల యంతికముల
కరిగి బ్రహ్మణ్యదేవుండు నధిక సత్త్వ
గుణగరిష్ఠుండు దేవతాగురుఁడు సేవ్యుఁ
డట్టి దేవుని నెఱిఁగిర మ్మనఘచరిత! 97

వ. అట్లని యందఱును సంశయ నివృత్తులమై యట్టి దేవు నారాధించి యవ్యయానంద సౌఖ్యంబు లనుభవింతు మని ప్రార్థించిన న మ్మునీంద్రుడు నట్లకాక యని వారల వీడ్కొని యనేక ముని గణంబులతో గగన మార్గంబున కైలాసంబున కరిగి యచట శివ మందిర ద్వారంబున నున్న నందిం గని య మ్మునిముఖ్యుం డిట్లనియె. 98

---

43. మీకు మున్ (తి), గా మదిన్ (హై)
44. అని పలుకు మనువు పలుకులు (హై)

చ. తరుణ శశాంక శేఖరుని ద్వారమునన్ ఘనశూలహస్తుఁ డీ
కరుఁడగు భృంగి గట్టెదురఁ గన్గొని య మ్మునిముఖ్యుఁ డిట్లనున్
హరుఁడెట నున్నవాఁడు ప్రియమార భజించఁగ గోరి యీ మునీ
శ్వరులును నేము నిచ్చటికి వచ్చుట వేగ మెఱుంగఁ జెప్పవే. 99

ఆ. అనిన భృగునిమాట విని నందికేశ్వరుం
డాగ్రహించి పలికె నదరు లెగయ
శైలరాజతనయ సంగతి నున్నవాఁ
డవసరంబు గాదు హరున కిపుడు. 100

వ. మముబోంట్లకు నచ్చటికిం బోరాదు మీ రిచ్చట నుండు టెఱింగె
నేని ప్రాణంబులపై వచ్చు నట్లుగావున నవసరంబగు నంతకుఁ
దొలంగి చనుండని తిరస్కరించి పలుకుటయును నమ్మునీంద్రుం
డనేకవర్షంబులు తద్ద్వారంబున నిలిచి యుండి తమకు నవసరంబు
లేమికిం గ్రోధ మూర్ఛ మానసుండై భృగుండు పాలనేత్రు నుద్దే
శించి యిట్లనియె. 101

ఆ. ఇంతగాల మయ్యె నేఁ దన వాకిటఁ
జేరియున్న నన్నుఁ జీరికైనఁ
గొనక యింతిమీఁది కూర్మి మీఁదెఱుఁగక
మత్తుఁ డయ్యెఁ దన్ను మఱచి హరుఁడు. 102

సీ. ఎదిరిని దన్నును నెఱుఁగక తామసం
బున నింత చేసిన పురహరుండు
నేఁ డాదిగాఁ దన నెలఁతయుఁ దానును
సంగియై ఘన యోని లింగరూపుఁ
దాల్చి వర్తించును ధారుణీసురులకుఁ
బూజ కర్హుఁడు గాక బోవుగాతఁ
దద్భుక్తశేషాన్న తత్పదజల పుష్ప
ఫలములు నిర్మాల్యములు నసర్హ

తే. భంగి యగుఁ గాతఁ జర్మాస్థి భస్మధరులు
జైనులును లింగధరులుఁ బాషండు లనఁగఁ
బరఁగుదురు [45] గాత మని యుగ్రభాషణముల
న మ్మహాముని శపియించె హరుని ననఘ॥ 103

వ. ఇట్లు శపియించుటయును రుద్రపరిచారకులగు నంది మహాకాలాది ప్రమథనాయకులు మహాశూలహస్తులై య మ్మునిపైఁ బఱతెంచిన నతండు హుంకారమాత్రంబున నివారించి వైహాయస మార్గంబున బ్రహ్మలోకంబునకుం జనియె న య్యవసరంబున. 104

తే. అతిపయును దాను దివ్యసింహాసనమునఁ
బరమ యోగీంద్ర మునిదేవ పంక్తి గొలువఁ
బెద్దకొలువున్న వేలుపుఁ బెద్దఁ గాంచి
య మ్మహాముని హృష్టాత్ముఁడై ముదమున. 105

వ. సాష్టాంగ దండప్రణామం బాచరించి నిలిచిన భృగుమహర్షిం గనుం గొని కమలాసనుం డధిక రజోగుణ సమేతుండై తూష్ణీం భావంబు నం జూచుచున్నం గనలి య మ్మునిశార్దూలుండు. 106

క. రాజసమునఁ దగువారలఁ
బూజింపక [46] భోగమునను బొట్టువొరలి వి
భ్రాజిల్లుచున్నవాఁ డీ
రాజీవప్రభవుఁ డనుచు రభసస్ఫూర్తిన్. 107

వ. కోపోద్దీపితమానసుండై నేఁడు మొదలుగాఁ బూజాప్రతిష్ఠాదుల కనర్హుం డయ్యెడుమని సకలలోక పూజితుండైన పితామహుని శపియించి య మ్మునీంద్రుం డప్పుడ కదలి యతిత్వరితంబున.108

---

45. గాతమనియుఁ బ్రభాషణముల (ము)

46. రాజసమున (ము)

భృగుమహాముని విష్ణులోకంబునకుఁ బోవుట:

సీ. ఒనర దుగ్ధాంభోధి యుత్తరతటమునఁ
బ్రాకటంబగు విష్ణులోకమునకుఁ
జని యందు యోగీంద్ర సంసేవ్యమానమై
వరమైన దివ్యమందిరము[47] లోన
ననివార్యుఁడై చొచ్చి యచ్చట శతకోటి
భానుబింబద్యుతిఁ బ్రజ్వరిల్లు
వరవిమానంబున నురగేంద్రపర్యంక
శయనుఁడై నిగుడఁగఁ జాఁచియున్న

తే. చరణయుగళంబు తొడలపైఁ బరఁగ నిలిపి
యంబుజాలయ యల్లన నడుగులొత్త
విశ్రమించిన విష్ణుని జిష్ణుగురునిఁ
గమలపత్రాయతేక్షణుఁ గాంచె భృగుఁడు. 109

క. కని మది రోషముఁ దమకముఁ
బెనఁగొన న మ్మౌని కదిసి పెనుపొరెడు న
వ్వనరుహనయనుని వక్షముఁ
దన వామపదంబు చాఁచి తన్నెం బెలుచన్. 110

వ. ఇట్లు తాఁచిన య మ్మహామునిం గమంగొని వాసుదేవుండు భయ సంభ్రమంబులు పెనంగొన నతిత్వరితంబున లేచి చనుదెంచి త త్పాదంబు కరయుగంబునం దెమల్చి మెత్తన నొత్తుచు నతని మొగంబునం జూడ్కి నిలిపి మునీంద్రా! యత్యంతకఠినంబగు మదీయవక్షంబు సోఁకి భవత్పాదపంకేరుహం బెంత నొచ్చెనో త ద్రజస్పర్శంబున మద్దేహంబు [48] పాతకరహితం బయ్యె నఖిల లోకంబులందును ధన్యుండ నేన యని పలికి య ద్దేవుండు మఱియు ని ట్లనియె. 111

47. లోని, కనివార్యుడై (తి-హై)
48. పవిత్రంబయ్యె (హై)

క. ఆతతసంపత్ప్రతికి
స్సేతువు సంసారవారినిధి సేతువు సం
ఘాతభయ ధూమకేతువు
గాఁతిగ మముఁ బ్రోచు విప్రపదరేణు విలన్. 112

క. ఏ దేహంబున విప్రుని
పాదరజము సోఁకు నచటు పావనమై గం
గాదినదు లెల్ల నయ్యెడ
నాదరమున నునికి సంశయము లే దెందున్. 113

భృగుమహర్షి శ్రీమన్నారాయణుని స్తుతియించుట :

వ. అని పలికి లక్ష్మీసహితుండై య మ్మునీంద్రు పాదప్రక్షాళనం బాచరించి దివ్యగంధపుష్పంబుల నర్చించి నమస్కరించిన నతండు హర్షాశ్రుపూర్ణలోచనుండై కృతప్రణాముం డగుచు న ప్పురుషోత్తమున కిట్లనియె. 114

క. నీ రూపము నీ కాంతియు
నీ రూఢియు సాత్త్వికంబు నే నెయ్యెడ నె
వ్వారలయందును గొడఁగన
నారయ నీ యందకాని యంబుజనాభా! 115

సీ. పరమపావనుఁడవు బ్రాహ్మణపూజనీ
యుఁడవును సత్యనిష్ఠుఁడవు నీవ
యవని నీ భుక్తశేషాన్నంబు నీ పాద
జలములు పితృదేవసమితి కెల్ల
నతిపవిత్రములు సర్వావస్థలందును
నిమ్ముఁ గొల్చువారు [49] వినీతు లరయ
మిమ్ముఁ గొల్వ కన్యదైవముల [50] సేవించు న
జ్ఞనులు పాషండులు సర్వసులభ!

---

49. పునీతు (హై).
50. సేవించిన (హై)

ఆ. సర్వలోకవంద్య ! శాశ్వత ! యజ్ఞాంగ !
యజ్ఞకర్మఫలద ! యజ్ఞభోక్త !
దేవసమితి కెల్ల దైవంబ వీవ కా
కన్యుఁ డెందుఁ గలఁడె యరసిచూడ. 116

ఆ. పరఁగు నీ ప్రసాదపాదోదకంబులు
భక్తి నిడకసేయు పైతృకంబు
నిష్ఫలంబగు నతని పితృగణములును
గూలు రుధిరపూర కూపమునను. 117

క. బ్రహ్మాది దేవతలలో
బ్రాహ్మణతతిచేతఁ బూజ వడసిన పరమ
బ్రహ్మణ్యుఁడ వీవ పర
బ్రహ్మానందస్వరూప ! పంకజనాభా ! 118

తే. శ్రీశ ! గోవింద ! కేశవ ! శ్రీనృసింహ !
వాసుదేవ ! మురాంతక ! వనజనాభ !
పుండరీకాక్ష ! వామన ! పుణ్యపురుష !
కృష్ణ ! పరమాత్మ ! నీకు మ్రొక్కెద ననంత ! 119

వ. అని మఱియు ననేక ప్రకారంబుల సంస్తుతించి మహాత్మా ! యసంఖ్య గుణగణయుక్తుండ వగు భవదీయ మహత్త్వం బన్యుల కెఱుంగనగునె త్రిమూర్తు లయందును సత్త్వగుణసంపన్నుండగు దైవం బెవ్వం డగునో యని సంశయించి [51]త న్నివృత్తిం బొంద మునీంద్రులు నన్నుం బుత్తెంచిన నేనుం ద్రిపురహర విరించుల యంతికంబులకుం జని పదంపడి భవదీయ సన్నిధికిఁ జనుదెంచి దేవరచిత్తం బెఱుంగలేక యవమానం బొనరించి తన్నిన యపరాధంబు సైరించి నన్నుఁ గృపార్ద్రదృష్టిం గటాక్షించి రక్షింపుమని పునః పునః ప్రణామంబు లాచరించి యప్పరమేశ్వరు వీడ్కొని భృగుండు పరమానందంబునం బొంది మందరనగంబున యాగంబునం గూడియున్న ఋషిపరిషత్సన్నిధికిం జనుదెంచిన.

51. త న్నివృత్తి కొరకు సకల మునీంద్రులు (హై)

ఆ. ఆ మ్మునీంద్రు లెల్ల నతిగౌరవంబునఁ
బుణ్యతముని భృగునిఁ బూజచేసి
యతని వార లప్పు డవ్వార్త యడుగుడు
నెలమి న మ్మునీంద్రుఁ డెఱుఁగఁ జెప్పె. 121

వ. చెప్పి బ్రహ్మ రుద్రులు రజస్తమోగుణయుక్తు లగుటయు వారలు విప్రపూజల కనర్హు లగునట్లుఁగాఁ దాను శపించుటయును దత్ప్రసాద జల పత్ర పుష్పంబులు నిర్మాల్యంబుల యనియును దద్ద్రవ్యంబు లుపయోగించిన విప్రులు నిరయగతు లగుదు రనియు నెఱింగించి భృగుండు మఱియు నిట్లనియె. 122

భృగుమహర్షి సాత్త్వికులకు సేవింపఁ దగిన దైవంబు నిర్ణయించుట :

తే. మునులార ! వినుఁడు చెప్పెద
మనబోంట్లకు నెల్ల సేవ్యమానుఁడు హరి యా
తని తీర్థభుక్త శేషము
లనుభవయోగ్యములు నిర్జరాదుల కెల్లన్. 123

వ. అఖిల కల్యాణగుణసాగరుండును బరమ సాత్త్వికుండును బరమ బ్రహ్మణ్యుండు నగు వాసుదేవుం ద్రికాలంబు నారాధించి యతని తీర్థప్రసాదంబు లనుభవించువార లెట్టి పాపులైనను బునరావృత్తి లేని విష్ణుపదంబునం బొందుదు రన్యదేవతారాధనంబును నన్య తీర్థప్రసాద సేవనంబును నన్య దైవాయతన ప్రవేశంబును నవైష్ణవ సంభాషణంబును నివి నిరయహేతువులు గావునం బరిహరింప వలయు. 124

ఆ. భూమిసురుఁడు విష్ణుభుక్త శేషాన్నంబు
నర్థిఁ గుడువవలయు ననుదినంబు
నతని పితరులెల్ల నక్షయలోకంబు
లనుభవింతు రతఁడు నరుగు దివికి. 125

వ. అట్లు గావున విష్ణుప్రసాదసేవనంబు విప్రుల కర్తవ్యంబు
మఱియు గుహ్య రాక్షస పిశాచ భుక్తాన్నంబులు సుమ్ము పూంస

తుల్యంబులు గావున నవి పరిహరించి పంచ సంస్కారపరుండును శుభాచారుండునుఁ బ్రాకృతవిరహితుండ ను శంఖ చక్రోర్ధ్వపుండ్ర ధారుండును స్వతంత్రచేతస్కుండును నై సనాతమండగు హరి నర్చించుట విప్రుల కవశ్యకర్తవ్యం బని యుపదేశించిన భృగు సంయమిం గనుంగొని య మ్మునీంద్రు లత్యంత హర్షపులకితశరీరులై యనేక ప్రకారంబుల న మ్మునిం బ్రశంసించి యిట్లనిరి. 126

ఆ. సర్వలోకములకు సద్విజశ్రేణికి
నధిక తామసంబు లణఁగి మతుల
నంశయంబు లుడుగ స్వర్గ మోక్షసులకు
సాధనంబు లవియ సంయమీంద్ర! 127

క. పరమపదనాథుఁ డగు న
ప్పురుషోత్తము చరిత సర్వమును నీ వలనన్
బరమార్థముగా వింటిమి
పరమాత్ముఁడ వీవ మాకుఁ బరమమునీంద్రా! 128

వ. పరమ బ్రహ్మణ్యుండవు పరతత్త్వవేత్తవు పరమ ధర్మోపదేష్టవు నీవ యని యందంద యభినందించి మునుసహితులై యందఱు న మ్మునీంద్రుని వీడ్కొలిపి యాగసంపూర్తి గావించి నిజనివాసం బులకుం జని యనవరతంబును విష్ణు నారాధించి య మ్మునులు గృతకృత్యులై రని వసిష్ఠుండు దిలీపున కెఱింగించి మఱియు నిట్లనియె. 129

ఆ. ఇది ప్రసంగరీతి నెఱుఁగఁ జెప్పితి నీకు
భృగుని శాపమహిమఁ బేర్చి శివుఁడు
యోని లింగభావ మొంది గర్హితరూపు
దాల్చె నాటనుండి ధరణినాథ! 130

క. హరి రాముఁడై న న వ్విభు
కరసంస్పర్శమునఁ జేసి గితకల్మషుఁడై
హరుఁ డట్టి రూపుఁ దాల్చియుఁ
బరమపవిత్రుం డనంగఁ బరఁగె నరేంద్రా! 131

ఆ. పరమపావనుండు పద్మాయతాక్షుండు
రాఘవుండు సర్వరక్షకుండు
యతని సేవఁ గాదె యఖిల జంతువులును
బావనంబు లయ్యెఁ బార్థివేంద్ర! 132

ఆ. సకల దేవతలకు జననియు జనకుండు
నరయ గురుఁడు రాముఁ డప్పురాణ
పురుషు నాశ్రయింపు మోక్షమార్గమునకు
సాధనంబు నీకు జనవరేణ్య! 133

క. ప్రచురముగఁ గమలభవుచే
రచియింపఁగఁబడిన యీ పురాణోక్తకథా
ప్రచయంబు నీకుఁ జెప్పితి
నచలంబగు వేదసమ్మితార్థం బనఘా! 134

క. స్వాయంభువ మనువునకును
ధీయుక్తి వచించినట్టి తెఱఁగేర్పడ నీ
కీ యాఖ్యానము చెప్పితిఁ
బాయక యిది వినిన మోక్షఫలదం బనఘా! 135

ఫలశ్రుతి :

ఆ. విద్యఁ గోరి వినిన విద్యావిదుండగు
ధర్మ మాసపడిన ధర్మ మొదవు
కామి యయ్యెనేనిఁ గామార్థములు పెందుఁ
బరఁగ నీ పురాణపఠనమునను. 136

ఆ. దర్శ పూర్ణమాస [52] సంక్రమణ ద్వాద
సులను గృష్ణపక్షములఁ బురాణ
మర్థిఁ దనర శ్లోకమర్థ మేనియు విన
నశ్వమేధఫలము నధిగమించు. 137

52. ద్వాదశి దినముల, గ్రహణములను నెట్టి కర్మదైన (హై), ద్వాదశులను సంక్ర, సుఖ గ్రహణ విషువయుపురాణ (తి)

ఆ. ప్రౌఢవమున నిప్పురాణార్థ మంతయుఁ
దెలిసి విష్ణుపూజ తివిరిసేయు
విదియె నీకు మోక్ష మీ నోపు గతియని
చెప్పె నమ్మునీంద్రశేఖరుండు. 138

వ. ఇట్టి పురాణం బాద్యంతంబుగ విని దిలీపభూపాలుండు నిజకుల
గురుండగు వసిష్ఠమహామునీంద్రునకుఁ బునఃపునః ప్రణామంబు
లాచరించి యనేక వస్త్రాభరణమాల్యంబులం బూజించి వీడ్కొలు
పుటయు నమ్మునికుంజరుండు నిజాశ్రమంబునకుం జని సుఖం
బుండె నమ్మానవేశ్వరుండు నిత్యనైమిత్తిక విధానంబున విష్ణు
నారాధించుచు ననేక సహస్రవర్షంబులు రాజ్యంబు చేసి పదంపడి
పరమయోగీంద్రగమ్యం బగు పరమపదంబున విష్ణుసారూప్యంబు
వడసి నిత్యముక్తుం డయ్యెనని చెప్పి సూతుండు [53]వెండియు
నిట్లనియె. 139

క. ఇది సర్వవేదసారం
బిది సకలసురైకసేవ్య మిది పురుషార్థం
బిది హరిభక్తిసుఖాస్పద
మిది మోక్షప్రదము నగు మునీశ్వరులారా! 140

తే. అఖిలజగములు సుఖలీలలందుఁ గాత
పరహితోపకారమ్ముగాఁ బరఁగుఁ గాత
దోషసంఘము శాంతమై తూలుఁ గాత
మమజు లందఱు సుఖమొంది మంద్రు గాత. 141

క. అని యి ప్పురాణకథనం
బనుపమమతియైన రోమహర్షణసుతుఁ డిం
పొనర వినిపించుటయు విని
యనఘాత్ములు శౌనకాదు లతిహర్షమునన్. 142

---

53. శౌనకాదులకు వెండియు (హై)

వ. ఆ ప్పరమపౌరాణికు ననేక ప్రకారంబులం బూజించి మహాత్మా!
భవద్వచనామృతంబున మా చిత్తంబులు ప్రసన్నంబు లయ్యె
నఖిల ధర్మాధర్మంబులును విష్ణుమాహాత్మ్యంబు విని కృతకృత్యుల
మైతి మీవును సకలలోక పూజ్యుండవై యత్యంత సౌఖ్యంబు
లనుభవింపు మని యతనికి వరం బిచ్చి వీడ్కొల్పి శౌనకాది మహా
మునులు ననవరతంబునుం బుండరీకాక్షు నర్చించుచు నిత్య
ముక్తులై సుఖించి రత్తఱంగున. 143

స్రగ్ధర.

తారక్ష్మాభృద్ధిమౌకస్తురస బలభద్ర త్రినేత్రాబ్జ ముక్తా
హారాకాశాపగాఫణ్యధిపతి బిసినీహారహంసావళీ డిం
డీర శ్రీఖండతారానికర మృగపవాణీ సుధాకుందమల్లీ
క్షీరాంభోరాశి కాశ స్థిరవిమల యశఃకీర్ణ దిక్చక్రవాళా! 144

క. మంత్రికులతిలక! యౌభళ
మంత్రితనూజాత! ముప్పమనుజేశ మహా
మంత్రి! బలదుర్గవిలస
త్తంత్ర సదా రక్షణైక తత్పరహృదయా! 145

మాలినీ.

వనజనయన సేవావాసనాసక్తభావా!
వినయవిభవధన్యా! విక్రమోత్సాహజన్యా!
యనుపమగుణయోగా! యంచితాస్తోకభోగా!
కనకశిఖరిధైర్యా! కందనామాత్యవర్యా! 146

గద్య. ఇది శ్రీనృసింహ వరప్రసాదలబ్ధ కవితావిలాస భారద్వాజగోత్ర
పవిత్రాయ్యలామాత్యపుత్ర సరసగుణధుర్య సింగనార్యప్రణీతంబైన
పద్మపురాణోత్తరఖండంబునందు వాసుదేవార్చన కథనంబును,
నిత్యనైమిత్తికపూజావిశేష కథనంబును, శ్రీరామాష్టోత్తరశతంబు

శంకరుం డంబిక కెఱింగించుటయును, భృగుండు రుద్ర ద్రుహిణుల శపియించుటయు, విష్ణుండు పరమబ్రహ్మణ్యదైవంబని కొనియాడంబడుటయు, విని దిలీపుండు కృతకృత్యుండై [54] పరమపదంబునకుం జనుటయు నన్నది సర్వంబు నేకాదశాశ్వాసము.

సంపూర్ణము.

-):(-

Q22:221
35N93.2

54. పరమపదంబు బొందుటయు నను కథలం గల పద్మపురాణోత్తర ఖండంబు సర్వంబు (హై)

26195